ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, డిశంబరు 18, 2006

12 వ శా. స. VIII స. వాల్యూం -- VIII నంబరు --6

శక సంవత్సరము - 1928, అగ్రహాయణం - 27

**MONDAY, THE 18th DECEMBER, 2006**

**12 L.A. VIII S. VOL-- VIII No. - 6**

**27 - Agrahayan, 1928 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఎనిమిదవ సమావేశము : ఆరవ రోజు )
సోమవారము, డిశంబరు **18, 2006**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము-1)

4. సభా కార్యక్రమము

5. జీరో అవర్

6. ప్రకటన

7. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

8. సభా కార్యక్రమము

9. లఘు చర్చ

కడప జిల్లా వెంపల్లి మండలంలో స్వాధీనం చేసిన భూముల గురించి (కొనసాగింపు)

---------

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment motions have been received today. The Adjournment Motion notice given by Dr. G. Vijayarama Rao Garu and others regarding acquisition of lands in Toopran Mandal of Medak District from the poor and backward farmers for establishing Car Company has been disallowed.

The Adjournment Motion notice given by Sri Nomula Narsimhaiah Garu and others regarding the attitude of the Government towards the contract Lecturers on 15-12-2006 at Hyderabad has been disallowed.

The Adjournment Motion notice given by Sri Chada Venkat Reddy Garu and others regarding the steps to be taken to prevent suicides of farmers like abolition of loans upto rupees one lakh, payment of compensation etc., has been disallowed.

The Adjournment Motion notice given by Sri Akbaruddin Owaisi Saheb and others regarding the hardships faced by the "Haj Pilgrims" from Andhra Pradesh due to improper accommodation arrangements mad by the State Haj Committee in Saudi Arabia has been disallowed.

The Adjournment Motion notice given by Sri G. Kishan Reddy Garu regarding the alleged purchase of lands by the family members of the Chief Minister after the demise of Chief Minister's father has been disallowed.

The Adjournment Motion notice given by Sri P. Shasidhar Reddy Garu regarding the enhancement of bus charges to Shabarmalai from the State of Andhra Pradesh has also been disallowed.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) : సార్, ఇంతవరకు ఒక్క స్పెషల్ మెన్షన్ కూడా రాలేదు.

మిస్టర్ స్పీకర్ : నరసింహయ్యగారూ, ఇప్పుడు జీరో అవర్ జరగాలి, స్పెషల్ మెన్షన్ కావాలి. మొత్తం ఎజెండా పూర్తి కావాలి. అవన్నీ పూర్తి కావాలంటే, మీరందరు దయచేసి సహకరించండి. We will take it up one by one. I will take up one at a time and complete the agenda. విజయరామారావుగారూ, ఈ రోజు ముఖ్యమైన ఎజెండా ఉంది. గవర్నమెంట్ రిప్లయ్ ఇస్తుంది. అదే విధంగా 610 G.O., has to be taken up at any cost today. సోమవారం తీసుకోవడం జరుగుతుందని టైమ్ ఫిక్స్ చేశాను. ఇంత ఎజెండా పెట్టుకున్నాము. I request you to cooperate. I have to close the question hour by 9.30 a.m., otherwise we cannot complete the agenda today.

(శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ నుండి అంతరాయం )

MR. SPEAKER: It will not be possible for me to take it up. మీరంతా దయచేసి వినాలి. నేను సజెషన్ ఇస్తున్నాను. Today, I will close the question hour by 9.30 a.m., after that I will take up zero hour.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం )

ఇప్పుడు అది కావాలి, ఇది కావాలి అంటున్నారు. ఏది రాకుండా చేస్తున్నారు. ఎట్లా? ఏ విధంగా అన్నీ రావాలో నేను సజెస్టు చేస్తున్నాను. దయచేసి వినాలి. శశిధర్‌రెడ్డిగారు, ఓవైసీగారు I am making you a suggestion.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్) : గవర్నమెంట్ నుండి ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి.

డా.జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్) : సార్, మెదక్ జిల్లాలో దళితులకు చెందిన 800 ఎకరాల అసైన్డ్ భూముల్ని ప్రభుత్వం బలవంతంగా గుంజుకుంటున్నది.

మిస్టర్ స్పీకర్ : విజయరామారావుగారూ, శశిధర్‌రెడ్డిగారు, వెంకటరెడ్డిగారు, నర్సింహయ్యగారూ మీరంతా దయచేసి పది సెకండ్లు వినండి. తొమ్మిదన్నర కల్లా I will close the question hour. Immediately, I will take up the zero hour.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ఒక్క స్పెషల్ మెన్షన్ ఇప్పించండి.

మిస్టర్ స్పీకర్: నర్సింహయ్యగారూ, మీరు దయచేసి వినండి. జీరో అవర్‌లో you can raise these subjects during zero hour. After that the Minister will reply to the Short Discussion, followed by the 610 G.O., which has to be taken up today. I request all the Members to kindly cooperate. This is the time schedule that I have fixed up. ఇప్పుడు ఈరోజు షెడ్యూల్ చెప్పాను. అది పూర్తి చేయాలంటే మీ సహకారం కావాలి. లేకపోతే కాదు.

శ్రీ చాడ వెంకట రెడ్డి (ఇందుర్తి): సార్, రైతుల ఆత్మహత్యలకు సంబంధించి స్పెషల్ మెన్షన్‌కు అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: If, all of you are serious, let us go by this schedule.

(డా.జి. విజయరామారావు నుండి అంతరాయం )

విజయరామారావుగారూ, నేను ఈనాటి షెడ్యూల్ చెప్పాను.

(శ్రీ పి. శశిధర్ రెడ్డి నుండి అంతరాయం )

శశిధర్‌రెడ్డిగారూ, మీ శబరిమల ఇష్యూకు సంబంధించి మీరు జీరో అవర్‌లో రేయిజ్ చేయండి.

డా.జి. విజయరామారావు : సార్, మెదక్ జిల్లాలో దళితులకు చెందిన 800 ఎకరాల అసైన్డ్ భూముల్ని ప్రభుత్వం బలవంతంగా గుంజుకోవడం ఏమిటి సార్?

మిస్టర్ స్పీకర్ : మీరు దాని గురించి వేరే రూపంలో రండి. ఏ విధంగా టేకప్ చేయాలో సలహా ఇచ్చాను. అవర్ టు అవర్ ఏ విధంగా ఈనాటి ఎజెండా పూర్తి చేయాలో చెప్పాను. అది పూర్తి కావాలంటే మీ సహకారం కావాలి. లేకుంటే ఎజెండా పూర్తి కాదు.

(ప్రతిపక్ష పార్టీల నుండి అంతరాయం )

శ్రీ చాడ వెంకట రెడ్డి : సార్, రైతుల ఆత్మహత్యలకు సంబంధించిన ఇష్యూ ...

మిస్టర్ స్పీకర్ : వెంకటరెడ్డిగారూ, నేను ఇప్పటి వరకు ఏమి చెప్పాను? మీరు లేవనెత్తిన అంశాల్ని స్పెషల్ మెన్షన్ కింద చెప్పండి. ఓవైసీగారూ, you can raise your issue during zero hour.

(Interruptions)

Today, I am going to take up the discussion on 610 G.O., at any cost. I need your cooperation. అవునండీ! ఈ రోజు డేట్ ఫిక్స్ చేశాను.

(డా.జి. విజయరామారావు నుండి అంతరాయం కొనసాగింపు)

విజయరామారావుగారూ, మీరు ఒక నిమిషం వినండి. మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ కింద ఇష్యూ లేవనెత్తారు. అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను డిస్‌అలౌ చేశాను. మీరు జీరో అవర్‌లో మెన్షన్ చేయండి. దాని మీద Government will take note and necessary action will be followed on it. తొమ్మిదన్నరకల్లా క్వశ్చన్ అవర్ క్లోజ్ చేసి, రెండు రోజులు జరిగిన చర్చ మీద ఈ రోజు రిప్లయ్ ఉంది. ఆ తరువాత వెంటనే 610 జి.ఓ. తీసుకోవడం జరుగుతుంది. You can raise your issue during zero hour.

డా.జి. విజయరామారావు : సార్,ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి.

మిస్టర్ స్పీకర్: నేను via media గా ఒక సజేషన్ ఇచ్చాను. మీర జీరో అవర్‌లో రేయిజ్ చేసిన తరువాత you can wait for the Government's reaction.

డా.జి. విజయరామారావు : దళితులకు చెందిన అసైన్డ్ భూములకు సంబంధించినది సార్. జీరో అవర్‌లో ప్రభుత్వం నుండి సమాధానం రావడం లేదు.

మిస్టర్ స్పీకర్ : జీరో అవర్ రావడం లేదంటున్నారు. మీరు ఇట్లా చేస్తే ఎట్లా వస్తుంది? ఇన్‌డైరక్టుగా మీరే రాకుండా చేస్తున్నారు. The Floor Leaders have to decide on this. నేను ఈరోజు షెడ్యూలు గురించి స్పెసిఫిక్‌గా మెన్షన్ చేశాను. ఇవన్నీ ఇంపార్టెంట్ ఇష్యూస్. You have to understand that they have to be completed today.

శ్రీ పి. శశిధర్ రెడ్డి : సార్, ట్రైబల్స్ గురించి కూడా ఇక్కడ మాట్లాడకపోతే ఎట్లా?

మిస్టర్‌స్పీకర్ : జీరో అవర్‌లో మాట్లాడండి.

డా.జి. విజయరామారావు : జీరో అవర్‌లో గతంలో అనేక అంశాల్ని లేవనెత్తిన సందర్భంగా ప్రభుత్వం నుండి స్పందన రాలేదు. జవాబు రాలేదు.

MR. SPEAKER: Are you realizing that how much time we are losing on technicalities? మార్గాలు చూపించిన తరువాత, సాంకేతికంగా మీరు మాట్లాడుతూ సమయం కోల్పోతున్నారు. వాటీజ్ దిస్?

డా.జి. విజయరామారావు : ప్రభుత్వం నుండి స్టేట్‌మెంట్ ఇప్పించండి. 500 దళిత కుటుంబాలకు చెందిన 800 ఎకరాల అస్సైన్డ్ భూముల్ని ప్రభుత్వం గుంజుకొంటుంది.

MR. SPEAKER: That is enough. Today, you will have to cooperate. I have made it abundantly clear.

శ్రీ పి. శశిధర్ రెడ్డి : నా ఇష్యూ పై ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి.

MR. SPEAKER: When the matter has been made very clear, you have to be responsible. Kindly cooperate.

డా.జి. విజయరామారావు : జీరో అవర్ గురించి మీరేదైనా మార్గం చూపించండి.

MR. SPEAKER: You can raise the issue during the zero hour. In the mean time, I will find a way out. Let us not waste the time and let us continue with the agenda.

డా.జి. విజయరామారావు : అనేక అంశాలకు ప్రభుత్వం స్పందించినపుడు, ఈ దళితుల అస్సైన్డ్ భూములకు సంబంధించి ప్రభుత్వం ఎందుకు స్పందించదు?

మిస్టర్ స్పీకర్ : ఇష్యూ ప్రాధాన్యత గురించి నేను మాట్లాడటం లేదు. మీరు లేవనెత్తిన అంశాన్ని ఏ విధంగా టేకప్ చేయాలో మార్గం చూపిస్తున్నాను.
ఉ 8.40

మీరు లేవనెత్తిన అంశం ఇంపార్టెంటు. ఆ అంశాన్ని ఏ విధంగా హౌస్‌లో టేకప్ చేయాలో I will find a way out. Kindly understand.

(డా. జి. విజయరామారావు నుంచి అంతరాయం)

మీకు పరిష్కారం కావాలంటే ఈ హౌసులో కొన్ని రూల్సు ఉన్నాయి. If you are serious about the agenda, you have to cooperate with the chair. I have suggested a way out. You can raise the issue during the zero hour; otherwise I will talk with the Minister for Legislative Affairs.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### అర్చకుల సంక్షేమం

ప్రశ్న నెం.51(6566)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య, ఎం.ఎ. గఫూర్ (కర్నూలు), టి. వీరభద్రం (ఖమ్మం), పాటూరు రామయ్య (నిడుమోలు), సున్నం రాజయ్య (భద్రాచలం), జె. రంగారెడ్డి (మిర్యాలగూడ), కె. వెంకట నరసయ్య (మధిర), కె. లక్ష్మణ మూర్తి (నాగూరు), ఎం. నరసింహ(ఇబ్రహీంపట్నం) – గౌరవనీయులైన పంచాయతీరాజ్, దేవాదాయాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. 9-5-1997 తేదీ నాటి సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో అర్చకుల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి, ఒక ట్రస్టును స్థాపించిన విషయం వాస్తవమేనా;

ఆ. అయితే, వాటి వివరాలేమిటి?

ఇ. భక్తులు సమర్పించిన కేశాల ద్వారా సేకరించిన కేశాలను వేలం వేయడం ద్వారా వచ్చిన ఆదాయాన్ని వినియోగిస్తూ విచక్షణను నివారించడానికి గాను రాష్ట్రంలో వివిధ దేవాలయాలలో పని చేస్తున్న క్షురకుల విషయంలో అదే విధమైన చర్యను తీసుకోవడం జరిగిందా;

ఈ. కేశాలను సమర్పించడం, కేశాల విక్రయం ద్వారా వసూలైన నిధులలో ఒక భాగాన్ని క్షురకుల సంక్షేమానికి కేటాయిస్తున్నారా;

ఉ. అయితే, వాటి వివరాలేమిటి?

**పంచాయతీరాజ్, దేవాదాయ శాఖ మంత్రి ( శ్రీ జె.సి. దివాకర రెడ్డి) :**

అ. అవునండీ.

ఆ. భారత సుప్రీం కోర్టు నెం. 638/87 రిట్ పిటిషనులోని తన తీర్పులో, కమిషనరు పర్యవేక్షణ కింద దేవాలయాలలో పని చేస్తున్న అర్చకులు, దేవాలయ ఇతర ఉద్యోగులు, పండితుల కోసం సంక్షేమ పథకాన్ని ప్రారంభించవలసిందిగా ఆదేశించింది. ఆ ప్రకారంగా, '' ఆంధ్రప్రదేశ్ అర్చకులు, ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్టు '' ఏర్పాటయింది. ఆరుగురు అధికారులు, నలుగురు అనధికార సభ్యులతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్రస్టీల మండలి, సదరు ట్రస్టును నిర్వహిస్తున్నది. భూ పరిపాలనా ప్రధాన కమిషనరు సదరు మండలికి ఛైర్మనుగా ఉంటారు. దేవాదాయ కమిషనరు, కార్యదర్శి – కోశాధికారిగా వుంటారు. ప్రస్తుతం, రూ.53.45 కోట్ల కార్పస్ నిధి వున్నది. మెడికల్ రీయింబర్సుమెంటు, వివాహ అడ్వాన్సు, మరణ ఎక్స్‌గ్రేషియా వంటి సంక్షేమ చర్యలను తీసుకోవడం జరుగుతున్నది.

ఇ. లేదండీ.

ఈ. లేదండీ.

ఉ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రి గారు చెప్పినట్లు ఆ ప్రశ్న ఉత్పన్నం కాదు గానీ, నేను అడిగిన ప్రశ్నలు మాత్రం క్షేత్ర స్థాయిలో క్షురకులు, అర్చకులకు సంబంధించిన ప్రశ్నలు మాత్రం కోకొల్లలుగా ఉత్పన్నం అవుతాయి. ఒకటే అడిగేది, ఇప్పుడు సుప్రీం కోర్టు 1987లో ఒక రిటొపిటిషను విషయంలో తీర్పు చెబుతూ మిరాసీ పద్ధతిని రద్దు చేశారు. మిరాసీ పద్ధతి అంటే, అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలో ఉన్న మనకు బాగా తెలుసు, దేవాలయాలకు సర్కారు లేదు. దేవాలయానికి మొక్కడానికి వచ్చిన వాళ్లు, తలనీలాలు ఇచ్చిన వాళ్లే సర్కారు. వాళ్లు ఇచ్చింది తిని అర్చకులు దేవుడిని వెలుగులోకి తెచ్చారు. పాపం, క్షురకులు నెత్తి గొరిగి, వెంట్రుకలు తీసుకుని బ్రతకాలి. కాని ఏ ప్రశ్న ఉత్పన్నం కాకపోయినా, అర్చకులు వెలుగులోకి తెచ్చిన దేవాలయాలకు వాళ్లు తెచ్చిన కోట్లాది రూపాయల డబ్బు మాత్రం ప్రభుత్వ ఖజానాలో ఉంది.

ప్రభుత్వం అంటే నిన్న దివాకర రెడ్డి గారు, నేను ఎమ్మెల్యేలుగా వచ్చినప్పటి నుంచి అని కాదు. అంతకు ముందు నుంచి ఉన్నది. నేను అడిగేది, మీరు సుప్రీం కోర్టు ఇచ్చిన గైడ్‌లైన్సును ఆధారం చేసుకుని, మీకు చిత్తశుద్ధి ఉంటే అన్ని వర్గాలను సమదృష్టితో చూస్తారని. అర్చకులు దళితుల కంటే హీనంగా చూడబడుతున్నారు. క్షురకులు దళితుల కంటే హీనంగా అవమానకరంగా గ్రామాలలో ఉంటున్నారు. రాష్ట్రంలో 16 లక్షల మంది క్షురకులు (నాయీ బ్రాహ్మణులు) గ్రామాలలో ఉంటున్నారు. రూ.56 కోట్ల నుంచి రూ.60 కోట్ల వరకూ వట్టి తలనీలాలు అమ్ముకుంటే వస్తున్నాయి. ఇవి అమ్ముకునే బ్రతకాలా? ఖ జానాలు నింపుకుంటున్నారు. కాని జుట్టుకు ఇచ్చేది రూ.2. పదో పరకో వారికి ఇచ్చి, రూ.56 కోట్ల నుంచి 60 కోట్ల వరకూ మీ ఖజానాలో వేసుకుంటున్నారు, మీకు నిద్ర ఎలా పడుతోంది? సుప్రీం కోర్టు 87లో చెప్పింది. ఈ పాపంలో మీరు భాగస్తులు. మధ్యలో మరొకరు భాగస్తులు. ఈ పాపాన్ని ఇప్పటికైనా ఛేదిస్తారా? ఛేదించే శక్తి ఉందా? చెప్పండి.

ఇంకొకటి, ఈ రోజు ఉన్న పరిస్థితులలో నేను చెప్పాను, సుప్రీం కోర్టు కేటగారికల్‌గా ఒక మాట చెప్పిందని. జడ్జిమెంటు పేరా 133 – 135లో డీటెయిల్డుగా ఏ రకంగా కమిటీ వేయాలో చెప్పింది. కాని మంత్రి గారు మాత్రం దీనికి సంబంధించి ఏమీ చెప్పలేకపోతున్నారు. బడ్జెట్ ఎలొకేషన్ చూపించారు. రూ.14 కోట్లు ఆదాయం అని, రూ.13 కోట్లు ఖర్చు అని. సుప్రీం కోర్టు ఆదేశాలు పాటించవలసినవి. సుప్రీం కోర్టు చెప్పింది. "The Government was directed to consider them, take a dicision and to submit its report to this court for further directions, if necessary. Similarly, in paragraph No.135, a permanent fund was directed to be constituted and the income driven from its by way of the interest was directed to be distributed among the Archakas and servants of the temply by way of welfare measures." ఏం నిద్రపోతున్నారా? అత్యున్నతమైన మిరాసీ వ్యవస్థను రద్దు చేసింది, అత్యున్నతమైన సుప్రీం కోర్టు. సుప్రీం కోర్టు చెప్పేక కూడా ఎందుకు చేయలేకపోతున్నారు మీరు? క్షురకులతో బాటు, రజకులు కూడా సర్వెంట్సుగానే వస్తారు. క్షురకులు క్షవరం చేయకుండా ఉంటే? రజకులు బట్టలు ఉతక్కపోతే దేవుడికి, మీకు కూడా కంపు. అదే విధంగా అర్చకులు వెలుగులోకి తీసుకురాకపోతే దేవుడు లేడు. దేవుడంటే అర్చకులు తీసుకువచ్చిన దేవుడే. అర్చకులు ఆఫీసులో కూర్చుని రాయడం లేదు. ఆ విధంగా వెలుగులోకి తెచ్చి, సేవ చేస్తున్న వారికి సుప్రీం కోర్టు డైరెక్షను విషయంలో 1987 నుంచి ఇప్పటి వరకూ మీకు ఏమి అడ్డం వచ్చింది? ఎప్పటిలోగా తెస్తారో చెప్పమనండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, వారు ప్రధానంగా ఈవేళ మాట్లాడుతున్నది క్షురకులు, పురోహితులు కాకుండా ఇతర ఉద్యోగులు కూడా ఉద్యోగులు అవునా కాదా అని. వారు ఈ సమాఖ్య కిందకు వస్తారా రారా, వెల్ఫేర్ మెజర్సు వాళ్లకు అన్వయం అవుతుందా కాదా అని ప్రధానంగా ప్రశ్న.

అధ్యక్షా, రెండు రకాలైన ఉద్యోగులున్నారు. కొంతమంది పర్మనెంటు ఎంప్లాయీస్ ఉన్నారు. కొంతమంది కన్సాలిడేటెడ్ పేమెంటు మీద పని చేసే వాళ్లున్నారు. క్షురకులు పర్మనెంటుగా పని చేసే వాళ్లు అందరికీ, అర్చకుల సమాఖ ట్రస్టు నుంచి వచ్చిన ఇంట్రెస్టుతో మేము కార్యక్రమాలు చేస్తున్నాము. వారికేం మినహాయింపు లేదు. వారే కాదు అర్చకులు కాకుండా ఇంకా చాలా మంది స్వీపర్సు ఉన్నారు. చాలా చాలా కార్యక్రమాలు చేసే వాళ్లున్నారు. వాళ్లందరికీ కూడా ఇది వర్తిస్తుంది. మా వద్ద రూ.16 కోట్లు వడ్డీ వస్తే ఆ డబ్బు ఉంది. దానిని వాడుకోడానికి అవకాశం ఉంది. దురదృష్టవశాత్తు ఇప్పటి వరకూ మాకు కేవలం రు.1,32,46,183 మాత్రమే ఖర్చు పెట్టడానికి అవకాశం కలిగింది. రూ.16 కోట్లు వరకూ ఉంది.

ఎవరైనా ఎంప్లాయీస్ వచ్చి, నా బిడ్డకు పెళ్లి అనో, కొడుకు చదువుకుంటున్నాడనో, అమ్మాయి ఫారెన్ పోవాలనో, నా ఆరోగ్యం, మా కుటుంబంలోని వారి ఆరోగ్యం బాగా లేదనో చెప్పి, డబ్బు ఇవ్వండి అంటే మేము ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. స్పష్టంగా మనవి చేస్తున్నాను. నా వద్ద తేది 18-11-06 వరకూ డీటెయిల్సు ఉన్నాయి. 202 మంది చనిపోతే రూ.21 లక్షల 62 వేలు ఇవ్వడం జరిగింది. మెడికల్ ఎయిడ్ 104 మందికి రూ.56 లక్షల 9 వేల 140 ఇవ్వడం జరిగింది. 194 మందికి రూ.44 లక్షల, 97 వేల 700 మ్యారేజ్ లోన్‌గా ఇచ్చాం. రిఫ్రెషర్ కోర్సులకు ఫరదర్‌గా కావాలంటే రూ.6 లక్షల, 94 వేల, 773 ఇచ్చాం. హౌస్ కన్‌స్ట్రక్షన్ కోసం కేవలం ముగ్గురు అడిగితే వారికి శాంక్షను చేసి రూ.90 వేలు ఇవ్వడం జరిగింది. మిస్లేనియస్ ఎక్స్‌పెండిచర్ కొంత జరిగింది. మొత్తం రూ. 1 కోటి, 32 లక్షల, 46 వేల, 183 అయింది. అర్హులైన వాళ్లకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. క్షురకులు, అర్చకులు, రజకులు, if they are our permanent employees, they will definitely get it.

శ్రీ ఎం.ఎ. గఫూర్ : అధ్యక్షా, మినిస్టరు గారు సమాధానం చెబుతూ, కొంతమంది అర్చకులు మా లిస్టులో పర్మనెంట్ ఎంప్లాయీస్‌గా ఉన్నారని, అంటూ అటువంటి వాళ్ల గురించి మాట్లాడుతున్నారు. మా వద్ద ఉండే ఇన్ఫర్మేషను ప్రకారం 2 లక్షల మందికి పైగా అర్చకులు ఈ రాష్ట్రంలో దేవాలయాలలో ఉన్నారు.

ఉ.8.50

సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఏమి చెపుతున్నది అంటే, 50 వేల రూ.లకు మించి ఆదాయం కల్గిన దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు గాని, ఇతర ఉద్యోగస్థులకు కాని వేతనాలకు సంబంధించి ఒక డైరక్షన్ ఇచ్చింది. మేము చెప్పింది కాదు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం వీరి యొక్క సాలరీస్ ఎట్లా ఉండాలి, వారి బేసిక్ పే ఎంత ఉండాలి, వారికి ఎంత హెచ్.ఆర్.ఏ. ఇవ్వాలి అనే వాటిని ఫిక్స్ చేసి చెప్పింది. మీరు దానిని అమలు జరుపుతున్నారా? అసలు రాష్ట్రంలో మీ దృష్టిలో ఎన్ని దేవాలయాలున్నాయి, వాటిలో ఎంత మంది అర్చకులు ఉన్నారు? అర్చకుల, సిబ్బంది సంక్షేమం కొరకు తీసుకుంటున్న చర్యలు గురించి మంత్రిగారు చెపుతున్నారు. మంత్రిగారు సమాధానం చెపుతూ, అర్చకుల పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు లోన్స్ ఇస్తున్నామని, అదే సంక్షేమం అని అంటున్నారు. ఈ రెండేనా సార్, సంక్షేమం? మెడికల్ రీఇంబర్స్‌మెంట్, వివాహాలకు అడ్వాన్స్, మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం అని ఆన్సర్‌లో ఉంది. సంక్షేమం అంటే ముందు మనిషి

బ్రతకాలి కదా సార్? అర్చకుడు దేవుడినే నమ్ముకుని, దేవుడిని ఆరాధన చేసుకుంటూ, భక్తులు ఇచ్చే ఏదో దక్షిణం తీసుకోవడం తప్ప ఇంకొక ఆదాయం లేదు. కాబట్టి అర్చకుల, ఉద్యోగస్థుల పే స్ట్రక్చర్ గురించి సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది. సరే, కొన్ని దేవాలయాలకు విలువైన భూములున్నాయి. వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, వడ్డీని అనుభవించే వారు కొంత మంది ఉన్నారు. గవర్నమెంట్ అపాయింట్ చేసిన ట్రస్టీలు ఆ విధంగా జల్సా చేయడానికి అయితే పర్మిషన్ ఇస్తున్నారు. కాని అర్చకుల జీతాలకు మాత్రం పర్మిషన్ ఇవ్వడం లేదు. అర్చకుల సంక్షేమానికి సంబంధించి సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌ను అమలు చేస్తారా లేదా చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి : అధ్యక్షా, గఫూర్‌గారు చెప్పినట్లుగా మా దగ్గర అంత మంది అర్చకులు లేరు. నా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం 33,901 మంది మాత్రమే అర్చకులు ఉన్నారు. అయితే వారు చెప్పినట్లుగా ప్రభుత్వం గుర్తించని దేవాలయాలు చాలా ఉన్నాయి. అవి కూడా కలుపుకుంటే ఇంకా చాలా మందే ఉండొచ్చు. అయితే ప్రభుత్వం గుర్తించిన దేవాలయాల్లో 33,901 మంది అర్చకులు పనిచేస్తున్నారు. నేను చాలా స్పష్టంగా చెప్పాను. దేవాలయాల్లో ఏ హోదాలో పనిచేస్తున్నా సరే వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పే స్కేల్స్ ఫిక్స్ చేసి ఇవ్వడం, సంక్షేమ కార్యక్రమాలు వర్తింప చేయడం జరుగుతోంది. మళ్లీ చెపుతున్నాను --ఇళ్ల నిర్మాణానికి లోన్లు ఇస్తున్నాము. The Government is providing scholarships to their children and other facilities like medical, group insurance, financial assistance to the physically handicapped are also being provided. Further, marriage loans are also being provided to them. అదే విధంగా ఆధ్యాత్మిక పుస్తకాల పబ్లికేషన్స్‌కు ఆర్థిక సహాయం అందిస్తున్నాము. ఇవన్నీ ఆన్సర్‌లో పూర్తిగా లేవు.....

శ్రీ ఎం.ఏ.గఫూర్ : ఎంతమందికి సాలరీస్ ఇస్తున్నారు? ఎంత మందికి పే స్కేల్స్ వర్తింపు చేస్తున్నారు? 33 వేల మంది అర్చకులు అని మీరు చెపుతున్నారు. అందులో ఎంత మందికి పే స్కేల్స్ ఇస్తున్నారు?

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, ఆ వివరాలన్నీ ప్రస్తుతం నా దగ్గర లేవు. నేను వారికి సెపరేట్‌గా పంపిస్తాను.

శ్రీ ఎం.ఏ.గఫూర్ : మేము వేసిన క్వశ్చన్‌ను మినిస్టర్‌గారిని చదవమనండి సార్.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, 6(ఎ) మరియు 6(బి) కింద ఉన్న దేవాలయాల్లో పనిచేస్తున్న వాళ్లకు పే స్కేళ్ల ప్రకారం జీతాలు చెల్లిస్తున్నాము. అయితే 6(సి) కింద ఉన్న చిన్న చిన్న దేవాలయాల్లో పనిచేసే వారికి ఇవ్వడం లేదు. అయితే అటువంటి దేవాలయాలకు భూములు ఉన్నట్లయితే, వాటిని సాగు చేసుకుంటూ, ఫలసాయం అనుభవించ వచ్చు. అదే విధంగా హారతి పళ్లెంలో భక్తులు వేసే కానుకలు తీసుకునే అవకాశం ఉంది.

(సిపిఐ(ఎం)సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ ఎం.ఏ.గఫూర్ : సార్, 33 వేల మంది అర్చకుల్లో ఎంత మందికి ఇస్తున్నారు?

మిస్టర్ స్పీకర్ : చెప్పారు కదండీ ! ఏయే క్లాసిఫికేషన్స్ కింద ఎంతెంత ఇస్తున్నారో చెప్పారు.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, మేము అనేది ఏమిటంటే, మంత్రిగారు చెపుతున్నారు 33 వేల మంది అర్చకులు అని, మా గఫూర్ చెప్పినట్లుగా రెండు లక్షల మంది కాదని. మా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం రెండు లక్షలే. అయితే వారు 33 వేల మంది అంటున్నారు. అయితే సుప్రీంకోర్టు categorically వేతనాలు గురించి జడ్జిమెంట్ ఇచ్చింది. దానిని మీరు అమలు చేస్తున్నారా లేదా? దాంతోనే వెల్ఫేర్ వసుంది. ఆ వెల్ఫేర్ మెజర్స్ గురించి అడుగుతున్నాము. రెండవది, క్షురకులకు సంబంధించి కూడా సుప్రీంకోర్టు చెప్పింది. రూ. 600 కాస్తా రూ. 400 అయింది. 1986లో ఫిక్స్ చేసింది. వారి గురించి ఏ వెల్ఫేర్ మెజర్స్ తీసుకుంటున్నారు? ఇళ్లు కట్టించామని చెపుతున్నారు. ఈ రాష్ట్రంలో వృతిలో ఉన్న వారే 16 లక్షల మంది నాయి బ్రాహ్మణులు ఉన్నారు. కాని మీరు అంతా కలిపితే లక్ష మందికి కూడా కట్టించి ఇవ్వలేదు. మీకు పాప భీతి లేదు, లోక భీతి లేదు. కనీసం సుప్రీంకోర్టు భీతితో అయినా చేస్తారా లేదా?

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : సార్, నేను పదే పదే చెపుతున్నాను. చనిపోయిన కుటుంబాల వారికి మరణ ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నాము. చదువుకుంటాం లోన్ కావాలంటే లోన్ ఇస్తున్నాము. అది సంక్షేమం కాదా? పెళ్లి కావాలంటే పెళ్లిళ్లు చేయిస్తున్నాము. ఆరోగ్యం బాగా లేకపోతే మెడికల్ రీఇంబర్స్‌మెంట్ సౌకర్యం కల్పిస్తున్నాము. అది సంక్షేమం కాదా? వికలాంగులకు ఆర్థిక సహాయం చేస్తున్నాము. అది సంక్షేమం కాదా? మీరేమి అడుగుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఇవన్నీ సంక్షేమ చర్యలు కావా?

(సిపిఐ(ఎం)సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి: ప్రస్తుతం ఆ పర్టిక్యులర్స్ అన్నీ నా దగ్గర లేవు. పే స్కేల్స్ వివరాలు ఉన్నాయి. చెప్పమంటే చెపుతాను.

MR. SPEAKER: Details of the pay-scales may please be circulated to the Members.

SRI J.C.DIWAKAR REDDY: Yes, I will do that.

SRI M.A. GAFOOR: Out of 33000 Archakas, for how many of them, the Government is implementing the pay scales. దానికి జవాబు చెప్పకుండా ఏదేదో చెపుతున్నారు మంత్రిగారు.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : ఈ రోజు వరకు అమలు చేస్తున్న పే స్కేల్స్ వివరాలు నా దగ్గర ఉన్నాయి. 33 వేల మంది అర్చకులకు రకరకాల పే స్కేల్స్ ఉన్నాయి. అయితే మాకు తెలియని వారు ఇంకా ఎంతో మంది అర్చకులు ఉండొచ్చు. గుర్తింపు పొందని దేవాలయాలు కూడా చాలా ఉన్నాయి. దాంట్లో ఎంత మంది ఉన్నారో తెలియడం లేదని నేను ఇంతకు ముందే చెప్పాను. ప్రధాన అర్చకులకు రూ.9285 బేసిక్ పే ఇస్తున్నాము. ఉప ప్రధాన అర్చకులకు రూ. 7385 లు, ముఖ్య అర్చకులకు రూ.6195 బేసిక్ పే చెల్లిస్తున్నాము. అయితే కన్సాలిడేటెడ్ పే మీద పనిచేస్తున్న వారికి పే స్కేల్స్ వర్తించవు.

(శ్రీ నోముల నర్సింహయ్య నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్యగారూ, మొదటి ప్రశ్నగా మీదే వచ్చింది. ఇందులో ఒక యాస్పెక్ట్ ఉంది. పే స్కేళ్లకు సంబంధించినంత వరకు మినిస్టర్‌గారు categorically గా ఏ క్యాటగిరిలకు ఏయే పే స్కేళ్లు ఉన్నాయో చెప్పారు. అది మీకు ఫర్నిష్ చేస్తామన్నారు. వెల్ఫేర్ మెజర్స్ గురించి అడిగారు. దాంట్లో if you are not satisfied or if you want to add anything more you can give a suggestion.
ఉ.9.00

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, తమరి మీద గౌరవం వుంది, చెయిర్ మీద మాకు గౌరవం వుంది. నేను అడిగిన క్వశ్చన్ చూడండి, 9-5-1997 నాటి సుప్రీం కోర్టు తీర్పు ప్రకారంగా అంటే, ఆ తీర్పు మంత్రి గారికి ఒంట పట్టదు. వారికి సంబంధించిన ఆదాయం గురించి కూడా ఒంటపట్టదు. పైగా దీనికి సంబంధించిన ఫుల్ డిటెయిల్స్ లేవని అంటే, శాసన సభకు జవాబు చెప్పాల్సిన తీరేనా ఇది ? మీరే చెప్పండి సర్, మీరు శాటిస్‌ఫై అయ్యారా ? నేను ప్రొటెస్ట్ చేస్తాను. They must be thorough with the relevant directions given by the Hon'ble Supreme Court of India. అవేమీ చెప్పకుండా మాటలు చెప్పడమేమిటి సర్. మా ఆందోళనలు, మా ఆక్రందనలూ చెబుతూ మేము అక్కడ కూర్చుంటూ వుంటాము కదా. ఇప్పుడూ అట్లానే కూర్చుంటాము.

ఈ రోజు అణగారిన వర్గాలలో వున్న వారు క్షురకులు, అర్చకులు. వారి గురించి, వారి సంక్షేమం గురించీ చెప్పమంటే జవాబు లేదు. సర్వెంట్స్ అయితే అల్లాడుతున్నారు. మీ మాటలకూ, చేతలకూ పొంతన లేదు. ఇప్పుడు మీరు వారిని ఏమి చేయదలచుకున్నారు ? వారికి పర్మనెంట్ పోస్టులైనా ఇవ్వండి, లేక వారికి ఇచ్చిన అప్పులనైనా మాఫీ చేయండి. వారిని నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఆ ఇబ్బందులను ఆపండి. సుప్రీం కోర్టు చెప్పిన విధంగా సంక్షేమ నిధి ట్రస్ట్‌ను కాన్‌స్టిట్యూట్ చేసామని అంటున్నారు. కాని వాస్తవ పరిస్థితి చూసినట్లయితే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వున్నట్లుగా వుంది. ఆ మంత్రి గారు ఇటు వైపున కూర్చున్నపుడు ఎన్ని మాటలు అనే వారు ? సీటు మారిపోగానే మాట మారిపోతుందా ? వారి సమాధానంలో క్లారిటీ లేదు.

మిస్టర్ స్పీకర్ : మీకు డిటెయిల్స్ ఇస్తామని మంత్రి గారు చెప్పారు. వెల్ఫేర్ మెజర్స్ గురించి కూడా మంత్రిగారు వివరంగా చెప్పారు. You want that the directions of the Supreme Court should be implemented in toto.

శ్రీ నోముల నర్సింహయ్య : సర్, వివరాలను నాకు ఇవ్వనక్కర లేదు, సభ ముందు పెట్టమన్నాను. అవతల వారు అల్లాడుతున్నారు. మంత్రిగారు మేమడిగిన క్వశ్చన్ మీద థరోగా లేకుండా ఏమేమో మాట్లాడితే ఎట్లా సర్ ?

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : సర్, దబాయింపుతో ఏదో మాట్లాడేస్తామంటే లాభం లేదు.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ, వారు అడిగిన దానికి స్పెసిఫిక్‌గా చెప్పండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : సుప్రీం కోర్టు జడ్జిమెంట్ గురించి మాకు కూడా తెలుసు. కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేయమని అన్నారు, మేము ఆ ప్రకారంగానే రు.75 కోట్లు వసూలు చేసాము. దానిపైన సుమారు రు.16 కోట్ల మేరకు వడ్డీ వస్తోంది. ఇంతవరకూ వచ్చిన అప్లికేషన్ల మీద మేము రు.1,32,46,000 ఖర్చు

పెట్టాము. ఇంకా అప్లికేషన్లు వస్తే, వాటిని కూడా కన్సిడర్ చేసి, వాటి మీద కూడా ఖర్చు చేయడానికి సిద్ధంగా వున్నాము. అట్లాగే క్షుర కర్మలు చేసేవారికి పే స్కేల్స్ గురించి అడిగారు. ఇంకా వారు సంక్షేమ కార్యక్రమాల గురించి ఏమైనా 1, 2 విషయాలు యాడ్ చేయమంటే వాటిని గురించి కూడా కన్సిడర్ చేసి చెప్పడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వుంది. వారికి ఇంకా ఏమి కావాలి ? వారు స్పెసిఫిక్‌గా క్వశ్చన్ వేస్తే, దానికి స్పెసిఫిక్‌గా ఆన్సర్ చెబుతాము.

శ్రీ కె.రోశయ్య : సర్, సి.పి.ఐ., మార్క్సిస్ట్ పార్టీకి చెందిన మిత్రులు దేవాలయాల పరిస్థితుల గురించి బాగా వివరిస్తూ, దేవాలయాల అభివృద్ధికి దోహద పడేందుకు వీలుగా అర్చకులు కాని, వాయిద్యకారులు కాని, క్షురకులు కాని, వారికి మంచి జీతాలను ఇవ్వడం గురించి మాట్లాడారు, చాలా మంచి సూచనలు చేసారు. ఏది ఏమైనా దేవాలయాల అభివృద్ధి పట్ల వారు శ్రద్ధ కలిగి వున్నందుకు నాకు చాలా సంతోషంగా వుంది.

MR.SPEAKER: The Minister is only complementing.

శ్రీ నోముల నర్సింహయ్య : సర్, ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : ఎన్ని సార్లు మాట్లాడతారు మీరు ? మీరు అడగదలచుకున్నది సూటిగా అడిగారు. జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి అడిగారు, వారు చెప్పారు.

శ్రీ నోముల నర్సింహయ్య : సర్, నేను ఎక్కడా డీవియేట్ కాను. రోశయ్య గారు మాట్లాడిన దానికి ఆఫ్ మినిట్, మంత్రి గారి సమాధానికి నిరసనగా హాఫ్ మినిట్ మాత్రమే తీసుకుంటాను. ఒకటి, రోశయ్య గారు చెప్పిన దానికి అభినందనలు. సర్, దలైలామా టిబెట్ నుంచి వస్తే, మన వాళ్లు ఉరుకులు పరుగులు మీద వెళ్లారు. చైనా గవర్నమెంట్ ఒక చిన్న నోట్ ఇచ్చింది అంతే.

ఇక రెండో విషయం ఏమిటంటే, మాకు దేవుని మీద ఏమీ భక్తి లేదు, ప్రజల మీదనే మాకున్న భక్తంతా. కాని వారికి మాత్రము ప్రసాదం మీదా, దాని మీద వచ్చే ఆదాయం మీదా మాత్రమే భక్తి వున్నది. దయచేసి రికార్డులు చూడండి. మరి దివాకర రెడ్డిగారు మాట్లాడుతూ మేమేదో దబాయించి మాట్లాడుతున్నామని చెప్పారు. మాకు దబాయించడం తెలియదు. మంత్రి గారు దబాయిస్తారు. వన్ సైడ్ రూలింగ్. క్షురకుల సమస్యలకు సంబంధించి, సుప్రీం కోర్టు తీర్పుకు సంబంధించి, ఈ ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యం తెస్తానంంది, ఇంటింటా సౌభాగ్యం తెస్తానంది.

( అంతరాయం )

దయచేసి క్షురకులకు సంబంధించి, అర్చకులకు సంబంధించి, దేవాలయాలలో సర్వెంట్లకు సంబంధించి, ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, ఈ రెండున్న సంవత్సరాలుగా వారి బుర్రలకు ఎక్కలేదు, ఇప్పుడైనా ఎక్కుతుందని ఆశించాను. ఇప్పటికి మాత్రం దబాయింపుడు, అదరగొట్టడం మాత్రమే జరుగుతోంది. క్షురకులకు, అర్చకులకు సంబంధించి, అసంబద్ధమైన, అసమగ్రమైన, అసంపూర్తియైన, అసంతృప్తికర సమాచారాన్ని ఇస్తున్న మంత్రిగారి వైఖరికి నిరసనగా వాకౌట్ చేస్తున్నాము.

( సి.పి.ఐ. – ఎం సభ్యులు వాకౌట్ చేసారు )

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, ఈ రోజు దేవాలయాలలో పని చేస్తున్న పూజారులు కాని, అర్చకులు కాని, ఇతర ఉద్యోగస్తులు కాని ఎవరైతే వున్నారో, వారి సంక్షేమానికై గత రెండున్నర సంవత్సరాలుగా అనేక సార్లు సమావేశాలను ఈ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది, మీతో సహా మంత్రులందరూ ఆ సమావేశాలలో పాల్గొన్నారు. అయినప్పటికీ, వారి సమస్యల పరిష్కారంలో ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. ప్రజలందరూ వారి యొక్క సమస్యల పరిష్కారానికై దేవుని వద్దకు వెళ్లి కోరుతూ వుంటే, ఆ దేవుని దగ్గర వుండే అర్చకులు మాత్రం వారి సమస్యల పరిష్కారం కోసం మన దగ్గరకు వస్తున్నారు. వేలాది మంది అర్చకులు, ఇతర దేవాలయ సిబ్బంది గత్యంతరం లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేవాలయాలకు సంబంధించిన నిధులను ప్రభుత్వం దారి మళ్లించడం జరుగుతోంది. అక్కడ వున్న ఉద్యోగస్తులకు న్యాయం జరగడం లేదు. కాబట్టి మేము దీనికి ప్రొటెస్ట్ చేస్తున్నాము. సర్, ....

( మైక్ కట్ చేయబడింది )

MR.SPEAKER: You have already registered your protest. మీకది అలవాటైపోయింది. ప్రొటెస్ట్ పేరు మీద ఏమేమో మాట్లాడెయ్యడం . When you have not participated in the debate, how can you ask for an opportunity. It is not fair on your part.

## ఎంటర్‌ప్రెన్యూర్ రిసోర్స్ ప్లానింగ్

ప్రశ్న నెం.52(6341)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట) –గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) నిర్వహించిన పనులు, లావాదేవీలపై తనిఖీ చేయడానికి ఎంటర్‌ప్రెన్యూర్ రిసోర్స్ ప్లానింగ్‌ను ప్రవేశపెట్టేందుకు హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌ను ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే, ఎంటర్‌ప్రెన్యూర్ రిసోర్స్ ప్లానింగ్ నిర్వహణను ఎప్పుడు ప్రారంభిస్తారు ?

ఇ) లేనట్లయితే ఎప్పటిలోగా ప్రారంభించడమవుతుంది ?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు )**

అ) అవునండీ,

ఆ) అవునండి. 2006-07 ఆర్థిక లావాదేవీల కోసం 2006 ఏప్రిల్ 20వ తేదీ నుండి హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌ను ఇ.ఆర్.పి. సిస్టమ్‌ను ఉపయోగించుకోవడం ప్రారంభించింది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

ఉ.9.10

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, ఒకే ఒక్కడు హౌసులో ఇంత సమయం తీసుకుంటే మిగిలిన సభ్యులకు అవకాశం ఎలా వస్తుందండి?

మిస్టర్ స్పీకర్ : కిషన్ రెడ్డి గారూ, ఏమిటి? మీరు వాకవుట్ చేస్తున్నారా? చెప్పండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : ప్రభుత్వం అర్చకుల పట్ల అవలంభిస్తున్న నిర్లక్ష్యానికి, దేవాలయంలో పని చేస్తున్న కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నందుకు, ప్రభుత్వం స్పష్టమైన పోలసీ పెట్టుకుని వాళ్ల సంక్షేమానికి పని చేయనందుకు, ప్రభుత్వ వైఖరికి నిరశనగా నేను వాకవుట్ చేస్తున్నాను.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు చెప్పారు, హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌లో జరుగుతున్న అక్రమాలను, అన్యాయాలను చెక్ చేయడానికి 2006 ఏప్రిల్ 20వ తేదీ నుంచి ఇ.ఆర్.పి. సిస్టంను ప్రారంభించామని చెప్పారు. చాలా మంచి విషయం. ఎందుకంటే, ఈ హైదరాబాదు నగరంలో దాదాపు 2700 కిలోమీటర్ల రోడ్లు వేశారు. దాదాపు వెయ్యికోట్ల రూపాయల బడ్జెటు. ఇది చాలా మంచి డెసిషన్. కాని ఇంప్లిమెంటు చేయడంలో చాలా వెనుకబడి ఉన్న విషయం మీ దృష్టికి తెస్తున్నాను. ఈ సిస్టం ద్వారా చేసేది మంచి ఉద్దేశ్యమే. కాని మునిసిపల్ కార్పొరేషన్‌లో పని చేయకుండానే చేసినట్లు బల్దియాలో నిధులు స్వాహా చేస్తున్నదానిని అరికట్టడానికి ఇ.ఆర్.పి. సిస్టంను అమలు చేయడం చాలా అవసరం. ఎందుకంటే అన్ని చోట్లా చాలా రకాల పనులు జరుగుతున్నాయి. వాటినన్నింటినీ అధికారులు పర్యవేక్షించాలంటే చాలా ఇబ్బందికరం. ఈ సిస్టం ద్వారా ఎలా అమలు చేయబోతున్నారో మంత్రి గారిని చెప్పమని అడుగుతున్నాను.

అదే విధంగా ఆస్తి పన్ను విషయంలో కూడా ఒక్కొక్కరికీ ఒక్కొక్క రకంగా సిస్టం సరిగా లేక రకరకాలుగా చేయడం వల్ల ప్రజలకు ఇబ్బంది వస్తోంది. దానిని ఈ సిస్టం ద్వారా ఎలా అరికట్టబోతున్నారు? ఇప్పటివరకూ బల్దియాలో చేపట్టిన పనులను నిఘా విభాగం ద్వారా ఇ.ఆర్.పి. సిస్టం ద్వారా ఏ పద్ధతిలో చేయబోతున్నారో కూడా చెప్పమని మనవి చేస్తున్నాను. ఎందుకంటే, హైదరాబాదు నగరంలో పార్కుల్లో గాని, రోడ్ల విషయంలో గాని వివిధ రకాల పనులు చేయకుండానే చేసినట్లు చూపుతున్న సందర్భాలు చాలా ఉన్నాయి. దానిని ఎలా అరికట్టబోతున్నారు?

దయచేసి అర్థం చేసుకోవాలి. హైదరాబాదులో స్టేట్ గవర్నమెంటు బడ్జెటులో వెయ్యి కోట్ల రూపాయలు బడ్జెటు ఉన్న సంస్థ ఎం.సి.హెచ్. అక్కడ జరుగుతున్న కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా చూడవలసిన బాధ్యత శాసన సభ్యులుగా మా మీద ఉంది. అందుకోసం ఇవన్నీ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఉదాహరణకు, ఇప్పటి వరకూ ఏ పని ఎప్పుడు స్టార్టు చేస్తున్నారు? ఎప్పటిలోగా పూర్తి చేస్తున్నారు? పేమెంటు ఎప్పుడు ఇచ్చారు? రోడ్లు వేయకుండానే వేసినట్లు చాలా సందర్భాలలో అప్పుడప్పుడు ఫిర్యాదులు వస్తున్నాయి. వీటినన్నింటినీ ఆలోచించి, ఇ.ఆర్.పి. సిస్టం లో ఏమి చేయబోతున్నారు? చర్చించవలసిన అవసరం ఉంది. మంత్రి గారిని చెప్పాల్సిందిగా కోరుతున్నారు.

جناب محمد ممتاز احمد خان ۔ میونسپل کارپوریشن آف حیدرآباد کی جانب سےERP اسکیم جاری کی گئی ہے لیکن آج تک بھی صحیح طریقہ سے اس اسکیم پر کام نہیں ہورہاہے۔ بہت سارے کام ایک ایک سال بعد شروع ہوئے ہیں۔ ابھی ہمارے ساتھی مال ریڈی رنگا ریڈی نے کہا کہ بہت سارے ورکس منظور ہونے کے بعد وہ کام نہیں ہوئے ہیں لیکن بل پاس کروایا جارہا ہے۔ کوئی بھی کام کیلئے tender طلب نہیں کیا جارہاہے۔ 50% کام وقت پر شروع نہیں ہورہے ہیں بلکہ ڈسٹ بین میں ڈال دیا جارہاہے اور پھر یہی کاموں کیلئے دوبارہ tender طلب کیا جارہا ہے۔ ایم۔ایل۔اے۔حلقہ کی ترقی کیلئے 50 لاکھ روپئے گورنمنٹ کی طرف سے دیاجارہا ہے اور انچارج منسٹر صاحب کی جانب سے 50 لاکھ روپے دیئے جارہے ہیں۔ اس طریقہ سے ہر حلقہ اسمبلی کیلئے ایک کروڑ دیئے جارہے ہیں۔ عوام کو گمراہ کرنے کیلئے بعض اخبارات میں یہ نیوز دی جارہی ہیکہ کوئی بھی کام نہیں ہورہاہے۔ 50 لاکھ روپے ایم۔ایل۔اے۔ حلقہ کیلئے اور 50 لاکھ روپے انچارج منسٹر صاحب کے ذریعہ دیئے جاتے ہیں اس طریقہ سے ایک رکن کے حلقہ کے لئے ایک کروڑ روپئے کاموں کیلئے دیئے جارہے ہیں پر یہ پیسے صرف Basis Amminities کیلئے دیئے جارہے ہیں۔ اس تعلق سے متعلقہ منسٹر صاحب سے یہ مطالبہ ہے کہ اس E.R.P. System کو صحیح طریقہ سے روبعمل لائیں۔ سمنٹ مہنگی ہونے کی وجہ سے چھ مہینوں سے کوئی کام نہیں ہورہے ہیں۔ کوئی بھی کام ایک سال گزرنے کے بعد بھی کام مکمل نہیں ہورہا ہے ۔

---

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, రంగారెడ్డి గారు చెప్పినట్లు అవకతవకలు నివారించి, ఏ విధమైన పొర బాట్లు జరగకుండా చూడటానికే ఈ ఇ.ఆర్.పి. సిస్టంను ప్రవేశ పెట్టడం జరిగింది. ఇది చాలా మంచిగా జరుగుతోంది.

రెండవది, రంగారెడ్డి గారు గాని, ఖాన్ గారు గాని చెప్పినట్లు, పనులు చేయకుండానే బిల్లులు చేస్తున్నారని, బిల్లులు ఇచ్చిన చోటనే రెండోసారి చేస్తున్నారని చెబుతున్నారు, అది వాస్తవం కాదు. సభ్యుల దృ ష్టిలో స్పెసిఫిక్‌గా ఉంటే, రిటెన్‌గా రాసి ఇస్తే తప్పకుండా దాని మీద ఎంక్వయిరీ చేయించి, విచారణ చేసి, తప్పకుండా వారిచ్చిన సమాచారం ప్రకారం గట్టి చర్య తీసుకోవడం జరుగుతుంది.

ఇంకా, భారతదేశంలోనే ఇది మొట్టమొదటిసారిగా మన కార్పొరేషనులో ప్రవేశపెట్టడం జరిగింది. ఏప్రిల్ 20, 2006 నుండి ఈ సిస్టం అమలు జరుగుతోంది. తర్వాత, బొంబాయి, కలకత్తా వారు ఈ అమలును ఆదర్శంగా తీసుకుని ఈ సిస్టంను ప్రవేశపెడుతున్నారు. అందుచేత ఏ విధమైన అవకతవకలూ జరగడం లేదని మనవి చేస్తున్నాను. జరగకూడదనే ఈ సిస్టం ఉద్దేశ్యం. స్పెసిఫిక్‌గా వారి వద్ద సమాచారం ఉంటే, ఇస్తే, తప్పకుండా విచారణ జరిపించి చర్య తీసుకుంటాము.

శ్రీ ఎం. ఎ. గఫూర్ : అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని అడిగేది, ప్రధానంగా మన హైదరాబాదు నగరం ఆంధ్రప్రదేశ్‌కు చక్కని నగరం. ఈ హైదరాబాదులో ఇటువంటి అవకతవకలను అరికట్ట లేకపోతే మనకు ఇబ్బంది కలుగుతుంది. ఈ సిస్టంను ప్రవేశ పెట్టినందుకు మేము అభినందిస్తున్నాము. కాని ఈ సిస్టంలో ఉద్దేశ్యాలు అమలు కావడం లేదు. ఆ పరిధిలోకి వాటిని తీసుకురావడం లేదు. వెయ్యి కోట్ల బడ్జెటును ఈ సిస్టం ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకురండి. దీనిని ఏ రోజు ప్రారంభించి, పూర్తి చేశారు?

చేయకపోతే ఎందుకు చేయలేదు? కాంట్రాక్టర్లు చేయడం లేదా అధికారులు చేయడం లేదా? దీనికి సంబంధించిన బడ్జెటును ఇ.ఆర్.పి. సిస్టం ద్వారా హైదరాబాదు నగరంలో ఉన్న ప్రజలకు అందించడానికి అవకాశం ఉంది కాబట్టి ఈ సిస్టంను పకడ్బందీగా అమలు చేస్తే ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను. హైదరాబాదు నగరానికి కేటాయించిన బడ్జెటును ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఎప్పటిలోగా ఈ సిస్టంను ఎట్లా ప్రవేశ పెడతారో చెప్పండి.

ఉ.9.20

శ్రీ కోనేరు రంగారావు :- అధ్యక్షా, ఈ సిస్టమ్ వల్ల, మంచి జరుగుతుందనే ప్రవేశపెట్టాము. ఇది అమలై సంవత్సరం కూడా కాలేదు. అవకతవకలు జరుగకుండా ఉండాడానికి మంచిగా నిర్వహించడానికి, మహానగరంలో ఈ సిస్టమ్ ప్రవేశపెడితే బాగుంటుందని, వందల కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రజల అవసరాల కోసం పనిచేస్తున్నాము. అవకతవకలు లేకుండా చూడాలనే ఈ.ఆర్.పి సిస్టమ్‌ని తీసుకురావడం జరిగిందని, పూర్తి స్థాయిలో మార్చ్ 31,2007 నుండి అమలు చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గతంలోఅవకతవకలు జరిగి ఉండవచ్చు. అవి జరగకుండా ఉండానికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాము. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన తరువాత అవకతవకలు జరగడం లేదు. భవిష్యత్తులోకూడా ఎటువంటి అవకతవకలు జరుగకుండా చర్యలు తీసుకొంటాము.

## ఎన్.జి.ఓలు నిధులను దుర్వినియోగ పరచుట

ప్రశ్న నెం.53(6605)

శ్రీ జి. కిషన్‌రెడ్డి – గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, ఉపాధికల్పన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలోని ప్రభుత్వేతర సంస్థలు విదేశీ సంస్థలతో పాటుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖల నుండి గ్రాంట్లుగా కోట్లాది రూపాయల సహాయాన్ని పొందుతున్న విషయం వాస్తవమేనా :

ఆ) కొన్ని ప్రభుత్వేతర సంస్థలు నిధులను కేటాయించిన ప్రయోజనం కోసం ఉపయోగించకుండా ఇతర పనులకు మళ్లించడం ద్వారా నిధులను దుర్వినియోగం చేస్తున్న విషయం వాస్తవమేనా :

ఇ) ఆ సంస్థలు ఈ నిధులను ఖర్చు చేస్తున్నట్టి విధానం, ఆ నిధులను ఏ పథకాల కోసం ఖర్చు చేస్తున్నారో అట్టి పథకాల వివరాలకు సంబంధించిన ఖచ్చితమైన సమచారాన్ని, సంస్థలకు అందుతున్న నిధులపై నియంత్రణను ప్రభుత్వం కలిగి ఉన్నదా, అయితే, ఆ వివరాలు ఏమిటి?

ఈ) అవకతవకలకు పాల్పడుతున్నట్టి ప్రభుత్వేతర సంస్థలను గుర్తించి, చర్యలు చేపట్టడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, ఉపాధికల్పన శాఖ మంత్రి (శ్రీ డి. శ్రీనివాస్)ః**

అ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలోని వివిధ శాఖల నుండి విదేశీ సంస్థల నుండి ప్రభుత్వేతర సంస్థలు నిధులను పొందుతున్నాయి.

ఆ) లేదండి.

ఇ ) నిర్దిష్ట కార్యక్రమాలను అమలు చేయడానికి ఎన్.జి.ఓ. లకు తాము విడుదల చేసిన నిధుల వినియోగాన్ని రాష్ట్ర ప్రభుత్వ శాఖలు క్షుణ్ణంగా పర్యవేక్షిస్తున్నాయి. విదేశీ దాతల నుండి ఎన్.జి.ఓ. లకు అందిన నిధులపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి సమాచారం, నియంత్రణ లలేదు.

ఈ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జి. కిషన్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాచారంలో అసలు వివరాలేమీ లేవు. నిధులను దుర్వినియోగం చేస్తున్న విషయం వాస్తవమేనా, అనినేను స్పష్టంగా అడిగాను. మంత్రి గారు లేదని సమాధానం చెప్పారు. అవకతవకలకు పాల్పడుతున్నట్టి ప్రభుత్వేతర సంస్థలను గుర్తించి, చర్యలు చేపట్టడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి అని అడిగితే, ప్రశ్న ఉత్పన్నం కాదని చెప్పారు. ఈరోజు గ్రామీణాభివృద్ధి, రూరల్ హౌసింగ్ కోసం ఎన్‌జిఓ ల ద్వారా ఎంత వినియోగం జరిగింది? ఎంత దుర్వినియోగం జరిగింది. వాటర్ ల్యాండ్ డెవలప్‌మెంట్ స్కీమ్ ద్వరా ఎంత వినియోగం జరిగింది, ఎంత దుర్వినియోగం జరిగింది. రూరల్ శ్యానిటేషన్ ప్రోగ్రాం క్రింద ఇప్పటి వరకు ఎన్ని నిధులు వచ్చాయి. దాంట్లో రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చు చేసింది. ఎన్.జీ.ఓ. లకు ఎంత నిధులు ఇస్తున్నారు. నిజంగా మీరు ఇచ్చిన కార్యక్రమాలకే ఖర్చు జరిగిందా. రూరల్ డ్రింకింగ్ వాటర్ క్రింద, ఎన్.జీ.ఓల ద్వారా ఎంత ఖర్చు చేశారు. నేచురల్ రిసోర్సెస్ వాటర్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం క్రింద రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఎన్.జి.ఓ. ల ద్వారా ఎంత ఖర్చు చేశారు. వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ క్రింద ఎంత ఖర్చు చేశారు. పేదరిక నిర్మూలన, లైవ్‌లీహుడ్ ప్రోగ్రాం క్రింద ఈ రోజు జాతీయ, అంతర్జాతీయ నిధులు పెద్ద మొత్తంలో దుర్వినియోగం జరిగిన విషయం మీ దృష్టికి వచ్చిందా. పై రెండు అంశాల్లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదరికాన్ని లేకపోతే వారిలో ఉన్న సామాజిక అసమానతలను దృ ష్టిలో పెట్టుకొని పెద్ద ఎత్తున ఎన్.జీ.ఓ.ల నుండి వస్తున్న డబ్బుని ఆధారంగా చేసుకొని ఒక పథకం ప్రకారం మత మార్పిడులను చేస్తున్నారు. వ్యక్తిగతంగా మతం మార్చుకొంటే అభ్యంతరం లేదు. ఈ దేశంలో ఉన్న పేదరికం, నిరక్షరాశ్యత, నిరుద్యోగం వంటి సమస్యలను అడ్డం పెట్టుకొని, పెద్దఎత్తున విదేశీ సంస్థలు ఒక పథకం ప్రకారం విదేశాల నుండి వస్తున్న డబ్బు ద్వారా సామూహిక మతమార్పిడులు చేస్తున్నారు. మత మార్పిడులు చేసుకొన్న వారికి, సెకిళ్లు, గొర్రెలు, పాడి పశువులు వంటి వాటిని ఇచ్చి పేదరికాన్ని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. ఇది దుర్వినియోగం క్రింద వస్తుందా. ఇతర దేశాల నుండి, ఇతర రాష్ట్రాల నుండి దేశాల నుండి వస్తున్న డబ్బు మతమార్పిడులకు వాడవచ్చా ప్రభుత్వం చెప్పాలి. మత మార్పిడులు చేయడం చట్టబద్ధమేనా? ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటో చెప్పాలి. ఇతర దేశాల నుండి పెద్దఎత్తున డబ్బు తీసుకొని, ఇతర రాష్ట్రాలకు ట్రెయిన్ మొత్తాన్ని బుక్ చేసుకొని రాజస్థాన్ రాష్ట్రానికితీసుకువెళ్లి అది మత మార్పిడులు చేసి, తీసుకువచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో వివిధ స్కీమ్స్ కోసం జాతీయ, అంతర్జాతీయ నిధులు ఎన్ని వచ్చాయో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, ఏదో సందర్భంలో ఈ సభలోనే ఈ చర్చ ఇదివరకు జరిగింది. ఇతర దేశాల నుండి ఎన్.జీ.ఓ. లకు డబ్బు వస్తున్న మాట వాస్తవం. అయితే, రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదు. దానిపై ప్రభుత్వానికి నియంత్రణ కూడా లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కొన్ని డిపార్టుమెంట్స్ డైరెక్టుగా కొన్ని ఎన్.జి.ఓ.ల కోఆర్డినేషన్‌తో పని చేస్తున్నాయి. ఆ సంబంధిత డిపార్ట్‌మెంట్స్ డైరెక్టుగా కానీ ఎన్.జి.ఓ.తో పనిచేస్తున్నాయి. ఆ సంబంధిత శాఖ లు There is nothing like supervising on the Non-Government Organisation. ఇది వరకు వాటర్ షెడ్ ప్రోగ్రామ్‌లో వి.ఐ.ఏ.ల ద్వారా

దాన్ని యింప్లిమెంట్‌కి ఇచ్చే వారం. 2003-04వ సంవత్సరంలో గవర్నమెంట్ ఆఫ్ ఆండియా, హర్యాలి గైడ్‌లైన్స్ వచ్చిన తరువాత, అవి గ్రామ పంచాయితీలకు ఇవ్వడం జరుగుతోంది. మా శాఖ ద్వారా ఏ ఒక్క రూపాయి ఎన్.జిఓ.లకు ఇచ్చే ప్రశ్న ఉత్పన్నం కాదు. వీటిని అదుపులోతేవాలతన్న ఉద్ధేశ్యంతో ఇటీవల ప్రభుత్వం తరపున జి.ఓ. ఎన్.జి.ఓ. కో-ఆర్డినేషన్ కమిటిని ఫారమ్ చేసి స్వయంగా ముఖ్యమంత్రి గారే దీనికి ఛైర్మన్‌గా పెట్టి ప్రయత్నం చేయడం జరుగుతోంది. ఈ యాక్టివిటీలను మేనేజ్ చేయాలని చేయాలన్న ఉద్ధేశ్యంతో, దాని వల్ల చేసే ప్రయత్నమే తప్ప మనకు నియంత్రణ చేసే అధికారం లేదు. దీనిని మన పరిధిలోకి తీసుకురావడానికి కనీసం, సమాచారమైనా ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కమిటి ద్వారా కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రయత్నం చేయాలన్నది ప్రభుత్వ ఉద్ధేశ్యం.

శ్రీ జి. కిషన్ రెడ్డి :- అధ్యక్షా, రాష్ట్రానికి ఎన్ని నిధులువస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్ని నిధులు వస్తున్నాయి, ఇతర దేశాల నుండి ఎన్ని నిధులు వస్తున్నాయి. ఆ నిధులు నిర్ధేశించిన కార్యక్రమాలకే ఖర్చు చేస్తున్నారా? లేదా? అంతర్జాతీయ ఫండింగ్ ఏజన్సీ ద్వారా వచ్చిన నిధులు ఎట్లా వినియోగమౌతున్నాయి. ఏ ఉద్ధేశ్యం కోసం ఫండింగ్ చేస్తున్నారు. ఈ సమాచారాన్ని చూడడానికి సి.ఐ.బి. (స్పెషల్ ఇన్‌వెస్టిగేటింగ్ బ్యూరో) సేకరిస్తున్నది. దాని ద్వారా కో-ఆర్డినేట్ చేసుకొని చేస్తున్నారా? రూరల్ డెవలప్‌మెంట్ ద్వారా హోం డిపార్ట్‌మెంట్ కో-ఆర్డినేట్ చేసి నిధులు దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నదా. అంతర్జాతీయ ఫండింగ్ ఏజన్సీ ఉద్ధేశ్యాలకు విరుద్ధంగా ప్రభుత్వం అమలు జరుపుతున్న ఎన్.జి.ఓ.లపై ఏమి చర్యలు తీసుకొంటోంది. ఈ విషయాలపై మంత్రిగారు చెప్పడం లేదు. కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న అనేకమైన సంస్థలు కూడా పెద్ద ఎత్తున ఎన్.జి.ఓ. లు దుర్వినియోగం చేస్తున్నారు. ఆ విషయం చెప్పడం లేదు. కేంద్ర ప్రభుత్వం నురిచ వచ్చిన నిధులు దుర్వినియోగం జరుగుతున్నాయి. అది పట్టించుకోకుండా ఇతర దేశాల నుండి వస్తున్న నిధులతో సామూహిక మత మార్పిడులు చేస్తుంటే ఈ రోజు ఇక్కడ ఉన్న వారు ఆలోచన చేయాలి. దీని గురించి ఈ నిధులు రాకుండా ఆపడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటోందో చెప్పాలి.

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, చాలా క్లియర్‌గా చెప్పాను. డైరెక్టుగా డిఫరెంట్ ఎన్.జి.ఓ. లకు వివిధ దేశాల ద్వారా ఫండింగ్ వస్తున్నది. అవి సహజంగా దేని క్రింద వస్తున్నాయో, ఆ యాక్టివిటిల ద్వారానే తెలుస్తుంది. వారి ఉద్ధేశ్యం అభివృద్ధి గురించి బీద వారికి సహాయం చేయడం కోసం, వివిధ కార్యక్రమాలు చేయడానికి ప్రజాహిత కార్యక్రమాలు చేయడానికి డబ్బు వస్తుంది. అంతకు మించి వేరే కాదు. సంబంధిత శాఖలు ఏవైతే ఉన్నాయో, వారు ఎన్.జి.ఓ.లతో కో-ఆర్డినేట్ చేసుకొని యాక్టివిటీలు చేస్తున్నారు. ఆ డిపార్ట్‌మెంట్సే వాటిని సూపర్‌వైజ్ చేస్తున్నాయి.

ఉ.9.30

అయితే, కిషన్ రెడ్డి గారు ఊరికే పనికి రాని అనుమానాల కంటే, ఏవైనా స్పెసిఫిక్‌గా , ఫలానా చోట ఈ విధంగా పొరపాటు జరిగిందని మాకు చెబితే, సంబంధిత అధికారులు సమాధానం చెబుతారు. అయినప్పటికీ ఓవరాల్‌గా దీనికి సంబంధించిన సూపర్‌విజన్‌కు ఒక కమిటీని ఫార్మ్ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారు ఛైర్మన్‌గా ఉండి తద్వారా వాటిని పరిరక్షించడం జరుగుతుందని నేను చాలా క్లియర్‌గా చెప్పాను. అయినా వారు అనవసరమైన అపోహాలు పడుతున్నారు. ఏవైనా స్పెసిఫిక్‌గా ఉంటే తెలియజేయండి. Yes we will definetely verify. తప్పకుండా ఎంక్వయిరీ చేసి తగిన ఇన్ఫర్మేషన్ వారికి ఇస్తాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి : రాష్ట్రంలో విదేశాల నుండి వస్తున్న డబ్బు దుర్వినియోగం జరిగినటువంటి అనేక సంఘటనలు పోలీసు స్టేషన్‌లో రిజిష్టరు చేయడం జరిగాయి. కేసులు కూడా పెట్టాము. ఎక్కడైతే డబ్బు తీసుకు వస్తున్నారో అక్కడ వాటర్ డెవెలప్‌మెంట్‌కో, ఇతరత్రాలకనో డబ్బు తీసుకు వచ్చినా, దానితో మత మార్పిడులు చేస్తూ ఉంటే, మేము పోలీసు స్టేషన్సులో కేసులు కూడా పెట్టడం జరిగింది. ఈ రోజు చాలా కేసులు ఉన్నాయి. ఈ విషయం హోం మినిష్టరు గారిని అడగండి. ఆ విధంగా మేము చాలా కేసులు స్పెసిఫిక్‌గా పెట్టాము. నిజామాబాద్ జిల్లాలో ఏ విధంగా జరిగిందో మేము చెప్పాము. ఈ రోజు చాలా ప్రాంతాలలో డబ్బు తీసుకు వచ్చి , పేద ప్రజలను మభ్య పెట్టి మత మార్పిడులు చేస్తున్నారు. దీనిని ఈ విధంగా మనం చూస్తూ కూర్చోవడం ఎంత వరకు సమంజసం? ఇందులో పెద్ద ఎత్తున విదేశీదారుల కుట్ర ఉంది. దీనిని మనం అడ్డుకోవాలి. ఆ విధమైన బాధ్యత మనకు ఉంది. ఇది సెక్యులర్ కంట్రీ. లౌకిక దేశం .

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, వారికి ఏదో సబ్జెక్టు మీద స్పెసిఫిక్ ఇన్ఫర్మేషన్ ఉంది అని చెబుతున్నారు. ఆ స్పెసిఫిక్ ఇన్ఫర్మేషన్ పెట్టి సంబంధిత మంత్రికి ప్రశ్న వేయమనండి. జవాబు రాబట్టమనండి. మీ అనుమానాలు వేరు. మీరు ఏవో యాక్టివిటీలు, మత మార్పిడులు జరుగుతున్నాయని అంటున్నారు. పోలీసు కంప్లైంట్సు ఇచ్చాము అంటున్నారు. మరి అలాంటి విషయంలో నన్ను ప్రశ్నించి, నన్ను సమాధానం చెప్పమంటే నేను జవాబు ఎలా చెబుతాను అధ్యక్షా? Nothing is mentioned in this. No specific thing is there. It is a general question. I have answered it. Let him also put a specific question and try to extract answer from the Government.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారిని గుండెల మీద చేయి వేసుకుని చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్: కిషన్ రెడ్డి గారూ మీరు అడిగిందే నాలుగు సార్లు అడుగుతున్నారు. మినిష్టరు గారు సమాధానం ఇచ్చారు. Now as mentioned it is 9.30. The Question Hour is over. It is closed. Kishan Reddy garu, you please sit down.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ఒక విషయం చెబుతాను. I take strong objection to the Hon'ble Member's remark. వారు గుండెల మీద చేతులు వేసుకుని చెప్పమంటున్నారు. ఇక్కడ ఉన్న మంత్రులు ఒక రెస్పాన్స్‌బిలిటీతో జవాబులు చెబుతున్నారు. We have to take note of secrecy. ఆ విధంగా వారు మాట్లాడటం కరెక్టు కాదు. For his information i am telling him బిఐఎ ఏజెన్సీల ద్వారా జరిగే పని పూర్తిగా క్లోజ్ అయిపోయింది. ఇప్పుడు గ్రామ పంచాయితీల ద్వారా జరుగుతున్నది. రూరల్ డిపార్ట్‌మెంట్ చేయడం వల్ల వారు చెప్పింది కాదు. ఈ ప్రశ్న ఉత్పన్నం కానేకాదు.

MR. SPEAKER : As I said, it is 9.30. The Question Hour will be closed. We will take up Zero Hour. The rest of the questions are deemed postponed. They would be taken up at a later date. Now we will go to the Zero Hour.

## నక్షత్రపు గుర్తుగలేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము -1)

## సభా కార్యక్రమము

శ్రీ కె. వెంకట్రావు (ఉణుకూరు) : అధ్యక్షా, ప్రతి రోజూ 9.30 అయిపోయిన తర్వాత సింగిల్ సప్లిమెంటరీ లను ఎలవ్ చేసే వారు. ఈ రోజు సడన్‌గా క్వశ్చనవర్ అయిపోయింది అన్నారు. మిగతా క్వశ్చన్స్ పోస్టుపోను చేస్తున్నామని అన్నారు. బిఏసి లో ఈ నిర్ణయం తీసుకున్నారా? ఆల్ పార్టీలతో మాట్లాడారా? ఎలా దీనిని క్లోజ్ చేస్తున్నారు? మాకు క్లారిఫై చేస్తారా? ముఖ్యమైన క్వశ్చన్ ఉంది. అందువల్ల దీనిని పోస్టుపోను చేస్తున్నారన్న అనుమానం రాకుండా నివృత్తి చేయవలసిన అవసరం తమకు ఉంది.

మిస్టర్ స్పీకర్ : కళా వెంకట్రావు గారూ హౌస్ మొదలవగానే నేను ఈ విషయాన్ని హౌస్‌లో అనౌన్సు చేశాను. బహుశా అడ్జర్న్‌మెంట్ మోషన్స్ టైం లో మీరు వినలేదు కాబోలు. ఈ రోజు రిప్లై ఉంటుంది. తర్వాత 610 జి.ఓ ఉంది. ఇవన్నీ ఈ రోజు చర్చ పూర్తి కావాల్సి ఉందని చెప్పడం జరిగింది. కొందరు సభ్యులు జీరో అవర్ రావడం లేదని చెబితే, నేను ఉదయం 9.30 గంటలకు క్వశ్చనవర్ పూర్తి చేసి, దాని తర్వాత జీరో అవర్ , తర్వాత రిప్లై ఉంటుంది అని అన్నాను. తర్వాత 610 జి.ఓ చర్చ జరుగుతుంది అన్నాను. మీ ప్రశ్నలు ఏవీ డీమ్డ్ హావ్ ఆన్సర్డ్ కాదు. నేను ఏదయితే చెబుతున్నానో మీరు వినాలి. అవి పోస్టుపోను చేయడం జరిగింది. I said they are postponed to a later date, now what is that you want to submit? డి.ఎల్. రవీంద్రా రెడ్డి, రాజశేఖర్ గారూ మీరు లేవనెత్తిన క్వశ్చన్స్ మరొక రోజుకు పోస్ట్‌పోన్ చేయడం జరిగింది.

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు) : అధ్యక్షా, క్వశ్చన్‌కి 10-15 సప్లిమెంటరీలు ఇచ్చే వారు. ఇప్పుడు 3 క్వశ్చన్స్ అవగానే టైం అయిపోయిందని అంటే ఎలాగండీ. ఇది రైతాంగానికి సంబంధించిన, వారి ఆత్మహత్యలకు సంబంధించిన ప్రశ్న ఇది. ముఖ్యమైన ప్రశ్న . మాకు సమయం ఇవ్వండి.

MR. SPEAKER : I will decide.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి (మైదుకూరు): అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సమస్య. ప్రధాన మంత్రి గారు ఒక ప్యాకేజ్ ఇచ్చారు. దానికి సంబంధించి....

మిస్టర్ స్పీకర్ : రవీంద్రా రెడ్డి గారూ , ప్రశ్న ఇంపార్టెంట్ కాదు అని కాదు. I did not say deemed answered. I said they are deemed postponed. Now Zero Hour.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి : అధ్యక్షా, మీరు పద్ధతి ప్రకారం పోతామంటే నాకు అభ్యంతరం లేదు. రైతుల ఆత్మహత్యలకు సంబంధించిన విషయం . పోస్టుపోన్ చేసినటువంటి దానిని రేపు ఉదయం ఖచ్చితంగా ఫస్ట్ క్వశ్చన్‌లా వచ్చేలా మీరు చూడాలి.

మిస్టర్ స్పీకర్ : మీరు కూర్చోండి. నేను ఈ రోజు ఉదయం 9.30 గంటలకు క్వశ్చనవర్ క్లోజ్ చేస్తానని చెప్పాను. ఈ రోజు ఎజెండా ఈ విధంగా ఉందని చెప్పాను. నేను ఈ ప్రశ్నలను అన్నిటిని పోస్టుపోను

చేశామని చెప్పాను.   పోస్టుపోన్డ్ క్వశ్చన్స్ అన్నీ ఈ హౌస్‌లో నే వస్తాయి.  They  will come up during this Session only

శ్రీ కె. వెంకట్రావు :  సార్, ఎలాంటి పరిస్థితిలో కూడా అడ్జర్న్‌మెంట్  మోషన్స్ ఏమి ఇచ్చినా, ఇవ్వకపోయినా, క్వశ్చనవర్  పోస్టుపోను చేయడం అసెంబ్లీ చరిత్రలో ఇంతవరకూ లేదు.

MR. SPEAKER :  Can you repeat again what you have said?

శ్రీ కె. వెంకట్రావు :  తమరు  ముందు చెప్పాము అంటున్నారు.   కానీ అప్పోజిషన్ పార్టీ కన్సిడరేషన్ తీసుకుని చెప్పాలి గానీ , ఇప్పుడు చాలా ఇంపార్టెంటు క్వశ్చన్స్ ఉన్నాయి.   అందరూ ప్రిపేర్ అయి వచ్చారు. సింగిల్ సప్లిమెంటరీ ఎలవ్ చేయలేదు.   ఇదివరకు  లేని , ఎప్పుడూ జరగని ఆనవాయితీని  తమరు ఒక్కరోజులో ఇలా చేయడం  ఎలా సార్?

మిస్టర్ స్పీకర్ :  నేను ఈ హౌస్ స్టార్ట్ కాగానే   అనౌన్సుమెంటు చేశాను.   అప్పుడు  none of you objected.   నేను చాలా స్పష్టంగా చెప్పాను.  ఉదయం   9.30  అవగానే  క్వశ్చనవర్ క్లోజ్ చేస్తానని చెప్పాను. తర్వాత జీరో అవర్ టేకప్ చేస్తామని, తర్వాత కొనసాగుతున్న చర్చకు ఈ రోజు రిప్లై పూర్తి చేయించి, తర్వాత 610 జి.ఓ చర్చ మొదలు పెడతామని స్పష్టంగా చెప్పాను. నేను అనౌన్సు మెంటు ఏదో బయట చేయలేదు. I have made it abundantly clear  that the questions are only postponed they are not deemed answered.
ఉ.9.40

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ (మేడ్చల్): అధ్యక్షా, మా రిక్వెస్టు ఒకటి,  మనకు సెషన్ 4 రోజులు వుంటుంది. ఇంతకుముందు  చాలా క్వొశ్చన్సు పోస్టుపోన్డ్ ఉన్నాయి. అవి అన్నీ కూడా ఎప్పుడు వస్తాయో తెలియదు. 9.30 తరువాత సింగిల్ సప్లమెంటరీ తీసుకుంటున్నారు.   మిగిలిన వాటిని సింగిల్ స్లమెంటరీ తీసుకుంటే అరగంటలో అయిపోతాయి. మీరు మొదటే  చెప్పినట్టుగా చెబుతున్నారు. మీరు ప్రతిసారి రోజు చెబుతున్నట్టుగానే ఈ రోజు చెబుతున్నారని అనుకున్నాము. ఈ రోజు అమలు చేస్తారని మేము అనుకోలేదు, అదే డిఫరెన్సు మాకు.

MR.SPEAKER : So you are not taking the Speaker's announcement seriously. స్పీకర్‌గారు ఇలా చెబుతావుంటారు,  మేము చేస్తూనే వుం టాము అన్నట్టు అయిపోయే, ఇది బాగుండదు కదా,

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా,  ఎవ్విరిడే జరుగుతుంది, ఈ రోజు అదే జరుగుతుంది.

MR. SPEAKER :  I do not want to stop you.  నేను ఈ రోజు చెప్పింది ఎట్టి పరిస్థితులలో ఇంప్లిమెంటేషన్ ఎందుకు చేస్తున్నాము అనేది, మీ సౌకర్యం కొరకు, మీరు అడిగారు మాకు జిరో అవర్ రావడం లేదు, మిగతా ఇష్యూస్ రావడంలేదు అని కాబట్టి ఈ పద్దతుల్లో అయితే ఇవి అన్ని  రావడానికి వీలు వుంటుంది. ఈ హౌస్‌లో ఎనౌన్సు చేశాను.  Silence of you was taken as approval. రవీంద్రారెడ్డిగారు ఈ ప్రశ్న మళ్లీ టెకప్ చేద్దాము. During this Session only it will come up.  మీ ముందు క్లియర్‌గా ప్లేస్ చేశాను. You see the issue before the House is,  if you want single supplementary I can take up

or if you want to close I can postpone the Question to a later date and take up the Zero Hour....... O.K. we will post the questions to a later date and take the Zero Hour now.

## జీరో అవర్

శ్రీ ఎస్. మారుతి: అధ్యక్షా, వెల్ఫేర్ హాస్టల్సులో ఎంత నిర్లక్ష్య వైఖరీ వుంది అంటే ఇప్పుడు హాస్టల్సు అన్నిటిలో కూడా జవాబుదారి లేకుండా వార్డెన్సు, మ్యాట్రిన్సు ఉండడంలేదు. అటెండెన్సు లేదు. బోగస్ అటెండెన్సు ఎంట్రీ చేస్తున్నారు. 60 శాతం పిల్లలు హాజరు లేదు. నెంబరు ఎక్కువ చేసి చూపుతున్నారు. దీనికి ఎంక్వైరీ అవసరం వున్నది. నిన్న నాయోజకవర్గం చొప్పదండిలో 10 హాస్టల్సు వుంటే 7 హాస్టల్సు వెరిఫై చేశాను. దాంట్లో నూటికి 60 శాతం పిల్లలు లేరు వట్టి అటెండెన్సు పెడుతున్నారు. చొప్పదండిలో అయితే వార్డెన్ చెబుతున్నారు మాకు ఇచ్చే ఎమౌంట్ సరిపోవడం లేదు కాబట్టి మేము ఎక్కువ మందిని చూపెడుతున్నాము. నేను వెరిఫై చేస్తే 40 శాతం లోకల్ వాళ్లు వెళ్లిపోయినారని చెబుతున్నారు. మ్యాట్రిన్సు ఎక్కడ లేరు, ప్రభుత్వ బిల్డింగ్స్ లేవు, మూమెంటు రిజిష్టర్ లేదు పిల్లలు ఎక్కడికి వెళుతున్నారో రాసి వెళ్లడంలేదు. చొప్పదండిలో ఎస్.సి. హాస్టల్‌లో వార్డెన్ జైపాల్‌రెడ్డిగారు ఉన్నారు. 7హాస్టల్సులో ఎక్కడా వార్డెన్స్ లేరు, చలికాలం బెడ్ షీట్సు లేవు, రామడుగు, గంగధర్ మొత్తం హాస్టల్సులో గరల్సు 10వ తరగతి వరకు ఉన్నారు. అక్కడ వాచ్‌మెన్ సెక్యూరిటి కూడా లేదు.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము, సంబందిత మంత్రిగారికి చెప్పి దానిని అటెప్టు చేస్తాము.

డా.జి.విజయరామారావు: అధ్యక్షా, మెదక్ జిల్లాలో తుప్రాను మండలంలొ కలకల్లు ముప్పరెడ్డిపల్లి, జీడిపల్లి గ్రామలలో దళితులు, వెనుకబడిన వర్గాల అసైండ్ భూములను ప్రభుత్వం కార్ల కంపెనీ నిర్మాణం చేయబోతున్నామని అనే పేరు మీద పేద రైతుల అసైండ్ భూములన్నిటిని కూడా ప్రభుత్వం వాపస్ తీసుకొనేందుకు రైతులకు నోటీస్ ఇచ్చింది . ఈ సందర్బంగా ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నాను. కలుకల్లు గ్రామంలో జాతీయరహదారికి అనుకొని సర్వే నెం. 128, 129,130,333,339,341,342,343,344, అట్లాగే సర్వే నెం .310 నుంచి 315 ఇంకా ఇదే సర్వే నెంబరులో 2 వేల ఎకరాలు ప్రయివేటు పడావు భూములు, వ్యవసాయానికి వాడకుండా అనేక సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వం తక్షణమే ఆభూములను సేకరించి కార్ల ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంలో పేద వర్గాలకు ఆ గ్రామల్లో ఆ పరిసర ప్రాంతాలలో ఉన్న రైతాంగానికి అభ్యంతరం వుండదు. ఎవ్వరికి కూడా అభ్యంతరం వుండదు కాబట్టి దళితులు, పేద రైతుల అసైండ్ భూములను సేకరణకు ఇచ్చిన నోటిఫికేషన్ ఉపసంహరించుకొని ఈ ప్రయివేటు పడావు భూములను సేకరించేందుకు ప్రభుత్వం నిర్ణయం చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత చర్యలు కోసం పరిశీలించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ జె.రంగారెడ్డి: అధ్యక్షా, నాగార్జునసాగర్ ఎడమ కాలువ క్రింద ఐడి పంటలు వేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఐడి క్రాప్సు ఆ భూముల్లో పండే పరిస్థితి లేదు. మొదటి పంట పూర్తిగా దెబ్బతినడం జరిగింది. దోమకాటుతో పంట దెబ్బతిని పూర్తిగా దిగుబడి తగ్గిపోయింది. రైతులు బాగా నష్టపోయారు,

పెట్టుబడులు కూడా వెళ్లేటటువంటి పరిస్థితి లేదు. సాగర్ డ్యామ్‌లో నీరు పుష్కలంగా ఉన్నాయి కాబట్టి రెండవ పంటకు నీరు ఇవ్వాలని చెప్పి రైతాంగం కోరుకుంటున్నారు. రైతులు అందరు నారుమళ్ల పోసుకొని ఉన్నారు. జిల్లా మొత్తం కూడా కరువుకు గురై ఉన్నది . ఈ ప్రాంతంలో అయినా రెండవ పంటకు నీరు ఇచ్చినట్లయితే అక్కడ రైతాంగానికి వ్యవసాయ కార్మికులకు మరి ఉపాది పని కల్పించే అవకాశం వుంటుంది. కాబట్టి నీరు విడుదల చేసేందుకు ప్రభుత్వం తక్షణం ప్రకటించాలి. రైతులు చాలా ఆంధోళనలో ఉన్నారు. మండల పరిషత్తు సమావేశంలో యునామస్ తీర్మానాలు చేయడం జరిగింది. మిగతా వాళ్లు కూడా నారు మళ్లు పోసుకోడానికి ప్రభుత్వం స్పందించి ఈ హౌస్ ద్వారా ప్రకటించాలని నేను కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: గౌరవ శాసన సభ్యులు ఆ ప్రాంతంలోని పరిస్థితులు గురించి వివరించారు, అది పరిశీలిస్తాము.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, ఇది రైతుల ఆత్మహత్యలకు సంబంధించిన సమస్య. ఈ రోజు వేలాదిమంది రైతుకూలీలు చలో అసెంబ్లీ పేరుతో ఇందిరాపార్కు వద్ద ధర్నా చేస్తున్నారు. ఈ ప్రభుత్వ రైతుల సంక్షేమని చెబుతున్నారు. కొన్ని సంక్షేమ చర్యలు తీసుకున్నప్పటికి రైతు ఆత్మహత్య చేసుకున్న తరువాత లక్షా 50 వేల రూపాయలు ప్యాకేజి ఇస్తున్నారు. కాని బ్రతికి ఉన్న రైతులకు సంబంధించి ఈసహాయ చర్యలలో ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించనందువల్ల ఈ 2 1/2సంవత్సరాల కాలంలో మా లెక్కల ప్రకారం 1499 మంది రైతులు చనిపోయినటువంటి పరిస్థితి వున్నది. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ మధ్య ప్రత్యే కంగా ప్యాకేజి 16 జిల్లాలకు సహకార రంగంలో వడ్డీ రద్దు కొరకు 1436 కోట్ల రూపాయలు ప్రకటించింది. వాస్తవంగా 3098 కోట్ల రూపాయలు రద్దు కావాలసిన అవసరం వున్నది. అయితే 2003 సంవత్సరంలో కరువు సందర్భంగా వడ్డీ కూడా రిషెడ్యూలు చేసినందువల్ల మన నిబంధనలు వర్తించనందువల్ల మొత్తం వడ్డీ రద్దు కాని అటువంటి పరిస్థితి వున్నది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఇప్పటికి ప్రయత్నం సాగిస్తున్నారు. సీరియస్‌గా ప్రయత్నం చేసి 3098 కోట్ల రూపాయలు వడ్డీ రద్దు అయ్యే విధంగా ప్రయత్నం చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ.9.50

బ్రతికిఉన్న రైతులు మానసిక క్షోభనుండి బయటపడాలంటే లక్ష రూపాయల లోపు ఉన్న అప్పులన్నీ రద్దుచేయాలి. వాణిజ్య బ్యాంకులలో ఒన్ టైమ్ సెటిల్‌మెంట్‌చేసి రైతులకు ఊరట కలిగించాలి. అటువంటి చర్యలు తీసుంటేనే రైతులు ఆనందంగా ఉంటారు. లక్షలోపు రైతుల ఋణాలను రద్దుచేయాలి. మద్దతు ధర కల్పించి కల్తీలేని క్రిమిసంహారక మందులు సప్లైచేసి ఆదుకోవటంద్వారా రైతుల ఆత్మహత్యలు నివారించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta) : Speaker Sir, the issue that I am trying to raise relates to the Civil Supplies Minister. Sir, we had very less Ration Cards in Hyderabad City earlier. But, after issuing of new Ration Cards, the total number of White Ration Cards has come up to 2,11,234 and Pink Ration Cards are 8,17,584. The total number of Ration Cards issued are 10,58,000. Sir, the saddest thing is that the Ration Cards have increased, but no

new Ration Shops have been allotted in the city of Hyderabad and Secunderabad. Previously white cared holders used to get 18 litres of kerosene, then it was reduced to 10 liters, now it was again reduced to 8 litres. To get these 8 litres of kerosene also, they have to come to the shops and be there from 12 O' clock in the midnight. In spite of coming there for four to five times, they are not getting required quantity of kerosene. Though the Ration Cards were issued, the required quota of kerosene and sugar has not yet been given to them. People are just coming and going. Pink Ration Cardholders also used to get some ration previously. Now nothing is being given to Pink Ration Cardholders. Previously, Ration Card used to stand as a proof for issue of a Passport. In the light of the new norms, there is no requirement of Ration Card for issue of a Passport also. So, this has become a useless thing. People are suffering like anything. In the Old City so many shops were closed, nearly 18 shops were closed. Previously one shop used to have 250 Ration Cards. Now, after the issuing of new Ration Cards, only one shop has 1200 cards. How can a Ration Shop cater to the needs of 1200 Ration Cardholders? I would like to request the Hon'ble Minister, please not only make a note of the issue sir, but also call for a meeting with the City Legislators and sort out this issue. I request that Kerosene and new Ration Shops may be sanctioned at the earliest.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: గౌరవసభ్యులు చెప్పిన విషయాలు నోట్‌చేసుకున్నాను, తగు చర్యలు తీసుకుంటాను.

SRI AKBARUDDIN OWAISI: Let a meeting be called for.

MR. SPEAKER: It is the Zero Hour, Minister cannot go beyond this.

SRI AKBARUDDIN OWAISI: Sir, people are suffering very much.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: ఈ విషయం ఒక్క సిటీకి మాత్రమే సంబంధించినది కాదు, మొత్తం రాష్ట్రానికి సంబంధించినది. క్రొత్తగా రాష్ట్రంలో 44 లక్షల తెల్లకార్డులు ఇవ్వటం జరిగింది. దానిని ఏవిధంగా స్ట్రీమ్‌లైన్ చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటుచేశారు. We are working all the modalities.

SRI AKBARUDDIN OWAISI: Sir,…………… (INTERRUPTIONS)

MR. SPEAKER: Government is working out the modalities. After1 that, if need be, you may raise the issue again. Minister for Civil supplies, do you want to add anything to it.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: బహుశా వారికి సరిగ్గా విన్పించలేదేమో, మొడాలిటీస్ వర్కౌట్ చేస్తున్నాము. రాష్ట్రంలోని అందరు శాసనసభ్యుల అభిప్రాయాలను తీసుకుంటాము.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: హైదరాబాద్ నగరంలో షబ్బీర్ అలీగారి నేతృత్వంలో డి.డి.ఆర్.సి. మీటింగ్ జరిగింది. ఆ తరువాత కూడా రెండు, మూడు మీటింగ్స్ జరిగాయి. నగర శాసనసభ్యులందరికీ చాలా క్లియర్‌గా చెప్పారు. శాసనసభ్యులతో మాట్లాడి కిరోసిన్ కోటాపై నిర్ణయం తీసుకుంటామని మంత్రిగారు హామీ ఇచ్చారు.

ఎమ్.ఎల్.ఎ.లతో మాట్లాడకుండా 18 లీటర్లను 10 లీటర్లకు దానిని 8 లీటర్లకు తగ్గించారు. దీపం పథకంక్రింద కనెక్షన్ తీసుకున్నవారికి 2 లీటర్లు మాత్రమే ఇస్తున్నారు. ఈరోజు వంటగ్యాస్ ధర కూడా పెరిగింది. అది కూడా 20 రోజుల ముందే బుక్‌చేసుకోవాలి. కిరోసిన్ లేని కారణంగా బి.పి.ఎల్. ఫ్యామిలీస్, పేద ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు. దీనివలన మేము బస్తీలలో తిరగలేని పరిస్థితి ఏర్పడింది. బస్తీలలో ఆడవారు చాలా ఇబ్బందులుపడుతున్నారు. తమ సమస్యలను పదేపదే మా దృష్టికి తీసుకువస్తున్నారు. కిరోసిన్ కోతతో వారు అల్లాడుతున్నారు. పింక్ కార్డ్ ఉన్నవారికి కిరోసిన్ లేదు, చెక్కర లేదు, గోధుమలు లేవు, ఏవీ లేవు. మరి పింక్ కార్డ్ ఎందుకు ఇచ్చారు?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: మిత్రుడు కిషన్‌రెడ్డిగారు చెబుతున్నారు. ఆ పాపం అంతా వారిదే. వారి ఎన్.డి.ఎ. గవర్నమెంట్ అధికారంలో ఉన్నప్పుడు ఈ రాష్ట్రానికి రావలసిన 21,000 కిలో లీటర్ల కిరోసిన్ మాకు అక్కర్లేదని, మా వారందరికీ గ్యాస్ ఇస్తామని అప్పటి ముఖ్యమంత్రి చెబితే ఈ పెద్దమనుష్యులే కిరోసిన్ కోటా తగ్గించారు. తదనంతరం రాష్ట్రంలో కార్డ్‌ల సంఖ్య కూడా పెరిగింది. అన్ని కార్డ్‌లకు సమానంగా డిస్ట్రిబ్యూట్ చేయటానికై మేము వర్కౌట్ చేస్తున్నాము. తప్పకుండా అది ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

శ్రీ ఎల్. రాజారావు (పాడేరు): అధ్యక్షా, పాడేరు ఐ.టి.డి.ఎ. పరిధిలో వివిధ ప్రభుత్వశాఖల పరిధిలో సంవత్సరాల తరబడి డి.ఓ., డి.టి.డబ్ల్యు.ఓ., డి.ఇ.ఓ., ఎమ్.పి.డి.ఓ. పోస్ట్‌లు ఖాళీగా ఉన్నాయి. అదేవిధంగా డాక్టర్స్, స్టాఫ్ నర్సెస్, ఉపాధ్యాయుల పోస్ట్‌లు కూడా ఖాళీగా ఉన్నాయి. ఆయా పోస్ట్‌లు ఖాళీగా ఉండటంవలన పర్యవేక్షణ కొరవడుతోంది. ఆ కారణంగా అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలుజరగటంలేదు. అందుచేత ఆ ఖాళీ పోస్ట్‌లన్నింటినీ భర్తీచేయాలని కోరుతున్నాను. ఎప్పటిలోగా ఆ ఖాళీ పోస్ట్‌లను భర్తీచేస్తారో తెలియచేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు లేవనెత్తిన అంశాన్ని చాలామంది మంత్రులకు చెప్పాలి. We have noted down the information.

శ్రీ పి. శశిధర్‌రెడ్డి: స్పీకర్ సర్, మన రాష్ట్రంనుండి ప్రతి సంవత్సరం దాదాపుగా 50 నుండి 80 లక్షలమంది అయ్యప్ప భక్తులు శబరిమల సందర్శిస్తూ ఉంటారు. ఆర్టీసివారు కిలోమీటర్‌కు రూ.18, పీక్ సీజన్‌లో రూ.21 వసూలుచేస్తారు. గత రెండు, మూడు నెలలుగా ఆర్టీసీ బస్సుల్లోనే భక్తులు ఖచ్చితంగా శబరిమల వెళ్లాలని పెద్దయెత్తున ప్రచారం చేశారు. ఆర్టీసి ప్రచారంతో భక్తులందరూ ఆర్టీసి బస్సులలోనే టిక్కెట్లు బుక్‌చేసుకున్నారు. అయితే గతంలో కిలోమీటర్‌కు రూ.21గా ఉన్న మొత్తాన్ని రూ.24కు పెంచారు. ఎందువలన రూ.21 నుండి రూ.24కు పెంచవలసి వచ్చింది? దయచేసి ఆ పెంచిన రూ.3 మొత్తాన్ని తగ్గించి కిలోమీటర్‌కు రూ.21 మాత్రమే వసూలుచేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మరొక విషయం ఏమంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగారు కేరళ ముఖ్యమంత్రిగారికి ఒక లెటర్ వ్రాసినట్లు తెలియవచ్చింది. ఈ రాష్ట్రంనుండి వెళ్లే భక్తుల సౌకర్యార్థం 5 ఎకరాల స్థలాన్ని కూడా మన ప్రభుత్వానికి కేటాయించినట్లుగా తెలిసింది. ఆ విషయం కూడా ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్‌చేసుకున్నాను.

ఉ.10.00

శ్రీమతి కొండా సురేఖ (శాయంపేట): అధ్యక్షా, ఇది ప్రైవేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సంబంధించిన ఇస్యూ. ఈ రోజు మన ప్రభుత్వం ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పేదలకు భూములు పంచాలనే ఉద్దేశంతో తన సొంత భూమిని కూడా ఈ రోజు ధారాదత్తం చేసిన ఘనత కలిగిన మన ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో అధికారంలో ఉన్న శాసనసభ్యులు ప్రైవేట్ రియల్ ఎస్టేట్ బిజినెస్ పేరిట రైతులను, అదేవిధంగా అందులోని మెంబర్స్‌ని మోసం చేసిన సంఘటన ఒకటి మా వరంగల్ జిల్లాలో జరిగింది. దాని క్రింద ఈ రోజు కొంత మంది ఫైనాన్స్ ప్రైవేట్ కంపెనీల ద్వారా ప్రజలను మోసగించడమే కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల పేరిట కూడా మోసపోతున్న విషయాన్ని ఈ సందర్భంగా నేను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. ఇవి కేవలం బయటివారే కాకుండా శాసన సభలో ఉన్న శాసన సభ్యుల ఆధ్వర్యంలో కూడా అటువంటి కార్యక్రమాలు జరగడం చాలా బాధపడదగ్గ విషయం. వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట శాసనసభ్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావ్ గారి ఆధ్వర్యంలో మంజునాథ రియల్ ఎస్టేట్స్ అనే కంపెనీ 2002 గాంధీ జయంతి నాడు........

(అంతరాయం )

అధ్యక్షా, నేను నోటీసు ఇచ్చి మరీ మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మీరు జీరో అవర్‌లో రెయిజ్ చేస్తున్నారు. జీరో అర్‌లో చాలా లిమిటేషన్స్ ఉయటాయి...... సరే, మీరు రియల్ ఎస్టేట్స్ వ్యాపారాల్లో ఏ విధంగా జరుగుతుందనేది చెప్పారు. ఉయ్ విల్ లీవ్ ఇట్ హియర్..... మీరు పర్సనల్‌గా అలెజ్ చేయాలంటే వేరే సందర్భంలో చర్చవచ్చినప్పుడు టేకప్ చేద్దాము.....

శ్రీమతి కొండా సురేఖ: అధ్యక్షా, నేను దానికి సంబంధించిన వివరాలు చెబుతాను. ప్రభుత్వం దాని పైన చర్య తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను. మీకు నోటీసు కూడా ఇచ్చి మరీ మాట్లాడుతున్నాను.....

అధ్యక్షా, 2002 గాంధీ జయంతి రోజున మంజునాథ రియల్ ఎస్టేట్స్ పేరిట వరంగల్ జిల్లాలో ఒక రియల్ ఎస్టేట్ కంపెనీ ఏర్పాటు చేయడం జరిగింది. దానికి సంబంధించిన అగ్రిమెంట్ డీడ్ కూడా నేను ఇవ్వడం జరిగింది. దానిలో ముగ్గురు పార్ట్నర్స్ ఉన్నారు. ఎర్రబెల్లి ఉషా దయాకర్, మైబూబ్ రెడ్డి మరియు జయశ్రీ అని ముగ్గురు పార్ట్నర్స్ . ఆ కంపెనీ 2496 మంది దగ్గర మెంబర్‌షిప్ తీసుకున్నారు. వారి కంపెనీ స్టార్ట్ చేసినప్పుడు వారి దగ్గర ఒక ఎకరా ల్యాండ్ కూడా లేదు. రైతుల దగ్గర నుంచి బలవంతంగా 40 ఎకరాలు అప్పటి వరకు క్లెయిం చేయడం జరిగింది. కుడా లేఔట్‌కు వారు అప్లై చేసుకున్నారు. ఈ రోజు వరకు అందులో 40 మందికి మాత్రమే రిజిస్ట్రేషన్ చేశారు. వారు ఒక్కొక్క రైతు దగ్గర నుంచి ఎకరం లక్ష రూపాయల చొప్పున తీసుకున్నారు. వారు ఇవ్వకపోతే బెదిరించి, కేసులు పెట్టించి, పోలీసు స్టేషన్ల చుట్టూ తిప్పించి తీసుకోవడం జరిగింది. ఆ ల్యాండ్ కాస్ట్ ఇప్పుడు ఎకరం రు. 25 లక్షలుంటుంది. కాని ఆ కంపెనీ వాళ్లు రు. 40 లక్షల చొప్పున అమ్ముకుంటున్నారు. కాని పేమెంట్స్ చేసిన వారికెవరికి కూడా ఈ రోజు వరకు రిజిస్ట్రేషన్స్ చేయకుండా పోలీసు స్టేషన్ల చుట్టూ తిప్పించుకుంటున్నారు. అందులో మెంబర్స్ అయిన వారిలో చాలా మంది ఎస్సీలు, ఎస్టీలు మరియు నిరుపేద కుటుంబాలకు చెందిన వారున్నారు. అందులో రామనాథం అనే ఒక రైతు మీద కేసులు పెట్టి పోలీసు స్టేషన్ చుట్టూ తిప్పుతున్నారు. ఆయకు పెళ్లికి సిద్ధంగా ఉన్న ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. ఆయన ప్రస్తుతం ఆత్మహత్య చేసుకునే పరిస్థితిలో ఉన్నారు. కాబట్టి ఈ కేసును సీరియస్‌గా తీసుకొని ఎవరైతే రైతుల దగ్గర నుంచి ల్యాండ్స్ తీసుకున్నారో వాళ్లకి ఆ డబ్బులు తిరిగి చెల్లించడమో లేకపోతే ఎవరైతే మెంబర్‌షిప్ తీసుకున్నారో వాళ్లకి రిజిస్ట్రేషన్స్ చేయడమో చేయకపోతే చాలా మంది ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది.

ఇది ఒక్కటే కాదు. ఈ సభలో ఇటువంటివి చాలా ఉన్నాయి. అందుచేత రియల్ ఎస్టేట్‌కు సంబంధించిన అన్నీ కూడా మీరు బయటికి తీయండి. దీనిపైన ఒక హౌస్‌కమిటీ వేయండి. అలాంటి విషయాల్లో బాధ్యులైన వారందరి మీదా చట్టపరమైన చర్య తీసుకోండి. నిరుపేద కుటుంబాలకు చెందిన వారు కష్టపడి సంపాదించుకున్న వారియొక్క డబ్బును రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు కడుతున్నారు. ఇలాంటి మోసాల వల్ల వాళ్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇట్లాంటి బాధితులు చాలా మంది ఉన్నారు.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ఇ.దయాకర్ రావ్ (వర్ధన్నపేట) : సార్ ........

శ్రీమతి కొండా సురేఖః అధ్యక్షా, నేను నోటీసు ఇచ్చే ఆయన గురించి మాట్లాడుతున్నాను. ఆయన సమాధానం చెప్పడానికి లేస్తున్నారు. ఆయనను మాట్లాడిస్తే ఎట్లా అధ్యక్షా? నేను ఈ విషయంలో ప్రభుత్వాన్ని చర్య తీసుకోమని కోరుతున్నాను. ఇది ఒక్కటే కాదు ..... ఇటువంటివి రాష్ట్రంలో చాలా ఉన్నాయి. చాలా మంది పేదలు నష్టపోతున్నారు ...... ఆత్మహత్యలు చేసుకుంటున్నారు ........ అలాంటి వారు ఈ రోజు నీతులు చెబుతున్నారు ...... ముఖ్యమంత్రి గారు 310 ఎకరాలు ఎట్లా ఉంచుకున్నారని ప్రశ్నిస్తున్నారు ........

శ్రీ ఇ.దయాకర్ రావుః స్పీకర్ సార్, నా మీద ఆరోపణలు చేశారు. నేను మిమ్మల్నిక్వెస్ట్ చేసేది ఒకటే ...... హౌస్ కమిటీ వేయించండి. ఆ హౌస్ కమిటీ ద్వారా ఎంక్వంచేయించండి. నేను రియల్ ఎస్టేట్ బిజినెస్ నా మిసెస్ పేరు మీద చేశాను. ఇది వాస్తవమే. దాని కోసం భూములు కొన్నదీ వాస్తవమే. ఇక్కడ ఎవరెవరూ భూములు అమ్మినది, కొన్నది ఆ వివరాలు తెలియాలంటే మొత్తం అన్నిటి మీద ఒక హౌస్ కమిటీ వేయండి. వాటి మీద సమగ్ర విచారణ చేయించండి. దానిపై నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. రెండవది ....... వారు, వారి భర్త ఒకటి కాదు, రెండు కాదు 200 ఎకరాల గవర్నమెంటు భూమి ఖిలా వరంగల్‌లో కాకతీయ రాజుల కోటతో సహా 200 ఎకరాల భూమిని బినామీ పేర్ల మీద ఆక్రమించుకున్నారు. నేను ఈ ప్రభుత్వాన్ని మీ ద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను ..... వాటిని కూడా విచారణ చేయించండి. ఈభూముల కుంభకోణంలో నా విషయంలో తప్పని తేలితే నేను ఏ శిక్షకయినా సిద్ధంగా ఉన్నాను. ఎమ్ ఎల్ ఎ గా రిజైన్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాను. వారి తప్పులుంటే వారు కూడా రిజైన్ చేయడానికి వీలుగా వారి నుండి రిజిగ్నేషన్ పత్రాలు తీసుకోండి. దమ్ముంటే నా మీద ఆధారాలతో ఆరోపణలు చేసుకోమనండి. ఆధారాలు తప్పని తేలినట్లయితే రిజైన్ చేసేటట్లయితేనే మాట్లాడమనండి.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, ఛాలెంజెస్, కౌంటర్ ఛాలెంజెస్ అవసరం లేదు. కాని గౌర ముఖ్యమంత్రి గారు ఒక యజ్ఞానికి ప్రారంభం చేశారు. ఈరాష్ట్రంలో ప్రతి అంగుళం భూమి కూడా పేద వారి దగ్గర ఉండాలి లేకపోతే ప్రభుత్వం దగ్గరుండాలి అనే ఉద్యమ స్ఫూర్తితో ఈ ప్రభుత్వం పని చేస్తున్నది గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(ఈ దశలో తెలుగుదేశం సభ్యులు శ్రీ ఇ.దయాకర్ రావుతోహా కొంతమంది తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియం వద్ద కూర్చొని అంతరాయం కలిగించసాగారు ..... తదనంతరం తెలుగుదేశం సభ్యులు "ఉయ్ డిమాండ్ ఎంక్వయిరీ ......"

"ఉయ్ డిమాండ్ ఎంక్వయిరీ ....... " అంటూ నినాదాలు చేయసాగారు.)

(అంతరాయం )

ఉ.10.10

మిస్టర్ స్పీకర్ ః దయచేసి మీరెళ్లి కూర్చోండి. I request all the members to go back to their seats. I have a suggestion in this matter. ముందు నన్ను చెప్పనీయండి, మీరెళ్లి కూర్చోండి. దీని మీద ఏమి యాక్షన్ తీసుకోవాలో నేను చెబుతాను. దయచేసి మీరు వెళ్లి కూర్చోండి.

(గౌరవ సభాపతి సూచన మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వీడి తమతమ సీట్లలో ఆశీను లయ్యారు. )

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, అటు దయాకర్‌రావుగారికి, ఇటు సురేఖ గారికి, అలాగే ఈ సభ మొత్తానికి నేను విజ్ఞాపన చేస్తున్నాను. ఆమెగారు చెబుతున్న మాటేమిటంటే నేను జీరో అవర్‌లో అలిగేషన్ చేయడానికి నోటీసు ఇచ్చానని . నా వెరిఫికేషన్‌లో అది లేదు, ఆమెకే తెలియాలి. పర్సనల్ మేటర్ కాబట్టి దయాకర్‌రావు గారు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చేటపుడు మాట్లాడుతూ కౌంటర్ అలిగేషన్ చేశారు. దయాకర్‌రావుగారూ, నా రిక్వెస్ట్ ఏమంటే సాంప్రదాయాల ప్రకారం మీరు కూడా నోటీసు ఇవ్వండి . అధ్యక్షా, తమరు ఆమె ఇచ్చిన నోటీసును విచారించండి. ఒక సభ్యుడు మాట్లాడుతూ, ఇమ్మీడియేట్‌గా హౌస్ కమిటీ వేయమని అడిగితే, ఆవిధంగా వేయడం మొదలుపెడితే ఎన్ని వందల కమిటీలు కావాలి అధ్యక్షా?

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

నన్ను ఒక్క నిముషం మాట్లాడనీయండి. ఒక నిముషం మాట్లాడిన తర్వాత, మీకూ స్వేచ్ఛ వుంది, మీరు కూడా మాట్లాడవచ్చు , అందుకు అడ్డు రావడం లేదు. నా రిక్వెస్ట్ ఏమంటే, ప్రాపర్ ఫార్మ్‌లో మీదగ్గరకు వచ్చిన తర్వాత, మీరు సముచితమైన నిర్ణయం తీసుకుని హౌస్ కమిటీ వేయడం సబబు అనుకుంటే వేయండి. లేదు, తమరు ఏమి నిర్ణయం చేసినా సభలో అందరమూ కూడా అంగీకరించి కార్యక్రమాలకు విఘాతం కలగకుండా సభను నడుపుకుందాం . ఈరోజు రెండు ఇంపార్టెంట్ ఇష్యూలున్నాయి. ఒకటి – భూములకు సంబంధించి లోపల, బయట చర్చ సాగుతోంది, దాని మీద చర్చ కొనసాగించవలసి వుంది. రెండు – ఈరోజు 610 జీఓ మీద మేము స్టేటుమెంటు ఇస్తామని సభకు హామీ ఇవ్వడం జరిగింది. మా హామీని మేము నిలబెట్టుకోవడానికి అవకాశం కల్పించండి. ఏదో ప్రభుత్వం ఆ కారణంతో, ఈ కారణంతో 610 జీఓ మీద స్పష్టమైన విధాన ప్రకటన చేయకుండా ఉండిపోయిందనే నింద మాకు రాకుండా దయచేసి కాపాడండి. 610 జీఓ కు సంబంధించినంత వరకు నేను మొన్ననే చెప్పాను, రెండు జీఓ లు జారీ చేశాం as suggested by Girglani Commission. దీని మీద హౌస్ కమిటీ వేయమని మాదగ్గర నుంచి తమరికి కూడా ఒక ఉత్తరం వచ్చింది. మీరు ఏమి చర్య తీసుకున్నారో ఆ సందర్భంలో వివరించవచ్చు . రెండు ప్రధానమైన అంశాలున్నాయి కాబట్టి జీరో అవర్ సమయాన్ని ఇంతవరకు ఆపుజేసి ఉన్న సమయాన్ని మనం సద్వినియోగం చేసుకుందాం, మనం ఆబ్జెక్టివ్‌గా సభను నడుపుకుందామని మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య ః సార్, మా అభిప్రాయాలు కూడా తీసుకోండి.

MR.SPEAKER: Let me clarify.

SRI AKBARUDDIN OWAISI: Sir, House Committee should be constituted.

MR.SPEAKER: First on the Zero Hour. ఈ ఇష్యూపై అటువైపు నుంచి, ఇటు వైపు నుంచి అలిగేషన్స్ అండ్ కౌంటర్ అలిగేషన్స్ చేయడం జరిగింది. This has been going on for a while. The matter has come up in Zero Hour. I will get the whole issue examined and take necessary appropriation action on that.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, తమరు చెప్పింది వాస్తవమే, జీరో అవర్ కాబట్టి ఏరకమైన చర్చలు, వాదోప వాదాలు ఉండడానికి వీలులేదు. ప్రజా ప్రాముఖ్యత గల అంశమైనా కాకపోయినా వ్యక్తులు ప్రజల డబ్బును, ప్రజల సొమ్మును, ప్రజల భూములను కాజేస్తున్నారు, అందుకే దీనికి ప్రజా ప్రాధాన్యత వచ్చింది. దయాకర్‌రావుగారు 40 ఎకరాలు, సురేఖ గారు 200 ఎకరాలు కాజేశారన్నది ఒక్కటే కాదు . మన మంతా ఎన్నిక కాబడ్డ శాసనసభ్యులం, అత్యున్నతమైన సభలో ఉన్నాం . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన ప్రతి అంశం కూడా మన నుంచే స్టార్ట్ కావాలి. సిపిఎం పార్టీ తరపున ఒక మాట ఇంతకు ముందే స్పష్టంగా చెప్పాం, ఇప్పుడు కూడా చెబుతున్నాం . ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి ఎలెక్టెడ్ ఎంఎల్‌ఏ ఎన్నికల కమిషన్‌కు Assets and Liabilities కు సంబంధించి ఈ రకమైన Affidavit submit చేశారు. ఇది నాకు సంబంధించిన అఫిడవిట్(తన చేతిలో వున్న కాపీను చూపిస్తూ) . అందరూ ఈ రకంగా చేసి వుంటారు. ఎవరు మాట్లాడితే వారిని బ్లాక్‌మెయిలింగ్ చేయడం, గుమ్మడి కాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకోవల సిన అవసరం లేదు. ఆవిధంగా చేస్తే ఈ హౌస్‌కు అపకీర్తి వస్తుంది. ప్రతి పార్టీ నుంచి ఒక మెంబర్ చొప్పున తమరు ఒక హౌస్ కమిటీని వేయండి. ఒక నెల రోజుల్లో మొత్తం రిపోర్టు ఇవ్వమనండి ఈ అఫిడవిట్‌ను బేస్ చేసుకుని . We have already submitted this Affidavit. ఇది పబ్లిక్ డాక్యుమెంట్ సార్. దీన్ని బేస్ చేసుకుని మొత్తం వివరాలు తెప్పించండి. మా కుటుంబ సభ్యులకు సంబంధించిన వ్యవరాలన్నింటినీ అందులో పెట్టండి. మొత్తం ఎంఎల్‌ఏ ల నుంచి సమాచారం తెప్పించండి. దీని మీద చర్చ ఎందుకిప్పుడు? తమరు ఒక హౌస్ కమిటీ వేయండి, ఎవరిది తప్పుంటే వారిని ప్రాసిక్యూట్ చేయమనండి. గురివింద గింజలా మాట్లాడితే ఎలా? I am ready for it. ఇంతకు ముందే చెప్పాను, ఇప్పుడు మళ్లీ తమరి ద్వారా చెబుతు న్నాను. ఖచ్చితంగా ప్రతి పార్టీ నుంచి ఒక సభ్యునితో హౌస్ కమిటీ వేయండి, వాస్తవాలు బయటకు తీయండి, ఆల్‌రెడీ మనం ఇచ్చిన పబ్లిక్ డాక్యుమెంట్లున్నాయి. ............

మిస్టర్ స్పీకర్ : ఈ అంశాన్ని జీరో అవర్‌లో లేవనెత్తారు, Your suggestion is well taken. I will get it examined.

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, ప్రతి ఎంఎల్‌ఏ తమ ఆస్తిపాస్తులకు సంబంధించి అఫిడవిట్ ఇవ్వమని ఈ సభలో వున్న సభ్యులందరినీ మీరు కోరడం జరిగింది. మేము ఇచ్చాం, ఇంకా ఎంతమంది ఇవ్వాలో మీకే తెలియాలి, మాకు తెలియదు. ఇదొక భాగం . సరే, ప్రభుత్వ ప్రయోజనాలకు సంబంధించి పేద వారి భూముల తీసుకున్నారు, లాక్కొన్నారనే అంశం ఇక్కడ చర్చించబడుతోంది. ఈ భూములను అసలు ఎవరు లాక్కొన్నారు, 40 ఎకరాలు ఒకరు లాక్కొన్నారని, 200 ఎకరాలు మరొకరు లాక్కొన్నారని అంటున్నారు. పేద ప్రజల భూములు కాజేశారనే అంశం మీద చర్చ జరుగుతోంది. సిపిఐ పార్టీ తరపున మేము తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాం, దీని మీద ఒకసారి చర్చ జరగవలసిందే . మనమంతా ప్రజలకు జవాబుదారీ, We are all answerable to people. మీరు ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని ఎవరెవరు ఇంకా వివరాలు ఇవ్వాలో వారి నుంచి తెప్పించండి. దీనిపై ఒక కమిటీ వేసి సమగ్రంగా చర్చించండి.

MR. SPEAKER: I will examine the issue. Now that is enough. It is the same repetition. The point is well taken.

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు) : సార్, ఛైర్‌కు మా సబ్‌మిషన్ ఒక్కటే. మీరు క్వశ్చన్ అవర్‌ను 9.30 కు ఎందుకు క్లోజ్ చేశారు? బిజినెస్ వుంది, ఎజెండా వుంది, చాలా అంశాలున్నాయనే ఉద్దేశ్యంతో

మీరందరినీ అడిగారు, ఆ మేరకు 9.30కు క్లోజ్ చేశారు. ఇంతకు ముందు లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిష్టర్‌గారు మాట్లాడుతూ, ఆమెగారు జీరో అవర్‌లో నోటీసు ఇచ్చి మాట్లాడారని చెప్పారు. సార్, మీరు దాన్ని ఎలా చేయ కుండా ఉండవలసింది. ఎందుకంటే వాళ్లు డిస్కషన్ రూపంలో వస్తే వేరే గాని జీరో అవర్‌ను అవకాశంగా తీసుకుని బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. మా మెంబర్ డిమాండు చేసినట్లు మీరు ఈ విషయంపై హౌస్ కమిటీ వేయండి. ఆమెకు , అదే విధంగా మా సభ్యునికి సంబంధించిన నిజాలేమిటో బయటకు తీయండి. జీరో అవర్‌లో ఈవిధంగా మాట్లాడుతూ మామీద ఆరోపణల చేయడం ఎంతవరకు సమంజసం? సభ లోపల, బయట బురద జల్లడం, అదే విధంగా పేపర్లలో ఉన్నదీ లేనిదీ వ్రాయిస్తూ ప్రతిపక్షాల మీద దాడి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇద్దరు సభ్యులు ఒప్పుకున్నారు కాబట్టి మీరొక హౌస్ కమిటీని వేయండి, నిజానిజాలు వెల్లడవుతాయి. We demand constitution of House Committee.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : అధ్యక్షా, ఎంఎల్‌ఏ లమైన మనం ఈరోజు శాసనసభ యొక్క గౌరవాన్ని చాలా కించపరిచే విధంగా ప్రవర్తిస్తున్నాం . ప్రతిపక్షంలో వున్న మేము ప్రభుత్వం వైపు వేలెత్తి చూపిస్తే ఎదురు దాడి చేయడం మంచి సాంప్రదాయం కాదు. ఈ జీరో అవర్‌లో ఇటువంటి అంశాన్ని మీరు ఎలా చేయ కుండా ఉండాల్సింది, క్షమించాలి. దయచేసి సురేఖ గారు, అదే విధంగా దయాకర్‌రావు గార్ల Resignations తీసుకోండి, వారిద్దరికి సంబంధించిన అంశాల మీద సమగ్రంగా ఎంక్వైరీ చేయించండి. తర్వాత రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబుల మీద కూడా ఎంక్వైరీ చేయించండి.

MR.SPEAKER: We will leave the issue here now.

(Interruptions)

ఉ.10.20

MR.SPEAKER: I have an announcement to make.

## ప్రకటన

"I am to announce to the House that a Health Awareness Programme will be inaugurated by the Chief Minister during tea-break today near the Committee Hall No.1 on the First Floor of the Assembly Building. The programme is aimed at creating awareness among the Members and through the Members among all sections of the society about AIDS, which is growing rampant in the world and various other diseases. The Programme will continue till 20th December, 2006.

I am, therefore, to request all the members to participate in the programme and take the message of best health to the people. "

All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

A copy of the Annual Report of the Andhra Pradesh Power Generation Corporation Limited for the year 2005-2006, in compliance with Section 619-A of the Companies Act, 1956.

As far as this issue is concerned I will examine it and I will take appropriate action on this. కొంతమంది ఫ్లోర్ లీడర్సు దీనిపైన సలహాలిచ్చారు. ఆ సలహాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటాను. టీ బ్రేక్ ఫర్‌ఫిఫ్టీన్ మినిట్స్.

(The House adjourned for Tea Break for fifteen minutes, at 10.21 A.M.)

('టి' విరామానంతరం సభ ఉదయం 11.12 నిముషములకు ప్రారంభమైనది )

(గౌరవసభా పతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్య క్రమము

మిస్టర్ స్పీకర్: షార్ట్ డిస్కషన్ పైన రిప్లై మినిస్టర్ గారు చెబుతారు.

SRI AKBARUDDIN OWAISI: Sir ....

MR. SPEAKER: Owaisi Saab, after the debate you will get reasonable time to seek clarifications. I know that actually you want to participate in the debate on Friday, but was unable to do so due to prayer. You and your colleagues were not available during that time. Therefore, after the Minister's reply I will give you sufficient time to seek clarifications.

(Interruptions)

Dr. N JANARDHANA REDDY (Nagar Kurnool) : Sir...

MR. SPEAKER : Janardhana Reddy Garu, వారు కూడా మాట్లాడతామంటున్నారు. No more on this. నేను క్లియర్‌గా చెప్పాను. ఇంక ఫర్దర్‌గా చర్చ లేదు.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): సార్, టైం చదవండి.

MR. SPEAKER: We have gone as per the time allotted. ప్రతి చర్చకు టైం అనౌన్స్ చెయ్యమంటారా. ఒవైసి గారు మొన్న చర్చలో పార్టిసిపేట్ చెయ్యలేదు. After the reply you may seek clarifications. రెండు రోజుల చర్చ జరిగింది. అన్ని పార్టీలు వారి వారి అభిప్రాయాలు తెలిపాయి. No more on this. ~~ఈ~~ రోజు ~~ఈ~~ చర్చ పూర్తవుతుంది తరువాత 610 జి.ఒ పై చర్చ ఉంటుంది. Janardhan Reddy garu kindly understand.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

చర్చ అయిపోయిందని నేను స్పష్టంగా చెప్పాను. మార్నింగ్ కూడా చెప్పాను. ప్రతి పార్టీ వారు మాట్లాడారు. మినిస్టర్ గారి సమాధానం తరువాత మీరు చెప్పండి. No more on this. జనార్ధన రెడ్డి గారు మీ పార్టీ తరపున మాట్లాడారు, కాంగ్రెస్ పార్టీ తరపున కూడా మాట్లాడారు, మిగతా అన్ని పార్టీల వారు మాట్లాడారు ఎక్సెప్ట్ వన్. మినిస్టర్ గారి రిప్లై తరువాత if you want to seek clarifications, you can do so.

డా.ఎన్.జనార్ధన రెడ్డి: సార్, చర్చ సమగ్రంగా లేదు.

మిస్టర్ స్పీకర్: ప్రతి రాజకీయపార్టీకి అవకాశం ఇచ్చాను. I am sorry. ప్రతి పొలిటికల్ పార్టీ నుండి వన్ మెంబర్ అన్నాను, ఆ ప్రకారం వెళ్లాను. టైం కూడా చెప్పాను. దయచేసి సహకరించండి. Two and half days have already been exhausted. మినిస్టర్ గారు మాట్లాడిన తరువాత మీరు క్లారిఫికేషన్స్

తీసుకోండి. చర్చ ఏదో ఒక సమయానికి పూర్తి అవ్వాలి. రెండు రోజులు ఒక సబ్జెక్ట్ పైన జరిగింది. క్లారిఫికేషన్స్ తరువాత 610 G.O. పై చర్చ ఉంటుంది. No more on this. This is not good. I am sorry. Kindly resume your seats.

(అంతరాయం)

ప్రభుత్వం నుండి రిప్లై కూడా రాలేదు. రిప్లై రాకముందే ఇదేమిటండి? మీరు మాట్లాడారు, మినిస్టర్ గారు సమాధానం ఇచ్చినతరువాత దానిపై వివరణ ఇవ్వండి. మేమే మాట్లాడతామంటే ఎట్లా? We will leave it there. This is not good. ఈరోజు కూడా చెప్పాను.

SRI Y RAMAKRISHNUDU (Tuni) : Sir, kindly give some time.

రామకృష్ణుడు గారు! మీరు కూడా అట్లా అంటే ఎట్లా? I have made it very clear. I want to reiterate to the House once again that ప్రతి రాజకీయ పార్టీ, వారి వారి అభిప్రాయాలు చెప్పారు. ఇప్పుడు మినిస్టర్ గారి సమాధానం ఉంటుంది. ఆ తరువాత మీకు పర్థర్‌గా క్లారిఫికేషన్స్‌కి అవకాశం ఉంటుంది. ఈ విధంగా సమాధానం రాకుండా నిలబడుతుంటే సభ తప్పుదోవ పట్టడానికి అవకాశం ఉంటుంది. Kindly understand. This is not fair. ప్రతి పార్టీకి సమయం ఇచ్చాము. మినిస్టర్ గారి సమాధానం తరువాత మీరు టేకప్ చెయ్యండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ..........

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తిరిగి అంతరాయం)

MR. SPEAKER: Government has given a statement. మీరు వివరణ ఇచ్చారు. If you want to add anything further on that, you can do so while seeking clarifications. ప్రభుత్వం నుండి సమాధానం రాకుండా ఎట్లా? You kindly understand. అన్ని పొలిటికల్ పార్టీస్ మాట్లాడిన తరువాత ఈ హౌస్‌కు సమాధానం ఇచ్చే బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. మేమే మాట్లాడతామంటే ఎట్లా? మీరు మాట్లాడారు, ప్రతి పార్టీ మాట్లాడింది. Kindly understand. This is not good. We have to be very serious. మినిస్టర్ గారి సమాధానం తరువాత క్లారిఫికేషన్స్‌కి అవకాశం ఉంటుంది తరువాత ఈ సబ్జెక్ట్ క్లోజ్ అవుతుంది. దాని తరువాత 610 జి.ఒ పై చర్చ ఉంటుంది.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, రాష్ట్రంలో ......

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తిరిగి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీరు పది నిమిషాలు తరువాత అటు వైపు ఇంకా ఇద్దరు మెంబర్స్ పది నిమిషాలు అంటున్నారు, మళ్లీ ఒవైసి గారు మాట్లాడతానంటున్నారు. What is this? ప్రతి రాజకీయ పార్టీ వారి వారి అభిప్రాయాలు చెప్పారు. మీరు అడిగిన విషయాలపై ప్రభుత్వం నుండి సమాధానం రానివ్వండి ఆ తరువాత మీరు మాట్లాడండి. టైం కూడా అనౌన్స్ చేసాను. We have already announced the time. I am sorry. Let the Minister reply now.

ఉ.11.20

మిస్టర్ స్పీకర్: ఏమిటండీ ఇది. What is this. ప్రతి పార్టీవారు మాట్లాడారు. మీరంతా మాట్లాడిన తరువాత రిప్లై వస్తుంది. After the reply, you can seek clarifications. ఇంకా పది మంది సభ్యులు మాట్లాడతారు, పది రోజులు మాట్లాడడానికి వీలుండదు. ఇప్పటికే రెండు రోజులు చర్చించాం . what is this?

( ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ప్రతి పార్టీవారికి కేటాయించిన సమయం కంటె ఎక్కువే మాట్లాడారు. అన్ని రాజకీయ పార్టీలు ఎక్కువ సమయం మాట్లాడారు.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ పి.కేశవ్: అధ్యక్షా, మైక్ ఇవ్వండి.

Mr.Speaker:| If you are really serious, then let the debate go on. You can seek clarifications after the Minister's reply. ఇప్పుడు మీరే చెప్పారు ఒక్కొక్క అంశం మూడు, నాలుగు రోజులు నడుస్తుందని. ఇప్పుడు ఈ అంశం ముగిద్దామంటే ఎందుకు ముగిస్తున్నారని అడుగుతున్నారు. నేను ఈ రోజు ప్రొద్దున్నే సభలో చెప్పాను ఈ రోజు ఈ చర్చ పూర్తవుతుందని, 610 జీవో చర్చిద్దామని. Anything more to add, you can do so after the Minister's reply. You have to cooperate.

(Repeated Interruptions)

I am sorry. మినిస్టర్‌గారు సమాధానం చెప్పిన తరువాత మీరు మాట్లాడితే మాట్లాడండి. క్లారిఫికేషన్ తీసుకోండి. Kindly resume your seats.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం): అధ్యక్షా, మీకు బాగా తెలుసు. ఇది చాలా ముఖ్యమైన అంశం కావున మేం కొన్ని విషయాలు చెప్పాలనుకుంటున్నాం . మీరు మా ఉపనాయకునికి ప్రసంగించే అవకాశం ఇస్తే సంతోషం . మొన్న కూడా తక్కువ సమయమిచ్చారు. అదే మాదిరిగా వారు ఎక్కువ సమయం మాట్లాడారు. దానిగురించి నేను మాట్లాడడంలేదు. పది, పదిహేను నిమిషాల సమయం ఇవ్వమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: నిన్నగానీ, మొన్నగానీ, ఈ రోజుగానీ నేను చెప్పేదేమంటే ప్రతి రాజకీయ పార్టీ మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. ప్రతి పార్టీకి ఇంత సమయం ఉంటుందని నేను అనౌన్స్ చేశాను. ఈ పార్టీ, ఆ పార్టీ అని కాదు, అన్ని రాజకీయ పార్టీలవారు ఎవరెవరు మాట్లాడారో వారికి కేటాయించిన సమయంకంటే అందరూ ఎక్కువే మాట్లాడారు. ఏ రోజు అజెండా ఆ రోజు పూర్తి చేద్దామని చెబుతున్నాను. ఇంకా తరువాత మాట్లాడడానికి ఏమైనా ఉంటే మంత్రిగారు సమాధానం చెప్పిన తరువాత మీరు వివరణలు కావాలంటే అడగవచ్చు. ప్రభుత్వ సమాధానం తరువాత క్లా రిఫికేషన్ ఉంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, చర్చ సమగ్రంగా జరగలేదని నా అభిప్రాయం . అందులోనూ ఈ చర్చలో శాసనసభా నాయకునిగా వారు కొన్ని విషయాలు చెప్పారు. రోజుకొక ఇస్యూకు డైమన్షన్స్ మారుతున్నాయి. ప్రజల్లో కూడా ఇది చర్చనీయాంశంగా ఉంది. ఈ అంశాన్ని చాలా ముఖ్యమైన అంశంగా ప్రజలు ఆలోచిస్తున్నారు. చాలా కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వచ్చినాయి. మా పార్టీ ఉపనాయకునికి అవకాశం ఇవ్వలేకపోతే ప్రతిపక్ష నాయకునిగా I want to place some more details before you. ఆవిధంగా చెప్పిన తరువాత ప్రభుత్వాన్ని సమాధానం చెప్పమనండి. అలా చేస్తే మాకు అభ్యంతరం లేదు. కొన్ని విషయాలు మీ ముందు ఉంచాలి. అందుకే నేను మిమ్ములను సమయంకోసం కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః చంద్రబాబు నాయుడు గారూ, దయచేసి కూర్చోండి. అదే నేను చెబుతున్నది. ప్రతి చర్చ ముఖ్యమే. ఒకటి ముఖ్యం, మరొకటి ముఖ్యమని కాదు. ఈ చర్చ మొదలైనప్పుడు ఈ చర్చ ఈ రోజు ముగిద్దామంటే దాని ప్రకారం సమయం కేటాయించుకున్నాం . మీ పార్టీ తరపున గౌరవ సభ్యులొకరిని మీరు మాట్లాడించారు. మిగతా పార్టీలవారు కూడా వారి వారి అభిప్రాయాలు చెప్పారు. ఇప్పుడు మంత్రిగారు సమాధానం చెప్పాలి. మీరు మరికొంత సమాచారం సభ ముందు ఉంచుతామంటున్నారు. ముందు మంత్రిగారిని సమాధానం చెప్పనివ్వండి. Wait for the reply of the Minister. మీరు పది నిమిషాలు మాట్లాడతామంటున్నారు, వారు కూడా పది నిమిషాలు మాట్లాడుతామంటున్నారు. ఒవైసీగారు మాట్లాడతానంటున్నారు. Everybody wants to talk. If the Chair would allow everybody, then when will the debate ends.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ప్రతిపక్ష పార్టీల వారందరికీ అవకాశాలిచ్చారు. అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారు. చిన్న పార్టీలకు కూడా ఇచ్చారు. కాంగ్రెస్ అనుబంధ సభ్యులకు కూడా ఇచ్చారు. నేను దానిగురించి కాదనడంలేదు. వివాదం చేయడంలేదు. మీకు అధికారం ఉంది. కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి, ఆ విషయాలు చెప్పిన తరువాత ప్రభుత్వం గానీ, మంత్రి గానీ, ముఖ్యమంత్రిగానీ సమాధానం చెప్పడానికి వారికి ఉపయోగపడుతుంది. సమాధానం సులభంగా చెప్పడానికి అవకాశం ఉంటుంది. అందుకోసం మేం సమయం అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మీ దగ్గరున్న సుమాచారానికి సమాధానం ప్రభుత్వం నుంచి వస్తుంది. ప్రభుత్వంనుంచి సమాధానం రాకపోతే మీరు వివరణలో అడగండి. దచుచేసి అర్థం చేసుకోండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ప్రధాన విషయంమీద చర్చలో నేను కొంత కాంట్రిబ్యూట్ చేయాలనుకుంటున్నాను. మీరు అవకాశం ఇస్తారో, లేదో ఆలోచించండి. ఇది మేజర్ ఇస్యూ. మామూలు సమస్య అయితే మేం కూడా ఇంత పట్టుబట్టేవారం కాదు. ఇది ఒక ప్రధానవమైన సమస్య. రాష్ట్ర ప్రజానీకంలో ఇదొక చర్చనీయాంశంగా తయారైనది. మేం కూడా మా వ్యూస్ దీనిమీద తెలియజేయాలనుకుంటున్నాను. మీ ద్వారా ప్రభుత్వానికి, ప్రజలకు తెలియజేయాలనుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః చంద్రబాబు నాయుడు గారూ, ప్రధాన ప్రతిపక్ష నాయకునిగా you are entitled to speak. ఇప్పుడు మీరు మాట్లాడినా, మీ పార్టీవారు మాట్లాడినా ...we will treat it as contribution of Telugu Desam Party. ఇప్పుడు మాట్లాడినదంతా తెలుగుదేశం పార్టీ అభిప్రాయంగానే ఉంటుంది. మిగతా పార్టీలు కూడా వారి వారి అభిప్రాయాలు చెప్పారు. You have to kindly co-operate. ˜ునం చర్చ ముగింపు లేకుండా కొనసాగించడానికి ఏ రూలు, ప్రొసీజర్, ప్రాక్టీసు అనుమతించదు. As it is, we have taken two and half days. ఇంతకు ముందు ఒవైసీగారు వారి పార్టీ తరపున మాట్లాడారు. వారిని నేను వారిని మినిస్టర్‌గారి క్లారిఫికేషన్ తరువాత మాట్లాడమని కోరాను, వారు ఒప్పుకున్నారు. అవన్నీ చర్చించడానికి వీలుంటుంది కాబట్టి వారినుంచి ఆ విధంగా సహకారం వచ్చింది Keeping all this in view, రిప్లై రాకుండా మేమే మాట్లాడాలంటే బాగుండదు. దయచేసి సహకరించండి.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మంత్రిగారు మాట్లాడిన తరువాత ప్రధాన ప్రతిపక్ష నాయకులు మాట్లాడతారు. వారిని మాట్లాడనివ్వండి.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

విజయరామారావుగారూ, ఈ రోజు 610 జీవో మీద మాట్లాడాలని, చర్చ చేపట్టాలని మీరు అన్నారు. ఇప్పుడు ఈ అంశం చర్చకు వచ్చింది. ఈ అంశంపైన మీరు మాట్లాడడానికి అవకాశం ఉంటుంది ప్రభుత్వ సమాధానం తరువాత మీరు ఇంకేమైనా ప్రశ్నలుంటే అడగండి. if you have anything to add, you can do so after Minister's reply. You can seek clarifications. ఒకే అంశంపైన చర్చ నాలుగైదు రోజులు కొనసాగడం బాగుండదు. మీరందరూ మాట్లాడారు. ప్రభుత్వం నుంచి సమాధానం రానివ్వండి. After the reply you can seek clarifications.

ఉ.11.30

మీరందరూ మాట్లాడారు. Let the Government give its reply. You should heed to the Speaker's advice.

(Interruptions from Dr. G. Vijaya Rama Rao)

డా.జి. విజయరామారావు : సార్, రెండు రోజుల చర్చల అనంతరం, అనేక అంశాలు బహిర్గతం అయ్యాయి. వాటిని క్షుణ్ణంగా చర్చించవలసిన అవసరం ఉంది..

మిస్టర్ స్పీకర్ : ఇంకా రెండు రోజులు చర్చ జరగాలంటారా? అట్లయితే ఎట్లా? All the political parties have made their stand clear. Let the Government give its reply, after that you can seek your clarifications. Kindly understand it.

(Interruptions from Dr. N. Janardhan Reddy)

Why are you getting agitated? What is this? The Leader of Opposition will get the chance to speak. Let the Government give its reply, after that the Leader of Opposition can speak. (Addressing the Hon'ble Minister for Revenue) Minister Garu, please get on with the reply.

(Interruptions)

I have given a direction to this House. The Minister will now complete his reply and after that the Leader of Opposition will speak.

(Interruptions from Sri T. Devender Goud)

Devender Goud Garu, I have sought the opinion of all the leaders. Kindly understand.

(Interruptions)

Kindly, listen to me. Going by the mood of the House and due to paucity of time

డా.ఎన్. జనార్దన రెడ్డి : ఏమిటి సార్, లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌కు అవకాశం ఇవ్వరా?

మిస్టర్ స్పీకర్ : ఎందుకు అంత ఆవేశం? The Leader of Opposition wants to speak. With all respects to him, I have made it very clear. Let, the Hon'ble Minister complete his reply then the Leader of Opposition will speak. Kindly understand and cooperate with the chair.

శ్రీ ధర్మాన ప్రసాదరావు :అధ్యక్షా .....

మిస్టర్ స్పీకర్ : ఒక నిమిషం మినిస్టర్‌గారూ. (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) మనకు కొన్ని లిమిటేషన్స్ ఉంటాయి. మీ ఇష్టం వచ్చినట్లు హౌజ్ నడవాలంటే కుదరదు. To the best of my ability, I am trying to give the House a direction and it is the responsibility of each and every Member to kindly facilitate the chair in running the business of the House. ప్రతి ఒక్క పొలిటికల్ పార్టీ వారి వారి ఒపీనియన్ చెప్పడం జరిగింది. కాబట్టి మినిస్టర్‌గారి రిప్లయ్ అయిన తరువాత, క్లారిఫికేషన్స్ అడగండి. అంతేగాని I am making it very clear that the House cannot function like this. The very purpose is that it should come to a meaningful conclusion and that is the intention of everyone. Let the Government give its reply. Kindly understand.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సార్, ఒక్క నిమిషం ఇవ్వండి.I just wanted to make suggestion to the chair.

MR. SPEAKER: What is your suggestion?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, తమరు అన్నట్టుగా మీ మీద నమ్మకంతో ఉంటాము. కాని ఒక విషయం. తమరిని రిక్వెస్టు చేసేదేమిటంటే, మంత్రిగారి రిప్లయ్ అయిన తరువాత, టైమ్ అయిపోయిందని చెప్పేసి దయచేసి తమరు హౌజ్ అడ్జర్న్ చేయకండి. లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌కు తగినంత టైమ్ ఇవ్వాలి. ఇదీ మా రిక్వెస్టు. We are having lot of information with us and we would like to bring the same to the notice of this House. కనుక మాకు తగినంత సమయం ఇవ్వాలి. దానిని మీరు ensure చేయండి. మాకేమి అభ్యంతరం లేదు మినిస్టర్‌గారిని మాట్లాడమనండి. Our request is that you should ensure it.

మిస్టర్ స్పీకర్ : మీరు చెప్పిన దానినే నేనూ చెప్పాను. మినిస్టర్‌గారి రిప్లయ్ అయిన తరువాతThe Leader of Opposition can speak. Secondly, after Government's reply, you can

bring the additional information to the notice of the House. But tedious repetitions will not be allowed. If you have sufficient information, please pass it on.

శ్రీ ధర్మాన ప్రసాదరావు :అధ్యక్షా, రెండు రోజుల పాటు జరిగిన చర్చలో ......

(Interruptions)

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఈ సెషన్‌లో 14,15వ తేదీల్లో రెండు రోజుల పాటు సుదీర్ఘంగా భూముల అప్పగింత విషయమై చర్చ జరిగింది....

శ్రీ పై. రామకృష్ణుడు : అధ్యక్షా, ఒక నిమిషం.

MR. SPEAKER: What is that you want to raise?

శ్రీ పై. రామకృష్ణుడు : అధ్యక్షా, ఈ ఇష్యూస్‌కు సంబంధించి డిస్కషన్ ఇక్కడ జరుగుతున్నప్పుడు బయట రకరకాల స్టేట్‌మెంట్లు ప్రభుత్వం నుండి వస్తున్నాయి. రకరకాల అనౌన్స్‌మెంట్లు వస్తున్నాయి. అంచేత ఈ హౌజ్ సాంప్రదాయాల్ని ప్రభుత్వం సప్రెస్ చేస్తున్నది. ఆ విధంగా సప్రెస్ చేస్తున్నందుకు గాను నేను ప్రివిలేజ్ నోటీసు ఇవ్వడం జరిగింది. మీరు దానిని ప్రివిలేజెస్ కమిటీకి పంపించడమే కాకుండా, ఇక్కడ కూడా చర్చ వచ్చేటట్లు చేయవలసిందిగా కోరుతున్నాను.

MR. SPEAKER: Yes, I have received it and I will examine it.

## లఘు చర్చ

## కడప జిల్లా వెంపల్లి మండలంలో స్వాధీనం చేసిన భూముల గురించి (కొనసాగింపు)

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, రెండు రోజులపాటు జరిగిన చర్చలో ఈ సభలోని వివిధ పక్షాలకు చెందిన గౌ.సభ్యులు రాజేశ్వరరావుగారు, విజయరామారావుగారు, అదే విధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన జీవన్‌రెడ్డిగారు, నోముల నర్సింహయ్యగారు, దేముడుగారు, శశిధర్‌రెడ్డిగారూ, కిషన్‌రెడ్డిగారు, గుమ్మడి నర్సయ్యగారు, రాజారావుగారు, డి.కె.అరుణగారు సుదీర్ఘమైన చర్చలో పాల్గొన్నారు. ఈ చర్చ ద్వారా ఒక ప్రయోజనం మాత్రం జరిగిందని ఈ సందర్భంగా మీ ద్వారా సభకు తెలియచేయదలచుకున్నాను.

1977 సంవత్సరంలో చట్టం వచ్చాక, ఆ చట్టం గురించి పూర్తిగా రాష్ట్ర ప్రజలకు అవగతమయింది. ఈవేళ ఈ సభ ద్వారా, ఇంత చర్చ జరగడం ద్వారా చైతన్యవంతుల్ని చేసే కార్యక్రమం జరిగిందనేటటువంటి విషయాన్ని ఈ సందర్భంగా మీ ద్వారా సభ్యులందరికీ తెలియచేస్తున్నాను. రెవిన్యూ మంత్రిగా చాలా ప్రాంతాల్ని తిరిగినపుడు గాని, ముఖ్యమంత్రితో మాట్లాడిన సందర్భాల్లో గాని ఈ భూములకు సంబంధించిన ఆవేదన ఒకటి మాత్రం ఈ రాష్ట్రంలో ఉండేది. దేశంలో భూముల పంపిణీ ప్రక్రియ ప్రారంభమైనప్పుడు, ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన భూ పంపిణీ ప్రక్రియ కొంత భిన్నంగా జరిగినట్లుగా రికార్డులను బట్టి చూస్తే గడిచిన 50 సంవత్సరాల్లో మనకు కనిపిస్తుంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అంటే రెండున్నర సంవత్సరాల క్రితం ఒకసారి వెనక్కి వెళ్లి చూడండి. నాడు రాష్ట్రంలో ప్రతి రోజూ పేపర్ చూస్తే, ఇక్కడ భూమి ఉంది కాని పంపిణీ చేయలేదు,

పోరాటం చేయవలసిన అవసరం ఉందని చెప్పి రాజకీయ పార్టీలకు చెందిన వారు అనేవారు. కాకపోతే, ఇంకొక వాదం కూడా చేసిన వారూ ఉన్నారు. మేమే ఆక్యుపై చేసుకుంటాము, మేమే పంపిణీ చేసుకుంటాము, ప్రభుత్వం ఎవరు అనే పద్ధతుల్లో భూమి కోసం చేసిన పోరాటాలు మనకు కనిపించాయి. నేను మీ ద్వారా సభకు తెలియచేసుకొనేదేమిటంటే, గడిచిన రెండున్నర సంవత్సరాలు చూడండి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి **initiatives** వల్ల, చర్యల వల్ల ఆ పరిస్థితులు నేడు రాష్ట్రంలో లేవని మనవి చేస్తున్నాను.
ఉ.11.40

భూమి కోసం పోరాటం చేయాలనే ఆందోళన అటు రాజకీయ పక్షాలుకానీ, చట్టాలు అతిక్రమించి తీవ్ర వాదంతో చేస్తామని చెప్పిన వర్గాలు నేడు ఈ ఇష్యూని పెద్దగా మాట్లాడిన సందర్భాలు లేదు. ఈ విషయాన్ని ఎందుకు చెప్పదలచానంటే, ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వమే అత్యంత ప్రాధాన్యతా కార్యక్రమంగా ఈ రాష్ట్రంలో టేకప్ చేయవలసిన సందర్భంగా మనవిచేస్తున్నాను. ఆ నాడు నక్సలైట్లతో జరిగిన చర్చలలో ఈ ప్రభుత్వం ఇనీషియేట్ చేసింది. ఆ రోజు చర్చలలో ప్రధానమైన అజెండా , వారూ ప్రభుత్వం కలిసి భూములనే విషయాన్ని పెట్టుకుని చర్చ జరిపినప్పుడు చెప్పాము. మీకన్నా ఆతృతగా ప్రభుత్వం భూములు పంపిణీ చేసే దిశలో పని చేయాలనే ఆతృతతో ఉంది, దీని కోసం మీరు ఆందళన చేయవలసిన అవసరం లేదు, ఈ కార్యక్రమం టేకప్ చేస్తాము. మీరు ఉద్యమాన్ని వదిలేసి జనజీవన స్రవంతిలో కలవండని చెప్పాము. ఆనాడు ప్రభుత్వం, ముఖ్యమంత్రి పిలుపును ఇవ్వడం జరిగిందన్న సంధర్భాన్ని గుర్తుకు తెస్తున్నాను. ఇతర విషయాలలో అనేక చర్చలు జరిగిన ఆ సందర్భంలో మొదటి అజెండాకి సంబంధించిన కార్యక్రమం కాంగ్రెస్ పార్టీదే. దేశంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి తీసుకున్నట్లయితే, 1952 నుండి అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ ఉన్న ప్రభుత్వాలు ఇటు బీదలకు సంబంధించి భూమిఅనే అంశం మీద తెచ్చిన చట్టాలు ఏమయితే ఉన్నాయో అన్నీ కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెచ్చిన చట్టాలేతప్ప ఇతరులు తెచ్చినవి కాదని మనవిచేస్తున్నాను. కొన్ని రాజకీయ పక్షాలు మీరే అధికారంలో ఉన్నారు కాబట్టి ఉన్న కాలంలో తెచ్చి ఉంటే తెచ్చారేమోఅని అన్నారు. అకేక సంవత్సరాలు కాంగ్రెసేతర పార్టీలు కూడా అధికారంలో ఉన్నా విషయాలు మరచిపోరాదు. భూములకు సంబంధించిన చట్టం కాంగ్రెసేతర పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు తెచ్చారాఅని అడుగుతున్నాను. అటువంటివి తెచ్చి ఉంటే చూపించమనండి. ఒక్కచట్టమయినా చూపించమనండి. 1952లో దున్నేవాడిదే భూమిఅనే చట్టం, 1971లో గిరిజన భూములను రక్షించే చట్టం, 1973లో ల్యాండ్ సీలింగ్ చట్టం, 1977లోఅసైండ్ ల్యాండ్స్ చ ట్టం మొదలైనవన్నీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు పేద రైతాంగానికి, పేద ప్రజలకు సంబంధించి వారి హక్కులను రక్షించడానికి చేసినవి. ఈ సభలో ఉన్న సభ్యులందరిని అడిగేదేమంటే, ఒక్క చట్టం అయినా భూమికి సంబంధించి కాంగ్రెసేతర పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు చేసినవి ఉన్నాయాఅని అడుగుతున్నాను. 20 సంవత్సరాలు దాదాపు కాంగ్రెసేతర ప్రభుత్వాలు పాలించాయి. ఎన్ని చట్టాలు, ఎన్ని లోపాలు ఉన్నాయి? వాటిని సవరించి మరింత పగడ్బందీగా చేయడానికి ఏమయినా ప్రయత్నాలు చేశారా? అటువంటి పరిస్థితి లేదు. ఇటువంటి సందర్భంలో ఒక ప్రకటన ముఖ్యమంత్రిగారు చేశారు.ప్రతిపక్షం వారు దానికి ఎందుకింత ఆందోళన చెందుతున్నారో అర్ధం కావడం లేదు. ఎందుకింత బాధ పడుతున్నారు. ఏ ప్రయత్నం కోసం 55 సంవత్సరాలు చేశామో, ఆ ప్రయత్నానికి ఆ లక్ష్యానికి అనుగుణంగా ఒక నిర్ణయం జరిగినప్పుడు దానిని తప్పుగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం తప్పు. బయట ఇటువంటి భూములున్నవారు ఇవ్వదలచుకున్నామని చెప్పాలని కోరుతున్నాను. ఒక్కసారి అర్ధం చేసుకోవాలి. చట్టానికి వ్యతిరేకంగా తన వద్ద పేదల భూమి ఉంటే, ఒకవేళ ఆ భూమి అప్పగిస్తే మంచిది కాదు. నువ్వు చట్టానికి అర్హుడు అవుతావు, నీకు శిక్ష వేయాలి. నువ్వు అందుచేత ఇవ్వవద్దని మనం చెబుతున్నామా?

మనం బయటి ప్రజలకు ఏమి చెప్పదలచుకున్నామో, చెప్పమంటున్నాను. చట్టాల్లోకి, సెక్షన్‌లోకి పోదలచుకోలేదు. తరువాత పోదాము. అల్టిమేట్‌గా ఈ చట్టం లక్ష్యం ఈ రాష్ట్రంలో పెద్ద ఎత్తున పంపిణీ చేసే భూమి ఏదయితే ఉందో ఆ భూమి పేదల దగ్గర ఉండాలనే లక్ష్యంతో అప్పుడు పెద్దలు 1977లో చట్టం తీసుకురావడం జరిగింది. అప్పుడు కాంగ్రెస్ పార్టీ చేసింది. నాడు చేసిన చట్టం అనేక సందర్భాలలో వైఫల్యం చెందింది, కాదనడం లేదు. అనేక కారణాల వల్ల చట్టాలు ఉండీ, లూప్‌హోల్స్ వల్ల ఇతరత్రా కారణాల వల్ల లక్ష్యం డీవియేట్ అయిందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఈ రెండున్నర సంవత్సరాల్లో చూస్తే, రాజశేఖరరెడ్డిగారు ఈ రెవెన్యూ శాఖ బాధ్యతను నాకు అప్పచెప్పారు. వారు అప్పుడు ఒక మాట చెప్పారు. ప్రసాద్, ఈ రాష్ట్రంలో ఉండే భూములను బీదలకు చేరవేయడంలో ఉండే అవకాశాలను పెద్ద ఎత్తున చూడవలసిన అవసరం ఉందని అన్నారు. శ్రీమతి ఇందిరా గాంధి, మనకన్నా ముందున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయం పట్ల పెద్ద ఎత్తున శ్రద్ధ వహించాయి. నేడు ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే అంశం పరిశీలించాలని ఆ దశలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని నాకు చెప్పడం జరిగింది. ఆ సందర్భంగా కొన్ని విషయాలను సేకరించినప్పుడు, ఆశక్తికరమైన విషయాలు ఈ దేశంలో ప్రభుత్వ భూములు పంపిణీ చేసే కార్యక్రమంలో 1.50 కోట్ల ఎకరాల భూమిని పంపిణీ చేస్తే ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో నేటికి ప్రభుత్వ భూములు, సీలింగ్ సర్‌ప్లస్ 54 లక్షల ఎకరాల భూమి పంపిణీ జరిగింది. ఇది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలుకానీ, లక్ష్యాలుకానీ, ఈనాడు ప్రభుత్వం చేసిన ఇనీషియేషన్ వల్ల మనం ఈ ఫిగర్స్ అచీవ్ అయింది. ఇంత పెద్ద ఎత్తున పంపిణీ చేసిన భూమి నేడు చాలా మంది పెద్దల దగ్గర ఈ భూమి లేదు. ఆ విషయంలో పరిశీలిస్తే ఈభూమిని మళ్లీ పేదలకు చేరవేసే అంశాలను పరిశీలించాలనే పెద్ద ఎత్తున రాజశేఖరరెడ్డిగారు నన్ను ఆదేశించడం జరిగింది. ఈ దిశలో ప్రభుత్వం ప్రారంభించిన మరుక్షణమే ఈ కార్యక్రమం ప్రారంబించడం జరిగింది. ఇప్పుడు తీసుకువచ్చిన కార్యక్రమం కాదు. వారేదో మాటలు చెబుతున్నారు. అక్కడింత భూమి, ఇక్కడింత భూమిఅని చెబుతున్నారు. ప్రతిపక్ష నాయకులు చెబుతున్నారు. వారేమి చెబుతారు. రాజశేఖరరెడ్డిగారే చెప్పారు. ఇది వీరు చెప్పినట్లుగా ఈనాడు పత్రికల్లో, బయటి వ్యవహారాల్లో ఉంది. వారు తెచ్చినట్లుగా చెబుతున్నారు. వారెక్కడ చెప్పారు. 9 సంవత్సరాలు ఇప్పుడు కాదు. వీరి దగ్గర రికార్డులు, అధికారులు అప్పుడు ఉన్నారు. వారు 9 సంవత్సరాలు చెప్పలేదు. వారు ఏ ఉద్దేశ్యంతో చెప్పలేదుఅనడం గురించి చెప్పడం లేదు. ఈనాడు ముఖ్యమంత్రిగారు ఈ ప్రభుత్వం గురించి మంచి ఉద్దేశ్యంతో ఉన్నారు, దానిని అర్ధం చేసుకోవాలని కోరుతున్నాను. ఫారెస్ట్ బౌండరీస్ మధ్యలో ఉన్న ప్రైవేట్ ల్యాండ్ వివరాలు ఏ రాజకీయ పక్షం చెప్పింది వారు చెప్పారా? ప్రజా సంఘాలు, పత్రికలు చెప్పాయా? పౌరులు చెప్పారా? ఎవరు నోటీస్ చేశారు. వీరు శాసనసభ ద్వారా ఎటువంటి ప్రచారం ప్రజలకు ఇస్తున్నారంటే, వీరి తాలూకు చేసిన కార్యక్రమంగానూ, వేరెవరో ఆందోళన చేస్తే చెప్పినట్లుగానూ, ప్రజా సంఘాలు చేస్తే చెప్పినట్లుగానూ చెప్పదలచుకున్నారు. ఇది తప్పుఅని మనవిచేస్తున్నాను.ఇది రాజశేఖరరెడ్డిగారు చెప్పిన విషయం, ఆ విషయం మళ్లీ చెబుతున్నారు. అక్కడ, ఇక్కడ ఈ భూమి ఉందని ఆయన చెప్పిన విషయాలు చెబుతున్నారు, కొత్త విషయాలు ఏమి చెప్పారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 26.1.05న 1,58,217.47 ఎకరాలు పంపిణీ చేయడం జరిగింది. 21.2.05న 1,65,081.85 ఎకరాలు పంపిణీ చేయడం జరిగింది.

( అంతరాయం )

ఇది రెండు రోజులు చర్చించిన విషయం. ఈ సభకు చెందిన సభా నాయకుల మీద అనేక రకములైన ఆరోపణలు చేసిన సందర్భంలో నా సమాధానం వివరంగా గౌరవసభ్యులకు తెలపాలని కోరుతున్నాను.

వారందరికి క్లారిఫికేషన్‌కి అవకాశం ఇస్తారు. వారికి ఉన్న అన్ని అభిప్రాయాలను నివృత్తి చేయడానికి ప్రయత్నం చేస్తాను. దయచేసి ఎవరూ డీవియేట్ చేయవద్దని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

Mr.SPEAKER: What is your point of order?

శ్రీ వై. రామకృష్ణుడుః రూల్ 302 క్రింద ఎక్కడ డీవియేషన్ ఉన్నా, చట్టానికి వ్యతిరేకంగా ఉన్నా, ఎక్కడ ప్రొసీజర్‌కి వ్యతిరేకంగా ఉన్నా అది పాయింట్ ఆఫ్ ఆర్డర్. నాకు మెంబర్ దగ్గర నుండి నేర్చుకోవలసిన అవసరం ఇంకా రాలేదు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ క్లియర్‌గా చెబుతున్నాను. అజెండాలో పోస్ట్ చేసిన ఇష్యూ ."Short Discussion on lands surrendered in Vempalli Manddal, Kadapa District --- Continued" అజెండాలో చాలా స్పెసిఫిక్‌గా ముఖ్యమంత్రిగారికి సంబంధించిన భూమికి సంబంధించి డిబేట్ జరుగుతోంది. రెవెన్యూ మంత్రిగారు నోట్ ఇచ్చారు.

(Interruptions)

The lands surrendered by Dr. Y.S. Rajasekhara Reddy in Idupulapaya Village, Vempalli Mandal of Kadapa District. ఈ నోట్ చూసినా, అజెండాలో పొందుపరచిన అంశం చూసినా, This is not relating to the total land assignment issue. ఒకవేళ ప్రభుత్వం కావాలంటే, ల్యాండ్ ఇష్యూ సెపరేట్‌గా డిస్కస్ చేయమనండి.

ఉ 11.50

Mr.SPEAKER: You also have to see. You please sit down Ramakrishnudu Garu..

(INTERRUPTIONS CONTINUED)

You also have to understand. You have raised a Point of Order on an issue and you are trying to put forward your view that the reply by the Minister is not relevant to the subject listed. Now that is your Point of Order. Let me clarify. Kindly listen to me. Now, you yourself have said, మీరు కూడా వినండి. మీరే చెప్పారు. నాకు ఎవరు తెలిపే అవసం లేదు అన్న మాట చెప్పారు.

(INTERRUPTIONS)

When the Speaker speaks, you should not interfere or intervene. You are well versed with that. I am just trying to make that point very clear. I also like to tell you that when the discussion took place on this subject, well, for good or bad intention for whatever it is, it went beyond the sphere of the subject. In the larger ambit of the subject, the Minister is trying to enlighten the House. Definitely, all of us have to limit to the subject. I totally agree and it will be accordingly.

(INTERRUPTIONS)

What did I say? I made the point very clear. Now leave it here.

SRI Y. RAMAKRISHNUDU : I want one more clarification.

MR. SPEAKER : I made the point very clear.

శ్రీ వై.రామకృష్ణుడు:- ఒక క్లారిఫికేషన్ అడుగుతున్నాను సర్.

MR. SPEAKER : You have made your point. You are a very senior Member. Will you please sit down? You have made your point. Kindly sit down.

(INTERRUPTIONS FROM SRI Y. RAMAKRISHNUDU, MEMBER, TDP CONTINUED)

శ్రీ వై. రామకృష్ణుడు:- One more clarification Sir. ఈ హౌస్‌లో డిబేట్ జరిగింది ముఖ్యమంత్రి గారికి సంబంధించిన భూముల ఇస్యూ పైన. ముఖ్యమంత్రి గారికి సంబంధించిన ఇస్యూ దానికి ఆజెండా పోస్ట్ చేశారు. అధ్యక్షా, టోటల్ ఇస్యూ పైన మంత్రి గారు సమాధానం చెబుతున్నారు.

(అంతరాయం)

I am coming to the point. ఈ హౌస్‌లో డిబేట్ జరగని దానిపైన మంత్రి గారు రిప్లయ్ ఇవ్వవచ్చా? డిబేట్ జరగకుండా మంత్రి గారు రిప్లయ్ ఎలా ఇస్తారు? ఓన్లీ ముఖ్యమంత్రి గారి భూములకు సంబంధించి మాత్రమే డిబేట్ జరిగింది. దానికి సంబంధించి మాత్రమే రిప్లయ్ ఇవ్వాలి. అసైన్డ్ భుముల గురించి డిబేట్ జరగలేదు.

MR. SPEAKER : You have made your point now. నిన్న ఏమి చెప్పారు మీరు? మీ రెండవ పాయింట్ క్లారిఫికేషన్ కూడా నేను మొదలే చెప్పాను. when the Debate started, the Debate did not limit to it. In the larger sphere of the subject, the Minister is trying to say and I am also making it very clear that we have to limit to the subject. But while speaking on the subject, if you have a general opinion on that, that can be expressed. You are very clear on that because this is a matter related to lands which have been voluntarily disclosed. On that, the Minister is replying on the various aspects. So kindly listen and go by the spirit of it. Now Ramakrishnudu Garu, you do not get into argument with me.

(INTERRUPTIONS FURTHER CONTINUED )

I have made it very clear. It applies to you and to every Member in the House. When the Chair says something, it applies to everyone. I am sorry Ramakrishnudu Garu. When I made it very clear, you have to go by that. You are well versed with that. Now please resume your seat. ఇప్పుడు తొందరగా చర్చ జరగాలండి. No more.

SRI Y. RAMARKRISHNUDU : That is what I am submtting.

MR. SPEAKER : How well we are going, you have to appreciate that. I am allowing a lot of discussion on this. So, kindly understand and go by the spirit of it. ఇప్పుడు ఇంత టెక్నికల్‌గా మాట్లాడితే రోజూ ప్రొద్దున నుంచి సాయంత్రం వరకు ఒకసారి అవగాహన చేసుకోవాలి.

DR. N. JANARDHANA REDDY : I am on a Point of Order. Is it a reply by the Minister

MR. SPEAKER : మీరు ప్రతి ఒక్కరు ఇంత టెక్నికల్‌గా మాట్లాడితే ప్రొద్దున నుంచి సాయంత్రం వరకు ఏ విధంగా జరుగుతుంది, ఏ రూలు క్రింద జరుగుతుంది అన్నది You and me cannot be a mute spectators to that. We have to intervene at every point. Now the reply.

శ్రీ ధర్మాన ప్రసాద రావు:- అధ్యక్షా, ఈ మూడు విడతల భూమి పంపిణీ 4,34,680.17 ఎకరాలు ఈ రెండున్నర సంవత్సరాలుగానే పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఈ విషయంగా ఒక విషయం చెప్పదలచుకున్నాను. భూములకు సంబంధించి బీదలకు పంపిణీ చేసినప్పుడు అంటే నిరుపేదలైన బీదలకు భూములను కలిగించడం అన్నది ఈ దేశంలో ఒక రకమైన హోదా ఉంది. భూమి కొన్ని సందర్భాలలో ఆదాయం ఇవ్వకపోయినా పెట్టిన పంటలలో వారికి మరింత ఆర్థికస్థోమతు కలిగించకపోయినా, భూమి కలిగి ఉండడం ఒక హోదా. ఆ హోదాను కలిగించడానికి ఈ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం చేపట్టింది. మూడు సందర్భాలలో భూమిపంపిణీ చేసినప్పుడు మీరు చూడండి. పేదలకు భూమి ఇచ్చే కార్యక్రమాన్నిఒక పండుగ వాతావరణంలో రాష్ట్ర ప్రభుత్వం చేసింది. అంటే పేదలకు ఇచ్చే కార్యక్రమం ఒక పండుగగా జరగాలని ఈ ప్రభుత్వం కోరుకుంటుంది. నేను సభ్యులకు మనవి చేస్తున్నాను. సావధానంగా వినాలని కోరుతున్నాను. ఈ విషయం ఏ నేపథ్యంలో వచ్చిందీ అన్నది మీరు అర్థం చేసుకుంటే సులువుగానే అర్థం అవుతుంది అని మనవి చేస్తున్నాను. ఈ కార్యక్రమం మూడు తడవులుగా రాష్ట్ర ప్రభుత్వం తరపున మేము ప్రకటించాము. ఈ ప్రభుత్వం రాజశేఖర రెడ్డి గారి నేతృత్వం ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. ఈ రాష్ట్రంలో పంచడానికి అవకాశం ఉన్నటువంటి చట్టానికి లోబడి ఉన్నటువంటి చిట్టచివరి ఎకరం వరకూ పంపిణీ చేసే కార్యక్రమం నిరంతరం కొనసాగుతుంది అన్న మాట ఈ ప్రభుత్వం చెప్పడం జరిగింది అన్న మాట మనవి చేస్తున్నాను.

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి చప్పట్లు)

చాలా మంది అడిగారు. నాల్గవ విడత చేస్తారా? 60 లక్షల భూమి ఉంటే ఎందుకు నాలుగు లక్షలే చేశారు అని కొన్ని పక్షాల సభ్యులు అడిగారు. మేము అంటున్నాము. 60 లక్షలే కాదు, 62 లక్షల ఎకరాల భూమి ఉన్నా ఆ రెండు లక్షల ఎకరాల భూమి కూడా పంచి తీరుతాము. చెప్తున్నాము. చెప్పినటువంటి పెద్దలకు 60 లక్షల ఎకరాల భూమి ఏ పద్ధతిలో ఏ రకంగా వెలికి తీయగలమో చెప్పండి. ఏ చట్టాలు అవసరమో మనం చేద్దాం రండి. చేసి భూమి ఇచ్చే కార్యక్రమం చేద్దాము రండి. ఈ ప్రభుత్వం ఆ విషయం కోసం పూర్తిగా తలుపులు తెరిచి ఉంది. ఆ కార్యక్రమం చేస్తుంది అన్న మాట శాసన సభలోనే కాదు బయట కూడా ప్రభుత్వం గౌరవముఖ్యమంత్రి గారు కానీ, ఆ విషయం చూస్తున్నటువంటి మంత్రిగా నేను అనేకసార్లు చెప్పడం జరిగింది. ఆ నేపథ్యం ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ పరిస్థితి ఒక్కసారి చూస్తే 1.50 కోట్ల ఎకరాల భూమిలో 54 లక్షల ఎకరాల భూమి నేడు ఈ రాష్ట్రంలో పంపిణీ జరిగింది. ఒకసారి ఆ రికార్డులలో చూస్తే అసలు ఈ భూమి ఎవరి ప్రయోజనాల కోసం పంపిణీ చేశామో ఎవరి హోదా పెంచాలని ఇంతకాలం ఈ 50 సంవత్సరాలలో ప్రభుత్వాలు పని చేశాయో ఆ భూమి వారి దగ్గర లేని పరిస్థితి. ఎంత దురదృష్టం? ఇంత చట్టం ఉండి, ఇంత ప్రభుత్వం ఉండి ఇంత పెద్ద ఎత్తున లక్ష్యం ఉండి ఈ భూమి మళ్లీ నిరుపేదల నుంచి పెద్దవారి చేతులలోకి పోయే కార్యక్రమం జరిగింది గడచిన 50 సంవత్సరాలలో అన్న మాట మనవి చేస్తున్నాను. దీనికి కారణం చట్టాలలో లొసుగులు అలాగే పాలకులలో కొంత చిత్తశుద్ధి *లేకపోవడం, కొంత నిర్లిప్తత ఉండి అమలు చేస్తున్న అధికారులు వారి తాలూకూ చైతన్యంగా పని చేసే అవగాహన లేకపోవడం రకరకాలుగా ఈ కార్యక్రమాల్లో గండి పడింది. ఇది ఎవరూ కాదనడం లేదు. ఇది ఒక్క రోజు జరిగిన కార్యక్రమం కాదు. గడచిన* 50 సంవత్సరాలలో

జరిగింది. మిగతా ప్రభుత్వాలకు ఈ ప్రభుత్వానికి ఉన్న తేడా గమనించమని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచీ ఈ విషయం మీద ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమం టేకప్ చేసింది. ఇది మీరు చూస్తే ఇవ్వాళ గ్రామాలలో చాలా చోట్ల అసైన్డ్ భూమి ఏదో, పట్టా భూమి ఏదో ఆ భూముల వివరాలు మనకు దొరకని పరిస్థితి వచ్చింది. దీనికి కారణం రాష్ట్రంలో చాలా డీటెయిల్డ్‌గా రికార్డులు మెయిన్‌టెయిన్ చేసే అధికారి రెవిన్యూ వ్యవహారాలు చూసే అధికారిని చిన్న, *చిన్న కారణాల వల్ల రద్దు చేశారు. రద్దు చేసిన తరువాత ప్రత్యామ్నాయంగా అక్కడ ఇలాంటి వ్యవహారాలు చూడడానికి అధికారిని తేలేదు. 83లో రద్దు చేసిన తరువాత ఇప్పటికి 27 సంవత్సరాలు జరిగిపోయింది. ఇప్పుడు చూస్తే గ్రామాలలో రికార్డు లేదు. అక్కడ వారికి సంబంధిం ఆస్తులు వెదికితే రికార్డులలో దొరకని పరిస్థితి వచ్చింది.* ఎవరి దగ్గరా రికార్డులు తెలియని అధ్వాన్న పరిస్థితి. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో 70 శాతం రికార్డులు లేకుండా అయిపోయాయి. ఎప్పుడైనా, ఏ ప్రభుత్వ పరిధిలో అయినా, ఏ వ్యవస్థలో అయినా ఏ పరిస్థితులలో అయినా సులువుగా తనకు సంబంధించిన ఆస్తుల వివరాలు చౌకగా, సులువుగా ఎప్పటికప్పుడు అందుబాటులో లేకపోతే లిటిగేషన్‌కు అవకాశం ఇచ్చే వ్యవహారం ఉండి ఉంటే, వ్యవస్థ ఉండి ఉంటే విధానాలు ఉండి ఉంటే అది ఎవరికి మేలు చేస్తుంది? అది ధనవంతులకు మేలు చేస్తుంది. అది సైలెంటుగాఉండి బయటకు కనిపించన వ్యవహారం. ఎప్పుడైతే రికార్డులు లేవో, పేద వారికి తన ఆస్థి రుజువు చేసుకోవడానికి వీలు లేని పరిస్థితి ఉంటే ఎప్పుడైతే తనకు అవసరం వచ్చినప్పుడు రికార్డులు స్పష్టంగా దొరకని పరిస్థితి ఏ ప్రభుత్వ వ్యవస్థలో ఉంటుందో అతను ధనవంతులను ఆశ్రయించే పరిస్థితి వస్తుంది. ధనవంతుల ద్వారా వాటిని అతను సాధించాలి అనుకునే ప్రయత్నంలో అతను ధనవంతుల క్లచెస్‌లోకి వెళ్లిపోయే పరిస్థితి. నేడు రాష్ట్రంలో అదే జరుగుతోంది. రెండున్నర సంవత్సరాలుగా రెవిన్యూ మంత్రిగా చూసిన నా ఎక్స్‌పీరియన్స్. చాలామంది తన ఆస్థులను కోర్టుల ముందు రుజువు చేసుకోలేని పరిస్థితిలో ఉన్నారు.

మ. 12.00

వారికి తెలుసు, మనందరికి తెలుసు. ఆ ఆస్థి వారిదేనని, న్యాయబద్ధమైనదని తెలుసు. అయినప్పటికీ కోర్టులో ముందుకు వచ్చి దానికి కావలసిన డాక్యుమెంటరీ ఎవిడెన్స్ చూపించలేని పరిస్థితి వుంది. వారు కోర్టులో ప్రొలాంగ్డ్ లిటిగ్నేషన్‌ను ఎదుర్కొనలేక, కోర్టులో ముందుకు వెళ్లలేక, వారు నేడు ఒక ధనవంతుని ఆశ్రయించి , వారి క్లచెస్‌లోకి వెళ్లే పరిస్థితి నేడు వుంది. ఈ పరిస్థితికి కారణం ఎవరు? నేడు గ్రామాల్లో రెవిన్యూ రికార్డులు లేవు. 100 సంవత్సరాలకు ముందు జరిగిన సర్వే తప్ప మరలా సర్వే జరగలేదు. తరువాత ఏ ప్రభుత్వాలు కూడా ఈ సర్వే జరిపించే ప్రయత్నాలు చేయలేదు. ఇది రు. 1000 కోట్ల ఖర్చుతో పది సంవత్సరాల కాలం పట్టే ప్రక్రియ. వెంటనే ప్రతిఫలం యిచ్చేది కాదు. తాత్కాలిక ప్రక్రియ కాదు. నేను ఎందుకు ఈ నేపథ్యం చెంబుతున్నానంటే, పేదలను ప్రొటెక్ట్ చేసే ప్రక్రియలో మేము ఎంత శ్రద్ధ తీసుకున్నామో చెబుతున్నాను. 'భూ భారతి' అనే కాన్సెప్ట్‌ను ప్రభుత్వం ఆమోదించింది. ఇది పైలెట్ ప్రాజెక్ట్. ఈయొక్క భూ భారతి కార్యక్రమం భూమిని సర్వే చేసే కార్యక్రమం . గత 90 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వాలు ఈ పని చేయలేదు. ఈ ప్రభుత్వం రు. 40 కోట్లు శాంక్షన్ చేసి నిజామాబాదు జిల్లాలో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఇది సరిగా జరుగుతే, ప్రతి రైతు యొక్క వివరాలు సర్వే చేయబడి, రికార్డులు అప్ టు డేట్ చేయబడి, రెవిన్యూ రికార్డులను స్పెషల్ రిజిస్ట్రార్‌కు యింటిమేట్ చేసే అవకాశం వుంటుంది. యంఆర్‌వో కార్యాలయం నుండి సిసియల్‌ఏ కార్యాలయం వరకు కంప్యూటర్‌లో యిన్‌కార్పొరేట్ చేయబడి, సులువుగా చూసుకునే విధంగా చేయడం జరుగుతుంది. రెవిన్యూ రికార్డులు సంపాదించడం ఈ రాష్ట్రంలో సమస్యగా వుంది. తమ భూముల వివరాలు కోర్టుల ముందు చూపించడం ఒక సమస్యగా వుంది . ఈ కాన్సెప్ట్ వల్ల పేదలకు తమ ఆస్థులను

రక్షించుకోవడంలో, తమ ఆస్థులను ప్రొటెక్ట్ చేసుకోవడంలో ధనవంతులను ఆశ్రయించే అవసరం వుండదు. ధనవంతులకు ఆ అవకాశం యివ్వకుండా వుండడం కోసం ఈ కార్యక్రమం టేకప్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. నిజామాబాదులో పైలెట్ ప్రాజెక్ట్ పెట్టాము. తదుపరి రాష్ట్రం అంతటా విస్తరింపజేసే వుద్దేశంతో ప్రభుత్వం వుంది. ఈ కార్యక్రమాన్ని యిప్పుడేదో ముఖ్యమంత్రిగారు ప్రకటించారని మీరు అనుకుంటున్నారు కాబట్టి మనవి చేస్తున్నాను. గడచిన రెండున్నర సంవత్సరాలుగా ఈ దిశలో ప్రభుత్వం తీవ్రంగా పనిచేస్తూ వుంది. భూభారతి, భూపంపిణీ కార్యక్రమం ఒక పండుగగా చేయాలనే ప్రయత్నం, రెవిన్యూ స్ట్రక్చర్ రిఆర్గనైజ్ చేసే ప్రయత్నం, యివన్నీ కూడా పేదలకు యిచ్చే భూములను ప్రొటెక్ట్ చేయడం, యింకా భూమిని వెలికితీయడంలో ఒక భాగం . రెవిన్యూ, అటవీ భూములకు మధ్య వివాదం గత 50 సంవత్సరాలుగా వుంది. చాలా భూములు రిజర్వ్ ఫారెస్ట్ క్రింద వున్నట్లు వారు గొడవ పెడుతూ వున్నారు. 1980కి ముందున్న చట్టానికి లోబడి తాము సాగుచేస్తున్నట్లు గిరిజనులు చెబుతున్నారు. జిల్లాలలో ఈ వ్యవహారం చూడవలసింది జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఫారెస్ట్ సెటిల్‌మెంట్ అధికారి . ఆయన యివన్నీ పరిష్కరించాలి. జాయింట్ కలెక్టర్ ఇతర వ్యవహారాల వల్ల గడచిన 50 సంవత్సరాల్లో ఈ వ్యవహారాలను చేసే కార్యక్రమం జరగలేదు. అటవీ, రెవిన్యూ భూములను వారి క్లచెస్ నుండి విడుదల చేసి పట్టాలు యిచ్చే కార్యక్రమం జరగలేదు. పేదలకు హక్కులు రాలేదు. బ్యాంకులు రుణం యిచ్చే పరిస్థితి లేదు. పేదలకు తమకు భూమి లేదు, హోదా లేదు అనే ఆవేదన. అనేకమంది ఆ తరం వారు మరణించారు. ఈ వ్యవహారాన్ని చూడడం కోసం జిల్లా కలెక్టర్ స్థాయిలో వుండే వివిధ అధికారులతో జిల్లాను యూనిట్‌గా తీసుకొని ఫారెస్ట్ డిస్‌ప్యూట్స్‌ను రెవిన్యూ వారితో కలిసి సెటిల్ చేసి పట్టాలు యిచ్చే కార్యక్రమం చేయవలసిందిగా చెప్పడం జరిగింది. కొన్ని సందర్భాలలో కమ్యూనిస్టులు, వామపక్షాల వారు, ప్రజాప్రతినిధులు ఈ డిస్‌ప్యూట్స్ సెటిల్ చేయవలసిందిగా కోరారు. మారుమూల గ్రామాల్లో వివాదాలకు యిదీ ఒక కారణం . తప్పకుండా ఈ వివాదాలను సరిచేయాలని అనేక సందర్భాలలో కోరినప్పటికీ గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం ఆ కార్యక్రమం చేసింది. రేపు నాలుగవ విడత భూమి యిచ్చే కార్యక్రమం, ఐదవ విడత త భూమి యిచ్చే కార్యక్రమం చేస్తామని మనవి చేస్తున్నాను.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, ఏమిటి ఈ ఉపన్యాసాలు? ఈ ధర్మ ప్రసంగాలు వినడానికా వచ్చాము?

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. వారు ముగించిన తరువాత మీరు మాట్లాడండి.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: మాకు వద్దీ ధర్మ ప్రసంగాలు. వాస్తవాలకు రండి.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ఈ ప్రక్రియలో ఒక భాగమే ముఖ్యమంత్రిగారు ప్రకటించినటువంటి ఈ వివరాలు.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ఇది ఆదర్శం అని, రాష్ట్రంలో వుండేటటువంటి మిగులు భూమిని రేపు పంచడానికి, గడచిన కాలంలో భూమిని పోగొట్టుకున్న పేదలు తిరిగి భూమిని పొందడానికి గాని, దీన్ని మేము సాధిస్తామని మేము అంటూ వుంటే

కాదని వారు అంటున్నారు. మీ అభిప్రాయాలను మార్చుకోవలసిందిగా కోరుతున్నాను. దీని వెనుక మీకున్న భయం ఏమిటి? ఎందుకు మీరు భయపడుతున్నారు? ఒక ఆదర్శాన్ని, ధర్మాన్ని అధర్మంగా ప్రచారం చేయడం వల్ల మీరు ఏమి సిగ్నల్ యివ్వబోతున్నారు? ఎందుకు ఈ ఆదర్శం చేయవద్దని కోరుతున్నారు? ఇలాంటి పని ఎవరన్నా చేస్తే ఇశక్షార్హులని చెబుతున్నారా? భూములు కొందరు పెద్దమనుషుల చేతుల్లోనే వుండాలనే విధానం మీకు వుందా? ఈ ప్రభుత్వం ఆ భూములు తీసుకుంటుందని భయపడుతున్నారా? పెద్దలు రాజేశ్వరరావు గారు ఒకటి, రెండు విషయాలు చెప్పారు. ' భూ పంపిణీ చేయడంలో ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను నేను అభినందిస్తున్నాను. ఆచర్యలకు మేము ఆటంకం కాదు' అని వారన్నారు. ఆటంకం కాదన్నప్పుడు ప్రాక్టికల్‌గా కూడా అదేవిధంగా వుండాలని నేను అంటున్నాను. ' ఆటంకం కాదు' అని మీరన్నారు. పేదల ఆవేదన తెలిసినందువల్ల మీరు ఈ పనికి హర్షించాలి. మీరు సమర్థించినందుకు మిమ్ములను అభినందిస్తున్నాను. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో 4 లక్షల ఎకరాలు, 5 లక్షల ఎకరాలు పంచే కార్యక్రమం చేస్తున్నాము. ఈ భూమిని పకడ్బందీగా పేదలకు చేరవేయడానికి చేస్తున్న ప్రయత్నాన్ని మీరు ఎందుకు హర్షించలేకుండా వున్నారు? ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రిగారు ప్రకటించడాన్ని మీరు ఏమి సాధించడానికి విమర్శిస్తున్నారు? ఇతరులను యిబ్బందిపెట్టడానికా? ఎవరి పట్ల మీకు అభ్యంతరం వుందనేది చెప్పవలసిందిగా కోరుతున్నాను. దయచేసి చెప్పండి. ఏ సమాచారంతో మీరు ఈ మాట అన్నారు? సభాముఖంగా చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఎవరిని మినహాయించాలని మీరు కోరుతున్నారు?

( డాక్టర్ యన్. జనార్దనరెడ్డి నుండి యింటరప్షన్స్ )

గౌరవ జనార్దనరెడ్డిగారూ, వినండి. ఎవరి తాలూకు బ్లాక్‌మెయిల్‌కు లొంగే వ్యక్తి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి కారు అని మనవి చేస్తున్నాను. లక్ష్యం కోసం పనిచేసే ముఖ్యమంత్రి, పేదల ప్రయోజనం కోసం పనిచేసే ముఖ్యమంత్రి ఆయన. మధ్యలో ఏర్పడే ఆటంకాలకు భయపడిపోయే ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి కాదు.

( అధికారపార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

లక్ష్యాన్ని చేరేదాకా ఈ ప్రభుత్వం తన సర్వ శక్తులను ఒడ్డి పని చేస్తుందని మనవి చేస్తున్నాను.

( తెలుగుదేశం పార్టీ సభ్యులనుండి యింటరప్షన్స్ )

అధ్యక్షా, యిలాంటి సందర్భాలు యింతకుముందు కూడా వచ్చాయి. భూములకు సంబంధించి 55 లక్షల ఎకరాల భూ పంపిణీ జరిగినా, ప్రతి గ్రామంలో కూడా వివాదాలు వున్నాయి. ప్రతి సందర్భంలోను ప్రజాప్రతినిధుల మీద, రాజకీయ పార్టీల మీద ఆరోపణలు వచ్చాయి. వెంకయ్యనాయుడు గారి విషయం మీరు చూడండి. వారి సందర్భం అటువంటిదే. ఆయన శాసనసభ్యుడుగా వుంటూ ప్రభుత్వానికి విజ్ఞాపనపత్రం యిచ్చారు. ' నేను ఆదాయంలేని పేద వాడిని. భూమి యివ్వండి' అని కోరారు. భూమిని శాంక్షన్ చేశారు, ఆయన అనుభవించారు. 24 సంవత్సరాలు గడచిన తరువాత ఎవరో కోర్టుకు పోయారు. కొన్ని రాజకీయ పార్టీలు, కొందరు వ్యక్తులు తప్పు అని అన్నారు. కోర్టులు అల్టిమేట్‌గా ఏమి చెప్పాయంటే' 24 సంవత్సరాలు గడిచిపోయింది కాబట్టి రాజకీయ ప్రయోజనాల కోసం ఈ రకంగా చేయడం కరెక్ట్ కాదు' అని జడ్జ్‌మెంట్ యివ్వడం జరిగింది.

మ . 12 . 10

న్యాయవ్యవస్థలో కరక్టు కావచ్చు . ఇంకొక రకంగా చూస్తే తప్పు . ఒక్కొక్క ఇంటర్‌ప్రేటేషన్ ఒక్కొక్క రకంగా ఉంటుంది . లక్ష్యం అల్టిమేట్‌గా భూములను పేదలకు చేరవేయడం అనేది అత్యంత ప్రాధాన్యతగా ప్రభుత్వం పట్టించుకుంది అని తెలియజేస్తున్నాను . తనకు తానుగా సమీక్షించుకుని చట్టపరంగా ఈ భూములు నాకుగానీ నా బంధువులకు గానీ చెల్లవు అని తెలిసి, తన మాట వినని ప్రతి ఒక్కరికీ నచ్చజెప్పి అప్పజెప్పించి, దీనిపై తనకు హక్కులు లేవని చెప్పిన విషయం తప్పా అని అడుగుతున్నాను . చట్టం తెలియదు అంటే క్షమించరానిది అనే మ్యా అన్నారు . ఇగ్నోరెన్స్ ఈజ్ నో ఎక్స్‌క్యూజ్ అన్నారు . చట్టం తెలియదు అని రాజశేఖర రెడ్డిగారు అన్నారా ? విజయ రామారావుగారూ , చూపించండి . అన్నారా ? చట్టం తెలియదు అని ఎక్కడా అనలేదు . ఆ భూములు ఈ చట్టపరిధిలోకి వస్తాయనే విషయం తెలియదు అన్నారు . ఆయన చెప్పిన మాట చట్టం తెలియదు అని ఎక్కడా అనలేదు . ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగారు చట్టం తెలియదని ఎక్కడా అనలేదు . ఆ చట్ట పరిధిలోకి ఈ భూములు రావు కనుక ఈ భూములు మీద హక్కులు ఆశించడం లేదు అన్నారు . ఇది తప్పని ఎలా చెప్పగలరు అంటున్నాను . యాక్షన్ ఇనీషియేట్ చేయాలని అంటున్నారు . యాక్షన్ ఇనీషియేట్ చేయడానికి చట్టంలో ఎక్కడుంది అని అడుగుతున్నాను . ఈ సందర్భంలో ఒక విషయం మనవి చేయదలచుకున్నాను . ఈహౌస్‌లో ఒక ప్రధాన ప్రతిపక్ష నాయకులు, ఈ సభకు కూడా ప్రతిపక్ష నాయకులు ఈ డిబేట్‌లో కొంతమంది లేవదీసిన విషయానికి వారు స్పందించుతూ, హరిటేజ్ ఫుడ్స్‌కు సంబంధించి ఇందులో ఎలాంటి డికెటి భూములు లేవని చెప్పారు . నేను వివరాలు తెప్పించాను . వాటి ప్రకారంగా 5 ఎకరాల 67 సెంట్లు 139 లో 3 ఉన్నాయి . శాంతిపురం మండలం, గుండుశెట్టి పల్లిలో 2 ఎకరాల 28 సెంట్లు 139/3, అనే సర్వే నెంబరులోను, 136/ 3 లో 1 ఎకరం 97 సెంట్లు, 138/1బి లో 1 ఎకరం 42 సెంట్లు ఉన్నాయి . వీటిని గౌరవ ప్రతిపక్ష నాయకులు కొనడం జరిగింది . డాక్యుమెంట్స్‌తో సహా ఆ వివరాలు ప్రభుత్వం వద్ద ఉన్నాయి . వారిని తేలిక చేయడానికి నేను ఈ మాట చెప్పడం కాదు, తెలిసిగానీ, తెలియక గానీ రికార్డులు అందుబాటులో లేవా లేక ఇతర కారణాలు ఏమిటనేదాని జోలికి నేను వెళ్లడంలేదు . ఏ కారణం అయినా ఐవుండవచ్చు . ఇవి మాత్రం వారు కొనడం జరిగింది . 77 లో మనం చట్టం తెచ్చినరోజు రూల్ 4 ఒకటి చెబుతుంది . రూల్స్ మనం ఫ్రేం చేసుకున్నపుడు ఎక్కడయితే భూములు ఎసైన్ చేస్తామో ఆ కాలపరిమితి, సంబంధిత సబ్ రిజిస్ట్రార్ ఈ భూమి పలానా వారికి ఎసైన్ చేయబడ్డాయి, ఫర్‌దర్‌గా ఎసైన్ చేయకూడదు అనే జాబితా ఇవ్వాల్సిన అవసరం ఉంది . రెవిన్యూ పీపుల్ ఇవ్వాలి . రిజిస్ట్రేషన్‌కు ఏ సర్వే నెంబరు వచ్చినా సబ్ రిజిస్ట్రారు వాటిని వెరిఫై చేసుకుని నమోదయి ఉంటే నిరోధించే ప్రయత్నం చేయాలి . ఇక్కడ అలాంటి సందర్భం డైల్యూట్ అయింది . ఇది సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో చాలా ప్రాంతాలలో లేవు . వచ్చినవి కూడా చూడడం లేదు . పట్టించుకోవడంలేదు . యదేచ్ఛగా జరుగుతుంటే రీసెంట్‌గా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆర్డరు ఆచ్చాము . రిజిస్ట్రేషన్‌కు వచ్చినపుడు , ప్రభుత్వ భూమి అయితే జిల్లా కలక్టరు దగ్గర నుండి నో అబ్జక్షన్ తీసుకోవాలనీ, ఎంఆర్‌వో ఇచ్చిన అంశం మరొకసారి జిల్లా కలక్టరు ధృవీకరించిన తరువాతనే చేయాలని ఆదేశాలు ఇచ్చాము . ఈ సందర్భంలో సబ్ రిజిస్ట్రారును అడిగితే ఆయన ఏమంటున్నారంటే నేను చూడలేదు . రికార్డులు చూడకుండా చేశాను, అయితే నాకు అనఫీషియల్‌గా వచ్చిన సమాచారం ఏమిటంటే ఆనాటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడుగారి దగ్గర పనిచేసిన మనోహర్ అనే అతను సబ్

రిజిస్ట్రారును బెదిరించి చేయించారు అని తెలిసింది . మరి మీరంత గట్టిగా మా నాయకుడిని తప్పు పట్టే ప్రయత్నం చేస్తున్నారు . ఎందుకు చేశారో, ఏ సందర్భంగా చేశారో, నిజంగా ఆ మనోహర్‌కు కూడా తెలుసా తెలియదా, మీరేమి చెప్పారో, ఇవన్నీ చెప్పిన మాటలే, నాడు జరిగిన ప్రక్రియ చూడమని చెబుతున్నాను . నేడు తెలిసి కొన్న సందర్భం అయితే, నాడు ఏదైతే అక్కడ వేంపల్లి మండలం, ఇడుపుల పాయలో జరిగిన సందర్భంలో ఎప్పుడో 30 సంవత్సరాల క్రితం, 27 సంవత్సరాల క్రితం జరిగిన ట్రాన్సాక్షన్ అక్కడ కూడా రికార్డులు లేవు, గ్రామస్థాయిలో ఉండే రెవిన్యూ రికార్డులలో ఇవి ఇతరుల భూములుగా నమోదు కాబడి ఉంది . సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్‌కు వెళితే అడ్డుపెట్టలేదు . ఆయన దగ్గర ప్రభుత్వ భూములుగా రికార్డు లేదు . నాడు జరిగిపోయింది . ఈనాడు రాజశేఖర రెడ్డిగారి నోటీసుకు వచ్చినపుడు అతని పేరున ఉన్న 10 ఎకరాల 11 సెంట్లకు హక్కు లేదని కలక్టరుకు తెలియజేసి ఫర్‌దర్‌గా యాక్షన్ తీసుకోమని 5 తేదీన కోరడం జరిగింది . శాసనసభలో జరిగిన విషయం అడిగినపుడు ఒక మాట చెప్పారు . అది చెబుతూ, దానికి చెందిన వ్యక్తులు ఉండి, వారి మాట వినని వ్యక్తులు ఉంటే చట్టం తెలిసిన వ్యక్తిగా ఆ భూములను విడిచిపెట్టాలని ఆదేశించి, 5 తేదీన ఇప్పించడం రిగింది . మీరు రాజశేఖర రెడ్డి ఎస్టేట్ అంటున్నారు, అందులో ఇతరుల భూములు కూడా ఉన్నాయి . ఇవన్నీ మీరు రాజశేఖర రెడ్డి ఎస్టేట్ క్రింద చూపిస్తునారు . ఎస్టేట్స్ ఎప్పుడో ఎబాలిష్ కాబడ్డాయి . ఎక్కడ వున్నాయి ? కొంతమంది బంధువులకు, రాజశేఖర రెడ్డిగారికి, పట్టాల్యాండ్ కొంత, దేవాలయానికి సంబంధంచిన భూమి, కొంత రాస్తా భూమి, మరికొంత భూమి చెరువుల క్రింద కేటాయింపు ఉంది . ఇవన్నీ కలిపి 610 ఎకరాలు అలాగే వుందని మనవిచేస్తున్నాను . ఈ సర్వే చూస్తే 614 ఎకరాల భూమిచుట్టూ ఫారెస్ట్ భూమి ఉంది . ఇందులో ప్రైవేటుల్యాండ్‌కు సంబంధించిన వివరాలు ఇవి . ఫారెస్ట్ చుట్టూ ఉంది . మధ్య 614 .8 ఎకరాలు భూమి ఎలా ఉందంటే పట్టాభూమి 123 ఎకరాలు, ఇతరులకు చెందిన ఎసైన్‌మెంట్ చేయబడింది 50 .76 ఎకరాలు ఉంది . ఎసెస్డ్ వేస్ట్ 69 .33 ఎకరాలు, దేవాలయ భూమి 6 . 94 ఎకరాలు, రాస్తాభూమి 7 . 86 ఎకరాలు, చెరువుల క్రింద వున్న భూమి 45 . 52 ఎకరాలు, వివిధ వ్యక్తుల పేరున వుండి వారికి హక్కులు లేవని తెలిసి వదిలివేసిన భూమి 310 .7 ఎకరాలు . మొత్తం ఈ 614 .8 ఎకరాల భూమిని మీరు మాట్లాడేప్పుడు రాజశేఖర రెడ్డిగారిది అని చూపించి, తప్పుడు సమాచారం ప్రజలకు ఇస్తున్నారు . ఇది సరైనది కాదని మనవిచేస్తున్నాను . 614 ఎకరాల చుట్టూ ఫారెస్ట్ ఉన్న భూమి కాబట్టి పర్టిక్యులర్‌గా 614 అనే ఫిగర్ ఎరైజ్ అయింది . ఇది ఇతర ప్రాంతాలలో ఉండే ప్రైవేటుభూమి లాంటిది కాదు .

( తెలుగుదేశం పార్టీ గౌరవ శాసనసభ్యులు కొందరు ఆ భూమికి చెందిన మ్యాప్‌ను గౌరవసభ్యులందరికీ కనిపించేవిధంగా పట్టుకుని ప్రదర్శించసాగారు )

అధ్యక్షా, వారు చూపిస్తున్న ఫోటో కూడా ఈనాడు పేపర్లో వచ్చింది . ఈ ఫోటో తీయడానికి తెలుగుదేశం పార్టీ ఎంపి ఒకరు హెలికాప్టర్ సమకూర్చారు . ఫోటోలు తీసే కార్యక్రమం చేసి వీళ్లంతా ఈనాడు పేపర్లో వేయంచారు . మీ ఇద్దరి మధ్య ఉన్న సంబంధం ఏమిటి ? మీ ఆతృత ఏమిటి అనేది అడుగుతున్నాను . ఎందుకు భయపడుతున్నారు. ఈ విషయంలో , ఈ చట్టం గానీ, ప్రభుత్వం గానీ చేసే కార్యక్రమం ఏమిటంటే, నైన్ ఆఫ్ సెవెంటీ సెవెన్ ఏ స్పూర్తితో వచ్చిందో, రాష్ట్రంలో ఉండే భూమి పంపిణీ చేయబడే భూమి అల్టిమేట్‌గా పేదల దగ్గర ఉండాలనే లక్ష్యంతో వచ్చిన చట్టం . ఆ చట్టాన్ని అన్ని రకాలుగా అమలు చేయాలని ఈ ప్రభుత్వ నిర్ణయించుకుంది . ఈ కేసులో మీరు చూశారు . గవర్నమెంట్

మంచి ఉద్దేశ్యంతో, ఇంటెన్షన్‌తో, కన్సిడరేషన్‌తో ఒక ప్రయత్నం ఏదన్నా చేసి ఉంటే అది సెక్షన్ 8 లో ఎగ్జంప్షన్ ఉంది .

మ.12.20

అసలు ఈ చట్టాన్ని ఒకసారి మీరు పరిశీలన చేయండి అధ్యక్షా, ఆయనకు భూమి వుంటే కదా చట్టం క్రింద యాక్షన్ ఇనీషియేట్ చేయడానికి ? ఎవరికి ఇస్తారు ఆ నోటీసును ? అసలు ఆ భూముల మీద నాకు హక్కులు లేవని అక్కడ వున్న రెవిన్యూ అధికారులకు చెప్పిన తరువాత, భూమిపై ఆయనకు గల హక్కులను ఒదులుకున్న తరువాత, క్రిమినల్ యాక్షన్ ఎట్లా తీసకుంటారు ? వారికి ఏమని నోటీసు ఇస్తావు ? ఎటువంటి క్రిమినల్ యాక్షన్ ఇనీషియేట్ చేస్తావు ? ఈ చట్టాన్ని అతిక్రమించిన వారినందరినీ శిక్షించడానికి కాదు, ఈ చట్టం వున్నది. ఒక విశాలమైన ప్రయోజనం కోసం ఎవరికైతే భూమిని ఇచ్చే కార్యక్రమాన్ని దశాబ్దాలుగా చేస్తున్నామో, అది నిర్వీర్యం అయిపోకుండా వుండడానికి దీనిని ఏర్పాటు చేసుకున్నాము. దీనికి చిలవలు, పలవలు అల్లి, ముఖ్యమంత్రి గారు గద్దె దిగిపోవాలని అంటున్నారు.

మీ లక్ష్యం నేను స్పష్టంగా చెప్పగలను. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి లాంటి ఒక బలమైన నాయకుడిని, ప్రజల హృదయాలను గెలుచుకున్న నాయకుడిని, అనేక దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపించగలిగే నాయకుడిని కాంగ్రెస్ పార్టీకి లేకుండా చేస్తే మనం అధికారంలోకి వచ్చెయ్యచ్చు అనే ప్రయత్నం తప్ప మరొకటి కాదు. వై.ఎస్. దిగిపోతే చాలు, కాంగ్రెస్ పార్టీని తరువాత దించుకుంటారు. వై.ఎస్. లేకుండా చేస్తే ప్రజలు ఒప్పుకోరయ్యా బాబూ. ఆయన ప్రజల చేత ఆమోదించబడిన నాయకుడు. అనేక సమస్యలకు పరిష్కారాన్ని చూపిన నాయకుడు. ఒక్క సంవత్సరంలో, ఒకే రోజున 20 లక్షల ఇళ్లకు శాంక్షన్ ఇచ్చి కమ్చా పట్టుకుని అధికారులను ఇళ్లు కట్టండని ఆదేశించి పని చేయించిన నాయకుడు మా ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు.

4.5 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసి, తన వద్ద వున్న భూమిని పంపిణీ చేయడానికి ఒక కార్యక్రమం చేస్తే, మీరెందుకండీ భయపడడం ? ఎవరిదో భూమి తీసుకుంటే మీరెందుకండీ భయపడతారు ? తెలిసో, తెలియకో తప్పు చేసిన వారు వుంటే, వారిని ముందుకు రమ్మనండి, వారి మిగులు భూమిని పేదలకు పంపిణీ చేద్దామని చెప్పడం జరిగింది. చట్టంలో వుండే లోపాలను కూడా ఈ ప్రభుత్వం గమనించడం జరిగింది. ఆ లోపాలను సవరించాలనే నిర్ణయాన్ని తీసుకోవడం కూడా జరిగింది. ఈ శాసన సభలోనే ఆ మేరకు ఒక చట్టాన్ని తీసుకురాబోతున్నాము. రెవిన్యూ రికార్డులను అప్‌డేట్ చేసి, ల్యాండ్‌ను అసైన్ చేసిన సందర్భాలలో అక్కడ వుండే అధికారులు ఇంటెన్షనల్‌గా భూమిని ఇవ్వకుండా చేస్తున్న సందర్భాలలో వారిని పనిష్ చేయడానికి, అంతే కాకుండా సబ్-రిజిస్ట్రార్ ఆఫీసులో ఇటువంటి భూముల జాబితాలను వుంచి, వాటి క్రయ విక్రయాలను రిజిస్టర్ చేసుకోకూడదని ఆదేశాలు వున్నప్పటికీ, వాటిని రిజిస్టర్ చేసుకున్నట్లయితే, అటువంటి వారికి పెనాల్టీని ఇంపోజ్ చేసే క్లాజును తీసుకువచ్చే ప్రయత్నాలను చేస్తున్నాము. ఇంకా అనేకానేకమైన లోపాలు వుంటాయి.

అధ్యక్షా, అసలు ఈ చట్టం వల్ల ఎవరికీ ఎటువంటి టైటిల్ సంక్రమించదు. అసలు టైటిల్ సంక్రమించకపోయినపుడు యాక్షన్ ఎవరి మీద తీసుకుంటాము ? ఇటువంటి లూప్‌హోల్స్ వున్నాయి. మరి ఇటువంటి చట్టాన్ని ఆ నాటి పరిస్థితులకు అనుగుణంగా తీసుకువచ్చారు. ఈ రకమైన లోపాలు వస్తాయని ఆనాడు తెలియకపోవచ్చు. హైదరాబాదు చుట్టు ప్రక్కల చాలా భూములను పంపిణీ చేసాము. శివారు

ప్రాంతాలలో గడచిన 40, 50 సంవత్సరాలుగా పది రెట్లకు విస్తరించింది. నాడు వ్యవసాయం కోసం అసైన్ చేయబడిన భూములు, పెద్దలు, ధనవంతులు, ఇండస్ట్రియలిస్ట్‌లు, బడా బాబుల చేతులలోకి వెళ్లిపోయాయి. వాటిని రెజ్యూమ్ చేసుకుంటే చట్టపరంగా మళ్లీ పేదవారికే ఇవ్వాలి. మరి అప్పటి పేదవాడు ఇప్పుడు లేకపోతే, ఇంకొక పేదవాడికి అసైన్ చేయవలసిన అవసరం వుంది. సిటీకి సుమారు 10 నుంచి 15 కిలోమీటర్ల మేరకు అర్బనైజేషన్ అయిపోయింది. అక్కడెక్కడా వ్యవసాయం చేసే అవకాశమే లేదు. ఇతర అవసరాల కోసం ఆ భూమిని కేటాయించే అధికారం ప్రభుత్వానికి లేదు. ఈ చట్టాన్ని చేసినపుడు ఆనాడు ఇప్పటి ఈ పరిస్థితి వస్తుందని ఊహించలేదు. ఈ భూములను ప్రభుత్వం తీసుకుంటే, తీసుకుని ఏమీ చేయలేదు. పేదవాడికి వ్యవసాయం కోసం ఇవ్వడానికి అవకాశం లేదు. ఇక్కడ ప్రజా ప్రయోజనాలకు దీనిని వినియోగించవలసిన అవసరం వుంది. పేదవాడు వ్యవసాయం చేసుకోవడానికి అవకాశం లేని పరిస్థితులు ఎక్కడెక్కడైతే వుంటాయో అక్కడ పేద వారికి ఒక హాస్టల్ కట్టుకోవడానికి గాని, హాస్పిటల్ కట్టుకోవడానికి గాని, బీద వారికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కలుగజేయడానికి గాని ఉపయోగడపడుతుంది.

చట్టంలో వున్న లోపాలను సవరిస్తూ, ఒక అమెండ్‌మెంట్‌ను తీసుకువస్తామని చెప్పినపుడు కొంతమంది సభ్యులు మాట్లాడుతూ హర్షం వ్యక్తం చేసారు. రాజశేఖర రెడ్డి గారు చేసిన పని ఈ రాష్ట్రంలో ఎందరికో ఆదర్శంగా మిగిలిపోతుంది. ఈ చట్టం అనేక సందర్భాలలో వయొలేట్ అయిందని చెప్పాను. ఈనాడు ఈ ప్రభుత్వం యొక్క అధినేతగా వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఇచ్చిన ఇనీషియేషన్ వల్ల ఎందరో ముందుకు వచ్చి ఆ మార్గంలోనే తమ వద్ద వున్న మిగులు భూములను బయటకు తీసుకువచ్చినట్లయితే, ఇన్నాళ్లుగా మనం పోరాటం చేసిన సమస్య, దశాబ్దాల తరబడి ఇబ్బందులు పడిన పరిస్థితి ఒక్కసారిగా పరిష్కారమవుతుందని మనవి చేస్తున్నాను.

సభ్యులు మాట్లాడినపుడు కొన్ని అంశాలు చెప్పారు. తెలిసో తెలియకో భూములను కొన్నాము, చాలా ప్రాంతాలలో ప్రజలకు చట్టాల గురించి తెలియకపోవచ్చు. రెవిన్యూ అధికారులు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇచ్చిన పొరబాటు సమాచారం వల్ల వారు పొరబడి వుండవచ్చు. ఆ విధంగా భూమి కలిగి వున్న పెద్దలు భయపడకుండా ఇటువంటి భూమిని ప్రభుత్వానికి హాండోవర్ చేయాల్సిందిగా కోరాలని గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడేటపుడు గుర్తు పెట్టుకుని చెప్పాలని కోరుతున్నాను. ఎటువంటి కేసులూ లేకుండా, ఎవరినీ ఇబ్బంది పెట్టకుండా మిగులు భూములను స్వాధీనం చేసుకున్న తరువాత దానిని పేద ప్రజలకు జాగ్రత్తగా చేరే విధంగా చర్యలు తీసుకోవాలని నేను వ్యక్తిగతంగా అభిప్రాయపడుతున్నాను. దీని వెనుక క్యాబినెట్ సబ్‌కమిటీ వుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడేటపుడు దీనిని గురించి ఆలోచించాలని కోరుతున్నాను.

మారుమూల ప్రాంతాలలో పేద వారిని గుర్తించి, వారికి ఈ భూములను ఇవ్వవలసిన అవసరం వుంది ఈ ప్రభుత్వ లక్ష్యం కాని, ఈ చట్టం లక్ష్యం కాని పేద వారి భూమి పేద వారికే చెందాలి. ఆ అవసరాన్ని ప్రభుత్వం తప్పకుండా సమర్థిస్తుంది. క్లారిఫికేషన్‌లో గౌరవ ప్రతిపక్ష సభ్యులు చాలా విషయాలను గురించి అడుగుతానని అన్నారు, అప్పుడు స్పెసిఫిక్‌గా చెబుతాను. ఈ చట్టంలో వున్న లోపాలను గురించి కూడా అందరితో చర్చించి, తగిన విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మళ్లీ తమరి ద్వారా ఈ గౌరవ సభకూ, సభ్యులకూ విజ్ఞప్తి చేస్తున్నాను. ఇన్ని సంవత్సరాలుగా మనం ఫైట్ చేసాము. లక్షలాది ఎకరాల అసైన్డ్ భూమి పేదలకు చెందింది, ఇతరులకు వెళ్లిపోయింది. అటువంటి

భూములను వెనుకకు తీసుకొచ్చే విషయంలో గౌరవ సభ్యులందరి సహకారాన్నీ కోరుతున్నాను. గడచిన 50 సంవత్సరాలుగా మనం ప్రతి సంవత్సరమూ పేదలకు ఇచ్చుకుంటున్న భూములు సుమారు 80,000 ఎకరాలు వుంటే, ఈ రెండున్నర సంవత్సరాలలో 4.80 లక్షల ఎకరాలను, అంటే 100 శాతం ఇన్‌క్రీజ్‌తో చేయగలిగాము. ఇటువంటి కార్యక్రమాన్ని ఇక ముందు కూడా కొనసాగించడానికి గాను, వివాదాలలో వున్న భూమిని గాని, పెద్దలకు చేరిన భూమిని కాని, వెనుకకు తీసుకోవలసిన అవసరం వుంది.

ఈ విధంగా భూమిని స్వాధీనం చేసుకోవాలంటే, భూముల సర్వే జరగాలి. భూముల సర్వే జరిగితే కాని చాలా వివరాలు బయటకు రావు. ఆ విషయాన్ని పరిశీలించమని చాలా మంది సభ్యులు కోరారు. ఆ సందర్భం వచ్చినపుడు మళ్లీ తప్పనిసరిగా క్లారిఫై చేస్తానని మనవి చేస్తున్నాను.

( తెలుగుదేశం సభ్యులచే అంతరాయం )

MR. SPEAKER : After the Chief Minister, I will come to you. After the Government reply, I will come to you. Chandra Babu Naidu Garu, you will be given time.

(INTERRUPTIONS CONTINUED)

Chandrababu Naidu Garu, what is the excitement? What is happening here?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఈ సబ్జెక్ట్‌కు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారిని కేంద్రీకృతం చేసుకుని గౌరవ సభ్యులందరూ మాట్లాడారు. ఎవరి గురించైనా ఒక చిన్న మెన్షన్ చేస్తేనే, వారికొక అవకాశం ఇస్తాము. మరి ముఖ్యమంత్రి గారిని గురించే ఇన్ని రోజులుగా చర్చ జరుగుతున్నపుడు వారికి అవకాశం ఇవ్వకపోతే ఎట్లా ? పైగా వారు సభా నాయకులు. వారు మాట్లాడకుండా గౌరవ సభ్యులకు క్లారిఫికేషన్లు ఎట్లా వస్తాయి ? సభా నాయకులు మాట్లాడింది విన్న తరువాత వారికి కావలసిన క్లారిఫికేషన్లను అడగవచ్చు.

(తిరిగి అంతరాయం )

MR. SPEAKER : I made it very clear. The Minister has replied. The matter pertains to the Hon'ble Chief Minister. Let him reply. After that, I said very clearly, after the reply, you will be given a chance. I am saying it once again. Now, we will leave it here.

( తిరిగి అంతరాయం )

మ.12.30

( ఈ సందర్భంలో గౌ.న తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు తమ సీట్ల నుండి ముందుకు వచ్చి నిలబడి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు గారికి అవకాశం ఇవ్వాలని కోరారు )

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: దేవేందర్‌గౌడ్‌గారూ, మీకు వివరణ కావాలి. This subject relates directly to the Hon'ble Chief Minister. Let him reply. After that the Hon'ble Leader of the Opposition will be given a chance. I am making it very clear. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు మాట్లాడతారు.

( అంతరాయం )

ముఖ్యమంత్రిగారు మాట్లాడవద్దా? What is this? Now the whole issue is ……Let the Hon'ble C.M reply. The Government reply will come to end and after that అపోజిషన్ లీడర్‌గారు కూడా మాట్లాడతారు. I am making it very clear, not only him but even others will be given a chance. I am aware of it Devender Goud garu మంత్రిగారి సమాధానం తరువాత అవకాశం ఉంటుంది. No, no, you have to listen. What is the intention of the Minister replying? మంత్రిగారి సమాధానం తరువాత ముఖ్యమంత్రిగారు మాట్లాడాలి. No, I am sorry. You please take your seat.

(అంతరాయం )

ఇప్పుడు రెండు రోజులు చర్చ జరిగింది. After 2 days of discussion what is that you are talking. What did I say? నేను ఏమి చెప్పాను. Once the reply is over.........

(అంతరాయం )

దేవేందర్‌గౌడ్‌గారూ ఒక్క నిమిషం వినండి.

(అంతరాయం )

తొందరపాటు ఏమిటి? నేను చెప్పేది దయచేసి వినాలి. సబ్జక్ట్ దేని గురించి, ముఖ్యమంత్రిగారికి సంబంధించింది. దానికి ప్రభుత్వం రిప్లయి ఇచ్చింది. ముఖ్యమంత్రిగారు మాట్లాడతారు, తరువాత ఏమని చెప్పాను. లీడర్ ఆఫ్‌ది అపోజిషన్‌కు అవకాశం ఇస్తానుఅని చెప్పాను. అందరూ మీ మీ సీట్లలో కూర్చోండి.

(అంతరాయం )

మీకు ఈ సబ్జక్ట్ మీద చర్చ కావాలని ఉందా, లేక మేమే మాట్లాడాలని అనుకున్నారా? What is this? You do not want the Chief Minister to reply? ముఖ్యమంత్రిగారు సమాధానం ఇవ్వవద్దా? మీరే ఆలోచించాలి. మీరంతా సీనియర్ మెంబర్స్. ఇటువంటి సాంప్రదాయం ఎక్కడైనా ఉందా? ముఖ్యమంత్రిగారు మాట్లాడవద్దనే సాంప్రదాయం ఉందా? వారు మాట్లాడిన తరువాత చంద్రబాబునాయుడుగారు మాట్లాడతారు. I made it very clear. You will be given a chance. This is not fair. You cannot dictate to me.

( అంతరాయం )

ఎవరు ఎప్పుడు మాట్లాడాలనేది నాకు చెప్పడమా? చర్చ పూర్తయింది. ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. After the Hon'ble Chief Minister's reply, the Leader of the Opposition and other Members can seek clarification. Nothing more on that now. దయచేసి మీరు గమనించాలి. ఇది రెండు రోజులు జరిగిన చర్చ. C.M. has every right to reply as Leader of the House and more so this is a subject personally related to him. వారికి సంబంధించిన అంశం మీద వారు మాట్లాడిన తరువాత వీరికి మాట్లాడడానికి అవకాశం ఇస్తానన్నాను. I stand by it. కానీ వారి నుండి సమాధానం రాలేదు. It cannot be done like that. Please go back to your seats. Kindly cooperate. మీకు ఖచ్చితంగా అవకాశం ఉంటుంది. రిప్లయి పూర్తి కానివ్వండి. తరువాత అడగండి. But, this is not the way. You should be a very responsible Opposition. I am appealing to you. The leader of the House

can intervene at any point of time. Yes, you also have to know the Rules. నేను ఏమి చెప్పాను. లీడర్ ఆఫ్‌ది హౌజ్ మాట్లాడిన తరువాత వీరికి ఇస్తాను. ఇది ఏమిటి? What is this? మీరు మీ సీట్లలో కూర్చోండి . This is never heard of. Please go back to your seats. I am appealing to all the Hon'ble Members to kindly go back to their seats. దీనిలో ఆంబిగ్విటి ఏమీ లేదు. The Rules are very clear. The Provisions are very clear. The Procedures are there. Practices are there. But, if you want to start something like this, it will not be allowed. From the Chair I have made it very clear మంత్రిగారు సమాధానం చెప్పారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత లీడర్ ఆఫ్‌ది అపోజిషన్ shall seek clarification. I stand by it. చర్చ వద్దా? Are you not serious on the subject. If you are serious on the subject you have to cooperate with the Chair. No, this is not done. అటువంటిది ఎక్కడా జరగదు. లీడర్ ఆఫ్‌ది హౌజ్ మాట్లాడరాదంటే ఇది ఏమిటి? ఇది నేరు వారికి సంబంధించిన సబ్జక్ట్. వారు దీని మీద మాట్లాడవద్దంటే ఎలా? What are you trying to say? This is unfair. మీరు సీరియస్‌గా చర్చ వద్దంటే అది వేరే ఇష్యూ. ఇటువంటి పరిస్థితి ఎక్కడైనా జరిగిందా? ఇది ఏమిటి? I am advising you this is a very bad precedent you are trying to set in which I will not allow. ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత వారు మాట్లాడతారు. ఈ సబ్జక్ట్ వారికి డైరెక్ట్ రిలేటెడ్. ఈ సబ్జక్ట్ మీద వారు హౌజ్‌కి చెబుతారు. తరువారు మీరు ఏదైనా అడగాలంటే అడగండి. కేవలం అల్లర్లతో ఆపుతామంటే నేను ఆపనివ్వను. I will not allow this. I am sorry, this is something unprecedented. I only pray that good sense would prevail upon you. I am advising you all. This is a serious subject…….

( గౌ. తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు స్పీకర్‌గారు, మాట నిలబెట్టుకోండి, మాట నిలబెట్టుకోండని అనసాగారు )

పార్లమెంట్ సాంప్రదాయంలో ఇలా జరగలేదు. ఈ సబ్జక్ట్‌ని క్లోజ్ చేయాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత వీరికి అలౌ చేస్తాను. మీరు ఈ విధంగా చేయడం వల్ల ఏదీ సాధ్యం కాదు. కేవలం చర్చ ఆపుతున్నారు తప్ప, మీరు సాధించేది ఏమీ లేదు. Kindly cooperate. I am requesting the Hon'ble Members. The Chief Minister only will speak now. After that the Leader of the Opposition will speak. The matter is very clear. Now you people decide you want to continue with the House or use the other option. I request you kindly continue the House. ఈ హౌజ్ కంటిన్యూ కావలసినదే. ఈ విధంగా అల్లర్లతో ఆగదు. ఇదేమిటి? ఏమి చెప్పాలనుకుంటున్నారు? ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత if there is anything more then you can add. ఇది అన్‌ప్రెసెడెంట్, ఎక్కడా జరగలేదు. I request all the Floor Leaders also to observe this.

( అంతరాయం )

నేను అప్పీల్ చేస్తున్నాను, దేవేందర్‌గౌడ్‌గారు అప్పీల్ చేశారు. మినిస్టర్ రిప్లయి అయిన తరువాత మా లీడర్‌కి సఫీషియంట్ టైమ్ ఇవ్వండి అన్నారు. నేనూ చెప్పడం జరిగింది ఇప్పుడు ఇలా మాట్లాడడం ఏమిటి?

( అంతరాయం )

నేను అప్పుడు ఏమి చెప్పాను. రిప్లయి అయిన తరువాత అవకాశం ఇస్తానన్నాను. మినిస్టర్ రిప్లయి అయింది. ముఖ్యమంత్రిగారు మాట్లాడతారు. ఇది ఎప్పుడూ కొనసాగుతున్న సాంప్రదాయం . The Chief Minister can intervene. Secondly, this is a subject related to him. He wants to enlighten the House. ఈ హౌజ్‌కి కొన్ని విషయాలు చెబుతారు. ఆ తరువాత లీడర్ ఆఫ్‌ది అపోజిషన్ మాట్లాడతారు. ఆ

విధంగా ఉంటుంది. చర్చ మీద మీరు సీరియస్‌గా ఉంటే అర్థం చేసుకొని చేయాలి. మీరు సీరియస్‌గా లేకుంటే నేను ఏమీ చేయలేను. మీ మీదనే వదులుతాను. దయచేసి మీ, మీ సీట్లలో కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య: తమ ద్వారా గౌరవ సభ్యులందరికి మనవిచేసేదేమంటే, ఈచర్చ సవ్యంగా జరుపుకుంటే అనేక విషయాలు మాట్లాడుకునేదానికి ఆస్కారం ఉంటుంది. ప్రతిపక్ష నాయకులను గౌరవ పురస్కారంగా అడుతున్నాను. వారినే ఆలోచించమనండి. ఈ సభలో చర్చ లేకుండానే ముఖ్యమంత్రిగారు, సభా నాయకులుగా ఉన్న వారు, వారికి ఉన్న సర్‌ప్లస్ ల్యాండ్‌ని అప్పగించారు. బయట పేపర్లలో వచ్చింది, అయితే ఇక్కడ ఒక మోషన్ ద్వారా చర్చకు తెచ్చారు. అయితే వారు ఆ బయట చెప్పిన మాట కరెక్ట్ కాదు. ఇక్కడ జవాబు చెప్పారు. కానీ ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఏదైనా నోటీస్ ఇచ్చి చర్చ మొదలుపెడితే తరువాత అయినా వారు జవాబు చెప్పాలి వారు మొదలు పెట్టలేదు. నోటీస్ లేదు.

( అంతరాయం )

ఒక్క నిమిషం ఓపిక పట్టమనండి.

( అంతరాయం )

ఇటువంటి పద్ధతి నాకు అర్థం కావడం లేదు.

( అంతరాయం )

మ. 12..40

అధ్యక్షా, నేను ఒకటే మనవి చేస్తున్నాను. వారు (వై.ఎస్. రాజశేఖరరెడ్డి) దోషిగా ఇక్కడ ఆరోపణ చేయబడ్డారు. ఏ కోర్టులో అయినా, ఏ విషయంలో అయిన ఆరోపణలకు గురైన వ్యక్తి సమాధానం చెప్పుకొనే అవకాశం ఉంటుందా, ఉండదా అధ్యక్షా. అదీ కాకుండా సభానాయకుడు. నేనేమంటున్నానంటే, సభానాయకుడు మాట్లాడిన తరువాత, వారి సమాధానం విన్న తరువాత , మీకు అవకాశం ఇవ్వకుండా, సభని వాయిదా వేయడం కానీ, ముగించడం కానీ జరిగితే అది తప్పు అవుతుందని మీతో నేనూ మనవి చేస్తున్నాను. వారిని జవాబు చెప్పనీయండి. ఆ తరువాత మీరు మాట్లాడండి. సంబంధిత రెవెన్యూ మంత్రి మాట్లాడిన తరువాత, సభా నాయకుడు, ఎవరైతే ఆరోపణలకు గురి అయ్యారో , ఆ ఆరోపణలకు గురైన మాటకు వారు జవాబు చెప్పడానికి ఆస్కారం లేనటువంటి సభా సాంప్రదాయం ఇదేమి పద్ధతి. ఏ చట్ట సభల్లో కూడా ఇటువంటి దుష్ట సాంప్రదాయం లేదు. వారిని (వై.ఎస్. రాజశేఖరరెడ్డి గార్ని) మాట్లాడనివ్వండి. వారు మాట్లాడిన తరువాత, 5 నిమిషాలో, పది నిమిషాలో మాట్లాడండి. చర్చని అర్థవంతరగా నడుపుకొందాము. నిబంధనలకు అనుగుణంగా నడుపుకొందాము. సభని మర్యాదని అతిక్రమించి నడుపుకోరాదు. వారు జవాబు చెప్పిన తరువాత మీరు ఎవరెవరు మాట్లాడాలని అనుకొంటున్నారో, వారు సందేహాలను నివృత్తి చేసుకోడానికి మీరు కంపల్సరీగా ఆస్కారం ఇవ్వాలి. ఒకవేళ, స్పీకర్ గారు ఇవ్వము అంటే, మేము కూడా కలిసి అయ్యా వారికి అవకాశం ఇవ్వండని విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- నేను సభ్యులకు అప్పీల్ చేస్తున్నాను. నేను మొదటే చెప్పాను. మంత్రి గారి రిప్లై అయిన తరువాత.....

(అంతరాయం)

నేను ఏమి చెపుతున్నాను. మీ వర్షన్ ఎప్పుడు వింటాము దేవేందర్ గౌడ్ గారు. You are a very senior Member. All of you are senior Members. మంత్రి గారు మాట్లాడిన తరువాత, Leader of the Opposition will speak అని స్పష్టంగా చెప్పాను. After the Minister's reply, the Leader of the Opposition will speak అన్నాను. వారి తరువాత మిగతా ఫ్లోర్ లీడర్స్‌కి క్లారిఫికేషన్స్ నిమిత్తం అవకాశం వస్తుందని చెప్పాను. That is the point, which I made very clear. ఇప్పుడు ఏమైంది after Minister has replied the C.M. wants to intervene. Now the question here is ముఖ్యమంత్రి గార్ని మాట్లాడనీయవద్దు . మొదట అపోజిషన్ లీడర్ గార్ని వారిని మాట్లాడనీయ మని మీరు అంటున్నారు. Yes, that is what you are asking for. What did I say? 1. The Leader of the House can intervene at any point of time. 2. More so, ఈ సబ్జక్టు వారికి సంబంధం ఉన్న అంశం. రెండు రోజులు చర్చ జరిగిన తరువాత ముఖ్యమంత్రి గారు మాట్లాడుతుంటే క్లారిఫికేషన్స్‌తో సభ క్లోజ్ చేస్తారా. Can't you understand the spirit of it? Can't you understand the practices? Can't you understand the procedures? Can't you understand the conventions? Can't you listen to the Speaker's appeal? Inspite of all these you want to go on like this? Chandrababu Naidu garu, this is the point I made. Yes, what is that you want to clarify?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, మేము చాలా స్పష్టంగా అడిగాము. లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌గా మా వర్షన్ మీ ద్వారా ప్రజల దగ్గరకు తీసుకువెళ్లాలని అడిగాము. మీరేమన్నారంటే, మంత్రి గారి రిప్లై అయిన తరువావత మమ్మల్ని మాట్లాడమన్నారు. అప్పటికీ, మాకు నమ్మకం లేకపోతే, మా డెప్యూటీ లీడర్ లేచి తప్పకుండా సఫీషియంట్ టైమ్ ఇస్తారా అని అడిగితే తప్పక ఇస్తామని అన్నారు. ఇప్పుడు సభా నాయకుడు మాట్లాడిన తరువాత అవకాశం ఇస్తామని అంటున్నారు. మాకు అవకాశం ముందుగా ఇచ్చి తరువాత, సభా నాయకుడికి ఇవ్వండని అడిగాము. మీరు అప్పుడు ఒప్పుకొని, ఇప్పుడు మాట మార్చేసి ఇప్పుడు సి.ఎమ్. గారు మాట్లాడతారంటే ఇది కరెక్టు కాదు. మేము మా విషయాలు కొన్ని చెప్పాలి. మీరు ఇప్పుడు మాట్లాడుతూ, లీడర్ ఆఫ్ ది హౌజ్ ఎప్పుడైనా ఇంటర్వీన్ కావచ్చు. అపోజిషన్ లీడర్‌గా ఉన్న నాపై అనేక అలిగేషన్స్ వచ్చినప్పుడు క్లారిఫై చేయలంటే మైక్ తీసుకోవాలంటే ఫైట్ చేయాల్సిన పరిస్థితి వస్తే, స్పీకర్ గారు ఏ విధంగా ఆలోచించాలో మీరే ఆలోచించండి. ఈ వ్యవస్థపైన ప్రజలకు ఎటువంటి నమ్మకం ఉంటుందో ఆలోచించండి. నేను దాని కంటే ఎక్కువ చెప్పను. నేను ఒక విషయం చెప్పాలని అనుకొంటున్నాను. ఈ హౌజ్ అందరికి సంబంధించింది. ఒక రూలింగ్ పార్టీకో, ముఖ్యమంత్రి గారికో మాత్రమే కాదనే విషయం మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. దాంట్లో మీరు ఏ మాత్రవం వాయిలేట్ చేసినా, సభా సాంప్రదాయాలకు అనుగుణంగా సభను హుందాగా కండక్ట్ చేయలేకపోతే తప్పకుండా మేము అపోజషన్ సభ్యులుగా అడిగే హక్కు మాకు ఉంది. ఆ హక్కు ఉల్లంఘించినప్పుడు సైలెంట్ స్పెక్‌టేటర్‌గా ఇక్కడ కూర్చొంటే ఈ హౌజ్‌కి రాకుండా ఉండడం మంచిది. ఈ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి, మా బాధను అర్థం చేసుకోకపోతే ఎట్లా. మాబాధను, మా ఆవేదనను మీరు అర్థం చేసుకోవాలి. కేవలం రూలింగ్ పార్టీనే మాట్లాడుకోమనండి. ఇప్పుడు రోశయ్య గారు మాట్లాడారు. బయట అంతా ఉన్నారు. ఈసంభాషణ అంతా వినకుండా మాట్లాడారు. నేను అపోజిషన్ లీడర్‌గా కొన్ని ఫ్యాక్ట్స్ మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి. ప్రభుత్వం సమాధానం చెప్పడానికి వీలౌంతుదని మేము పదే పదే చెపుతున్నా మీరు మాకు అవకాశం ఇవ్వడం లేదు. ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత మీకు రిప్లై ఇప్పిస్తాము, మీరు రెండు, మూడు సప్లిమెంటరీలు అడగండి అనే పరిస్థితికి వచ్చింది. దయచేసి మీరు అర్థం చేసుకొని ఈ సభని హుందాగా నడపడానికి దోహదం చేయాలి. మీరు నాకు అవకాశం ఇస్తారా, లేదా, డిసైడ్ చేయాల్సింది మీరు కానీ రూలింగ్ పార్టీ కాదని తెలియజేస్తున్నాను.

MR. SPEAKER : I appreciate your efforts in trying to bring order to the House. There are 2 issues. రెండు అంశాలను గమనించాలి. ఈ హౌజ్ స్టార్ట్ అయినప్పుడు, మీరు కాదు మాట్లాడతానని అడిగింది. జనార్ధనరెడ్డి గారు మాట్లాడతానని చెప్పారు. ఆయన మాట్లాడతానని అన్నప్పుడు నేను చెప్పాను. పార్టీకి ఒకే సభ్యుడు ఉంటారండి. Not more than one Member from a Party…….

(అంతరాయం)

Please listen to me. ఒక వైపు నుండి మీరు మీ వాయిస్‌ని నేను సప్‌రెస్ చేస్తున్నానని అంటున్నారు. మీరు స్పీకర్‌ని కూడా మాట్లాడనీయని పరిస్థితి క్రియేట్ చేస్తే I can't help it. ఈ రోజున జరిగిన issues are very clear. జనార్ధన్‌రెడ్డి గారు మాట్లాడుతుంటే I was very clear.

(interruptions from Dr.N.Janardhan Reddy T.D.P.)

Janardhan garu kindly do not interfere. Let me complete. After that if there is anything I will look at it. This is not proper. There has to be a limit for tolerance and you are trying to test my patience. రూల్స్ గురించి అపోజిషన్ లీడర్ గారుచెప్పారు. కనీసం వారు చెప్పిందైనా పటించండి మీరు. What are the Rules? What are the practices? Go by this. Let me reassure the House, I want to be very categorical ఈ చర్చ రెండు రోజుల నుండి జరుగుతోంది. ఇప్పుడు లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడుతూ, వారు కొంత ఆవేదన వ్యక్తం చేశ్తారు. I have full respect. మీ అనుమానం దూరం చేయడానికి, సభ దృష్టికి జరిగిన పరిణామాలపై స్పష్టత తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఈ చర్చ రెండున్నర రోజుల నుండి జరుగుతోంది. ఈ చర్చ ముగింపుకి రావాలంటే పార్టీలకి సంబంధించిన ఒక సభ్యుడు ఇంతింత సేపు మాట్లాడాలని సమయాన్ని చర్చ ప్రారంభమైనప్పుడే నేను అలాట్ చేశాను. అన్ని రాజకీయ పార్టీల సభ్యులు నేను అలాట్ చేసిన సమయం కంటే ఎకువ సేపు మాట్లాడారు. ఏ పార్టీ వారు ఎంత సేపు మాట్లాడారు, వారి పార్టీల సంఖ్య ఎంత అది కూడా చెపుతాను. I will furnish it. రెండవ అంశం కూడా చెపుతాను. మొన్న హౌజ్ అడ్జర్న్ అయినప్పుడే చెప్పాను, ఈ చర్చ క్లోజ్ అయిందని, only the Government reply ఉంటుందని చెప్పాను. ఈ రోజు సభ ప్రారంభం కాగానే జనార్ధనరెడ్డి గారు నేను మాట్లాడతానని అన్నారు. అటు రూలింగ్ పార్టీ వారు మాట్లాడతానని అన్నాను, ఓవైసీ గారు మాట్లాడతానని అన్నారు. I told all of them that it will not be possible. Let the reply come and then you will be given clarification. ఆ క్లారిఫికేషన్‌లో కూడా ప్రతిపక్ష నాయకుడు మాట్లాడతానంటే, నేనుచెప్పాను, Let the Minister complete and after that you will be given a chance. తప్పకుండా Leader of the Opposition and other Floor Leaders will get a chance అని చెప్పాను. దీంట్లో where is the question of suppressing your voice? Where is the question of not giving you an opportunity? మళ్లీ మీరుచెప్పారు. ఆరోపణలు వచ్చినప్పుడు నాకు అవకాశం ఇవ్వరని I am sorry Chandrababu Naidu garu అక్కడ నుండి ఆరోపణలు వచ్చినప్పుడు immediately you were given the mike. You have gone on record. మీ వర్షన్ మీరుచెప్పారు. Chandrababu Naidu garu you are a respected Opposition Leader మీరు కూడా హుందాగా ఉండాలి.

మ.12.50

MR. SPEAKER: Yes. If you want I will send the tape to you. Immediately I stopped Jeevan Reddy and gave opportunity to you. I will give you the tape. My intention is here rules are very clear. I have to be clear. I should be very clear. The

rules are very clear. మీకు కూడా హుందాతనం ఉండాలి. ఏమండీ ఫైట్ చేస్తే మైకు ఇవ్వండి అంటే వస్తుందా? మీకు రికార్డు చూపిస్తాను. It is not good. I send the tape to you. అది మీరు చూడండి. నేను వెంటనే జీవన రెడ్డి గారిని మాట్లాడటం స్టాప్ చేసి మైకు మీకు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు rules are clear. మీరు ఈ విధంగా ఆర్గ్యుమెంటుతో రావడం మంచిది కాదు. ఈ సబ్జెక్టుపై immediately we have to close Ithis. సి.ఎమ్. మాట్లాడిన తర్వాత లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడుతారు. Do not you know? లీడర్ ఆఫ్ ది హౌస్ మాట్లాడ కూడదని అనడం ఎక్కడి బాధ్యత? ఇది ఒక బాధ్యత గల సమాధానమా? బాధ్యత గల వ్యవహారమా? Is this the way we go on? Kindly think about it. I request all of you. When there is something the Leader of the House can intervene at any point of time and more so when the subject is related to him. మీరు ఈ విధంగా మేము పట్టుపడతాము , ఈ విధంగా మేము చెప్పినట్లు జరపాలి అంటే ఎలా? The House would not run like that. You cannot dictate to the Chair. The mood of the House will be taken into consideration and I will run the House accordingly. I have made it very clear. నేను హౌస్‌లో చర్చ కొనసాగించడానికి చేస్తున్న ప్రయత్నాలు సాగకుండా, మీరు అడ్డు వస్తూ, ఈ విధంగా మొండిగా ఇలాగే ఉంటే నేను ఒప్పుకోను. I am sorry. I cannot allow it. No. It cannot be allowed to continue like this. It will not be allowed. When the Chair has made it very clear and when I have made it abundantly clear that things are going against rules and procedures మీకు కావలసినది పట్టింపా? చర్చపై సమస్య పరిష్కారమా? దయచేసి ఆలోచించండి. Kindly co-operate with me. This is not proper. Now, this is my last appeal. After that I will leave it to you. ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తర్వాత లీడర్ ఆఫ్ ది అపోజిషన్ విల్ స్పీక్. Kindly understand. This subject is directly related to him. This is not good. I am appealing.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, గడచిన అన్ని సందర్భాలలో కూడా గవర్నమెంటు రిప్లై అనేది మంత్రి ఒక్కరు సమాధానం చెప్పడమే కాదు అధ్యక్షా! సభానాయకుని రిప్లైతో కలసినప్పుడే అది గవర్నమెంటు రిప్లై అవుతుంది. ఈ సందర్భంలో , సమస్యతో సంబంధం అంతా ముఖ్యమంత్రి గారిపై కేంద్రీకృతమైన ఆరోపణలు ఉన్నాయి. మరి వారిని అసలు మాట్లాడనీయకుండా చేయడానికి వారు చేస్తున్న ఎత్తుగడ తప్ప ఇది మరొకటి కాదు. రాష్ట్రంలో గడచిన 3-4 రోజులుగా మీరు గానీ, పనిగట్టుకుని కొన్ని పత్రికలు గానీ తప్పుడు సమాచారాన్ని ఇచ్చారు. నేడు వారు మాట్లాడకుండా అడ్డుకోవడం అనేది ఎంతో దురదృష్ట కరమైంది. సభా నాయకునిగా ముఖ్యమంత్రి గారి సమాధానం ప్రజలకు వెళ్లకపోతే అది చాలా అన్యాయం . ముఖ్యమంత్రి గారి సమాచారం ముందుకు పోవాలి.

MR. SPEAKER: I have made it very clear. After Government reply definitely the Leader of the Opposition will be given chance. If you are serious about discussion I will continue the House. లేకుంటే ఇది బాగుండదు. కాబట్టి మీరు సబ్జెక్టుపై సమస్య పరిష్కారానికి ఈ హౌస్ మార్గాలు చూపించాలి కానీ ఈ విధంగా అల్లరులు కాదు. ఇక్కడ మీకు ఏమి ఇబ్బంది. I am sorry. Let the Chief Minister reply. What is that you want to speak?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీరు ఒక విషయం చెప్పారు. అధ్యక్ష స్థానంలో ఉండి నేను జనార్ధన రెడ్డి గారిని మాట్లాడనీయండని అడిగాను తప్ప నాకు కావాలని అడగలేదని అన్నారు. ఈ మాట నేను అనలేదు. అన్నానో లేదో ఒకసారి రికార్డులు వెరిఫై చేయించండి. తెలుస్తుంది. జనార్ధన రెడ్డి గారికి అవకాశం ఇవ్వండి, ఆయనకు ఇవ్వకపోతే నాకు అవకాశం ఇవ్వండి అని అడిగాను. వారికిస్తే ఇవ్వండి.

వారికి ఇవ్వకపోతే నాకు ఇవ్వండని అడిగాను. ఒకసారి రికార్డులు చూసి మీరు చెప్పినట్లు , నేను జనార్దన రెడ్డి గారికే అడిగి ఉంటే, నేను ఇక నాకు ఇవ్వమని మిమ్మల్ని అడగను. మీరు అధ్యక్ష స్థానంలో ఉండి, మీకు కన్వీనియంట్‌గా మీరు చెప్పడం కరెక్టు కాదు. మీరు మా ఆవేదనను అర్థం చేసుకోవాలి. మీరు హౌస్ అందరికీ సంబంధించి మాట్లాడుతారు తప్ప, ఒక్కరికోసం , ఒక విధంగా కాదు. అందువల్ల మా బాధ అంతా కూడా మీరు రికార్డు చూసి, మీరు చెప్పినట్లుగా నేనన్నానని ఉంటే, వారికే ఇవ్వండి. తర్వాత నేను మాట్లాడతాను ఇంక ఏమీ అనను. కాకపోతే ఎన్. జనార్దన రెడ్డి గారికి ఇవ్వకపోతే అప్పుడు నేను మాట్లాడతాను అన్నాను తప్ప, ఆయనకు ఇవ్వండి అని నేను చెప్పలేదు. నేను అపోజిషన్ పార్టీ లీడరుగా తప్పకుండా కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకు రావాలి. మా మా భావాలను చెప్పాలను కుంటున్నాను. అప్పుడే మీరు ఈ విధంగా చెప్పి ఉంటే నేను ఒప్పుకునే వాడిని , అప్పుడు మీరు మంత్రి గారు మాట్లాడతారు, తర్వాత మీకు ఇస్తాను అన్నారు. తర్వాత ఇప్పుడు ముఖ్యమంత్రి గారు సమాధానం చెబుతారని మాట మార్చేసి, వారు మాట్లాడిన తర్వాత మమ్మల్ని మాట్లాడమంటున్నారు.

MR. SPEAKER: Chandrababu Naidu garu, you are a senior Member. మీరు చెప్పింది నాకు ఇబ్బంది ఏమీ కాదు. I am not disputing it. మీరు ఇద్దరు ముగ్గురు మాట్లాడాలన్నారు. మీరు మాట్లాడతామంటే నాకు ఇబ్బంది ఏమీ లేదు. There is no problem about it. If you have said I will respect dsit. There is no ambiguity about it. చర్చ క్లోజ్ అయిపోయింది. ఒవైసీ గారు మాట్లాడతాం అన్నారు. వారికి ఇస్తామన్నాను. మినిస్టరు గారు రిప్లై అయిన తర్వాత మీకు అవకాశం వస్తుంది. మీరు అర్థం చేసుకోవాలి.

(Interruptions)

I appeal to the entire House. ఒక బ్యాడ్ ప్రిసిడెంట్‌ను క్రియేట్ చేయవద్దు. It is creeping into the House. This is something, which all of you have to be cautious. If the Leader of the House will not be allowed to talk. నేను అలా చెప్పలేదు. I am very clear. మీ వద్ద సమాచారం ఉంది. మీరు మాట్లాడాలనుకుంటున్నారు. మీరు మాట్లాడండి. నేను అవకాశం ఇస్తాననే అన్నాను. You speak. You have to listen to me. After the Chief Minister's speech you will be given chance. Let us not go into more any technicalities.

(Interruptions)

Every time - let me complete at least. What is this? నేను చేసే ప్రయత్నం మీరు మాట్లాడటానికే. మీరు మీ వద్ద ఉన్న సమాచారాన్ని మాట్లాడండి. I am trying to create an atmosphere where this debate will be completed today. మీరు మాట్లాడాలను కుంటున్నారా లేదా? Are you interested in debate or technicalities? I am very clear. The Chief Minister will definitely speak now and after him whatever information you have you can speak. The Chair has the responsibility of running the House provided I get the co-operation. If I do not get the co-operation then rules and regulations are very clear.

(Interruptions)

What more can I do? I go by the rules and regulations. I go by conventions and practices and then I go by the mood of the House. After that I appeal to the House. This is what I am doing now. (Telugu) You will not be allowed now. నేను ఇప్పుడు చేసేది ఏమిటి? మీరు మాట్లాడాలనే ప్రయత్నం చేస్తున్నాను కదా? The Leader of the House will speak. After that you will speak.

(Interruptions)

What is your submission?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇప్పుడు మీరు ఒక విషయం చెప్పారు. నేను రూల్స్ ప్రకారం పోతాను. కన్వెన్షన్ ఫాలో అవుతున్నానని , ఇవన్నీ రిపీట్ చేస్తున్నానని అంటున్నారు. నేను అడుగుతున్నాను. ఈ హౌస్‌లో లీడర్ ఆఫ్ ది అపోజిషన్ wanted to place some record on the Floor of the House. మైకు ఇవ్వకుండా ఉన్న కన్వెన్షన్ ఎక్కడైనా ఉందా? మీరు ఒకసారి చూడండి. మీరు చెప్పిన మాటలే మీరు వెనుకకు పోయారు. మీరు మైకు ఇస్తామన్నారు. మీరు చెప్పిన తర్వాత నేను కూర్చున్నాను. తర్వాత ఇవ్వలేదు. ఆ తర్వాత మా వాళ్లు మైకు కావాలంటూ ఫైట్ చేశారు. మీరు మంత్రి గారు మాట్లాడిన తర్వాత ఇస్తామన్నారు. మళ్లీ ఇప్పుడు అడిగితే , ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తర్వాత ఇస్తామంటున్నారు. ఎప్పుడైనా లీడర్ ఆఫ్ ది అపోజిషన్ అడిగే విషయంలో మీరు ఇంటర్వీన్ కావాలి. ఒక పది నిమిషాలు మాకు కావాలంటే ఈ విధంగా ఇవ్వకపోవడం అనే సంప్రదాయం ఉందా? డైరెక్టుగా ముఖ్యమంత్రి గారు మాట్లాడటం ఉందా? ఒకసారి సంప్రదాయం చూడండి.

MR. SPEAKER: చంద్రబాబు నాయుడు గారూ చాలా సంప్రదాయాలున్నాయి. మీరు చెప్పేది మీకు అవకాశం ఇవ్వడం లేదనే భావన I am very well versed with this. ఆ భావన మీకు వస్తే తప్పు. But, if you want to insist that the Leader of the House should not speak and that you should speak is not proper. This is not proper. This is not proper. The reply has to come. After the reply you will be given opportunity. ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తర్వాత మీకు అవకాశం ఇవ్వడం జరుగుతుంది. Kindly take your seat. మీకు ఉన్న సమాచారాన్ని హౌస్ దృష్టికి తెండి. The Leader of the Opposition will speak now. Kindly co-operate. తర్వాత మీకు అవకాశం ఇస్తాను. మీరు మాట్లాడండి. This is a very good practice. I am appealing to all of you. I am appealing to all the Members. You take your seats. Let the Leader of the House speak and then the Leader of the Opposition will speak. He is Leader of the House and the subject is related to him. He has got every right to inform the House. He will inform the House. After that, if you feel that you have anything to add you will, definitely, be given chance. Please take your seats.

మ.1.00

మిస్టర్ స్పీకర్: మీకు అది సమయం వుంటే చూద్దాము, మీ సబ్జెక్టు బట్టి మాట్లాండి మీరు. ఇప్పుడు చంద్రబాబునాయుడుగారు విషయం మీరు చెప్పారు చాలా క్లియర్‌గా, మీకు ఉన్న ఆవేదన కాని మిమ్మలను సప్రస్ చేసే ప్రయత్నం జరుగుతున్న అనే భావన మీకు కల్గింది కాబట్టి ఆ ఇస్యూ అన్ని మీరు చెప్పారు. చెప్పిన తరువాత దానిపైన నేను క్లారిఫై చేశాను. పోజిషన్ ఏమి ఉన్నాయి, సాంప్రదాయలు ఏమి ఉన్నాయి. మీకు ఎట్టి పరిస్థితులలో అవకాశం వస్తుంది. మద్యన గవర్నమెంటు రిప్లయి వుంది. ముఖ్యమంత్రిగారు పూర్తి అయిన తరువాత మీ దగ్గర ఉన్న సమాచారాన్ని తప్పనిసరిగా హౌస్ ముందు తీసుకురండి చెబుతున్నాను నేను. ఇప్పుడు కూడా స్టాండ్‌బై ముఖ్యమంత్రిగారు పూర్తి అయిన తరువాత దయచేసి మీరు మాట్లాడుదురు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మీరు ఇంతకు మునుపే చెప్పారు. మంత్రిగారు రిప్లయి ఇస్తేనే మీరు మాట్లాడువచ్చు అని చెప్పారు. మా డిప్యూటి లీడర్ క్లారిఫై చేసుకున్నారు. అయిన కూడా

ఇప్పుడు చూస్తే ముఖ్యమంత్రిగారు మాట్లాడుకుండా చేయడం కరక్టు కాదని మీరు మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడాలి, ఆయన సమాధానం చెప్పాలి. ఆయన మీద ఆరోపణలు వచ్చాయి. ఆయన మీదనే ఇవి అన్ని కూడా చాలా ఆరోపణలు చేసినాము. వారు అన్ని కూడా సమాధానం చెప్పవలసిన అవసరం వున్నది. నేను లీడర్ ఆఫ్ ద అపోజిషన్ కొన్ని విషయాలు చెప్పాలి అన్నాను. మీరు ఏమి అంటున్నారు అంటే ఇప్పుడు కాదు ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత చెప్పమంటున్నారు. ఇంతకుమునుపు మేము అడిగాము. మీరు సఫిషియంట్ టైమ్ ఇస్తారా అని అడిగితే అప్పుడు ఇస్తారని అన్నారు. మాకు అనుమాలు వచ్చాయి. ఎప్పుడైనా సరే లీడర్ ఆఫ్ ద అపోజిషన్ మాట్లాడినప్పుడు కొన్ని విషయాలు సభ దృష్టికి తెస్తారా? అవి దృష్టిలో పెట్టుకొని లీడర్ ఆఫ్ ద హౌస్ చెబుతారు. అట్లా కాకుండా ఆయన మాట్లాడినాక అయితే మీరు క్లారిఫికేషన్సు ఇస్తారా? లేకుంటే నాకు సఫిషియంట్ టైమ్ ఇస్తారా? లేకపోతే 1,2 క్లారిఫికేషన్సు సభను ఎంతవరకు జరుపుతారు. అంతేకాకుండా ప్రజాస్వామ్యంలో ఒకటి గుర్తు పెట్టుకోవాలి, రూలింగ్ పార్టీకి ఎంత సమయం ఇస్తారో అపోజిషన్ పార్టీకి అంత కంటే ఎక్కువ సమయం ఇవ్వాలి. వాస్తవంగా ఈ రోజు అంతా రివర్సుగా జరుగుతుంది. మా గొంతు నొక్కివేయకపోతే ఏమిటి అధ్యక్షా, ఎంతో ముఖ్యమైన సబ్జెక్టు రాజేశ్వరరావుగారు 20,25 నిముషాలు మాట్లాడారు. అదే జీవన్‌రెడ్డిగారు గంటా 30 నిముషాలు మాట్లాడినారు. మంత్రిగారు గంటా 10 నిముషాలు మాట్లాడినారు, ముఖ్యమంత్రిగారు 3 గంటలు మాట్లాడుతారు. అంటే మీ ఉద్దేశ్యం మేము ఏమి మాట్లాడకుండా మానోర్లు నొక్కి వేయడం కాక మరి మా వర్షన్ కూడా పోవాలి కదా?

మిస్టర్ స్పీకర్: మీ వర్షన్ కూడా పోవాలి, మీ నోరు నొక్కడం అనేది కాదు. మీ దగ్గర సమాచారం వుంది అంటున్నారు. ఆ సమాచారాన్ని హౌస్ ముందుకు తీసుకురండి. Let the reply come from the Government. ఈ విధంగా చెప్పిన వారు నోరు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు, అవకాశం ఇవ్వలేదు అనే భావన కల్గకూడదు. We will take it up. I am appealing to all the Floor Leaders. There are practices and procedures. చైర్ నుంచి అపీల్ చేస్తే ఏమి ప్రాక్టీస్, పద్ధతులు చెబుతున్నాను నేను. ఈ హౌస్ ఏ విధంగా గత 50 సంవత్సరాల నుంచి జరుగుతున్న సాంప్రదాయలు చెబుతున్నాను. కొత్త సాంప్రదాయం తీసుకొచ్చె ప్రయత్నం చేయవద్దు, నేను కూడా చేయను. Everybody will be given chance. You have to respect the Chair. దీంట్లో ఏమి వుంది అంటే, ముఖ్యమంత్రిగారు పూర్తి చేసిన తరువాత మీరు మాట్లాడుదురు. You have to understand. Inspite of such an appeal. This is not good. Heavens will not fall. Everybody will get a chance. This is not proper. Kindly understand. Go back to your seats. Kindly go back to your seats. I am appealing to the Hon'ble Members.

(అంతరాయం)

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా,

(అంతరాయం)

MR. SPEAKER: See. Inspite of my appeals.చంద్రబాబునాయుడుగారు మీరు చెప్పే వర్షన్ మీరు చెప్పాలి. ఆ తరువాత I have verified it. I have clarified it. I want you to co-operate with the Chair. Kindly co-operate. These are the practices. There is an allegation also. You have made an allegation against the Leader of the House. He has got the right to reply on kthis. After that you seek clarification. Your people are not serious. I am sorry about

it. వారు మాట్లాడకూడదని ఎట్లా What more do you want? Just you want to waste the time. That is what you want to do. This is unfair. I am telling you that this is unfair. Kindly understand. The whole world is watchdsing. This is not the way. Please understand. ఇక్కడ చైర్ నుంచి ఇంత స్పష్టంగా చెప్పిన తరువాత ఇంకా మీకు అనుమానాలు అంటే నాకు అర్థం కాదు. Yes. I am telling you. ఇది ఏమిటి పట్టింపులు, మీకు అవకాశం రాదు అండీ, రూల్ ప్రకారం, ప్రొసీజర్ ప్రకారం దేని ప్రకారంగా రాదు అయినా నేను అవకాశం ఇస్తున్నాను చెబుతున్నాను. అయినా రాదు, అట్లా అయినా నేను అవకాశం ఇస్తున్నాను చెబుతున్నాను. ఎక్కడైనా కూడా ఇంత ఈ విధంగా దొరకదు మీకు చాన్సు మాట్లాడడానికి ఇంత సమయమైనా I have said that you will be given opportunity. What more do you want? The Chief Minister will speak. After that the Leader of the Opposition will speak and other Floor Leaders will seek clarifications. Kindly understand. I am requesting you all. ఈ చర్చ క్లోజ్ కావాలి ఈ రోజు If you want the reply. మీరు ప్రభుత్వం పూర్తి రిప్లయి వినాలనుకుంటే మీరు ఓపికతో ఉండాలి లేకపోతే ఆయామ్ సారీ Then you use your other options. I am appealing to the Leader of the Opposition. Kindly listen to me. నేను చెప్పాను You will be given chance. ఇవి అన్ని కొత్త సాంప్రదాయాలు తీసుకురావడం అనేది I, being in the Chair, will not allow. It will not be allowed. No rule provides for this provision. No conventions hold examples. I am appealing to all the Floor Leaders also. Kindly listen. I have made an appeal to the Leader of the Opposition also. I have told him clearly. తప్పనిసరిగా వారికి మాట్లాడడానికి అవకాశం వస్తుంది. ముఖ్యమంత్రిగారు అయిన తరువాత వారు మాట్లాడవచ్చు. వారు క్లారిఫికేషన్సు తీసుకోవచ్చు, దయచేసి కోపరేట్ చేసి సబ్జెక్టు క్లోజ్ చేయాలి కాని పట్టింపులు నేను మొదలు మాట్లాడుతా అంటూ దానికి రూల్సు లేదు, ప్రొవిజన్సు, సాంప్రదాయలు లేవు, కన్ వెన్షన్సు లేవు, ఇక్కడ జరగడానకి వీలు లేదు. After all that you have made an allegation against somebody. He has every right to speak. What is this? Let us be mature to rise to the occasion. I am appealing to all of you. Kindly co-operate. This is not the way that we can transact the business. ఈ విధంగా సమస్యకు పరిష్కారాలు రావు. నేను అడిగిందే కావాలి అనేది అంత పట్టింపు అవసరం లేదు, మీకు సమస్య పరిష్కారం కావాలి, కాని నేను, నీవు సమస్య కాదు ఈ హౌస్‌లో I am sorry. Your comments even cannot help Keshav garu. I am sorry to tell you. I am appealing to all of you once again. దయచేసి మీరు సీట్లో కూర్చోండి I am appealing to all of you once again. నేను అపీల్, ఇంకా ఏమి చేస్తారండి Let the Hon'ble Chief Minister will reply. After that you will be given chance. If you are serious on doing business you co-operate. You please co-operate. Otherwise, I will leave the option to you. I am sorry. I have made my appeals and nothing seems to be motivating you to restore the House to come to order. If you have a plan I cannot help it.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా,

MR. SPEAKER: I have agenda. My agenda is to finish the listed business today. For that I am appealing to all of you to co-operate. If you do not co-operate yes, use your options and let the House to continue. You are not serious. I am very sorry to say. Seriousness is lacking from this side. The Chair is making repeated appeals. What more do you want me to do? No more on this. (Telugu) Is this the way? (Telugu) What I am saying?

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నేను అర్థం చేసుకున్నంతవరకు ఒకరు, ఇద్దరు,సభ్యులు ప్రతిపక్షం నుంచి, 1.30 కాగానే మీరు అడ్జెర్న చేసి వెళ్లిపోతారు అనేటటువంటి భయం ఏదో వెలిబుచ్చుతున్నట్టు నాకు అర్థం

అయినది Subject to correction. అది ఒకవేళ ఎవరు అనకుండాపోతే నేను కూడా విత్‌డ్రా చేసుకుంటా నాకు అలా అనిపించవచ్చు, అలా వినిపంచవచ్చు నేను మాట్లాడుతున్నాను.

ము.1.10

తమకు, తమరిద్వారా గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులందరికీ నేను ఒక విజ్ఞప్తిచేస్తున్నాను. సి.ఎమ్.గారి రిప్లై అయిన తరువాత 1.30కి సభను ఎడ్‌జర్న్ చేయవద్దు. చంద్రబాబునాయుడుగారు వారి సందేహాలను నివృత్తి చేసుకోవటానికి అవకాశం ఇవ్వండి. కొంచెం వ్యవధైనా మేము కూడా కూర్చుంటాము, చర్చిద్దాము.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: ఎంత టైమ్?

శ్రీ కె. రోశయ్య: ఇంత టైమ్ ఇవ్వండని స్పీకర్‌గారిని నేనెట్లా ఆదేశించగలను? ముఖ్యమంత్రిగారి రిప్లై అయిన తరువాత ప్రతిపక్ష నాయకుడిగా చంద్రబాబునాయుడుగారికి వారి సందేహాలను నివృత్తిచేసుకోవటానికి అవకాశం ఇవ్వమని ప్రభుత్వ పక్షంగా నేను కూడా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: రోశయ్యగారూ, మీకు అనుమానం ఎందుకు వచ్చింది? ఎవరు ఇవ్వనన్నారు?

శ్రీ కె. రోశయ్య: అవతలివైపునుండి అట్లా అంటున్నట్లుగా నాకు వినపడింది. అందుకనే చెప్పాను.

MR.SPEAKER: I am making it clear. ఈ చర్చ పూర్తవుతుంది. అందరికీ అవకాశం వస్తుంది.

(అంతరాయం)

దయచేసి సబ్జక్ట్‌లోకి వెళ్లకండి. Today itself we will finish the debate.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: సర్, ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి సర్.

మిస్టర్ స్పీకర్: కిషన్‌రెడ్డిగారూ, పట్టింపులకుపోవద్దు. We will complete the debate today. Let the House take up the other business.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: అందరి ఒపీనియన్ తీసుకోండి సర్.

మిస్టర్ స్పీకర్: ఇందులో సెకండ్ ఒపీనియన్ ఏముంది? చర్చ పూర్తికావాలని అందరూ అంటారు. చర్చ పూర్తిచేద్దాము, అందులో అనుమానమే లేదు.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: ఈ అసెంబ్లీ పుట్టిన తరువాత అపోజిషన్ పార్టీ లీడర్‌ను మాట్లాడుకుండా చేసిన చరిత్ర లేదు.

MR. SPEAKER: Janardhana Reddy garu, that is enough. He will be given a chance. You are only trying to misinterpret the facts. Every party has been given a chance. After the Chief Minister's reply Leader of the Opposition will be given a chance again. నేను మరలా చెబుతున్నాను. Leader of the Opposition will be given a chance. Not only Leader of the Opposition, even other Floor Leaders can seek clarifications. This is enough. Kindly go back to your seats. Kindly understand. Now, reply by the Hon'ble Chief Minister.

(అంతరాయం)

ఈ సబ్జెక్ట్‌పై మీకు పరిష్కారం కావాలా, వద్దా? What is this? ఈ పట్టింపులన్నీ ఏమిటి? నేనెంతో స్పష్టంగా చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత మీరు మాట్లాడవచ్చు. క్లారిఫికేషన్స్‌కు ప్రభుత్వంనుండి సమాధానం వచ్చిన తరువాతనే డిస్కషన్ క్లోజ్ అవుతుంది. No more on this please. I am appealing to the members.

శ్రీ కె. రోశయ్య: తమరు రిపీటెడ్‌గా చెప్పారు. కొంచెం వ్యవధి పొడిగించైనా సరే మాట్లాడే అవకాశం ఇద్దామని గవర్నమెంట్ తరఫునుండి కూడా చెప్పాము.

MR. SPEAKER: I am once again appealing to all the members. Chandrababu Naidu garu, Kindly understand. All the Floor Leaders will be given a chance. సమాధానం మధ్యలో ఆపి మరలా క్లారిఫికేషన్స్ అంటే బాగుండదు. I will give you a chance. మీరు అర్థంచేసుకోవాలి. గవర్నమెంట్ రిప్లై అన్నప్పుడు concerned Minister will reply. If the Chief Minister wants to reply, it is a part of the government's reply. గవర్నమెంట్ రిప్లై అయిన తరువాత I said you will be given a chance. మీరు అనుకునేది ఏమిటి? మినిస్టర్ రిప్లై, ప్రభుత్వ రిప్లై అయిపోయింది. ముఖ్యమంత్రిగారు మాట్లాడటానికి ముందే మాట్లాడాలనేది Leader of the Oppositions' plea. I am once again appealing to you that the reply of the Government means not only concerned Minister's reply. At times two Ministers and even Chief Minister also will reply. That is how it goes. After that reply you will be given a chance. మీరు 10 నిమిషాలు మాట్లాడితే నాకేమి అభ్యంతరం లేదు. కాని మీరు దయచేసి అర్థంచేసుకోవాలి. We have certain practices. రిప్లై వస్తున్నప్పుడు ఆ రిప్లైను మధ్యలో ఆపి మరలా మీరు మాట్లాడటం అనేది it is not proper. After the reply comes, దానిపైన క్లారిఫికేషన్స్ అడగటానికి మీకు టైమ్ ఉంటుంది. అప్పుడు మాట్లాడవచ్చు. ఈవిధంగా పట్టింపులతో టైమ్ వేస్ట్ చేయటం బాగుండదు. I am appealing to all the members. Let the Chief Minister reply. After that Leader of Opposition will get a chance. Do you have any suggestions on this Chandrababu Naidu Garu?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నేను నిన్నగాని, ఈరోజుగాని రిక్వెస్ట్ చేసిందేమంటే ఈ ముఖ్యమైన సమస్యపై మాట్లాడటానికి తక్కువ సమయం తీసుకున్నది తెలుగుదేశం పార్టీ. మేము తక్కువ మాట్లాడాము. 15 నుండి 20 నిమిషాలే రాజేశ్వరరావుగారు మాట్లాడారు. జనార్ధనరెడ్డిగారు మాట్లాడతారు. నాకు కూడా ఒక 5 నిమిషాలు ఇవ్వమని అడిగాను. ఒక లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌గా ఏదైనా అడిషనల్ సమాచారం ఇవ్వాలని అనుకున్నప్పుడు ముఖ్యమంత్రిగారు మాట్లాడటానికి ముందే ఆ సమాచారం ఇస్తే దానికి కూడా సమాధానం చెప్పవచ్చును. ఆ విషయమై మేము పదేపదే అడిగాము. మీరేమన్నారంటే, మంత్రిగారు మాట్లాడతారు, తరువాత మమ్మల్ని మాట్లాడమన్నారు. ఇప్పుడు మరల మీరే క్రొత్త నిర్వచనం ఇస్తున్నారు,

మంత్రిగారి రిప్లై అంటే అయిదారుగురు మంత్రులు ఉండవచ్చు, ముఖ్యమంత్రి ఉండవచ్చు, వారందరి తరువాత మాకు ఇస్తామని చెబుతున్నారు. ఈ సభలో గతంలో జరిగిందేమంటే రిప్లై ఇవ్వటం, మేము మాట్లాడుతుంటే గొడవ చేయటం, తరువాత హౌస్ ఎడ్‌జర్న్ చేసుకునిపోవటం సాంప్రదాయంగా జరుగుతూ వస్తుంది. అవన్నీ మనం చూశాము. నేను ఈ హౌస్‌ద్వారా కొంత అదనపు సమాచారాన్ని ప్రభుత్వానికి ఇస్తాను, ప్రజలకు తెలియచేస్తాను. దానిపైన ముఖ్యమంత్రిగారు సమాధానం ఇవ్వాలి. ఎందుకంటే ఆయనపైనే ఆరోపణలు వచ్చాయి. సభానాయకుడు, ఆయన కూడా సమాధానం ఇవ్వాలి. మీకు, ముఖ్యమంత్రిగారికి, ఆల్ ఫ్లోర్ లీడర్స్‌కు అప్పీలు చేస్తున్నాను. దయచేసి మీరు మా ఆవేదనను అర్థంచేసుకోవాలి. ఈ హౌస్‌లో కన్వెన్షన్స్ ఉన్నాయి. ఎప్పుడూ కూడా, ఏ కన్వెన్షన్‌లో కూడా ఒక అపోజిషన్ లీడర్ పార్టిసిపేట్ చేయాలంటే వీలుకాదన్న సందర్భం ఎప్పుడూ లేదు. ఇది ఫస్ట్ టైమ్, మొదటిసారి చూస్తున్నాము. ఇది కరెక్ట్ కాదు. మా రిజర్వేషన్స్, మా బాధ మాకు ఉన్నాయి. దయచేసి అర్థంచేసుకోవాలని మిమ్మల్ని, సభను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మీరు అప్పీలు చేశారు. నేను కూడా అదే చెబుతున్నాను. మీకు టైమ్ కావాలి కాబట్టి తప్పనిసరిగా you will be given an opportunity. ఛైర్‌నుండి అప్పీలు చేసిన తరువాత కూడా మరలా అవే పట్టింపులకుపోవటం బాగుండదు. దయచేసి అర్థంచేసుకోండి. We will get on to the agenda. సి.ఎమ్.గారి రిప్లై తరువాత you will be given an opportunity అని మనం అనుకున్నాము. ఆవిధంగానే డిబేట్ జరుగుతోంది.

శ్రీ కె. రోశయ్య: తమరు ఎన్నోసార్లు చెప్పారు. ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ ఇప్పటివరకు ఎప్పుడూ జరగలేదని అన్నారు. మరలా వెనక్కు వెళ్లటం, అప్పుడు ఏమి జరిగింది, ఇప్పుడు ఏమి జరుగుతోంది అనే వివరాలలోకి వెళ్లటం నాకు ఇష్టంలేదు. ఫైనల్‌గా అప్పీలు చేస్తున్నాను, సభను సవ్యంగా జరుపుకుందాము. ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం తరపున మాట్లాడటమే కాదు, వారిపైన అనేకమైన వ్యక్తిగతమైన ఆరోపణలు వచ్చిన సందర్భంలో వారు మాట్లాడకుండా నేను (గౌరవ ప్రతిపక్ష నాయకులు) మాట్లాడతానంటూ వారు ఉద్యుక్తులుకావటం జరుగుతోంది. ముఖ్యమంత్రిగారి ప్రసంగం అయిన తరువాత ఇస్తామని చెప్పారు. ఇంతకంటే సవ్యంగా సభ నడుపుకునే అవకాశం ఉండదు. మీరు వినండి, మీరు విన్న తరువాత అడగటానికి అవకాశం ఉంటుంది. అంతేకాని ఎప్పుడూ ఇలా జరగలేదంటే సర్ నేను వారికి, తమకు గుర్తుచేస్తున్నాను. ఎన్.టి. రామారావుగారు పైదొలగిన తరువాత ఎందుకు పైదలగానో ఒక్క మాట చెబుతానంటే, మాజీ ముఖ్యమంత్రిగా వారు ఒక్క మాట చెబుతానంటే అనుతించారండీ? తాను ఎందుకు పైదలగవలసి వచ్చిందో వివరిస్తానంటే, ఆయన ప్రతిపక్ష నాయకుడు, ఆ ముందు నిమిషంవరకు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి ఆయనకు సమయం ఇవ్వకపోవటాన్ని ఈ సభే చూసింది. కనుక క్రొత్తగా ఏదో పెట్టారంటారేమండీ? క్రొత్త సాంప్రదాయం లేదు. ఈరోజు ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత తప్పనిసరిగా మీరు మాట్లాడండి.

శ్రీ కె. బలరామ కృష్ణమూర్తి (అడ్డంకి): ఎంత టైమో చెప్పండి.

శ్రీ కె. రోశయ్య: బలరామ్‌గారూ, టైమ్ డిసైడ్ చేసేది నేను కాదు. We leave it to the Speaker.

(INTERRUPTIONS)

MR. SPEAKER: Now Hon'ble Chief Minister will reply. After that Leader of the Opposition will get opportunity. Yes, you will be given adequate time for whatever clarifications you want. Whatever submissions you want to make, you will be given time. I reassure you Chandrababu Naidu Garu. That is enough now. Please go back to your seats now. This is not proper. You will be given time. Kindly understand. You are just testing my patience. What is this? This is totally unfair. What more do you want?

(INTERRUPTIONS)

మ.1.20

మీకు పట్టింపు, నాకు పట్టింపు అనే మాట కాదిక్కడ. Ultimately what more do you want? I am sorry I cannot go more than this. This is totally unfair. How do I proceed in the absence of minimum cooperation? How does the House run? What is the message we are giving to the people?

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, తమరు సభను సవ్యంగా నడిపించటం కోసం ఎంత ప్రయత్నం చేసినా వారు కలిసిరావటం లేదు. కాబట్టి దయచేసి మీరు నాకు అనుమతిస్తే.. నేను..

MR.SPEAKER: I am appealing once again. Nobody will speak now. ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తరువాత లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడతారు. చంద్రబాబు నాయుడు గారూ, you have been given opportunity four times. We cannot get into an argument like this. It is not proper. You will be given sufficient time. ఈ విధంగా పట్టింపులకు పోతే హౌస్‌ను నడపటం ఇబ్బందికరంగా మారుతుందండీ. This is very unfortunate.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, before I start, I should thank you very immensely for your patience. అధ్యక్షా, మీ పేషన్స్ ఇవ్వాళ నిజంగా అందరికీ ఆదర్శనీయం. దురదృష్టవశాత్తూ తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన ఆయన ఇవ్వాళ ప్రతిపక్షనాయకునిగా ఆయనగారు అంటున్నారు..... గవర్నమెంట్ రిప్లై అంటే కేవలం మంత్రి చెప్పే రిప్లయేనని. ఇంత దురదృష్టకరమైన ఆలోచన ఎందుకు చేస్తున్నారో నాకైతే అర్థం కావటం లేదు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక పూర్తి టర్మ్ నేను ..... I was the Leader of Opposition that side. అధ్యక్షా, చాలాసార్లు umpteen number of times-- పదులసార్లు, వందల సార్లు మంత్రి గారు చెప్పిన తరువాత దాదాపు ప్రతిసారి కూడా ఆయనా చెప్పేవారు. అవసరం లేకున్నా కూడా చెప్పేవారు. గంటల తరబడి చెప్పేవారు. ఆయన అంటాడూ.......

(డా.ఎన్.జనార్ధన రెడ్డి నుంచి అంతరాయం)

నీ దగ్గర చెప్పించుకోవలసిన అవసరం లేదు జనార్ధన్. తొమ్మిది సంవత్సరాలు దాదాపు ముఖ్యమంత్రిగా పని చేసిన పెద్దమనిషి, ఆయన అంటారూ. గవర్నమెంట్ రిప్లై అంటే కేవలం మంత్రే చెప్పాలని..... గవర్నమెంట్ రిప్లై అంటే ఒక్కోసారి ఒక్కో సబ్జెక్ట్‌కు సంబంధించి ఒక్కరు కాదు నలుగురు మంత్రులం కూడా చెప్పాల్సి ఉంటుంది. నలుగురు మంత్రులు చెప్పిన సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయి ఈ అసెంబ్లీ చరిత్రలో. నలుగురు మంత్రుల తరువాత ముఖ్యమంత్రి గారు చెప్పిన సందర్భాలు కూడా కోకొల్లలుగా ఉన్నాయి ఈ అసెంబ్లీ చరిత్రలో..... అసలు గవర్నమెంట్ అంటే Cabinet. Doesn't it have collective responsibility? ఆయనకు, ఇంతకాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన పెద్దమనిషికి.. మేం పాఠాలు చెప్పాలంటే ఎట్లా అధ్యక్షా? It is very unfortunate. అధ్యక్షా, I, on behalf of the entire House congratulate you and thank you for showing immense patience. మీలో ఉన్న ఓపికలో కనీసం వందో వంతయినా, పదోవంతయినా మాకుంటే ఈ డెమోక్రసీ చాలా బాగుపడుతుందనుకుంటున్నాను.....

అధ్యక్షా, ఇవ్వాళ నా భూములకు సంబంధించి వేంపల్లె దగ్గరున్న ఇడుపులపాయలో నేను, నా బంధువులు సరెండర్ చేసిన భూములకు సంబంధించిన ఈ చర్చ గడచిన గురువారం, శుక్రవారాలలో చర్చించబడింది. ఇవ్వాళ మూడో రోజున కూడా కొనసాగుతున్నది. అధ్యక్షా, today I should say that I am the happiest person on the face of the earth. కారణమేమంటే గడచిన రెండున్నర సంవత్సరాలుగా మేం అధికారంలోకి వచ్చిన తరువాత చాలాసార్లు అనుకుంటున్నాం..... ఏదియేమైనా ఈ రాష్ట్రానికి సంబంధించి ప్రతి బీదవాడికి తగువిధమైన న్యాయం జరగాలి అని. మేం అధికారంలోకి వచ్చేసరికి ఈ రాష్ట్రంలో పరిస్థితులు చాలా భయంకరంగా ఉన్నాయి. వరుస కరువులు వచ్చాయి. అంత పెద్దయెత్తున కరువులు వచ్చినప్పుడు ప్రభుత్వం ఏ కొంచెం కూడా రైతాగానికి సంబంధించి, బీద వర్గాలకు సంబంధించి కష్టాలు కడతేర్చేవిధంగా ప్రయత్నాలు చేయలా. ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు అయినా కట్టాలనే ఆలోచన చేయలా. రాష్ట్రానికి సంబంధించి పెండింగ్ ప్రాజెక్ట్ అయినా తీసుకోవాలని ఏ ఒక్క రోజూ, ఏ కోశానా వారికి ఆలోచన రాలా. అటువంటి సమయంలో మేం అధికారంలోకి వచ్చిన తరువాత ఓవైపు రైతాంగానికి సంబంధించి అన్ని రకాలైన సమస్యలు తీర్చేవిధంగా ప్రయత్నం చేయటంతో పాటు రైతాంగంలో అందరికీ, బీదవారుగా ఉన్న వారికి, ఇంకా చాలా మంది రైతు కూలీలుగా ఉన్నవారు, వారి యొక్క ఆర్థిక స్థితిగతులు పెంపొందించేవిధంగా గట్టిగా ప్రయత్నం చేయాలని అనుకున్నాం. ఒకవైపు చిన్న, సన్నకారు రైతులకు సంబంధించి ప్రతి ఇబ్బందినీ తొలగించేవిధంగా ఉచిత కరెంట్ నుండీ చాలా చాలా రకాలైన కార్యక్రమాలు

చేశాం. కాని వాటన్నిటికి తోడు ఇంకా ఎవరికైతే రాష్ట్రంలో బీదవర్గాల వారికి భూమి చెందాలో, చేరవలసిన అవసరముందో ఆ భూమి వారికి చేరేవిధంగా ప్రయత్నాలు చేయాలని కూడా గట్టిగా అనుకున్నాం.

అధ్యక్షా, మాతో పాటు ఎన్నికలలో కలిసి పోటీ చేసిన కమ్యూనిస్ట్ పార్టీలైన సిపిఐ మరియు సిపిఎం రెండు పార్టీల వారు కూడా చాలాసార్లు నాతో మాట్లాడటం జరిగింది. సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు కూడా గడచిన కొన్ని సంవత్సరాలుగా భూములకు సంబంధించిన విషయం పూర్తిగా ఫోకస్ అయిందని, అసైన్డ్ ల్యాండ్ కాని లేకపోతే ల్యాండ్ సీలింగ్‌కు సంబంధించి ఎక్సెస్ ల్యాండ్ కాని, మిగులు భూములు కాని .... ఆ భూములు పంచే కార్యక్రమాల్లో ప్రభుత్వాలు చాలా అలసత్వం ప్రదర్శించాయని, గడచిన కొన్ని సంవత్సరాలుగా దానికి సంబంధించి మీ ప్రభుత్వమైనా కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరముందని, ఎక్కడెక్కడైతే ఏ మేరకు భూములు ఐడెంటిఫై చేయగలుగుతామో అవన్నీ కూడా తీసి ఇవ్వాల్సిన అవసరముందని చాలా గట్టిగా వారు, మేం అందరం కూడా అనుకున్నాం. అలాఅనుకున్న తరువాత ఒకసారి లెక్క చూస్తే దాదాపు ఆరు లక్షల ఎకరాలకు పైగా సీలింగ్‌కు సంబంధించిన మిగులు భూములు పేదవారికి పంచి ఇవ్వటం జరిగింది. ఆ రోజున్న పరిస్థితికి తోడు మరొక 44 లక్షల ఎకరాల పైన ప్రభుత్వ భూములు గడచిన 50 సంవత్సరాలుగా పేదవర్గాల వారికి ఇవ్వటం జరిగింది. మొత్తం 44 లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు మరొక ఆరు లక్షల సీలింగ్‌మిగులు భూములు కలిపి 50 లక్షల ఎకరాలు పేదవారికి ఇచ్చే కార్యక్రమం జరిగితే గడచిన రెండున్నర సంవత్సరాల్లో ఎక్కడెక్కడ అవకాశముంటే అక్కడక్కడల్లా డ్రైవ్ పెట్టి దాదాపు నాలుగు లక్షల 34 వేల ఎకరాలు మళ్లీ ఐడెంటిఫై చేసి పేదవారికివ్వటం జరిగింది. అధ్యక్షా, మా ఉద్దేశం ఇవ్వాల్టికి కూడా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయాధారిత రాష్ట్రం. భూమి అన్నది ఒక హక్కు కావాలి. గవర్నమెంట్ పేదవారికి వీలున్న చోటల్లా ఇచ్చే ఆ భూమి కేవలం అలంకారప్రాయంగా ఉండటం కాదు లేకపోతే హక్కుగానే కాదు ఆ భూమి తగువిధంగా తనకు తాను మేలు చేసుకునే పరిస్థితిలో ఉండాలి. తాను తింటూ పది మందికి కూడా అన్నం పెట్టేవాడుగా రైతు ఉండాలి.

మ.1.30

మన పరిస్థితులేమంటే, యూరప్, అమెరికా లేక మరొక దేశంలో లాగా, పది వేల ఎకరాలో, యాభై వేల ఎకరాలో, లక్ష ఎకరాలో మన రైతుకు ఇక్కడ ఉండవు . Our philosophy is totally different, మన జనాభా, మన పరిస్థితులు అన్నీ డిఫరెంటుగా వుంటాయి, చాలా తేడాలుంటాయి. మనది బాగా జన సాంద్రత ఉన్న దేశం . మనకున్న రైతాంగం చిన్న రైతాంగం . వీలున్నంతవరకు రెండు ఎకరాలో, మూడు ఎకరాలో వున్న రైతుకు కావాలసినంతగా ఆ పొలంలోనే సంపాదించుకుని ఆర్థికంగా పెరిగే కార్యక్రమాలు చేయాలన్నదే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న విధానం . మీరు గమనించండి, గడచిన రెండున్నర సంవత్సరాలలో మేము చేసిన ప్రతి పనీ ఆ లక్ష్యంతోటే చేశాం . వ్యవసాయం దండగని అనుకోలేదు . ఇంతకు ముందున్న పరిపాలకులు వ్యవసాయం దండగన్నారు. మా ఆలోచనల్లా వ్యవసాయాన్ని లాభసాటి వ్యాపారంగా చేయాలని . కేవలం భూమి ఒక్కటే చాలదు, దాంతోబాటు రైతుకు allied activities ఉండాలని, వ్యవసాయానికి అనుబంధంగా డెయిరీ గాని, పశుపోషణ గాని, గొర్రెల పెంపకం గాని, హార్టికల్చర్, సెరికల్చర్, పౌల్ట్రీ తదితర వాటిని ప్రతి చోటా కొనసాగిస్తూ, అన్ని రకాలుగా రైతన్నవాడు ముందుకు రావలసిన అవసరమున్నదన్నదే మా విధి, విధానం . అధ్యక్షా, గమనించండి, మహాత్మాగాంధీ నుంచి ఇందిరాగాంధీ వరకు కూడా దున్నేవాడికే భూమివ్వాలని చెప్పారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది కేవలం పెద్దపెద్ద భూస్వాములకో, వ్యాపారవేత్తలకో, లేక పారిశ్రామికవేత్తలకో మేలు చేయడం కోసం కాదు. సమాజంలో అట్టడుగున ఉన్నవారికి, దళితులకు, బలహీన

వర్గాలకు సంబంధించిన వారికి, ప్రతి పేద వాడికి మేలు జరిపించడం కోసమే స్వాతంత్ర్యం రావాలని మహాత్మా గాంధీ కలలు కన్నారు. ఇటువంటి ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా కార్యక్రమాలు మొదలు పెట్టింది. మనందరికీ తెలుసు, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒక వైపు జమిందారీ పద్ధతిని ఎబాలిష్ చేయడం జరిగింది. కౌలు చట్టాలను తీసుకొచ్చాం, ఇనాందారీ ఎబాలిషన్ జరిగింది. ఆ తర్వాత 1961 లో భూగరిష్ట పరిమితి చట్టం తీసుకొచ్చారు. కాని అది అనుకున్నంత మేరకు ఏ కొంచెం ఫలితాలు కూడా సాధించలేదు. This was a colossal failure. 1971లో గిరిజన భూమికి సంబంధించిన ప్రొటెక్షన్ యాక్ట్, 1973 లో అగ్రికల్చర్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్, 1977 లో అసైన్ చేయబడిన గవర్నమెంటు భూముల మళ్లీ ఇతరులకు ట్రాన్స్‌ఫర్ చేయకుండా ఆపే చట్టం, ఈ విధంగా రకరకాలైన చట్టాలు తీసుకొచ్చి, ఈ భూమి పేద వాడికి చెందాలని ఎన్నో రకాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు కార్యక్రమాలు చేయడం జరిగింది. అయితే దురదృష్టం, గడచిన కొన్ని సంవత్సరాలుగా, మరీ ముఖ్యంగా 1983వ సంవత్సరంలో , అధ్యక్షా, ఇక్కడ కొంత చరిత్ర చెప్పవలసిన అవసరం వుంది. 1983 లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా యన్.టి. రామారావుగారు వచ్చారు. ఆయన అంతకు ముందు ఏ విధంగా సినిమాలు తీశారన్నది మనకందరికీ తెలిసిన విషయమే . ఎవరైనా కాదని కళ్లు మూసుకుంటే తెలియకుండా పోదు. 1973 వ సంవత్సరంలో ఈ రాష్ట్రంలో భూగరిష్ట పరిమితి చట్టం తీసుకొస్తే, 1974 వ సంవత్సరంలో యన్.టి. రామారావుగారు తనే హీరోగా, డైరెక్టర్‌గా, నిర్మాతగా ' తాతమ్మ కల ' అనే సినిమా నిర్మించడం జరిగింది. ప్రధానంగా అది ల్యాండ్ సీలింగుకు వ్యతిరేకం, ల్యాండ్ సీలింగు వల్ల నష్టం వాటిల్లుతుందనే దిశలో ప్రొజక్షన్ ఇచ్చారు ఆ సినిమాలో . ఆ సినిమాకు దర్శకత్వం యన్.టి. రామారావుగారే వహించారు. అటువంటి రామారావుగారు 1983 వ సంవత్సరంలో ముఖ్యమంత్రి అయ్యేసరికి, నేచురల్‌గా ఈ భూములకు సంబంధించిన చట్టాలను గట్టిగా వర్తింపజేయాలనే ఆలోచన ఆయనలో చాలా తగ్గిపోయింది. అధికారుల్లో గాని, ప్రజల్లో గాని ఇదేదో మార్పు వస్తోందన్నట్లుగా వచ్చింది. మరీ ముఖ్యంగా ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు, గడచిన తొమ్మిది సంవత్సరాలలో అధికారంలో వున్న చంద్రబాబుగారు ఏ ఒక్క రోజు కూడా భూములకు సంబంధించిన ప్రత్యేకమైన సమస్యల గురించి మాట్లాడలేదు. ఆయనకు వ్యవసాయమంటే నమ్మకం లేదు. కేవలం సర్వీసెస్ వల్లే ఉద్యోగాలు వస్తాయనుకున్నారు. సర్వీసెస్ వల్ల ఉద్యోగాలు రావని ఎవ్వరూ అనడం లేదు, ఉద్యోగాలు వస్తాయి. కాని అన్నింటికంటే ముందు వ్యవసాయం . అన్నింటికీ అదే మూలం . ఈరోజు వరకు ఈ రాష్ట్రంలో దాదాపు 65 శాతం మంది వ్యవసాయం, దాని అనుబంధ రంగాల మీద ఆధారపడి ఉన్నారంటే అటువంటి వ్యవసాయాన్ని నెగ్లెక్ట్ చేయడానికి, ఏమాత్రం అలక్ష్యం చేయడానికి వీలు లేదని మా దృఢ నమ్మకం . కాని మేము అధికారంలోకి రాకముందు, గడచిన తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్న చంద్రబాబు భూముల గురించి ఏ కొంచెం కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. ఈరోజు మనం చెబుతున్నది కాదు, మన పురాణాలు వల్లెవేస్తున్నాయి . ఎప్పుడు కూడా మనం రామరాజ్యం గురించి మాట్లాడితే ఏమి మాట్లాడుతాం, రామరాజ్యంలో నెలకు మూడు వానలు కురిసేవని గొప్పగా చెప్పుకుంటాం, మంచి రాజ్యంగా వుండేదని చెప్పుకుంటాం . అటువంటి ఆలోచనలు లేకుండా వ్యవసాయమే దండగని గత పాలకుల ఆలోచనలు ఉన్నందువల్లే ఇటువంటి సమస్యలు వచ్చాయి ఈరోజు . నేను తెలుగు దేశం పార్టీ అధినేతను, ప్రతిపక్ష నాయకుడు గారిని అడుగుతున్నాను, మీ విజన్-2020 లో ఏ ఒక్క చోటైనా భూములకు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ గురించి గాని, అసైన్‌మెంటు ల్యాండ్స్, మిగులు భూమి గాని చెందవలసిన వారికి చెందాలనే మాట గాని చెప్పారా? అంత పెద్ద డాక్యుమెంటులో ఏ ఒక్క చోటైనా ఆ విషయాల గురించి చెప్పారా అని అడుగుతున్నాను . చెప్పలేదు అధ్యక్షా . ఇటువంటి ఆలోచనలు వారు చేశారు కాబట్టే పరిస్థితులు ఈవిధంగా వున్నాయి . ఈ రాష్ట్రంలో మేము అధికారంలోకి రాగానే తీవ్రవాదులతో చర్చలు మొదలు పెట్టాం . వారు అడిగిన విషయాలలో ప్రధానమైనది భూమి సమస్య . ఏదైతే భూమి ఉందో ఆ

భూమి ఎవరికి చెందాలో వారికి చెందించే, చేర్పించే కార్యక్రమాలు చేయమన్నారు. మా ఫిలాసఫీ కూడా పూర్తిగా అదే . మాకు ఇందిరాగాంధీగారు నేర్పించింది అదే . కేవలం రెండున్నర సంవత్సరాలలో, మేము అధికారంలో కి వచ్చిన వెన్వెంటనే నక్సలైట్లతో చర్చలు పూర్తిగా సానుకూలం కాకపోయినా నక్సలైట్లు మా దృష్టికి తీసుకొచ్చిన సమస్యల పట్ల మేము పూర్తిగా స్పందించాం కాబట్టి ఆ సమస్యలను తీర్చడానికి పూర్తిగా కంకణం కట్టుకున్నాం కాబట్టి ఆ సమస్యలను తీర్చే ప్రక్రియలో భూములకు సంబంధించి పూర్తి మేళ్లను చేయగలిగాం కాబట్టి ఇందిరా ప్రభ అనే కార్యక్రమం పెట్టాం . గడచిన 20, 30 సంవత్సరాలుగా బీద వారికిచ్చిన భూములు అభివృద్ధికి నోచుకోకపోతే, కొన్ని చోట్ల పట్టాలైతే వచ్చాయి గాని ఆ పట్టాలు పడావులుగా మిగిలిపోయాయి, అసైన్మెంటు ల్యాండ్సు అభివృద్ధి చేసుకోవడానికి కావలసినంత పెట్టుబడులు వారి దగ్గర లేక ఆ భూములు ఎందుకూ కొరగాకుండా, అక్కడ అడవులు, తుప్పలు మొలుస్తుంటే అధికారంలోకి వచ్చిన వెన్వెంటనే రూ. 500 కోట్లు ప్రత్యేకంగా అటువంటి భూముల కోసం నాబార్డు దగ్గర రుణం తీసుకొచ్చిన ఘనత మాదే . అటువంటి ఆలోచన తొమ్మిది సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబుగారు ఎందుకు చేయలేక పోయారని అడుగుతున్నాను.

మ.1.40

వారికి భూమి అంటేనే, భూమికి సంబంధించి సమస్యలు అంటేనే పట్టలేదు. ఇందిర ప్రభలో రు.500 కోట్లు తీసుకురావడమే కాదు. మా అధినాయకురాలు సోనియా గాంధీగారు, మా భారత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారు ఎన్నికల కంటే ముందు మా కాంగ్రెసు పార్టీ చేసిన వాగ్దానాల మేరకు నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ ప్రోగ్రామ్ తెచ్చి రైతు కూలీలకు, రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో కనీసం వారికి వంద రోజులు పనికి హక్కు చట్టరీత్యా కల్పించడం జరిగింది. తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుగారు, వీరికి కావలసిన ప్రభుత్వం కేంద్రంలో దేవెగౌడ, వాజ్‌పేయిగారు అధికారంలో ఉన్నప్పుడు అయినా ఇటువంటి హక్కు కల్పించాలనే ఆలోచన వారికి వచ్చిందా? రోజుకు వేతనంగా రు.80ల చొప్పున సంవత్సరానికి రు.8 వేలు అదనంగా ఆదాయం చూపించడం జరిగింది. వారికేఏ పనీ లేనప్పుడు పని కల్పిస్తూ హక్కు కల్పించిన ఘనత కాంగ్రెసు పార్టీకే దక్కుతుందని మనవి చేస్తున్నాను. అంతేగాక చిన్న, సన్నకారు రైతులు, దళిత బలహీన వర్గాల రైతులు తమ స్వంత పొలాల్లో చేసుకోవచ్చని, వారి పొలాలను అభివృద్ధి చేసుకుంటూ ఉన్నా కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం ఎన్ఆర్ఇపి క్రింద డబ్బులు ఇచ్చే కార్యక్రమం . పేదవారి స్వంత పొలాల్లో అభివృద్ధి చేసుకుంటే ప్రభుత్వం డబ్బు ఇవ్వాలనే ఆలోచన ఎప్పుడైనా వారికి వచ్చిందా? అని అడుగుతున్నాను. మాకు భూమి అంటే ప్రధానమైన వనరు. ఇప్పటికీ చాలా మంది గ్రామాలలో బ్రతికి బట్టకట్టాలంటే తప్పనిసరిగా ఈ భూమికి సంబంధించి ప్రతి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని అనుకున్నాము కాబట్టి ఇటువంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ రోజు ఉన్న పరిస్థితి నాకు సంబంధించిన భూములు వేంపల్లి మండలంలో ఇడుపులపాయ అనే గ్రామంలో నాకు సంబంధించిన భూమి పది ఎకరాల కొన్ని సెంట్సున్నాయి. నా మాట విని నా బంధువులు, నా కజిన్స్, వారి పిల్లల భూములు ప్రభుత్వానికి ఈ నెల ఐదవ తేదిన సరండర్ చేయడం జరిగింది. ఈ భూములు అన్ని రకాలుగా ఆలోచన చేస్తే మైన్యూటెస్ట్‌గా దీని పూర్వపరాలు పరిశీలన చేస్తే దీనికి సంబంధించిన పూర్తి స్థాయి హక్కులు మాకు లేవని అనిపిస్తుంది, కాబట్టి ఈ భూములు ప్రభుత్వానికి తీసుకోమని చెప్పి స్వచ్ఛందంగా ఉత్తరంలో వ్రాసి ఇవ్వడం జరిగింది. ఆ భూములు 1977 నుండి కొన్నట్టుగా నాకు గుర్తు. ఈ మధ్యకాలంలో కూడా కొన్ని భూములు కొన్నాము. గడచిన 25, 30 సంవత్సరాలుగా కొన్న భూములకు సంబంధించి లింకు డాక్యుమెంట్సున్నాయా? 10(1) అడంగల్ డికెటిలో మెన్షన్ చేయబడిందా, లేదా, వాటి రశీదులున్నాయా,

అవి ఎవరి పేరుతో ఉన్నాయి, పాస్‌బుక్స్‌న్నాయా, సబ్‌రిజిస్ట్రార్ వద్ద ఏమైనా అబ్జక్షన్సున్నాయా? అనే విషయాలు చూసి కొనడం జరిగింది. నా పేరుతో 1979లో 12 ఎకరాలు కొన్నట్టున్నారు. వాటిలో పది ఎకరాలకు సంబంధించి 1956 ప్రాంతంలో ఒక రిజిస్టర్ ప్రకారం చూస్తే 1975, 1976 ప్రాంతంలో కరక్టుగా ఉన్నాయి. అంతకుముందు 1905కు సంబంధించిన ఆర్‌ఓఆర్ రిజిస్టరు ఒకటి ఉంది. దాని ప్రకారం డికెటి అని తేలింది. దాని ప్రకారం వాటిని సరండర్ చేయడం జరిగింది. వీటిని చూడాలనే ఆలోచన ఎందుకు వచ్చిందంటే ఈ మధ్యకాలంలో ఒకవైపు నేను ఇంతకుముందు చెప్పినట్టుగా, పేదవారికి చెందవలసిన భూములు నూటికి నూరుపాళ్లు వారికి చెందాలని చేసే ప్రయత్నాలు ఏ మేరకు చేయగలుగుతున్నామని చూడడం జరిగింది. నిన్న చేసిన మూడవ విడత భూ పంపిణీ కార్యక్రమంలో లక్ష ఎకరాలకు పైగా చేయాలని టార్గెట్సు ఫిక్స్ చేస్తే 70 వేల ఎకరాల వరకు చేశారు. మరల చేయాలంటే కష్టమైంది. మా సిసిఎల్ఏ అధికారులు, రెవిన్యూ డిపార్ట్‌మెంట్, కలెక్టర్లతో, సంబంధిత అధికారులతో బాగా పట్టుబట్టి ఒత్తిడి పెడితే లక్షా ముప్పై వేల ఎకరాలు వచ్చింది. ఆ రోజు నాతో మా అధికారులు వి ఆర్ స్క్రాప్డ్ విత్ బాటమ్ ఆఫ్ ది బారెల్ అంటే ఒక కుండలోనో, గిన్నెలోనో బాటమ్ వరకు స్క్రాప్ చేశాము. ఇంతకంటే ఏమీ కనపడడం లేదు. అప్పుడైనా అడిగారా? ఇది కనపడకపోతే అసైండ్ ల్యాండ్స్ సీలింగుకు సంబంధించిన సర్‌ప్లస్ ల్యాండ్స్ 53 లక్షల ఎకరాల వరకు దాదాపు ఇచ్చాము. వాటిలో ఏ మేరకు ఇచ్చిన వారిదగ్గరున్నాయి, ఎన్ని అన్యాక్రాంతం అయ్యాయి, అనే చర్చలోకి వెళ్లాము. అధికారుల ద్వారా 20 శాతం వరకు అన్యాక్రాంతం అయి ఉంటాయని తెలిసింది. కారణమేమంటే ఈ మధ్యకాలంలో ల్యాండ్ సీలింగు చట్టం ఉందని మరచిపోయారు. చట్టప్రకారం అసైండ్ భూములకు సంబంధించి రెవిన్యూ డిపార్ట్‌మెంట్, సబ్ రిజిస్ట్రార్ దగ్గర డీటెయిల్సు ఇవ్వాలి. వారు ఆ డీటెయిల్సు ఇవ్వడం లేదు. సబ్‌రిజిస్ట్రార్స్ వాటి గురించి పట్టించుకోవడం లేదు. ఎవరు ఏ విధంగా వెళితే ఆ విధంగా రిజిస్టర్ చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో చాలా పెద్దయెత్తున ల్యాండ్ డెవలప్‌మెంట్సుని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ల్యాండ్ బ్యాంక్స్ అని అడ్వర్టయిజ్‌మెంట్ చేస్తూ డెవలప్ చేస్తున్నారు. గవర్నమెంట్‌కు సంబంధించిన ఎక్కడెక్కడ ల్యాండ్ ఉందో ఆ వివరాలతో ల్యాండ్ బ్యాంక్ ఉందంటే అర్థం ఉంది. భూగరిష్ట పరిమితి చట్టం ఉందని మరచిపోయారు. అసైండ్ ల్యాండ్స్ చట్టబద్ధం కాదు. కనీసం 20 శాతం అయినా పెద్దవాళ్ల చేతుల్లోకి పోయిందని అధికారులు చెప్పారు. దాదాపు ఇంచుమించుగా పదిలక్షలు..........

(అంతరాయం)

డా. నాగం జనార్ధన్ రెడ్డిః మీరే మరిచిపోయారు, మంది మరిచిపోరా?.........

మ. 1.50

(తెలుగుదేశం పార్టీకి చెందిన డా.ఎన్. జనార్ధనరెడ్డిచే అంతరాయం)

జనార్ధన రెడ్డి! నేను ముఖ్యమంత్రి కాక ముందు 9 సంవత్సరాలు నీ పక్కన ఉన్న ఆయన ముఖ్యమంత్రి. ఆయన ముఖ్యమంత్రి, నువ్వు మంత్రివి. నేను ఎప్పుడైనా మిమ్మల్ని నువ్వు అంటే ఇంకొక రకంగా అర్థం చేసుకోవద్దు. ఆ 9 సంవత్సరాలలో ఏ ఒక్కరోజైనా అసైన్డ్ ల్యాండ్స్ ఏ మేరకు ఇంకొకరి చేతుల్లో పడ్డాయని మీరు కాని అప్పటి మీ ముఖ్యమంత్రి గాని అధికారులను అడిగిన పాపాన పోయారా? ఏ ఒక్క రోజైనా ఇటువంటి ఎక్సర్‌సైజ్ చెయ్యాలనే ఆలోచన వచ్చిందా? మీకటువంటి ఆలోచన లేదు. మీ ఫిలాసఫి వేరు, మా ఫిలాసఫి వేరు. మీ ఆలోచనా విధానం వేరు, మా ఆలోచనా విధానం వేరు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన డా.ఎన్. జనార్ధనరెడ్డిచే తిరికి అంతరాయం)

MR. SPEAKER: You will be given a chance.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ఒక వైపేమో బీద వాళ్లకు సంబంధించిన భూములు వారికి ఇవ్వలేకుండా ఉన్నాము. మరొక వైపు ఒక ఇండస్ట్రీకి, అవుటర్ రింగ్ రోడ్‌కు సంబంధించిన ప్రాజెక్టుకు లేక ఎస్.ఇ.జెడ్‌కి కాని పబ్లిక్ పర్పస్‌కి గాని ఒక ఇరిగేషన్ ప్రాజెక్టుకు గాని దీనికి సంబంధించి మళ్లీ తప్పనిసరి పరిస్థితుల్లో భూములు తీసుకోవాలి. వీలున్నచోటల్లా చూస్తున్నాము, సారవంతమైన భూములు కాకుండా మెట్ట భూములను డెవలప్ చేసే పరిస్థితి చేస్తున్నాము. ఇరిగేషన్ ప్రాజెక్టులో మనం చెయ్యగలిగింది ఏమి లేదు. కెనాల్ ఎక్కడైతే వెళ్లాలో అక్కడే వెళ్లాలి. ఇటువంటి ల్యాండ్ అక్విజిషన్స్‌లో ప్రభుత్వం మళ్లీ భూములు స్వాధీనం చేసుకునే కార్యక్రమం తప్పనిసరిగా చెయ్యవలసి వస్తుంది. ఇళ్లు నిర్మించే కార్యక్రమానికి సంబంధించి ఎంత ఎక్కువగా భూములు అవసరం వస్తున్నాయి? ఈ ఒక్క సంవత్సరమే 20 లక్షలకు పైగా ఇళ్లు నిర్మించే కార్యక్రమం చేస్తున్నాము. ఇళ్లు నిర్మించే కార్యక్రమం చేస్తున్నామంటే వీళ్లందరికీ స్థలాలు ఇప్పించే కార్యక్రమం చెయ్యాలి కదా! ఇళ్లు నిర్మించే కార్యక్రమానికి 500 కోట్ల రూపాయలు కేవలం ఇళ్ల స్థలాలకి పెట్టిన ఘనత మాది. ఇళ్ల స్థలాల అక్విజిషన్‌కు, ఒక వైపేమో ఇటువంటి అవసరాలకు వ్యవసాయ భూములు అక్వైర్ చెయ్యవలసి వస్తుంది. మరొక వైపేమో బీద వాళ్లకు సంబంధించి భూములు ఈ విధంగా పెద్ద వాళ్ల చేతుల్లోకి వెళ్తున్నాయి. దానిని మనం ఏమి చెయ్యలేకపోతే తప్పు అవుతుందనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని తప్పనిసరిగా జరగాలని, అనుకొని ప్రతి ఒక్కరు ఇదే కార్యక్రమం చెయ్యవలసి వచ్చింది. వెస్ట్ బెంగాల్ లాంటి ప్రభుత్వానికి కూడా తప్పడం లేదు. పరిశ్రమలు రావాలి, పెరుగుదల కావాలి, అభివృద్ధి జరగాలంటే మళ్లీ భూములు తీసుకోవలసి వస్తుంది. కాని తీసుకోవడం తప్పనిసరి అయినప్పుడు కనీసం చేరవలసిన భూములన్నీ చేరవలసిన వారికి చేరుతున్నాయా అనే ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఇటువంటి ఆలోచనలు చేసాము. మా అధికారులను ఆదేశించాము. ఎక్కడెక్కడైతే ఈ విధమైన అసైన్డ్ ల్యాండ్స్, ల్యాండ్ సీలింగ్‌కు సంబంధించిన మిగులు భూములు అన్యాక్రాంతం అయ్యాయానే విషయంపై ఒక ప్రిలిమినరీ రిపోర్ట్ తీసుకురండని మా అధికారులను అడగడం జరిగింది. ఆ కార్యక్రమం చేస్తున్నప్పుడు నేను, నాకు సంబంధించి, మా బంధువులకు సంబంధించి, మా కుటుంబసభ్యులకు సంబంధించిన భూములు, వీటికి సంబంధించిన సమస్యలేమైనా ఉన్నాయా అని చూడడం జరిగింది. ఒక సామెత చెబుతారు. Sir, Caesar's wife should not be above the board. సీజర్ చక్రవర్తి భార్య ఏ ఒక్కరూ ఆమె పైన నింద వేయడానికి అవకాశం ఇవ్వని విధంగా ఉండాలని. బాధ్యత కలిగిన పదవుల్లో ఉన్నాము కాబట్టి నాకు లేక మా బంధువులకు సంబంధించిన పొరపాటు ఏమైనా ఉంటే ఆ పొరపాటును గమనించి తగు విధమైన సవరణలు చేసుకోవలసిన అవసరం ఉందని భావించడం తప్పా? ఎక్కడైనా పొరపాట్లు చేస్తే ఆ పొరపాట్లను కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేసి అధికారం మాకు ఉంది కదా అని ప్రభుత్వ భూములు మా దగ్గర ఉన్నాయని, ఆ ప్రభుత్వ భూములు రెగ్యులరైజ్ చేసి మా దగ్గర ఏ విధమైన పొరపాట్లు లేవని అన్నీ దాచిపెట్టి చేయడం మంచిదా? దీని గురించి అప్పుడప్పుడు ఎవరో ఒకరు మాట్లాడుతుంటారు, దీనికి సంబంధించి చిన్న, పెద్ద ఇబ్బందులుంటాయి, ఇటువంటి ఇబ్బందుల నుండి బయట పడాలంటే ఏదో అమ్మి పారేస్తే పీడా పోతుంది అని అనుకోవడం కరెక్టా? ఆలోచించండి అధ్యక్షా!

అధ్యక్షా, నాకు నా కుటుంబానికి సంబంధించిన ఈ మూడు వందల ఎకరాలు, ఇటువంటి కార్యక్రమం చేద్దామని నా మనస్సులో నేను అనుకొని, ఎవరికో ఒకరికి అమ్మేసి, నావి కాదు కదా నేను ఎప్పుడో అమ్మేసాను కదా అని అనుకుంటే సరిపోతుందా? నిన్న మొన్న ఈ చర్చలో పాల్గొన మా కిషన్‌రెడ్డి గారు కూడా అన్నారు. ఈ సమస్య మీరు డిక్లేర్ చెయ్యడం వల్ల వచ్చిందని, డిక్లేర్ చెయ్యకపోతే సమస్య లేనే లేదని. కరెక్ట్! తొమ్మిది సంవత్సరాలు వారు అధికారంలో ఉన్నప్పుడు దీనిగురించి చూడాలని అనుకోలేదు, అప్పుడు మాకు తెలియదు.

మేము అధికారంలోకి వచ్చిన మొదటి రెండు సంవత్సరాలు మేము దీనిగురించి పట్టించుకోలేదు. మా అంతట మేము గమనించి చూసిన తరువాత మా అంతట మేము ఈ కార్యక్రమాన్ని అనుకొని తప్పులు ఏమైనా ఉన్నాయా అని చూసుకొని మేము డిక్లేర్ చేసాము, మా బంధువులు డిక్లేర్ చేశారు తప్ప, పేపర్లో లేక మరొకటో బయట పెడితే చేసింది కాదు. నేరకపోయి మెడకేసుకున్నారని నోముల నర్సింహయ్య గారు అన్నారు. నేను ఎవరినో దెబ్బతియ్యబోయి నేను దెబ్బతిన్నానని ఆయన ఉద్దేశ్యం. నాకు ఎవరినీ దెబ్బ తియ్యాలని లేదు. కాని, కొన్ని పద్ధతుల ప్రకారం జరగాలి.

అధ్యక్షా, మాట్లాడిన వారంతా నైతిక నిబద్ధతల గురించి మాట్లాడారు. అధికారంలో ఉన్నవాళ్లకు నైతికంగా నిబద్ధత ఉండాలి, మీరు చేసింది తప్పు, ప్రాసిక్యూట్ చెయ్యబడాలి, రాజీనామా చెయ్యాలని చాలా చాలా గట్టిగా మాట్లాడారు. నైతిక నిబద్ధత ఉన్న ప్రభుత్వం మాది అవునా కాదా అనేది గడచిన రెండున్నర సంవత్సరాల చరిత్ర చెబుతుంది. ఓక్స్ వేగన్‌కి సంబంధించి తప్పులు జరిగాయంటే ఏమాత్రం ఆలోచించకుండా ప్రతిపక్షం అడిగిన వెనువెంటనే సి.బి.ఐ ఎంక్వయిరీ వేసిన ఘనత ఎవరిదని అడుగుతున్నాను. పరిటాల రవి గారి హత్య కేసులో మా క్యాబినెట్‌లో ఒక మంత్రి, నా కుమారుని పాత్ర ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా ఉందనే అభియోగం ప్రతిపక్షం మోపిన తరువాత వెనువెంటనే కొన్ని గంటలు కూడా ఆలస్యం చెయ్యకుండా సి.బి.ఐ ఎంక్వయిరీ వేసిన ఘనత ఎవరిది అధ్యక్షా? ఈ మొత్తం భారతదేశంలో ఇంతవరకూ ఏ ఒక్క ముఖ్యమంత్రి అయినా తన కుమారుని పైన తాము అధికారంలో ఉన్నప్పుడు సి.బి.ఐ ఎంక్వయిరీ వేసుకున్న చరిత్ర ఉందేమో చెప్పమనండి.

అధ్యక్షా, అవుటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి అవినీతి జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన పెద్ద పెద్ద నాయకులంత అవుటర్ రింగ్ రోడ్డు వస్తుందని, దాని అలైన్‌మెంట్ మార్చి వారి మేలు కోసం భూములు అక్కడ కొన్నారని ప్రతిపక్షం అంటే వెంటనే సి.బి.ఐ ఎంక్వయిరీ వేసాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

ఏమి మాట్లాడుతారు?

మ.2.00

ఔటర్ రింగ్ రోడ్డు విషయంలో మీకు ఇబ్బందులు వస్తాయని అడగలేదా, మాకు ఇబ్బందులు వస్తాయని అడగలేదా. మేం సీబీఐ ఎంక్వయిరీ వేశాం . కమ్యూనిస్టు పార్టీలు సీబీఐ ఎంక్వయిరీ కాదు జ్యుడిషియల్ ఎంక్వయిరీ కావాలంటే జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేసిన ఘనత కూడా మాదే. కానీ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వంగవీటి మోహనరంగాలాంటి నాయకుడు చంపబడినప్పుడు కూడా మేం సీబీఐ ఎంక్వయిరీ కోరితే మీరు సీబీఐ ఎంక్వయిరీ వేశారా? వేయలేదు. కోడెల శివప్రసాదరావుగారు వారి క్యాబినెట్‌లో మంత్రిగా ఉన్నప్పుడు వారి ఇంట్లో ఎన్నికల సందర్భంగా బాంబులు తయారుచేస్తూ, బాంబులు పేలిపోయి నలుగురు చనిపోతే అప్పుడు మేం సీబీఐ ఎంక్వయిరీ వేయమంటే సీబీఐ ఎంక్వయిరీ వేశారా అని అడుగుతున్నాను. సీబీఐ ఎంక్వయిరీ కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోర్టుకు పోయి సీబీఐ ఎంక్వయిరీ సాధించుకుంటే, సీబీఐ దాదాపు రెండు సంవత్సరాలు ఎంక్వయిరీ చేసి కోడెల శివప్రసాదరావుపై ప్రాథమిక సాక్ష్యాధారాలు ఉన్నాయని చెప్పి, అతన్ని ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతి ఇవ్వమని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగితే మీకు అప్పటి కేంద్ర ప్రభుత్వంపై ఉన్న పట్టును, ఇన్‌ఫ్లుయెన్స్‌ను వాడి కేంద్ర ప్రభుత్వం నుంచి సీబీఐకి

ప్రాసిక్యూషన్ లాంజ్ చేయడానికి అనుమతి ఇవ్వకుండా పోయిన విషయం అవాస్తవమా? ఇది చరిత్ర చెబుతుంది. ఏలేరు స్కాం విషయంలో కోర్టు వేసిన ఎంక్వయిరీ కమీషన్‌ను ఎన్నెన్ని రకాలుగా మోకాలొడ్డి, స్టేలు తీసుకొచ్చి, చివరకు ఎంక్వయిరీ కమీషన్ నుంచి రిపోర్టు లేకుండా చూసుకొన్న ఘనత మీది కాదా? నిబద్ధత ఏమిటి అధ్యక్షా? మోరల్ వాల్యూస్, నిబ్బద్ధత అన్నారు. నైతిక నిబద్ధతల గురించి మేం మీ దగ్గర నేర్చుకోవలసిన కర్మ మాకు పట్టలేదు చంద్రబాబు నాయుడుగారూ అంటున్నాను.

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ఇవాళ కాదు, ఇంకా పది, ఇర్వై సంవత్సరాలకు గానీ చెప్పుకోగలుగుతాము. నైతిక నిబద్ధత గురించి మీ దగ్గర పాఠాలు నేర్చుకోవలసిన కర్మ మాకు పట్టదు. చాలా మంది ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడుతూ 1979వ సంవత్సరంలో ముఖ్యంగా నాకు సంబంధించిన పది ఎకరాల భూమి విషయంలో ముఖ్యమంత్రిగారేమో ఏమో తనకు విషయాలు తెలియకుండా జరిగిపోయాయని, కాబట్టి తనకు సంబంధం లేదనే పద్ధతిలో మాట్లాడుతున్నారు, కానీ ignorance of law క్షమార్హం కాదు అ న్నారు. ఆ విషయం నాకు తెలుసు. కానీ ignorance of facts కాదు. చాలా కోర్టులు చాలా చోట్ల, చాలా సార్లు విషయం తెలియక పొరపాట్లు చేస్తే ఇన్‌టెన్షనల్‌గా చేసినట్లు, బోనఫైడ్‌లో ఏవిధంగా ఎవరినీ తప్పు పట్టడానికి వీలులేదు అనడం జరిగింది. అసైన్‌మెంట్ ఆఫ్ ల్యాండ్ చట్టాన్ని చూస్తే దానిలో చాలా క్లియర్‌గా ఉంది . ఈ అసైన్డ్ ల్యాండ్‌ను ప్రొహిబిషన్ ఆఫ్ పర్చేజ్ గురించి ఈ చట్టంలో Section 8 very clearly contemplates protection against prosecution or other legal proceedings for an act done in good faith. Protection of action is there i.e., no suit, no prosecution or no other legal proceedings shall lie against the person, who has purchased in good faith or intended to be done in pursuance of the Act or any Rules made thereunder. ఆ చట్టం చాలా క్లియర్‌గా చెబుతుంది. కాబట్టి గుడ్ ఫెయిత్‌కు సంబంధించి ఒక జడ్జిమెంట్‌ను కోట్ చేస్తున్నాను. ఇటువంటి సిమిలర్ సీక్వెన్స్‌లో గుడ్ ఫెయిత్‌కు సంబంధించిన జడ్జిమెంట్ ఒకటి ఉంది. In the High Court of Judicature at Hyderabad, Justice C.V.N. Sastry in W.P. No.1329/1983, a similar case was decided, which was done in good faith. I will just quote it for record sake. "A person may honestly and in good faith purchase assigned land by paying valuable consideration influenced by the fact that the lands are frequently sold and purchased and that the Registering Authority are also registering the sale deeds, without raising any objection. Similarly, it is a fact that the purchaser after paying valuable consideration brings the land under cultivation and continues to remain in possession for a long time may be the evidence of his good faith." ఈ పదెకరాల భూమిని1979లో నా తరఫున మా తండ్రిగారు కొన్నారు. ఇక్కడ 1700 ఎకరాలకు ఫిల్మ్ సిటీకి సంబంధించి ఒక పెద్ద మనిషి కష్టపడి కొన్నానని చెప్పారు. ఆయనంత కష్టం కాకపోయినా కొంచెం తక్కువ కష్టమైనా మా తండ్రిగారు పడి ఉంటారు. ఆయనంత కష్ట పడి ఉండకపోవచ్చు. అది ఊరికే వచ్చింది కాదు. డబ్బు పెట్టి కొన్న భూమి . దారిన పోయే ఆదాయం వచ్చింది కాదు. ఇక్కడేమో నేను రాజీనామ చేయాలి గాని ప్రస్తుత ప్రతిపక్ష నాయకులు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వెంకయ్య నాయుడు గారి భూములకు సంబంధించిన విషయం బయటికి వచ్చినపుడు ఆ రోజు వెంకయ్యనాయుడుగారు భూమిలేని నిరుపేదని చెప్పి దరఖాస్తు చేసుకొని భూమిలేని నిరుపేదగా అసైన్డ్ ల్యాండును 1978 వ సంవత్సరం నవంబరు నెలలో ప్రభుత్వం నుంచి అనగా ఎమ్మార్వో దగ్గరనుంచో, వేరొకరి నుంచో అసైన్ తీసుకున్నారు. వెంకయ్యనాయుడుగారు 1974వ సంవత్సరంలో లాయర్ అయి, 1978 సంవత్సరం ఫిబ్రవరి నెలలో ఎమ్మెల్యే అయ్యారు. ఈ సభలో ఉన్న చంద్రబాబునాయుడు గారు అప్పుడు సభలో నాతోబాటు ఉన్నారు. ఒక శాసనసభ్యునిగా I will have to highlight the definition of land dispute. ఒకవేళ ఏ ఒక్కరికి అయినా,

ఏ వ్యక్తి కూడా భూమిలేకపోయినా, భూమి లేని నిరుపేద అని అనడానికి వీలు లేదు. భూమిలేకపోయినా మరొక సోర్స్ ఆఫ్ ఇన్‌కం లేకపోతేనే పూర్తిగా బజార్లో తిరుగుతూ ఉంటేనే వారిని మాత్రమే భూమిలేని నిరుపేద అని అనగలుగుతారు. వెంకయ్యనాయుడుగారు ఈ అసైన్డ్ ల్యాండ్ తీసుకోకముందు నాలుగు సంవత్సరాలు లాయర్‌గా ప్రాక్టీసు చేస్తూ 1978వ సంవత్సరం ఫిబ్రవరి నెలలో ఎమ్మెల్యేగా జీతభత్యాలు తీసుకుంటూ అదే సంవత్సరం నవంబరు నెలలో భూమిలేని నిరుపేదగా అసైన్డ్ ల్యాండ్ తీసుకుంటే ఈ అసైన్డ్ ల్యాండ్‌కు సంబంధించిన విషయం ఆయన బయటపెట్టలేదు. ఆయన ప్రభుత్వానికి అప్పగించలేదు. ఈ విషయం బయటికి వచ్చి ఒక స్కాండల్‌గా బ్రోక్ అయి వెలుగులోకి వచ్చింది. అప్పుడు ఆయన ఆ రోజు కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీకి అధ్యక్షులుగా ఉన్నారు.

మ 2.10

(అంతరాయం)

ఈ విషయం అంతా బయటకు వచ్చిన తరువాత 25 సంవత్సరాల తరువాత ఈ భూమిని సరెండర్ చేస్తున్నాను అంటే ఆ రోజు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన మేము 25 సంవత్సరాల నుంచీ దానికి సంబంధించిన ఫలసాయం అనుభవించారు అంటే ఆ రోజు చంద్రబాబు నాయుడు గారికి తప్పుగా కనిపించలేదు.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- వారు ఇక్కడ సభలో లేరు చెప్పుకోడానికి. సభలో లేని వారిపైన ఈ రకంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- ఆ రోజు చంద్రబాబు నాయుడు గారికి తప్పుగా కనిపించలేదు. కానీ ఈ రోజు డబ్బు పెట్టి నా తరపున నా తండ్రిగారు కొన్న 10 ఎకరాల భూమి, ఆ 10 ఎకరాల భూమిలో నేను ఎంత ఆదాయం సంపాదించుకున్నాను అన్న విషయం దేశం అంతా తెలుసు.

(అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి:- వాటిని ఎక్స్‌పంజ్ చేయండి. లేకపోతే నాకు జవాబు చెప్పడానికి అవకాశం ఇవ్వండి. నేను చెబుతాను.

మిస్టర్ స్పీకర్:- మీరు మాట్లాడినప్పుడు చెప్పండి.

(అంతరాయం)

శ్రీ జి.కిషన్ రెడ్డి:- సభలో లేని వ్యక్తి పైన ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఈ విధంగా ఆరోపణలు చేయవచ్చా?

మిస్టర్ స్పీకర్:- కిషన్ రెడ్డి గారూ, మీరు మాట్లాడినప్పుడు చెప్పండి. It is only a reference. If you want to add anything more you can add while seeking clarification మీకు అవకాశం వస్తుంది. మీరు కూర్చోండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– వారు ఇక్కడ ఉండి ఉంటే పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకునే అవకాశం ఉంటుంది. వారు సభలో సభ్యులు కాదు. ముఖ్యమంత్రి గారు ఈ రకంగా ఇక్కడ లేని వ్యక్తి పైన ఆరోపణలు చేయడం సబబా?

మిస్టర్ స్పీకర్:– You will be given a chance Kishan Reddy garu. మీరు కూర్చోండి. మీరు మాట్లాడేటప్పుడు మీరు చెప్పండి. మీరు మాట్లాడడానికి మీకు క్లారిఫికేషన్స్‌లో అవకాశం వస్తుంది. You can point out this when you get a chance. It is only a reference.

(అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి:– రిఫరెన్సే అయినా తెలిసీ తెలియకా మాట్లాడవద్దు..

MR. SPEAKER : Now let us close the debate. Kindly cooperate.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– వెంకయ్య నాయుడు గారు అడ్వకేట్‌గా ఎక్కడ పని చేశారు అధ్యక్షా?

MR. SPEAKER : Kishan Reddy garu, this is a reference to the incident.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– మైకు ఇవ్వండి సర్. నేను చెబుతాను.

మిస్టర్ స్పీకర్:– కిషన్ రెడ్డి గారూ మీకు అవకాశం వస్తుంది. Definitely you will be given a chance.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– ప్రధాన మంత్రి కావడానికి సోనియా గాంధీ గారు పార్లమెంటులో దొంగ లిస్ట్ ఇచ్చిన సంగతి నేను ఇక్కడ ఎప్పుడూ చెప్పలేదు.

(అంతరాయం)

మాకు క్లారిఫికేషన్స్‌కు ఎందుకు అవకాశం ఇవ్వరు?

MR. SPEAKER : I told you, after C.Ms rely you will be given a chance.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

MR. SPEAKER : I have made it clear. Let the C.M. complete then you will be given a chance

శ్రీ జి. కిషన్ రెడ్డి:– నేను మాట్లాడుతున్నప్పుడు కిరణ్ కుమార్ రెడ్డి గారు జనార్ధన్ రెడ్డి గారు మొత్తం ఆరుగురు సభ్యులు ఇంటరప్ట్ చేశారు. నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటే అవకాశం ఇవ్వడం లేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ప్రతి పాయింట్ మీద ఎట్లా ఉంటుంది?

SRI G. KISHAN REDDY: This is not a clarification. This is point of order.

MR. SPEAKER : I have made it very clear. Let the C.M. complete then if you want to add anything you will be given a chance.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- నేను స్పీకర్ గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. I am raising on point of order.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి:- ఏ రూలో చెప్పండి. రూలు చెప్పకుండా పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటి? ఏ రూలో చెప్పకుండా పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఎట్లా వస్తుంది?

(అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి:- ముఖ్యమంత్రి గారు ఏ రూలు క్రింద మాట్లాడుతున్నారు?

MR. SPEAKER: You will be given a chance. On that definitely you can seek clarification. Everybody will be given a chance. మీరు కూడా మాట్లాడండి. మీకు అవకాశం ఉంటుంది. మీరు మాట్లాడవచ్చు. Let us not get deviated.

(అంతరాయం)

మీరు ఏదైతే మాట్లాడాలనుకుంటున్నారో దానికి క్లారిఫికేషన్‌లో అవకాశం ఉంటుంది. మీరు మాట్లాడవచ్చు. You have raised the matter.

(అంతరాయం)

నేను ఏమి చెప్పాను? మీరు ఏదైతే మాట్లాడాలనుకుంటున్నారో దానికి క్లారిఫికేషన్స్‌లో అవకాశం ఉంటుంది.

SRI G. KISHAN REDDY: I am not asking clarification. I am raising Point of Order.

MR. SPEAKER: I have made it very clear. If you are so particular you also have to abide by some Rules and Regulations. In my best wisdom I am advising you, when you get a chance to speak you speak. Let us not get deviated.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- నేను ఎన్నడూ కూడా మీరు ఇచ్చిన రూలింగ్‌కు వ్యతిరేకంగా ఈ 2 1/2 సంవత్సరాల కాలంలో ప్రవర్తించానా? చెప్పండి. I am challenging in this House. మీరు ఇచ్చిన రూలింగ్‌కు వ్యతిరేకంగా మాట్లాడానా?

మిస్టర్ స్పీకర్:- మీరు చేయలేదు. నా రూలింగ్‌కు వ్యతిరేకంగా మాట్లాడలేదు అన్నారు. కిషన్ రెడ్డి గారూ ఒక మాట వింటారా? You please continue with the good practice. I will give you an opportunity to speak.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- రూలింగ్‌కు, పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు ఏమి సంబంధం? కూర్చో కిషన్ రెడ్డి.

మిస్టర్ స్పీకర్:- కిషన్ రెడ్డి గారూ మీకు ఎన్నోసార్లు చెప్పాను. డిసిప్లిన్ గా ఉంటే ఎలాట్ చేసిన సమయం కన్నా డబుల్ టైమ్ వస్తుంది. Discipline always helps you. Continue to take advantage of that. Now you please sit down.

(అంతరాయం)

SRI G. KISHAN REDDY: I am asking Point of Order. స్పీకర్ గారు ఇచ్చిన రూలింగ్‌ను నేను ఎప్పుడూ ఉల్లంఘించ లేదు. ఈ రోజు ముఖ్యమంత్రి గారు ఉల్లంఘించారు.

(అంతరాయం)

MR. SPEAKER : I will go through it and see if at all it comes under that point.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- ముఖ్యమంత్రి గారిని విత్‌డ్రా చేసుకోమని చెప్పండి.

(అంతరాయం)

MR. SPEAKER: In the course of C.Ms. reply if there is any deviation, if you feel so it will be verified. Now you please sit down.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- ఇది ఎట్లా సర్?

మిస్టర్ స్పీకర్:- చెప్పాను కదా, కూర్చోండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- All that I am trying to make here is వెంకయ్యనాయుడు గారు ఇది ఏదో ఇంత బ్లాటెంట్‌గా ఇర్రెగ్యులారిటీస్ జరిగితే అది తప్పుగా కనపడలేదు. ప్రధాన ప్రతిపక్షనాయకులు, ఆ రోజు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడి గారికి. కానీ నా తండ్రి గారు నా తరఫున డబ్బు పెట్టి కొన్న భూమి గడచిన కొన్ని సంవత్సరాలుగా మా ఆధీనంలో ఉండి దానిని పూర్తిగా డెవలప్ చేసినప్పుడు దీనికి సంబంధించి కొంత సమస్య ఉంది అని తెలుస్తూనే వెంటనే నేను సరెండర్ చేస్తూనే తప్పుగా కనపడింది. ఈ 20, 30 సంవత్సరాలుగా వచ్చిన ఆదాయం ఏమయ్యింది అంటే ఈ 20, 30 సంవత్సరాలుగా దానిలో ఆదాయం ఏమీ రాలేదు. ఏదైనా అయితే దాని డెవలప్‌మెంట్ కొరకు ఖర్చు అయింది కానీ ఆదాయం ఏమీ రాలేదు. దానిలో వేసినవి టేకు చెట్లు. టేకు చెట్లకు ఆదాయం ఏమైనా వస్తుందా అన్న విషయం ఆయనకు తెలియకపోవచ్చు కానీ ఇక్కడ చాలా మంది వ్యవసాయ బ్యాక్‌గ్రౌండ్ నుంచి వచ్చిన వారు ఉన్నారు. వారిలో చాలా మందికి తెలుసు. ఆయనకు తెలియదు.

దురదృష్టం. కేవలం విమర్శ కోసం విమర్శించే విషయం తప్ప దీనిలో ఏమీ చెప్ప లేదు. ఏదైనా సబ్‌స్టాన్షియల్‌గా సమస్య ఉంటే ఆ సమస్యని ప్రజల ప్రయోగం కోసం ప్రయత్నం చేస్తే we will appreciate it. వీళ్లేమో కోలా కృష్ణమోహన్ గారు జీరో లాటరీకు సంబంధించిన డబ్బు వారు లక్షలకు లక్షలు చెక్కుల రూపంలో తీసుకుని అది బయటకు వస్తే ఆ డబ్బు మళ్లీ వెనక్కు ఇస్తే అది తప్పు కాదు.

(అంతరాయం)

ఆకుల రాజయ్యకు సంబంధించి సి.పి.ఎమ్ పార్టీకు వస్తే అది మా పార్టీ ఆఫీసుకు వాడుకున్నామని అంటే అది తప్పు కాదు.  కానీ నేను స్వచ్ఛందంగా నా అంతట నేను ఇచ్చిన భూమి

(అంతరాయం)

శ్రీఎమ్.ఏ. గఫూర్:- వారు దేనికి సంబంధించి మాట్లాడుతున్నారు?

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి:- నేను స్వచ్ఛందంగా ఇచ్చిన భూముల పైన తప్పు పడుతున్నారు. ఇది ఎక్కడి న్యాయం? మరో సమస్య మాట్లాడుతున్నారు. 310 అని అసెంబ్లీలో అంటారు. బయట 618 అంటారు? ఎట్లా న్యాయం అంటున్నారు. ఇదెక్కడి న్యాయం?

MR. SPEAKER : Yes, We will confine and close the issue now. Gafoor garu you will be given a chance. Kindly cooperate. After C.Ms reply, Leader of the Opposition will speak.

మ. 2.20

( ఇంటరప్షన్స్ )

శ్రీ జి. కిషన్ రెడ్డి: నేను లోకాయుక్త గురించి మాట్లాడలేదు సర్. భూముల కుంభకోణం గురించి మాట్లాడాను సర్.

శ్రీ ఎం . ఎ. గఫూర్: ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షాల మీద బురద చల్లుతే ఎలా?

MR. SPEAKER: Let us confine to the subject. ముఖ్యమంత్రిగారూ, మాట్లాడండి.

( ఇంటరప్షన్స్)

Please close the issue now. మీకు అవకాశం వస్తుంది కదా. అప్పుడు మాట్లాడండి.

శ్రీ డి. నరేంద్రకుమార్: ముఖ్యమంత్రిగారిపై వచ్చిన ఎలిగేషన్స్‌కు సంబంధించి జవాబు చెప్పమనండి.

MR. SPEAKER: We have to close the issue now. Kindly cooperate. ముఖ్యమంత్రిగారి రిప్లయ్ తరువాత మీకు అవకాశం వుంటుంది.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: నేను ఏ ఒక్కరినీ విమర్శించాలనే వుద్దేశంతో మాట్లాడడం లేదు. ' ఏ ఎండకు ఆ గొడుగు' అంటారు కదా, ఆ విధంగా కాకుండా కొన్ని సిద్ధాంతాల పైన మాట్లాడుతే ఏ ఒక్కరికి అభ్యంతరం వుండకూడదు. కొన్ని పద్ధతుల మీద మాట్లాడుతే ఏ ఒక్కరికి అభ్యంతరం వుండకూడదు. మరొక ప్రధానాంశంగా తెస్తున్నారు. నేను ఈనెల 12 వ తారీకు నాడు 618 ఎకరాలని చెప్పి అన్నాను సరండర్ చేసిన భూముల ఎక్స్‌టెంట్. అసెంబ్లీకి వచ్చి 310 ఎకరాలు అంటున్నాడు. ఇది చాలా తప్పు. ఇందులో చాలా పెద్ద రహస్యం వుంది. అసలు రహస్యం, అంటే రాజకోట రహస్యం అని, ఈ రహస్యాన్ని ఛేదించడం కోసం బెంగుళూరు నుండి తెలుగుదేశం పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యుడు ఆయన యొక్క గుడ్ విల్ ద్వారా ఒక హెలికాప్టర్ ఏర్పాటు చేసుకొని .....

( డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి ఇడుపులపాయ ఎస్టేట్ ఫోటో కాపీని సభముందు ప్రదర్శించారు) ఇడుపులపాయలోని మా భూముల ప్రాంతానికి సంబంధించిన ఫోటోలు తీసి, ఆ ఫోటోలు ఈనాడు అసెంబ్లీలో చూపించే ప్రయత్నాలు చేసి రాజకోట రహస్యాన్ని ఛేదించారు. మూడు అడుగుల ఎత్తున కాంపౌండ్ గోడ వుంటే అది పెద్ద తప్పయినట్లు చెబుతున్నారు. అది మూడడుగుల ఎత్తు గోడ.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: మీరు చేస్తే తప్పు లేదు.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: వుండయ్యా, వుండు. నేను మనవి చేస్తున్నాను. అసలు సరండర్ చేయబడిన 310 ఎకరాలలో కూడా నా పేరుతో వున్నది నా స్వార్జితం కాదు. మా తండ్రి ఆయన సంపాదించిన డబ్బుతో నా పేరుతో కొన్నది 10 ఎకరాల 11 సెంట్ల భూమి వుందనుకుంటాను. 12వ తారీకు ఉదయం పత్రికల్లో వచ్చింది. వేంపల్లె నుండో, కడప నుండో వారికి రిపోర్టులు వచ్చినట్లుంది, 610 ఎకరాలు సరండర్ చేసినట్లు . త్యాగం అంటూ వ్రాశారు. దాన్ని పట్టుకొని ప్రెస్ వారు అడిగారు. నేను అంతకుముందే మా బంధువులకు, మా కుటుంబ సభ్యులకు ' మీకు సంబంధించిన ఎక్సెస్ ల్యాండ్స్ ఏవయినా వుంటే చూసి, ఐడెంటిఫై చేసి, అటువంటి సమస్యలు వున్న భూములన్నీ సరండర్ చేయండి' అని చెబితే నా మాట మీద నమ్మకంతో, విశ్వాసంతో భూములను సరండర్ చేశారు. సరండర్ చేశారని తెలుసు గాని ఎంత భూమి అనేది నాకు తెలియదు. 618 ఎకరాలు సరెండర్ చేశారట కదా అంటే, అవును, 618 ఎకరాలు మా బంధువులు, కుటుంబసభ్యులు సరండర్ చేసింది వాస్తవమే. నేను కాదనడం లేదు. తీరా విషయానికొస్తే మొత్తం ఎక్స్‌టెంట్ 614 ఎకరాలు. ఈ 614 ఎకరాలు ప్రత్యేకమైన ఒక కంటిగ్యుయస్ ఏరియా. ఈ కంటిగ్యుయస్ ఏరియాకు చుట్టూ ఫారెస్ట్ వుంది. ఎపి స్టేట్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు ఆల్యాండ్‌లో యికో పార్క్ డెవలప్ చేయాలని ప్రయత్నం చేస్తే , యికో పార్క్‌కి యివ్వాలనుకున్న లెక్క ఎపి స్టేట్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ యివ్వాలనుకున్న భూమికి 50 ఎకరాలు తగ్గింది. ఆ 50 ఎకరాలు ఎక్కడికి పోయి వుంటుంది? అది యిక్కడికే పోయి వుంటుంది.అధ్యక్షా, నా కుమార్తె ఐదారు రోజుల క్రితం అక్కడున్న పొలాలు చూసుకోవడానికి పోతే అది పేపర్లో ఐటంగా వచ్చింది. ఆఖరికి ఆడపిల్లలను కూడా బ్రతకనివ్వరు. వీరు ఏమీ పనులు చేసుకోకూడదా? ఇది ఎక్కడండీ? నా కూతురు అక్కడ వంద ఎకరాలో, 300 ఎకరాలో దాచిపెట్టి వచ్చి వుంటుందా? అధ్యక్షా, ఎక్కడ వీలుంటే అక్కడల్లా ఏదో ఒకటి మాట్లాడడం తప్ప మరొక కార్యక్రమం వుందా? అధ్యక్షా, ప్రజా సమస్యలను గురించి వారు మాట్లాడలేకుండా వున్నారు. ఏదో ఒక ఎలిగేషన్. నా కర్మో మరొకటో నాకు తెలియదు గాని యిదే హౌస్‌లో , ఈ అసెంబ్లీ చరిత్రలోనే వ్యక్తిగతంగా నా పైన మాట్లాడినంతగా ఏ ఒక్కరి పైన మాట్లాడి వుండరని నాకు అనుమానం . నేను అధికారంలో వున్నప్పుడే కాదు అధ్యక్షా, నేను ప్రతిపక్షంలో అటువైపు కూర్చున్నప్పుడు కూడా ఎక్కడో సూట్‌కేసు బాంబు దొరుకుతే దానికి నా కొడుకుకు లింకు పెట్టారు. ఆ రోజు హౌస్ ఎడ్జర్న్ చేసి ఈ యిస్యూ డిస్కస్ చేశారు. అధికార పార్టీ వారు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ పెట్టి ప్రతిపక్ష నాయకుడి కుమారుడి పైన , ఆయనకు సూట్‌కేసు బాంబుతో సంబంధం వున్నట్లుగా చర్చ తీసుకువస్తారు. ఏమయింది అధ్యకా అది ? ఎడ్జర్న్‌మెంట్ మోషన్ అంటే విషయం వారికి తెలుసా? ఎడ్జర్న్‌మెంట్ మోషన్ తెచ్చారంటే , గవర్నమెంట్ పనికి రానిది, చేతకానిది అని చెప్పుకోవడమే. అధికారపక్షమే ఎడ్జర్న్‌మెంట్ మోషన్ తెచ్చిన ఘనత వారిది. ఇదే హౌస్‌లో రాజోలిబండ డైవర్షన్ స్కీముకు సంబంధించి చర్చ జరిగింది. కర్నాటకలో నా తోడల్లుడు సుబ్బారెడ్డి చిన్న మినీ హైడల్ పవర్ ప్రాజెక్ట్ కట్టుకోవడానికి రు. 7 కోట్లో, రు. 8 కోట్లో ఖర్చు చేశారు. జనరల్‌గా నేను నా పిల్లలకు, నాకు సంబంధించిన

వారికి చెబుతూ వుంటాను. ఏ ఒక్క ప్రాజెక్ట్ కూడా వీలైనంతవరకు ఈ రాష్ట్రంలో చేయకండి. వేరే రాష్ట్రానికి వెళ్లి పది రూపాయలు సంపాదించి, యిక్కడ ఖర్చు చేసుకోవడానికి రండి, అంతేతప్ప యిక్కడ ఏ ఒక్క పని చేయకండి అని చె బుతూ వుంటాను. ఎందుకంటే, నాకు తెలుసు. నాకు వీరి మైండ్ సెట్ తెలుసు. ఎంతసేపుబ ఎవరినో ఒకరిని ఆడిపోసుకోవడం, విమర్శ కోసం విమర్శలు చేయడం తప్ప మరొక కార్యక్రమం వుండదు అధ్యక్షా. నా తోడల్లుడు సుబ్బారెడ్డి మినీ హైడల్ పవర్ ప్రాజెక్ట్ విషయంలో, వీరి పుణ్యామా అని దాదాపు రు. 7 కోట్లో, రు. 8 కోట్లో ఖర్చు చేసిన వాడు ......

( ఇంటరప్షన్స్ )

మ . 2 . 30

డా . ఎన్ . జనార్థన రెడ్డి : వేరే వాళ్లకు అమ్ముకున్నాడు . ఇవన్నీ మాకు చెబుతున్నారు .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : ఇంకా అమ్మలేదు జనార్థన రెడ్డీ , తెలియకుండా మాట్లాడకు . అమ్మాలనే ప్రయత్నం రెండు సంవత్సరాల నుండి చేస్తున్నాడు . ఇంకా కాలేదు . అమ్ముకోలేకుండా ఉన్నాడు . ఇంతలోపల ఆ ప్రాజెక్టు పైన ఖర్చుపెట్టిన రు . 8 కోట్లు పైన వడ్డీ లు కట్టలేక బ్యాంకులకు సంబంధించిన వడ్డీలు క్లోజ్ చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు . ఆయన కాకుండా ఇంకా ఎవరైనా కట్టి వుంటే మీరు మాట్లాడలేరు కదా ? ఆయన నా బంధువు, నా తోడల్లుడు కాబట్టి ఆయన కడుతున్నాడు కాబట్టి మీరు అసెంబ్లీలో ఇంత పెద్ద ఇస్యూ చేశారు . ఇటువంటి ప్రాజెక్టులు తుంభద్రపైన, కృష్ణ పైన మరొక 20 కడుతున్నారు, ఒక్క ప్రాజెక్టుపైన కూడా మీరు ఇస్యూ చేయగలరా ? కేవలం నా తోడల్లుడు కాబట్టి ప్రాజెక్టు కట్టడం మానమని నేను చెబితే బాగుంటుందా?, నేను అడుగుతున్నాను జనార్థన రెడ్డీ ఈ రోజు కూడా తప్పుడు సమాచారం అసెంబ్లీకి ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాడు . ఆయన అమ్ముకున్నాడు అంటున్నావు, ఆయన పెట్టిన ఖర్చుకు ఆ ప్రాజెక్టు కొనడానికి సిద్ధమైతే నీకే ఆప్రాజెక్టు అమ్ముతాను, కొంటావా ? చెప్పు ?

MR. SPEAKER : Let us not get into challenges now.

డా . ఎన్ జనార్థన రెడ్డి : సార్, ఎలిగేషన్స్ మామీద పెడుతున్నారు . ఇది కరక్టా ?

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు తమస్థానాల నుండి లేచి నిలబడి అభ్యంతరం తెలుపసాగారు )

MR. SPEAKER : From either side, I am saying. No challenges now. Kindly cooperate. Let us not get into this.

(INTERRUPTIONS)

Let us not get into challenges and counter challenges. Now, let us leave it here.

డా . ఎన్ జనార్థన రెడ్డి : అధ్యక్షా, ఆర్ . డి ఎస్ ఇస్యూ ఈ రోజు కొత్తగా వచ్చింది కాదు . గతంలో ఆర్‌డిఎస్ కన్‌స్ట్రక్షన్ రూల్స్ విషయంలో నీళ్లు రాక ఇబ్బందులు పడి ఎన్నో యాజిటేషన్స్ చేస్తుంటే , మేము కాక కాంగ్రెస్ వాళ్లు అందరూ చేస్తున్నారు, అటువంటిది ఒకేసారి మినీ హైడల్ దాని పక్కనే 100

గజాల దూరం కూడా లేకుండా నీళ్లు క్రిందికి తోడుకుని పోతుంటే, క్రింద వున్న ఎత్తిపోతల ద్వారా ఇవ్వమని అన్నారు . ముఖ్యమంత్రిగారు నన్ను కొనమని అంటున్నారు . నా దగ్గర అంత శక్తి లేదు . నేను రైతులకు ద్రోహం చేయలేను . అది 45 వేల మంది రైతుల భవిష్యత్తుకు సంబంధించింది . దానికోసం రైతులు సుప్రీంకోర్టు పోతే ఆర్థికసహాయం అందించాము సార్ . ఇప్పటికి కూడా పర్స్యూ చేస్తున్నారు . రైతుల విషయంలో నేను ఎప్పుడూ కాంప్రమైజ్ కాను . పేద ప్రజల కోసం ప్రాణం ఇవ్వడానికైనా సిద్ధంగా ఉంటాను గానీ ముఖ్యమంత్రి గాని బంధువు కోసం నేను లేనని తెలియజేస్తున్నాను .

డా . వై . ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఆయన ఫైనాన్షియల్ క్యాపబిలిటీ గురించి మాట్లాడలేదు . నేను ఏమన్నానంటే సుబ్బారెడ్డి ప్రాజెక్టు అమ్ముకున్నాడు అంటే అమ్ముకోలేదు, అమ్మడానికి ప్రయత్నం చేస్తున్నాడు, ఎవరూ కొనలేదు, నువ్వు ఏమనా కొంటే అమ్మించే ప్రయత్నం చేస్తానని, ఆ ఏర్పాటుచేస్తానని చెప్పాను . మళ్లీ కూడా నేను చెప్పదలచుకుంది ఏమిటంటే, ఇప్పుడు కూడా సుప్రీంకోర్టు గానీ మరొక కోర్టుగానీ ఎక్కడా తప్పు పట్ట పట్టవద్దని ఎవరూ అనలేదు . నా తోడల్లుడు ప్రాజెక్టు కడితే నాకు ఎక్కడ చెడ్డపేరు వస్తుందో అని అమ్ముకుంటున్నారు తప్ప మరొక కారణం కాదు . సుబ్బారెడ్డి కాకుండా ఇంకొక ఎల్లయ్య, పుల్లయ్య ఎవరైనా కడితే తుంగభద్రపైన, కృష్ణా పైన ఇటువంటి ప్రాజెక్టులు 20, 30 కడుతుంటే మనం ఒక్క ప్రాజెక్టయినా ఆపగలిగామా ? నా తోడల్లుడు కాబట్టి నాకు ఇక్కడ చెడ్డపేరు వస్తుంది కాబట్టి ఆపగలుగుతున్నాము . ఇదే జనార్ధన రెడ్డిగారు హౌస్‌లో డిస్కషన్‌లోనో, లేక న్యూస్ పేపర్లోనో గవర్నమెంట్ టేక్ ఓవర్ చేసే ప్రయత్నం చేస్తారని వస్తే, ఆల్టర్నేటివ్ వస్తే టేక్ ఓవర్ చేయండి, రు . 1 కోటి దానికి అవసరం అయితే బిక్షం ఎత్తి అయినా తెచ్చి ఇస్తాను అని చెప్పారు . అసెంబ్లీ బయట వద్దని అన్నారు . విమర్శ కోసం విమర్శ చేసే కార్యక్రమం తప్ప మరొకటి కాదు . వారి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడవచ్చు . మేము ఏదన్నా మాట్లాడితే ఎదురుదాడి అంటారు . అంటే ప్రభుత్వంలో ఉన్నప్పుడు వారి ఇష్టం వచ్చిన విధంగా విమర్శలు చేస్తే , పర్సనల్ ఎలిగేషన్స్ చేస్తే , మరొకవిధంగా మాట్లాడితే మేము తిరిగి మాట్లాడడం తప్పు అవుతుందా ? మేము ఏదన్నా సిమిలారిటీ, కంపేరిజన్ తీసుకుని, మేము ఈ కార్యక్రమం చేశామని విమర్శించితే, మీరు ఇంతకుముందు అధికారంలో ఉన్నపుడు ఇది చేశారా లేదా, అది తప్పు అయిందా కాదా అంటే ప్రతిదానికి ఎదురుదాడి చేస్తున్నాము అంటారు . ఎక్కడికిపోతున్నాం .

( డా . ఎన్ . జనార్ధన రెడ్డి తమస్థానం నుండి ఏదో మాట్లాడడానికి ప్రయత్నించారు )
ఎక్కడికిపోవడం లేదు . అక్కడే వుంటావు నువ్వు .

నాకు సంబంధించిన భూముల విషయంలో ఇడుపుల పాయ విషయంలో చెప్పాను . నాకు సంబంధించిన భూమి 10 ఎకరాల 11 సెంట్లు సరెండర్ చేశాను . మిగిలింది మా బంధువులు, మా కుటుంబసభ్యులకు సంబంధించింది . అది కాకుండా నిన్న అనుకుంటాను జనార్ధన రెడ్డి పేరుమీద ప్రెస్ రిలీజ్ వచ్చింది చూచాను . 3800 ఎకరాల పై చిలుకు .....

( అంతరాయం )

సారీ, దయాకర రావు, జనార్ధన రెడ్డి కాదు, బేసిక్‌గా మీ ఇద్దరినీ చూస్తే నేను ఎప్పటికప్పుడు కన్‌ఫ్యూజ్ అవుతుంటాను . నాకు సంబంధించి భూములు ఇడుపుల పాయలోనే కాదు వేరే చోట్ల కూడా ఉన్నాయి, చాలా జిల్లాల్లో ఉన్నాయి, 3800 ఎకరాలు ఉన్నాయి . హైదరాబాద్ చుట్టుప్రక్కల కూడా ఉన్నాయి, వేరే రాష్ట్రాలలో ఉన్నాయని ఇంత పెద్ద లిస్ట్ ఇచ్చారు . నేనైతే ఒకటి చెప్పదలచుకున్నాను, కడప జిల్లాలో అయితే మా సభ్యురాలు ప్రభావతమ్మగారు ఇక్కడే వున్నారు . రాజంపేట ఎం.ఎల్.ఏ ప్రభావతమ్మగారి ఇంటిదగ్గర కొండూరు గ్రామం . వారి ఇంటినుండి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో కొంత భూమి ఉంది . ఆ భూమి 274 ఎకరాలు నేను ఒక షేర్‌హోల్డరుగా, మా పిల్లలు డైరెక్టర్లు గా ఉండి, ఒక కంపెనీ పేరుతో 274 ఎకరాలు రిజిస్టర్ అయింది . మరొక 6, 7 వందల ఇంకా రిజిస్టర్ కాలేదు,గానీ దానికి సంబంధించిన ఎగ్రిమెంట్ ఎంటర్ అయింది దాదాపు 900 ఎకరాలు ఉంటుంది . 1981 లో ఈ భూమి పూర్తిగా వ్యవసాయ యోగ్యమైన భూమి కాదు, నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ అని హైకోర్టు జడ్జిమెంట్ వచ్చిన భూమి . నేను కూడా షేర్ హోల్డరుగా ఉన్న ఒక ఫారెస్ట్ ప్లాంటేషన్ ప్రైవేటు లిమిటెడ్ అనే కంపెని దాదాపు 20 సంవత్సరా క్రితం నేను చెప్పిన 274 ఎకరాలు కొన్నాము . నేను కొన్నది . ఎగ్రిమెంట్‌గా ఉన్నది చెబుతున్నాను . దాచి పెట్టుకోవలసిన అవసరం లేదు .
మ.2.40

దాచిపెట్టుకోవలసిన అవసరం నాకు లేదు. అగ్రిమెంట్సున్నాయి. వాళ్లు, మేము మాట్లాడుకున్న అగ్రిమెంట్సు ఉన్నాయి. అగ్రిమెంట్సు లేవని, దాచి పెట్టుకునే అలవాటు నాకు లేదు. అధ్యక్షా, అది దాదాపు వెయ్యి ఎకరాలు ఉంటుంది అగ్రిమెంటుతో కలిపి. ఇది కాక పులివెందులలో మా తండ్రి గారి నుంచి వచ్చిన భూమి ఎంతో కొంత ఉంది. 310 కాదు, 610 ఎకరాలు దాచి పెట్టినవి ఉన్నాయని రోజా అంటున్నారు కదా? ఇంకా 3,800 ఎకరాల భూములున్నాయి అంటున్నారు. ఫైన్. ఎవరో ఒకరు దీనిని గురించి వెరిఫై చేయాలి కదా. మేము ప్రభుత్వానికి సంబంధించిన అధికారిని ఎవరినైనా పంపితే మీకు వారి మీద నమ్మకం ఉండదు కదా! మేము అంటున్నాము, మీ హెరిటేజ్ ఫుడ్స్‌కి సంబంధించి ప్రెసిడెంటో, ఎండీయో నాకు తెలియదు, సాంబశివరావు గారని ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసరు నిన్న మొన్నటి దాకా ...

( సభ్యులు డా. నాగం జనార్దనరెడ్డి నుంచి అంతరాయం)

ఆ సాంబశివరావు, ఐ.ఎ.ఎస్. గారు మీ పేషీలో- he was a Special Secretary or a Secretary, whatever it is మీరు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు. మీరు ముఖ్యమంత్రిగా దిగిపోయాక వారిని ఐ.ఎ.ఎస్. నుంచి రిటైర్ చేయించి, నెలకు రూ.4 లక్షలో 5 లక్షలో జీతం ఇచ్చి, హెరిటేజ్ ఫుడ్స్‌లో ప్రెసిడెంటుగా పెట్టుకున్నారు. నాకేం అభ్యంతరం లేదు. ఫైన్. ఆ సాంబశివరావు గారినే పంపండి ఎంక్వయిరీకి. మీ దగ్గరున్న లిస్టులన్నీ ఆ సాంబశివరావు గారికి ఇవ్వండి. ఆయనతోబాటు రెవెన్యూ డిపార్టుమెంటులో సీనియర్ మోస్టు ఆఫీసరు సిసిఎల్ ఉంటారు. రఘోత్తమరావు గారు సిసిఎల్ఏ గారు సీనియర్ మోస్టు ఆఫీసర్ రెవెన్యూ డిపార్టుమెంటులో. వారి మీద నమ్మకం లేకపోతే మీరు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు మీ వద్ద ఆఫీసులో ప్రిన్సిపల్ సెక్రటరీగా ప్రసాద్ గారున్నారు. ప్రసాద్ గారిని కాని, రఘోత్తమ రావు గారిని గాని మీ సాంబశివరావు గారికి తోడిచ్చి పంపిద్దాం. ఇద్దరినీ ఇడుపులపాయ పంపి, ఎన్ని ఎకరాలైతే ఉందో చూడండి. ఆయన చెప్పేదే నేను చెప్పేను. 614 గాని, 618 గాని whatever it is. ఈ భూమి అంతే ఉందా? అంతకన్నా ఎక్కువ ఉందా? ఫారెస్టు డిపార్టుమెంటు 50 ఎకరాలు కలిసిందా? ఒక న్యూస్‌పేపరు రాసింది 150 ఎకరాలని. మరొక పేపరు 300 ఎకరాలు అంది. అది యాభయ్యా, నూట యాభయ్యా, మూడు వందలా చెక్

చేయండి. ఇన్నాళ్లూ మాకు, మా కుటుంబ సభ్యులకు సంబంధించి 614 ఎకరాలలో సరెండర్ చేసినవి 310 ఎకరాలు, మరొక 120 ఎకరాలో లేక 150 ఎకరాలో నాకు కరెక్టుగా తెలియదు. అది కూడా ఎంతైతే సరెండర్ చేయడమో 310 ఎకరాలకు సంబంధించి వాటి పుట్టుపూర్వోత్తరాలన్నీ చూడండి. ఇంకా సరెండర్ చేయకుండా ఉంటే ఆ మిగిలిన భూముల సంగతి చూడండి. సరెండర్ చేయడం, చేయకుండా ఉండటం న్యాయమా? అంతే పెట్టండి. లేదూ, సరెండర్ చేయకుండా ఉన్నవి 100 ఉంటే అందులో కూడా 10 గాని, 20 గాని, 80 గాని, 120 గాని ఉంటే అది కూడా తీసుకోమని చెప్పండి. ఏ విధమైన అభ్యంతరమూ లేదు. ఎంక్వయిరీ లంటే జుడీషియల్ ఎంక్వయిరీలు, ఇంకొకటీ ఎందుకు? మీ కంపెనీకి సంబంధించిన ప్రెసిడెంట్, రెవెన్యూ డిపార్టుమెంటులో ఉన్న సీనియర్ అధికారిని, లేదా మీరు చెప్పిన వారిని ఇద్దరినీ పంపించుదాం అంటున్నాను. దానికి ఒప్పుకోండి. ఏమిటి అధ్యక్షా?

ఈ వేళ ఏదైనా ఒక మంచి కార్యక్రమం చేయాలనుకున్నపుడు చిన్న, పెద్ద ఇబ్బందులు ఏమి వచ్చినప్పటికీ ప్రతి ఇబ్బందినీ అధిగమించడం కష్టం అవుతుంది ఒక్కోసారి. కొల్లేరు సరస్సుకి సంబంధించి డిమాలిషన్ చేయాల్సిన అవసరం వచ్చినపుడు ఎంతో ఇబ్బంది ఎదుర్కొన్నాము. అక్కడ అన్ని రకాల ఇబ్బందులు ఎదుర్కొని కూడా కొల్లేరు లేక్‌కు పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి కష్ట పడ్డాము. ఈ వేళ ఆ ప్రాంత రైతాంగం సంతోషంగా ఉన్నారు. నాకు తెలుసు. మంచి పని చేయాలనుకున్నపుడు కష్టంగానే ఉంటుంది. విమర్శలు చేసేవాళ్లుంటారు. అడ్డు పడే వాళ్లు వుంటారు. జలయజ్ఞం అంటే దానిని ధనయజ్ఞం అన్నారు. వాళ్లు అధికారంలో ఉన్నపుడు చేసినవి గుర్తుకొచ్చి వుంటాయి. మేము మంచి పనులు చేస్తే కనబడనే కనబడవు.

అధ్యక్షా, నాకు సంబంధించి భూముల వ్యవహారంలో ఒక్క ఇడుపులపాయకే కాదు. మిగిలిన 3 వేల పైచిలుకు ఎకరాలకు సంబంధించి ప్రతి విషయాన్నీ ఈ ఇద్దరు అధికారులతో చూపించే ఏర్పాటు చేస్తాను. ఒక అధికారి సాంబశివరావు, మిగిలిన వారు రఘోత్తమరావు, ప్రసాద్ గారుల్లో ఒకరు. ఆ ఇద్దరిలో ఎవరో మీరు చెప్పండి. ఎవరి మీద నమ్మకం ఉంటే వాళ్ల పేర్లు చెప్పండి.

ఇంతకు ముందు మా మినిస్టరు గారు చెప్పినట్లు, అసలు భూమి అంటే భూమికి ఉన్న ప్రాధాన్యత వారికి తెలియకపోయినా మాకు తెలుసు. భూమి ఒక క్రియేటివ్ ఎసెట్ కావాలి. ఒక ఎర్నింగ్ ఎసెట్ కావాలి. బీదలకు ఎకనామిక్ మేలు జరగడానికి అది ఉపయోగపడాలన్న విశ్వాసం, నమ్మకం ఉన్న పార్టీ మాది. ఇప్పుడున్న చట్టాలలో ఇబ్బందులు ఏమైనా వస్తే ఆ చట్టాలకు తగిన మార్పులు చేర్పులు చేసుకోవాల్సిన అవసరం ఉంది. చేసుకునే విషయంలో తప్పనిసరిగా గట్టిగా కృషి చేస్తున్నాము. మరీ ముఖ్యంగా ఈ అసైన్డ్ ల్యాండ్సు విషయంలో రెవెన్యూ అధికారులు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు దీనికి సంబంధించిన డీటెయిల్సు ఇవ్వాలని చట్టంలో ఉన్నా that is being followed more in breach. ఆ చట్టం సరిగా అమలు కాబడటం లేదు కాబట్టి, దానికి సంబంధించి, some sort of penal procedures తీసుకు వచ్చి, అలాగే రిజిస్ట్రార్ ఆఫీసులో ఈ రిజిస్టర్ ప్రకారం ఏ ఒక్కరూ కూడా రిజిస్టర్ చేయకూడదని, రిజిస్ట్రార్ ఆఫీసులో సబ్ రిజిస్ట్రార్‌లు కూడా ఈ చట్టాన్ని ఫాలో కాకపోతే వారి పైన పీనల్ ప్రొసీజర్ తీసుకోవచ్చు. ఇవన్నీ కాకుండా అధ్యక్షా, ఏ ఒక్క చోటైనా తెలిసి గాని, తెలియక గాని ఏ ఒక్కరైనా గడచిన 30 – 40 సంవత్సరాలు, ఈ సంవత్సరంతో కలిపి, హెరిటేజ్ ఫుడ్స్ లాంటి వాళ్లు కూడా డి.కె.టి ల్యాండ్స్ తీసుకున్నా ముందు లిస్టులను పబ్లిష్ చేయాలి. ఆ లిస్టులు కూడా చట్టం ప్రకారమే పబ్లిష్ చేయాలి. చేశాక 3 మాసాల టైము ఇచ్చి ఈ 3 మాసాల లోపున ఏ ఒక్కరైనా సరెండర్

చేయకపోతే డి.కె.టి. ల్యాండ్సు గాని, ఇటువంటి ల్యాండ్సు గాని సరెండర్ చేయకపోతే వారి పైన చర్య తీసుకోబడుతుందనే విషయం చెప్పి చట్టంలో అవసరమైన మార్పులు తీసుకువచ్చి, ఇవాళ్టికి ఇప్పటికి కూడా ఈ సమస్యకు పరిష్కారం తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నాము.

'భూభారతి ' కార్యక్రమాన్ని నిజామాబాదులో ఏర్పాటు చేశాము. ఆ ఒక్క జిల్లాలోనే ఈ కార్యక్రమం చేపట్టడం, భూములకు సంబంధించి సంపూర్ణ హక్కులను ఏ ఒక్కరికైనా ఉందా లేదా అనే విషయాన్ని తేల్చి చెప్పడానికి 'భూభారతి' అనే కార్యక్రమం బాగా పనికి వస్తుంది. రాష్ట్రం అంతటా దీనిని చేయడానికి రూ.1100 కోట్లు అవుతుంది. ఎంత ఖర్చు అయినప్పటికీ భూమి ఒక ప్రొడక్టివ్ ఎసెట్ కావాలి. దాని వల్ల తగు మేళ్లు చిన్న వాడికి జరగాలి. దాని వల్ల లిటిగేషన్సు పేదవాళ్లు పడకూడదని. ఏ ఇబ్బందులు వచ్చినా పేద వాడికి వస్తాయి. కోర్టు చుట్టూ అతడు తిరగలేడు. భూమికి సంబంధించి, ఏ ఒక్క లిటిగేషను వచ్చినప్పటికీ పెద్ద వాడికే మేలు అవుతుంది. కోర్టుకు వెడితే సంవత్సరాలు పడుతుంది. పేదవాడికి తిరిగే ఓపిక ఉండదు. అటువంటి సమస్యలను శాశ్వతంగా పరిష్కారం చేయడానికి రూ.1100 కోట్లతో భూభారతి రాష్ట్రం అంతటా ఇంప్లిమెంటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. రూ.1100 గ్రాంటుగా కేంద్ర ప్రభుత్వం నుంచి అడుగుతున్నాం. లేకపోతే ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తీసుకువస్తాము. తప్పనిసరిగా భూమికి సంబంధించి సమస్య లేకుండా, ఎక్కడైనా అన్యాక్రాంతం అయితే ప్రభుత్వమే తీసుకుని ఎవరికి చెందినది వారికి చెందేలా కార్యక్రమం తీసుకునే విషయంలో ఏ మాత్రం వెనుకాడబోపమని, పేద ప్రజలకు పూర్తిగా ఉపయోగపడే పనిముట్టుగా ఇది కావాలని దృఢ నిశ్చయంతో ఈ ప్రభుత్వం ఉంది. దానికి సంబంధించి ఏ మాత్రం వెనుకాడబోమని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ . 2 . 50

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు గానీ, రెవిన్యూ మినిస్టరుగారు గానీ మూడు గంటలు మాట్లాడారు . చాలా ఓపికగా విన్నాము . పూర్తిగా సహకరించాము . ముఖ్యమంత్రిగారు గానీ , రెవిన్యూ మంత్రిగారు గానీ ఎదురుదాడి చేసినా, అసందర్భంగా మాట్లాడినా, అవాస్తవాలు చెప్పినా నా ఒక్కడి మీదనే కాకుండా అని రాజకీయ పార్టీలు, ఎవరైతే వారి భూభాగోతాలు బయటకు తెస్తున్నారో, వారిపైన ఎదురుదాడి చేసినా, మేము పూర్తిగా ప్రజాస్వామ్యంలో ఉన్నపుడు వినాలి , తరువాత చెప్పాలి అనే ఉద్దేశ్యంతో విన్నాము . ఒక విషయం ఎప్పటినుండో మిమ్మలను రిక్వెస్ట్ చేశాను . వాస్తవాలు చాలా ఉన్నాయి . ముఖ్యమంత్రిగారు సబ్జక్టు డీవియేట్ చేసి చెప్పారు తప్ప అసలు విషయానికి రాలేదు . ఒక విధంగా చెప్పాలంటే ఒకటి రెండు ప్రాపర్టీలు ఒకటి 614 ఎకరాలు, ఇంకొకటి 1000 ఎకరాలు రాజంపేట దగ్గర మొత్తం 1600 ఎకరాలు ఆయన ఆధీనంలో ఉందని రెండు ప్రాపర్టీలకు కన్ఫైన్ అయ్యారు . దానిని బట్టి చూస్తే నేను అనుకుంటాను ఈ హౌస్‌లో ఎవరికీ కూడా 1600 ఎకరాల భూమి ఉండే కుటుంబం ఎవరికైనా ఉందంటే అది ఒక్క రాజశేఖర రెడ్డిగారి కుటుంబం తప్ప వేరొకరిది లేదని తెలియజేస్తున్నాను . ఇది ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి . రెవిన్యూ మినిస్టరుగారు ఆలోచించాలి . ఈ రోజు చాలా చట్టాలు తెచ్చాము, అవి ఒకటి కాదు రెండు కాదు ఎన్ని చట్టాలు ఉన్నాయో అన్ని చట్టాలు ముఖ్యమంత్రిగారు అతిక్రమించి చేశారని చాలా స్పష్టంగా అర్థం అవుతున్నది . ఈ రోజు నేను రెండుమూడు విషయాలు చెప్పి వాస్తవాలకు వస్తాను . మంత్రిగారు మాట్లాడినప్పుడు కొన్ని విషయాలు చెప్పారు . ఏ చట్టమైనా పేదవాళ్ల కోసం అన్నీ చేస్తున్నారు అని చెప్పారు . నేను అడుగుతున్నాను వారికి అనేక సందర్భాలలో చట్టాలు తెస్తే, ఆ చట్టాలను పూర్తిగా ఉల్లంఘించి వాటిని మీకు అనుకూలంగా మార్చుకుని పెద్దఎత్తున భూ ఆక్రమణ చేశారు . ఆ విధంగా ముందుకు పోయారు . చట్టం తీసుకుని వచ్చినది కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు . ఆ చట్టాలు ఉల్లంఘించిన ఘనత కూడా కాంగ్రెస్ నాయకులకు దక్కుతుంది . . ఈ ముఖ్యమంత్రిగారు అగ్రస్థానంలో ఉన్నారని తెలియజేస్తున్నాను . ముఖ్యంగా మంత్రిగారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారు తీసుకుని వచ్చారని మాట్లాడారు . మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో చాలా స్పష్టంగా ఉంది . ఆ స్టేట్‌మెంట్ ప్రకారంగా చూస్తే మీరు రెండురోజులు రెండు స్లేట్‌మెంట్స్ ఇచ్చారు . ముఖ్యమంత్రిగారు, ఒకసారి జ్ఞాపకం చేసుకోండి . మీరు ఎడ్మిట్ అయ్యారు . చట్టాలను వయొలేట్ చేశామని, ఈ భూములు మా పేరుతో, మా కుటుంబసభ్యుల పేరుతో ఉన్నాయని చాలా స్పష్టంగా చెప్పారు . 12 వ తేదీ ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు . అందులో దాదాపు 30 సంవత్సరాల క్రితం ఐ థింక్ , 77 లో అనుకుంటాను, మా తండ్రిగారు భూములు కొనడం అనే కార్యక్రమం 70 లో ప్రారంభించి 700 ఎకరాలు మా కుటుంబసభ్యుల పేర్లమీద తీసుకున్నవి ఉన్నాయి . కొంత ఏదో కంపెనీ పేరుతో, కొంత ఇండివిడ్యుయల్ పేర్లతో ఏదో ఉన్నాయి . నేను ఈ మధ్యకాలంలో డీటెయిల్డ్‌గా ఎనలైజ్ చేయించి, ఒకటికి రెండుసార్లు మా కుటుంబానికి ఉన్న భూములు చట్టప్రకారంగా లేవని ఒకరిద్దరు స్టేట్‌మెంట్స్ ఇస్తే దానిపై స్పందించాను . స్యుమోటోగా కాదు . వేరేవాళ్లు స్టేట్‌మెంట్ ఇచ్చారు కాబట్టి మీ బండారం బయటపడుతుందనే భయంతో ఈ స్కీంతో వచ్చారు తప్ప చిత్తశుద్ధి ఉండి కాదు . నేను

అడుగుతున్నాను ముఖ్యమంత్రిగారు 78 నుండి ఎంఎల్ఏగా వున్నారు., ఎంపిగా ఉన్నారు, పిసిసి అధ్యక్షుడుగా ఉన్నారు, అపోజిషన్ లీడర్‌గా వున్నారు, 30 సంవత్సరాలు గుర్తు రాకుండా నిన్న మొన్న మళ్లీ ముఖ్యమంత్రి అయిన కొత్తలలో కూడా ల్యాండ్ ఎక్వయిర్ చేసి ఈ రోజు మాట్లాడుతున్నారు . దానిని బట్టి అర్థం అవుతుంది . అది కాకుండా ఆయన చెప్పింది ఇంకొకవైపు చూస్తే భూములు చట్టపరంగా ఉండవచ్చా లేదా అనే విషయం న్యాయపరంగా, చట్టపరంగా ఎగ్జామిన్ చేయించిన తరువాత నాకు అర్థం అయింది ఏమిటంటే, కొన్ని ల్యాండ్స్ ఏమో కంపెనీ పేరున ఉన్నాయి . మా తండ్రిగారు సలహా తీసుకుని కంపెనీ పేరు పెట్టి లాండ్ సీలింగ్ ఏ విధంగా వయొలేట్ చేయాలో చేయడం కోసం చేశారు, ముఖ్యమంత్రిగారు చట్టాన్ని ఏ విధంగా ఉల్లంఘించవచ్చో వారి తండ్రిగారు ఆలోచించి, ఆ విధంగా ఉల్లంఘించారని చాలా స్పష్టంగా నేరాన్ని మీరు ఒప్పుకున్నారు, ఈ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి . ఇవన్నీ డికెటి పట్టాలని చాలా స్పష్టంగా మీరు ఒప్పుకున్నారు . అది తప్పు అని కూడా ఒప్పుకున్నారు . అలాంటి డికెటి పట్టాలను మీరు పట్టాలు చేసుకున్నారు . నిన్నటివరకు వరుసగా చేసుకుంటూనే ఉన్నారు . తెలియకుండా జరిగిందని మాట్లాడుతున్నారు . నేను అడుగుతున్నాను . ఈ రోజు మీ కుటుంబసభ్యుల ఆస్థులు సరెండర్ చేశారు అంటే అవి బినామీ ఆస్థులు కాదా అని అడుగుతున్నాను . కుటుంబసభ్యుల ఆస్థులు సరెండర్ చేస్తే ఏ రూల్ క్రింద చేశారు ? ఇప్పుడే ఎందుకు చేయాల్సి వచ్చింది . ( ఫోటో గౌరవ శాసనసభాపతికి చూపించుతూ ) ఈ ఫొటో చూస్తే చాలా స్పష్టంగా కనిపిస్తుంది . మొత్తం కాంపౌండ్ వాల్ కట్టారు . 1000 ఎకరాలు కాంపౌండ్ వాల్ కట్టారు . వైఎస్ఆర్ ఎస్టేట్ అంటే ఇంతకుముందే చెప్పారు, జాగీర్దార్లు పోయినాయి, జమీదారీలు పోయినాయి, ఈ ఫోటో పంపుతున్నాను, చూడండి, చాలా స్పష్టంగా మొత్తం కాంపౌండ్ వాల్ కట్టే పరిస్థితికి ముఖ్యమంత్రిగారు వచ్చారు .

( ల్యాండ్‌మార్క్ ఫోటో కాపీని గౌ . శాసనసభాపతికి అందజేశారు )

గెస్ట్‌హౌస్ కట్టారు . రోడ్స్ వేశారు . చెక్‌డ్యామ్స్ కట్టారు . సెక్యూరిటీ టవర్స్ కడుతున్నారు . ఇంత పెద్దఎత్తున 1000 ఎకరాలు డెవలప్ చేశారు . కాంపౌండ్ వాల్ కట్టారు అంటే మీరు తప్పకుండా ఎవరి డబ్బులు ఖర్చుపెట్టారు ? మొదటిరోజు మీరు మాట్లాడుతూ చాలా స్పష్టంగా ఇవన్నీ చెప్పారు . రెండవ రోజు ముఖ్యమంత్రిగారు మాట మార్చారు . అక్కడ మొత్తం ఎక్స్‌టెంట్ 618 ఎకరాలు, సరెండర్ బై ఫారెస్ట్ 310 సరెండర్ చేశానని చెప్పాను . 618 మొత్తం ఎక్స్‌టెంట్ ఆ రోజు పేపర్లో వచ్చింది అన్నాను, మొత్తం 618 అందులో సరెండర్ చేసింది 310 . అధ్యక్షా, ఎంత కోపంగా ముఖ్యమంత్రిగారు అన్నారంటే దానిని బట్టి అర్థం అవుతుంది . స్ట్రాటజికల్‌గా, ఇంటెన్షనల్‌గా, డెలిబరేట్‌గా తప్పుడు సమాచారం ఇచ్చింది మా ఇంట వంట లేదు, అలవాటు లేదని మాట్లాడారు . బయట ఒక మాట, లోపల ఒకమాట, మళ్లి మాట మార్చి, నిన్న ఒకటి, మొన్న ఒకటి ఈ రోజు ఒకటి, రేపు ఒకటి మాట్లాడే అలవాటు మీకు తప్ప ఇంకొకరికి లేదు . చాలా స్పష్టంగా కనిపిస్తుంది . ఇదే హౌస్‌లో చూస్తే 310 అనడానికి పొరబాటున 610 అన్నాను . అవునయ్యా, అవును, ఏయ్ , నోర్మూయ్, ఒక అపోజిషన్ లీడర్ని పట్టుకుని, డెప్యూటీ లీడర్ను పట్టుకుని ఏయ్, నోర్మూయ్, అదే మాదిరిగా వూరుకో అధ్యక్షా, అంటూ మీమీద దబాయింపు, ఈ విధంగా మాట్లాడుతూ, హౌస్‌కు ఇచ్చింది, అసైన్డ్ ఇన్ఫర్మేషన్, అక్కడ వున్నది టోటల్ ఎక్స్‌టెంట్ 615 అని చాలా క్లియర్‌గా చెప్పారు . ఇంకొక 100, 110 ఎకరాలు మా కుటుంబానికి సంబంధించి ఉంది, టోటల్‌గా 600 ఎకరాలు ఉంది, మా కుంటుంబానికి, మా బంధువులకు సంబంధించి జన్యుయన్‌గా 1905, రీ సెటిల్‌మెంట్ చట్టానికి సంబంధించి చూసినా నేను ఉంచుకోదగిన భూమి 100

నుండి 140 ఎకరాలుస ఉంది. సరెండర్ చేసింది 610 కాదు 310. టోటల్‌గా ఉన్న సరౌండెడ్ బై ఫారెస్ట్, మధ్యలో ఒక్క సెంటు కూడా ఫారెస్ట్‌కు సంబంధించింది కాకుండా 618 లో 318 సరెండర్ చేశారు. 123 ఎకరాలు మా స్వంత భూమి అని చెప్పారు. అది కూడా తడబడుతూ చెప్పారు. మా కుటుంబానికి సంబంధించింది 310 ప్లస్ 120 మొత్తం 610 అన్నారు. ఇది కూడా కాదు 614 అన్నారు, ఒక తప్పుచేసిన వ్యక్తి చాలా తప్పులు చేస్తారు. తప్పు కప్పిపుచ్చడం కోసం అనేక తప్పులు చేయడం మీకు అలవాటయిందని మీకు తెలియజేస్తున్నాను.

మ.3.00

ఇది వాస్తవం, మీరు తప్పించుకోలేరు. మీ రికార్డు ఇక్కడుంది. ఇది నేను చెప్పింది, ఇంకొకరు చెప్పింది కాదు, చట్టాలను ఉల్లంఘించానని సాక్షాత్తు ముఖ్యమంత్రి గారే ఒప్పుకున్నారంటే ఇంక వేరెవరూ చెప్పనక్కర లేదు. ముఖ్యమంత్రి గారు బయట 618 ఎకరాలని చెప్పి ఈ హౌజ్‌లో 310 ఎకరాలకు తగ్గించారు. నేను అడుగుతున్నాను, మీ లెక్క ప్రకారమే 614 ఎకరాలు వుంది. ఈ 614 ఎకరాలలో 310 ఎకరాలు పోతే, మిగిలిన 304 ఎకరాలు ఎక్కడకు పోయింది ? చుట్టూ మొత్తం కాంపౌండ్ వాల్ వేసి చెట్లు పెట్టారు, బౌండరీస్ కూడా లేవు. ఇక్కడ మాత్రం ఒక మాట చెప్పారు. ఈ ప్రొసీజర్ గురించి ఆలోచించుకోవలసిన అవసరం వుంది. రెవిన్యూ మినిస్టర్ గారు దానికి సమాధానం చెప్పాలి. సర్, వారు ఇచ్చిన నోట్‌లో వున్న వివరాలను ఒకసారి చదవండి. "According to the report of the District Collector, Kadapa, the Mandal Revenue Officer, Vempally has further submitted that he has verified and that all the above individuals are found as Pattadars and enjoyed the said property. But as per the RSR they are the Government lands. They have purchased the lands by way of Registered Documents not knowing the facts that they are the assigned lands" Without enquiry it was done, he told. "The MRO further reported that necessary action in the matter has been initiated as per the section 41 (b) of A.P. Assignment Act, 1977. Efforts have been made to trace out the original assignees. But in most of the cases, the registered assignees are not found. However, efforts are under way to trace out the original assignees or their legal heirs to restore the lands. Simultaneously, public notices have also been published...."

నేను మినిస్టర్ గారిని అడుగుతున్నాను, మీరు నోటీసులు పెట్టామని అన్నారు. పంచాయతీ ఆఫీసులో, ఎం.ఆర్.ఓ. ఆఫీసులో, ఎం.డి.ఓ. ఆఫీసులో పెట్టామని అన్నారు. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో పెట్టామని అన్నారు. టాం టాం వేసి ఊరంతా చెప్పామని అన్నారు. నేను ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. ఇది 6వ తారీఖున జరిగింది. 5వ తారీఖు నాడు ల్యాండ్స్ అన్నీ సరెండర్ చేసామని అన్నారు. 6వ తారీఖున అక్కడ కలెక్టర్ నోటిఫై చేసారు, యాక్షన్ ఇనీషియేట్ చేసారని అన్నారు. 308 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారా అని అడుగుతున్నాను. ఒకవేళ స్వాధీనం చేసుకుని వుంటే, ఎప్పుడు చేసారు, పంచనామా చేసారా, ఆ భూములు ఇప్పుడు గవర్నమెంట్ ఆధ్వర్యంలో వున్నాయా, లేకపోతే వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి మేనేజర్ ఆధ్వర్యంలో వున్నాయా ? ఆ విషయం గురించి చెప్పవలసిన అవసరం వుంది. మంత్రి గారు చెప్పవలసింది, మీరు హాండోవర్ చేసుకుంటే ఎప్పుడు చేసుకున్నారు, మీరు మీ భూమి ఎక్కడుందో రెవిన్యూ మ్యాప్ చూసి చెప్పగలరా ? మీ కలెక్టర్ గారు చూసారా ? ఆయన అసలు చూడనే లేదు. అక్కడ నిన్న కూడా ఒక ప్రొక్లెయినర్, 3 టిప్పర్లు పని చేసాయి.

మీకు ఒక ధైర్యం వుంది. అక్కడ ఎవరూ ఏమీ చేయలేరనే ధీమాతో పని చేస్తూ, ఏ మాత్రమూ సంకోచం లేకుండా పనిచేస్తున్నారంటే, ఎంత దారుణంగా ప్రవర్తిస్తున్నారో అర్థమవుతోంది. ఇక్కడ 1, 2 డిపార్ట్‌మెంట్స్ కాదు, చాలా డిపార్ట్‌మెంట్లే ఇన్‌వాల్వ్ అయి వున్నాయి. ముఖ్యమంత్రి గారు 310 ఎకరాల భూమిని సరెండర్ చేస్తారు. 310 ఎకరాలూ మీరు తీసుకున్నారా ? ఇంత వరకూ తీసుకోలేదు. తీసుకునే పరిస్థితి లేదు. ఎం.ఆర్.ఒ. ఆఫీసులో రికార్డులే లేవు. కలెక్టర్ ఇవ్వాలంటే భయపడుతున్నారు. అన్ని రికార్డులూ ముఖ్యమంత్రి గారు దగ్గర పెట్టుకుని ఎవరికీ రికార్డులు దొరకకుండా చేస్తున్నారు. ఇన్‌ఫర్మేషన్ యాక్ట్ ప్రకారం కూడా ఇన్‌ఫర్మేషన్ ఇచ్చే పరిస్థితులలో లేరంటే చట్టం ఎంత దారుణంగా వుందో ఆలోచించుకోవాలి.

ఈ రోజు ముఖ్యమంత్రి గారు చాలా దారుణంగా మాట్లాడారు, ఎదురు దాడి చేసారు. మా 9 సంవత్సరాల పరిపాలన గురించి చెప్పారు. మరి నేను వారి రెండున్నర సంవత్సరాల పరిపాలన గురించి మాట్లాడితే ఒక రోజు కాదు, ఒక వారం కాదు, ఒక నెల కూడా సమయం సరిపోదు. అన్ని అరాచకాలను చేసారు. అన్ని అవినీతి కార్యక్రమాలను చేసారు. చట్టం అందరికీ సమానమే. అవునా, కాదా.

ముఖ్యమంత్రి గారు చెప్పిన ప్రకారం 310 ఎకరాల అసైన్డ్ భూమి వుంది. డి.కె.టి. పట్టా భూములు వున్నాయి. అవన్నీ సరెండర్ చేయడానికి ముఖ్యమంత్రి గారు ఒప్పుకున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి గారికి 10 ఎకరాల 15 సెంట్లు భూమి వుందని ఆయనే ఒప్పుకున్నారు. సుమారు 50 ఎకరాలను ఎవరో అనుభవించుకుంటున్నారని అన్నారు. ఆ అనుభవించుకుంటున్న వారి పేర్లను ఇవ్వలేదు. అది కూడా వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ఎస్టేట్‌లోనే వుంది. 69 ఎకరాల 33 సెంట్ల అన్ ఎసైన్డ్ ల్యాండ్, వేస్ట్ ల్యాండ్ వుంది. అక్కడకు వెళ్లి చూస్తే, భూమి ఎవరి ఆధీనంలో వుందో, ఎవరు చెట్లు పెట్టారో అర్థమైపోతుంది. అక్కడ టెంపుల్ ల్యాండ్ 6 ఎకరాల 94 సెంట్ల భూమి వుంది. దేముడి భూమిని కూడా కొట్టేసి మీరు రూల్స్ గురించి మాట్లాడితే ఏమి చెప్పాలో అర్థం కావడం లేదు.

రాస్తా పోరంబోకు 7 ఎకరాల 84 సెంట్లు వుంది. అక్కడ ఇప్పుడు పోరంబోకూ లేదు, రాస్తా లేదు. అక్కడ కూడా చెట్లు పెట్టారు. పంచాయతీ ట్యాంకులో అయితే 45 ఎకరాల 52 సెంట్ల భూమి వుంది. ఇవన్నీ చూసినపుడు ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా 614 ఎకరాల ల్యాండ్ వుంది.

ఒక విషయం గురించి ఈ హౌజ్‌లో అందరమూ ఆలోచించాలి. మనం చట్టాలను చేస్తాము. చేసిన చట్టాలను సమర్థవంతంగా అమలు చేయవలసిన బాధ్యత కూడా మన మీదే వుంది. అట్లా కాకుండా చట్టాలు చేసేసి, వాటికి చిల్లులు పెడితే ప్రజలకు మనం ఏ విధంగా ఆదర్శంగా వుంటామో ఆలోచించాలి. ఈరోజు నేను చెప్పేది, ముఖ్యమంత్రి గారిని చూస్తే, ఇడుపులపాయ వద్దనే కాకుండా రాజంపేట తాలూకా కోడూరు దగ్గర సుమారు 1000 ఎకరాలు వుందని చెప్పారు. మీరు చెప్పిన ప్రకారమే ఈ రెండు ఎస్టేట్‌లూ కలిపితే మొత్తం 1600 ఎకరాల భూమి అయితే, ఇంకా ఎన్ని అర్బన్ ఎస్టేట్‌లు వున్నాయో నిగ్గు తేల్చవలసిన అవసరం వుంది.

నేను వాటి వివరాలలోకి వెళ్లే ముందు ఒక్క మాట చెప్పదలచుకున్నాను. చట్టాలను ఎవరైతే ఉల్లంఘిస్తున్నారో, వారి మీద చట్టపరంగా యాక్షన్ తీసుకోవాలి. వారు పదే పదే ఒకటే మాట చెబుతున్నారు. మేము ఏదో ఎవరినో సపోర్ట్ చేయడం కోసం మాట్లాడుతున్నామని అంటున్నారు. ఈ సభలో వున్న ముఖ్యమంత్రి గారితో సహా శాసన సభ్యులందరూ ఆలోచించాలి. ఎవరైతే చట్ట ఉల్లంఘన చేసారో, వారి

భూములను తప్పకుండా తీసుకోవాలి, అందులో అనుమానం లేదు. అందుకు మేము పూర్తిగా సహకరిస్తాము. ఏ చట్టాన్ని ఎవరు ఉల్లంఘించినా సరే, ఆ భూములను వెనుకకు తీసుకుంటే మేము అన్ని విధాలుగా సహకరిస్తాము. ఆ విధంగా భూములను వెనుకకు తీసుకున్న తరువాత, వాటిని ప్రభుత్వ కార్యక్రమాలకు వాడు కోవాలి.

ఎన్నో సంవత్సరాలుగా కోటీశ్వరులు మాత్రం కోటీశ్వరులు అవుతున్నారు, పేదవారు పేదలుగానే వుండిపోతున్నారు. డి.కె.టి. పట్టా భూములను ప్రభుత్వం ఉపయోగించుకోవాలని అనుకుంటోంది. దానిని మేము వ్యతిరేకిస్తున్నాము. డబ్బులున్న వారు, ధనవంతులు, పెద్దవారు ఎవరి దగ్గరైనా డి.కె.టి. భూములు వున్నట్లయితే, వారి నుంచి ఆ భూములను వెనుకకు తీసుకోదలచుకున్నట్లయితే ఆ విషయంలో మేము పూర్తిగా సహకరిస్తాము. సుప్రీం కోర్టు ఒక జడ్జిమెంట్ ఇచ్చింది. దాని ప్రకారం ఎవరైనా ఒక ఇండస్ట్రీ పెట్టుకోదలచుకుంటే, అందుకు అవసరమైన భూమిని మాత్రమే ఇవ్వాలి. హైదరాబాదుకు చుట్టు ప్రక్కల, ఇంకా రాష్ట్రం మొత్తం మీదా ఏవైనా ఇండస్ట్రీలకు భూమిని ఇచ్చి వున్నట్లయితే, దానిని సమీక్షించి, ఆ పర్టిక్యులర్ ఇండస్ట్రీకి ఎంత భూమి అవసరమో అంతే ఇచ్చి, ఆ సర్‌ప్లస్ భూమిని పేదవారికి పంచండి. ఆ విషయంలో కూడా మేము ముందరే వుంటామని మీకు తెలియజేసుకుంటున్నాను.
మ.3.10

మేము పూర్తిగా సహకరిస్తాము.

( అంతరాయం )

ఎందుకు వారంతగా ఉలిక్కి పడతారో తెలియడం లేదు. నేను సబ్జక్ట్ వరకే చెబుతాను. ముఖ్యమంత్రిగారు ఎన్ని తిట్టాలో, అన్ని తిట్టారు. మేము చాలా ఓపికగా కూర్చున్నాము. మాకు కూడా గొంతు లేక అరవలేక కాదు. ఇది ఎలా ఉందంటే, దొంగతనం చేసిన వారు దొంగ దొంగఅని అరచినట్లు ఉంది. తోడు దొంగలుగా వారు పంచుకొని ఏదైనా మాట్లాడితే ముఖ్యమంత్రిగారు బ్రహ్మాండంగా ప్రోత్సహిస్తారనే ఉద్ధేశ్యంతో ఒకొక్కరూ లేచి లేచి ఆర్గ్యూ చేస్తున్నారు. నేను చెప్పిన దానికి ముఖ్యమంత్రిని కానీ, మంత్రులనుకాని సమాధానం చెప్పమనండి, మేము ఒప్పుకుంటాము. నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఏదైతే చట్టం తీసుకువచ్చారో, ఎవరైనా డబ్బులున్న వారు ల్యాండ్ తీసుకుంటే, ఆ ల్యాండ్‌ని తీసుకొని పేదవారికి ఇవ్వమనండి, పూర్తిగా దానికి మేము సహకరిస్తాము. ఎక్కడైనా పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలు ఎక్కువ ల్యాండ్ తీసుకుని ఉంటే ఆ ల్యాండ్‌ని తీసుకొని పేదవారికి ఇవ్వండి ప్రభుత్వానికి ఉపయోగించుకోండి. మేము పూర్తిగా దానికి సహకరిస్తాము. అంతేకానీ వారి ఇష్టం ప్రకారంగా చట్టాన్ని ఉల్లంఘించి, ఇష్టానుసారంగా చేయాలనుకుంటే అది కరెక్ట్ కాదు. ఇందులో ఏడు చట్టాలను ముఖ్యమంత్రిగారు ఉల్లంఘించారు. ఒకటి, రెండు కాదు. ఏడు చట్టాలనూ ఉల్లంఘించారు. ఈరోజు ముఖ్యమంత్రిగారు చెప్పింది చూస్తే (1) ఏ.పి. అసైన్‌మెంట్ ల్యాండ్ ప్రొహిబిటరి అండ్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ 1977ని వారు క్లియర్‌గా ఉల్లంఘించారు. దీని ప్రకారంగా సెక్షన్ 8, ఈ యాక్ట్ ప్రకారంగా , ఇంతకుముందు ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు అది ప్రొటెక్షన్ ఇచ్చించి బినామీగా రిజిస్టర్ చేసుకున్నారు, వారి కోసం కాదు. ప్రభుత్వం కోసం ప్రభుత్వానికి ఎవరైనా సమాచారం ఇచ్చేది ఉంటే అటువంటి వారికి ప్రొటెక్షన్ ఇచ్చారుతప్ప ఎవరయితే తప్పుడు సమాచారంతో రిజిస్టర్ చేసుకున్నారో వారికి ఎక్కడా ప్రొటెక్షన్, కన్సెషన్ ఇవ్వలేదు. తమరు ఒక్కసారి చూస్తే చాలా స్పష్టంగా ఎవరయితే బినామీ ల్యాండ్ తీసుకున్నారో అది చెల్లదని

చాలా క్లియర్‌గా చెప్పారు. అసైండ్ ల్యాండ్ తీసుకున్నారో అదీ చెల్లదని ఈ యాక్ట్ చెప్పడం జరిగింది. ఈ యాక్ట్ ప్రకారంగా ఆరు నెలల జైలు శిక్ష, రు.2,000 జరిమానా, ఇది రుజువయితే రెండూ విధించే అవకాశం ఉంది. (2) ఏ.పి. ల్యాండ్ రిఫార్మ్స్ లాస్. ఈ ల్యాండ్ రిఫార్మ్స్ చాలా స్పష్టంగా ఇందులో కూడా ఇవ్వడం జరిగింది. ఇందులో ఎవరయినా ల్యాండ్ కొన్నా భవిష్యత్తులో అక్విజిషన్ చేసినా 30 రోజుల్లో వెంటనే డిపార్ట్‌మెంట్ నోటిఫై చేయాలి. వారి ల్యాండ్స్ అన్నీ అనౌన్స్ చేయాలి. 1971లో ఈ చట్టాన్ని అమలుచేశారు. నేను అడిగేదేమంటే, ఆ రోజు వారు కానీ, వారి కుటుంబ సభ్యులుకానీ ఎన్ని ఎకరాలలో డిక్లేర్ చేశారు, ఎన్ని హోల్డింగ్స్ డిక్లేర్ చేశారు. అప్పటి నుండి వారి కుటుంబానికి, వారికి ఎంత ల్యాండ్ వచ్చింది. అది వారు చెప్పగలరా? మా తండ్రి ఒక కంపెనీ పెట్టి ఆ కంపెనీ పేరుతో ఎవరో చెప్పారు కాబట్టి పెద్ద ఎత్తున భూమిని కొన్నారని వారు చెప్పారు. ఆ విధంగా చాలా స్పష్టంగా ఈ భూములను కొన్నామని చెప్పడం జరిగింది. ఆ విధంగా చూస్తే, Sec. 4 and 5 of the Act states that he has to file a declaration as per Sec. 8 within 30 days from the notification date. అదే విధంగా ఇంకో ప్రక్కన చూస్తే, ఫ్యూచర్ అక్విజిషన్ 60 రోజుల్లో చెప్పాలని చాలా స్పష్టంగా సెక్షన్ 24 ఆఫ్ 2లో ఉంది. సెక్షన్ 24 ప్రకారంగా రెండు సంవత్సరాల జైలు శిక్ష, రు.2,000 జరిమానాఅని చాలా స్పష్టంగా ఉంది. ఇదే కాకుండా, ముఖ్యమంత్రిగారు చెప్పింది టెంపుల్ ల్యాండ్ 6 ఎకరాల 94 సెంట్లు ఉంది. అది వారి ఎంక్రోచ్‌మెంట్‌లో ఉంది. వై.ఎస్.ఆర్ ఎస్టేట్‌లో ఉంది. అక్కడ చెట్లు పెట్టారు. కల్టివేషన్ చేశారు. అది ల్యాండ్ గ్రాబింగ్ తప్ప మరొకటి కాదు. ఆ విధంగా ఎండోమెంట్ ల్యాండ్ గ్రాబింగ్ జరిగినప్పుడు సెక్షన్ 86 ప్రకారంగా ఏ.పి. చారిటబుల్ అండ్ హిందు ఎండోమెంట్ యాక్ట్ ప్రకారంగా 6 నెలల నుండి 5 సంవత్సరాల శిక్ష మరియు జరిమానా వేయవచ్చును. ఈ రోజు ఇందులో చూస్తే, చాలా క్లియర్‌గా ఎండోమెంట్ యాక్ట్‌ని వాయిలేట్ చేయడం జరిగింది. ఆ విధంగా చూస్తే 6 నెలల నుండి 5 సంవత్సరాల శిక్ష వేసే అవకాశం ఉంది. మరొకప్రక్క ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు. అక్కడ సుమారు 69 ఎకరాల 33 సెంట్ల వేస్ట్ ల్యాండ్ ఉందన్నారు. ఇంతవరకూ ఎవరికీ ఇవ్వలేదు, అది కూడా ఈ రోజు వీరి ఆధీనంలో ఉంది.

( అంతరాయం )

నేను ఎదురుదాడి చేయలేదు. సబ్జక్ట్ మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మీరు మాట్లాడేటప్పుడు 10 నిమిషాలన్నారు. 25 నిమిషాలు ఇచ్చాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః మీరు సబ్జక్ట్‌కి ఇస్తామన్నారు. సబ్జక్టే మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః ప్రభుత్వ రిప్లయి అయింది. You continue if there is any specific clarification and then close the issue .

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః నేను ఇప్పుడు మూడు చట్టాల గురించి చెప్పాను. అసైన్‌మెంట్ ల్యాండ్ యాక్ట్‌ని వాయిలేట్ చేశారు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌ని వాయిలెట్ చేశారు. టెంపుల్ ల్యాండ్, హిందూ చారిట బుల్ యాక్ట్‌ని వాయిలేట్ చేశారు. ఏ.పి ల్యాండ్ ఎంక్రోచ్‌మెంట్ యాక్ట్, ఏ.పి ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌ని వాయిలేట్ చేశారు. దీని ప్రకారంగా సెక్షన్ 4,5 ప్రకారంగా 6 నెలల నుండి 5 సంవత్సరాలు మరియు జరిమానా ఉంది.

( అంతరాయం )

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః ఇక్కడ తమరు వారికి క్లారిఫికేషన్‌కి అవకాశం ఇచ్చారుతప్ప ఈనాడు పేపర్ చదవడానికి కాదు. ఈ సభలో చాలా మంది డయాబెటిక్ పేషంట్స్ ఉన్నారు. ఎన్ని గంటల సేపు మమ్ములను ఈవిధంగా కూర్చోబెడతారో దయచేసి చెప్పాలి. ఒక్కో ఆల్టర్నేటివ్ చూపించాలి. ఇష్టం వచ్చినట్లు గంటల తరబడి సభలో సమయం ఇస్తే మిగతా సభ్యుల గతి ఏమిటి? మిగతా వారి సంగతి ఆలోచించాలి. వారిని క్లారిఫికేషన్స్ గురించే అడగమనండి, ఉపన్యాసాలు వద్దనండి. క్లారిఫికేషన్ మాత్రమే అడగమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః నేను డీవియేషన్‌కి పోవడం లేదు. ముఖ్యమంత్రిగారు నా సొంత విషయాలు మాట్లాడారు.

మిస్టర్ స్పీకర్ః చర్చ ప్రారంభమయినప్పుడు 10 నిమిషాలన్నారు. నేను సఫిషియంట్ టైమ్ ఇచ్చాను. అర గంట అయింది.

( అంతరాయం )

మ.3.20

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :– అధ్యక్షా,ముఖ్యమంత్రి గారు రెండు గంటలు మాట్లాడారు. మంత్రి గారు గంటకు పైగా మాట్లాడారు. జీవన్‌రెడ్డి గారు గంటన్నరకు పైగా మాట్లాడారు. వారంతా నన్ను విమర్శించారు. అయినా, నేను వాటి జోలికి పోవడం లేదు. నేను ఈ ఇష్యూకే పరిమితమౌతున్నాను. మనం చట్టాలను చేసే వ్యక్తులం. చట్టాలను అమలు చేయాల్సిన వ్యక్తులే వాటిని వాయిలేట్ చేశారు. ఈ విషయాలపై ముఖ్యమంత్రిగారు, మంత్రి గారు సమాధానం చెప్పాలి. మంత్రులు ఎగిరెగిరి పడడం కాదు, మీ డిపార్ట్‌మెంట్‌లో మీరేమి చర్యలు తీసుకొన్నారో అవి కూడా చెప్పే ధైర్యం ఉండాలి. A.P. land encroachment Act 1920 ని వాయిలేట్ చేశారు. A.P. Land grabbing Prohibition Act, 1982 Section 4 and 5 of the said act ప్రకారం ఆరు నెలల నుండి 5 సంవత్సరాల ఇంప్రిజన్‌మెంట్ మరియు ఫైన్ అని స్పష్టంగా ఉంది. ముఖ్యమంత్రి గారు చెప్పింది, రాష్ట్ర పంచాయితీ రాజ్ యాక్ట్ ప్రకారం, రాష్ట్ర పోరుబోకు 7ఎకరాల 84 సెంట్లు ఉందని ఆయన ఒప్పుకొన్నారు. చెరువులు, ట్యాంకులకు సంబంధించి 45 ఎకరాల 52 సెంట్లు ఉందని కూడా ఒప్పుకొన్నారు. దీని ప్రకారం A.P.Panchayat Raj Act 1994 దీనికి వర్తిస్తుంది. దానిపైన కూడా ముఖ్యమంత్రి గారిపైన ఆయన బంధువులపైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈ రోజు ముఖ్యమంత్రి గారు చూస్తే, వై.ఎస్. రాజారెడ్డి లిమిటెడ్ ప్లాంటేషన్ అని ఒక కంపెనీ పెట్టారు. 115 ఎకరాలు అందులో ఉందని చెప్పారు. రాజారెడ్డి రిసార్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ అని మరొకటి పెట్టారు. అందులో 40 ఎకరాల 63 సెంట్లు, ఈ రెండూ కలిపితే 155.69 ఎకరాల అసైన్డ్ భూములు, డి.కె.టి. పట్టాలు రెండూ కంపెనీ పేరుతో కొన్నట్లు ముఖ్యమంత్రి గారే ఒప్పుకొన్నారు. ఆ రెండు కంపెనీల్లో ముఖ్యమంత్రి గారి షేర్ హోల్డింగ్ ఎంత? పది ఎకరాలు ఇచ్చారు. ఈ రెండింటిలో ఎంత భూమి ఉందో ముఖ్యమంత్రి గారు చెప్పాల్సిన అవసరం ఉంది.

2004వ సంవత్సరం మే నెలలో జరిగిన ఎన్నికల సమయంలో ఎన్నికల కమీషన్‌కి డిక్లరేషన్ ఇచ్చారు. మీరు ఇచ్చిన డిక్లరేషన్ చూస్తే, అగ్రికల్చర్ ల్యాండ్ శెట్టిగుంటలో 25 ఎకరాలు గా చూపించారు. మీ శ్రీమతి పేరున 20 ఎకరాలు పులివెందలలో చూపించారు. ఈ పది ఎకరాలు ఎక్కడ పెట్టారని అడుగుతున్నాను. మీకు

కొండూరుది ఎంత వచ్చిందని అడుగుతున్నాను. అక్కడ 160 ఎకరాల్లో రాజారెడ్డి ప్లాంటేషన్ కానీ, రాజారెడ్డి రిసార్ట్స్‌లో కానీ మీ వాట ఎంత అని అడుగుతున్నాను. ఇవన్నీ ఎకలక్షన్ కమీషన్‌కి ఇచ్చే డిక్లరేషన్‌లో మీరు కావాలనే మిస్‌లీడ్ చేశారు. ఇది వాస్తవమౌనా, కాదా. ఫాల్స్ డిక్లరేషన్ ఇచ్చి, ఎలక్షన్ కమీషన్ ని మీరు తప్పుద్రోవ పట్టించారు. శాసనసభకుమీరు ఇచ్చిన ఆస్థుల వివరాల్లో కూడా వీటిని చూపించ లేదు. అసెంబ్లిలో మీకు ఇచ్చిన డిక్లరేషన్‌లో కూడా వాస్తవాలు చూపించకుండా మభ్య పెట్టారు. దీనికి ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పాలి. మీరేమి యాక్షన్ తీసుకొంటారో, మీరు కూడా ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ఈ రోజు ఎలక్షన్ కమీషన్ ఇన్‌స్ట్రక్షన్స్‌ని వాయిలేట్ చేశారు. రాజ్యాంగం పైన ప్రమాణం చేసి మీరు ముఖ్యమంత్రి అయ్యారు.

మిస్టర్ స్పీకర్ :- మీరు పూర్తి చేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, Constitution of India 1950 Schedule 9 చాలా క్లియర్‌గా ఉంది. The Andhra Pradesh Land Reforms ceiling and Agricultural Holding Act 1973, Andhra Pradesh Act 1/1973 9th Schedule లో ఉంది. మీరు ఓత్ తీసుకొన్నది చూస్తే, I do swear in the name of God/ solemnly affirm that I will bear true faith and allegiance to the Constitution of India as by law established, that I will uphold the sovereignity and integrity of India and that I will faithfully discharge the duty upon which I am about to enter and that I will do right to all manner of people in accordance with the Constitution and the Law without fear, favour, affection or ill will.

మిస్టర్ స్పీకర్ :- చంద్రబాబు నాయుడు గారు, you can just make a reference. Please complete.

MR. N. CHANDRABABU NAIDU : I am justifying why I am saying this. ముఖ్యమంత్రి గారు ఏ ఓత్ అయితే తీసుకొన్నారో ఆ ఓత్‌ని వాయిలేట్ చేశారు. 'లా ని ఉల్లంఘించను, కేంద్ర చట్టాలు కానీ, రాష్ట్ర చట్టాలు కానీ ఫాలోఅవుతానని' ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పి దాన్ని ఉల్లంఘించారు.

MR.SPEAKER : Now you have to complete. I said I will give you sufficient time. You have taken 40 minutes for clarification. You will also have to see the mood of the House and also the time. You may be having lot of material. I am not disputing that.

MR. N. CHANDRABABU NAIDU : I am placing all the facts

`

MR.SPEAKER : I have already given you sufficient time. This is not a debate. This is only a clarification.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :-ముఖ్యమంత్రి గారురాజ్యాంగం పైన ప్రమాణం చేశారు. దాన్ని ఉల్లంఘించారు. అలాగే ఇండియన్ పీనల్ కోడ్ 1860, ప్రకారం ఎలక్షన్ కమీషన్‌కి ఇచ్చిన ఫాల్స్ డిక్లరేషన్ వల్ల ఇందులో కూడా తప్పు చేశారు. 171 (జి.) ప్రకారం … false statement in connection with an election, whoever with intent to affect the result of an election makes or publishes any statement purporting to a statement of fact which is false and which he either knows or believes to be false or does not believe to be true in relation to the personal character or conduct of any candidate shall be punished with fine.

MR. SPEAKER: That you can make a reference of it and get on to the other issue.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- మరి నేను ఏమి చెపుతాను. The statement in connection with the .....................

MR. SPEAKER: Now you have to close. మీరు ఎప్పుడు క్లోజ్ చేస్తారో నాకు చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- మీరు ఈ విధంగా చెప్పనీయకపోతే నేను ఏమి చెపుతాను.

మిస్టర్ స్పీకర్ :- మీరు ఎప్పుడు క్లోజ్ చేస్తారో చెప్పండి. Why should you get irritated, when I am only cautioning you that you have taken sufficient time. I do not see any reason. మొత్తం చదవకండి, దానికి రెఫరెన్స్ ఇవ్వండి అని చెప్పాను. దానికి ఇరిటేట్ కావడం ఏమిటి? సమయమూ ఇవ్వాలి. మళ్లీ ఇరిటేషన్ మీతో వినాలా? What is this? You have to have some respect and regard for the Chair. మీ దగ్గర సబ్జక్టు లేదని నేను అనడం లేదు. You have sufficient subject. But, we also have to keep the time in view. I am sorry. This is unfair. This is something irresponsible. I am only advising to try to bring the discussion to an end. You have already taken 40 minutes. 40 నిమిషాలు ఎవరైనా క్లారిఫికేషన్ విషయంలో తీసుకొన్నారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- నేను సబ్జక్టుపై తప్ప వేరే ఏమీ మాట్లాడం లేదు. సబ్జక్టు డీవియేట్ చేయడం లేదు.

మ. 3.30

ఈ విధంగా మీరు చేసే 7 చట్టాలను ......

MR. SPEAKER : You have to complete in the next five minutes from now. Please conclude. క్లారిఫికేషన్స్ రెండు మూడు నిమిషాలలో పూర్తి చేయండి.

(INTERRUPTIONS CONTINUED)

MR. SPEAKER : You have made your points. Now, next Member. Chandra Babu Naidu Garu, now please conclude. Please conclude now. Now, last 2-3 minutes. After that, mike will be disconnected. Now, no more on this.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ రోజు ముఖ్యమంత్రి గారు ఆయన కుటుంబ సభ్యులు అంతా కూడా తెలిసి 7 చట్టాలు ఉల్లంఘించారు. అదే మాదిరి ఈ రోజు కొండూరు లో 1000 ఎకరాలని అని ముఖ్యమంత్రి గారు ఒప్పుకున్నారు. అక్కడ ప్రభుత్వ ధనాన్ని వారు ఖర్చు పెట్టారు. ఈ రోజు 1614 ఎకరాలు అయింది. రేపు ల్యాండు మొత్తం ఇంకా, వారు ఇచ్చిన డిక్లరేషన్‌లో పోడూరు భూమి ఉంది. నేను అడుగుతున్నాను అక్కడ ఒక ఎస్టేట్ ఉంది. జాగీరుదార్లు పోయారు, జమీందార్లు పోయారు. ఇప్పుడు ఎస్టేట్ రాజ్యాలు వచ్చాయి. రాజశేఖర రెడ్డి గారి ఎస్టేట్స్ వచ్చాయి. ఆ విధంగా ఎస్టేట్ను పరిస్థితి వచ్చింది. నేను ఒకటే అడుగుతున్నాను. ఈ రోజు మీరు ఏమి చేస్తున్నారు? మీరు చేసే చట్టాలవల్ల ప్రజలకు మేలు జరగాలి. పేదవారికి మేలు జరగాలి. అలా జరుగుతుంది అంటే మేం పూర్తిగా మీకు సహకరిస్తాం .

కానీ మీ తప్పును కప్పిపుచ్చుకోవడం కోసం చేస్తున్నారు. మీరు తప్పు చేశారు. చట్టాలు ఉల్లంఘించారు. చేసిన తప్పుకు శిక్ష పడకుండా, దాని నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోవడం కోసం మీరు చట్టాలు తెస్తే అది మంచిది కాదు. కాంగ్రెసు నాయకులు మాట్లాడుతున్నారు. వారు వాలంటరీగా ల్యాండును డిస్క్లోజ్ చేశారు అని అంటున్నారు. రాజశేఖర రెడ్డి గారిని ఎవరితో పోల్చారండీ? వినోభాభావేతో పోల్చారు. దొంగ వినోభాభావే అధ్యక్షా! వారు ఇక్కడ ఎవరి భూమి ఇచ్చారు? ఒకసారి ఆలోచించాలి. ఆ భూమిని పరిశీలిస్తే తెలుస్తుంది. ఆ భూమి మీది కాదు. దళితుల భూమి ఇచ్చి, ఈ రోజు మీరు ఏదో ఇచ్చినట్లుగా మాట్లాడటం కరెక్టు కాదని తెలియజేస్తున్నాను.

మంత్రి గారు మాట్లాడుతూ ఒక మాట చెప్పారు. రాజశేఖర రెడ్డి గారు ఆదర్శం అని అంటున్నారు. అయ్యా మర్డర్సు చేసిన వారు నేను మర్డరు చేయడం చట్టానికి తెలియకుండా చేశాను అనడం ఎలా ఉంటుందండీ? హత్య చేయడం చట్టానికి తెలియకుండా చేయడం, చట్టానికి తెలిసి చేసినా, తెలియకుండా చేసినా హత్య చేసిన వారికి పనిష్మెంట్ తగ్గిపోదు. రాజశేఖర రెడ్డి గారు ఆదర్శంగా ఉండాలంటే తక్షణమే వారు ముఖ్యమంత్రిగా రాజీనామా చేయాలి. ఏ 7 చట్టాలు అయితే ముఖ్యమంత్రి గారు చేశారో వాటికి చర్యలు తీసుకుంటే ముందుగా ఆయనను ప్రాసిక్యూట్ చేసి, ఫైన్ వేస్తే, అప్పుడు వారు దానికి నిలబడితే అప్పుడు రాజశేఖర రెడ్డి గారు ఆదర్శంగా నిలబడతారు తప్ప చట్టాల ఉల్లంఘన కోసం , మీకు ఏదో మెజారిటీ ఉందని మీరు గుండా రాజకీయాలు చేయడం మంచిది కాదు. అది కరెక్టు కాదు. అందువల్ల నేను ఒకటే చెబుతున్నాను.

( అంతరాయం )

దొంగతనం చేసిన వాడు దొంగతనం చేసి దొంగ దొంగ అని అరిస్తే ఎలా ఉంటుందో, ఆ విధంగా ముఖ్యమంత్రి గారు ఆయనే దొంగతనం చేసి దొంగ దొంగ అని ఎదుటి వారిని అనే పరిస్థితికి వచ్చారు. ఇది మంచిది కాదు. చాలా సార్లు నిన్న, మొన్న కూడా హెరిటేజ్ గురించి ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, హెరిటేజ్ ప్రెసిడెంట్ గారిపై మొత్తం ఎంక్వయిరీకి పంపించమని చెప్పారు. ఆల్‌పార్టీ లీడర్సు ఉన్నాము. నేను అడుగడుతున్నాము. అందరితో ఒక కమిటీ వేయండి. మీరు కూడా అందులో ఉండండి. మొత్తం రికార్డులు ఇవ్వండి. నేరుగా ఫీల్డుకు వెళ్లాము. ఏదైతే ఈ రోజు మీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి ఎస్టేట్ ఉందో ఆ ఎస్టేట్‌లో ఎంత భూమి ఉంది అనేది సర్వే చేయవలసి ఉంది. ఎకరాల భూమి అని మీరే ఒప్పుకున్నారు. అది కాకుండా అటవీ భూములు ఎన్ని ఉన్నాయి? ఆ భూమి కూడా మీరు హ్యాండోవరు చేయాలి. ఈ వాస్తవాలు రాష్ట్రానికి తెలియాలంటే డీటెయిల్డు సర్వే చేయాల్సి ఉంది. ఆ సర్వే ప్రభుత్వ అధీనంలో ఈనాడు జరిగే పరిస్థితి లేదు. మీరు తప్పు ఒప్పుకున్నారు కాబట్టి ఆల్ పార్టీ టీమ్‌ను ఒక దానిని వేయండి. మేమందదరం కూర్చుంటాము. అందరం కలసి ఎస్టాబ్లిష్ చేద్దాము. ఎంత తప్పుడు ల్యాండు ఉందో, ఎంత ఫారెస్టు ల్యాండు ఉందో, సీలింగులో ఏ విధంగా చట్టాలను ఉల్లంఘించారు అన్నవి అన్నీ అందులో బయటకు వస్తాయి. ప్రభుత్వం ....

MR. SPEAKER : Now Chandrababu Naidu Garu, you have put forward your Demands. Yes, Dr.G. Vijaya Rama Rao Garu, you seek clarifications.

(INTERRUPTIONS FROM TDP MEMBERS CONTINUED)

I have given 40-50 minutes time for clarifications.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : మంత్రి గారు మాట్లాడుతూ హెరిటేజ్ ల్యాండ్స్ గురించి మాట్లాడారు. నేను మొన్నే చెప్పాను. ఇప్పుడు మళ్లీ చెబుతున్నాను. మీరు తప్పుడు రికార్డులు పెట్టి లేని పోని సమస్యలను తీసుకు వస్తున్నారు. మీరు ఏ చర్య తీసుకున్నా నేను బాధపడను. అపోజిషన్ పార్టీ వారిపైనా ఆరోపణలు పెట్టారు. సిపిఎమ్ పైనా, టిఆర్ఎస్ పైన, బిజెపి పైనా , టిడిపి పైనా వారు ఆరోపణలు పెట్టారు. మీరు మాత్రం సత్య హరిశ్చంద్రులు. ఎక్కడ ల్యాండు దొరికితే అక్కడ ఆ దొరికిన ల్యాండు కొట్టి వేయాలనే మీరు ఆలోచిస్తూ, ఈ రోజు మరల ఎదుటి వారిపై ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వం మీది. మీరు ప్రభుత్వంలో ఉన్నారు. కాబట్టి మీరు ఒకటి గుర్తు పెట్టుకోవాలి. ప్రభుత్వంలో ఉండే వాళ్ల పని చట్టాలను అమలు చేయడం . ఒకవేళ మేము ఎక్కడైనా ఉల్లంఘన చేస్తే మా పైన చర్యలు తీసుకోవాలి . కానీ, ఈ రోజు మీరు చట్టాల ఉల్లంఘన చేసినా, ఆ తప్పు పై ఉల్లంఘించిన వారిపై యాక్షను తీసుకోండి. ఆ విధంగా యాక్షను తీసుకోవాల్సిందిగా నేను ఈ సభ ద్వారా కాంగ్రెసు పార్టీ వారిని డిమాండు చేస్తున్నాము. చట్టాలు 7 ఉల్లంఘించామని వారు చెప్పారు. మీ ముఖ్యమంత్రి గారే చెప్పారు. మీ ముఖ్యమంత్రి అడ్మిట్ చేశారు. నేరాన్ని అడ్మిట్ చేసిన తర్వాత పనిష్మెంట్ తీసుకోవడం తప్పదు. ఇక దానికి ఎంక్వయిరీ అవసరం లేదు. కాబట్టి , ముఖ్యమంత్రి గారు తక్షణమే రాజీనామా చేయాలి. 7 చట్టాల ఉల్లంఘనకు సంబంధించిన ల్యాండ్స్ అన్నింటినీ ఆల్‌పార్టీ కమిటీ ఒకటి ఏర్పాటు చేసి, మీటింగు పెట్టి , తనిఖీ ఏర్పాటు చేయించండి.

MR. SPEAKER : Yes, Vijaya Rama Rao Garu, you please seek clarifications.

(INTERRUPTIONS CONTINUED)

MR. SPEAKER : Now, you have put forward your demands. మిగతా వారికి నేను ఛాన్సు ఇవ్వాలి. This is not fair. Yes, Chandrababu Naidu Garu, you put forward your Demands.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : నేను ముఖ్యమంత్రి గారు ఏవైతే చెప్పారో ఆ విధంగా చూసి మాట్లాడాలి. తప్పు జరిగింది. దాని గురించి నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఆ చెప్పిన వారు ఎంత గొప్ప వారు అయినా, చట్ట ప్రకారం వారిపై చర్య తీసుకోవాలి. చట్ట ప్రకారం ప్రాసిక్యూషన్ గానీ, ఫైన్ గానీ వేయాలి. కాబట్టి ఇప్పుడు ఆ రెండింటికీ ముఖ్య మంత్రి గారు సిద్ధంగా ఉండవలసిన అవసరం ఉంది. నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. నేను కోరేది ఒకటే, . చాలా సంవత్సరాలుగా చాలా మందికి ఈ విషయాలు తెలుసు. కావాలని వారు చట్టాలను ఉల్లంఘించారు. అయినా మనం ఇప్పుడు చట్టాలను ఉల్లంఘించిన వారిపై ఉపేక్ష చసాపిస్తే రాబోయే రోజులలో మళ్లీ మళ్లీ వారు చట్టాలను ఉల్లంఘిస్తారు. కాబట్టి ఈ విషయంలో ఎవరు ఎంత పెద్ద వారు అయినా వారిపై చర్యలు తీసుకోవాలి ఆ విధంగా మొత్తం అడ్మినిస్ట్రేషన్ చేయండి. ఆల్ పార్టీలతో కమిటీ పెట్టండి. అందరం వస్తాము. చూస్తాము. ఈ విధంగా ఎవరు తప్పు చేస్తే వారిని ముందు ప్రాసిక్యూట్ చేయాలి. ఆ చెప్పిన వారు ఎంత గొప్ప వారు అయినా, చట్ట ప్రకారం వారిపై చర్య తీసుకోవాలి. చట్ట ప్రకారం ప్రాసిక్యూషన్ గానీ, ఫైన్ గానీ, ఆ రెండింటికీ ముఖ్య మంత్రి గారు సిద్ధంగా ఉండవలసిన అవసరం ఉంది. నేను కోరేది ఒకటే , అవకాశం ఉంది. చాలా సంవత్సరాలుగా చాలా మందికి తెలుసు. కావాలని చట్టాలను ఉల్లంఘించారు. అంతకంటే ముందు ముఖ్యమంత్రి గారు రాజీనామా చేయాలని మరొకసారి డిమాండు చేస్తున్నాము.

MR. SPEAKER : What is this? You have said all these points. Again, repetition ఇంత వివరణ ఇవ్వవలసిన అవసరం లేదు. Chandrababu Naidu Garu, that is enough now. This is totally unfair. Yes, definitely it is repetition. Now, please listen. I have to run the House. I cannot be totally partisan to your side. You have to look into this. What is this? You see the time. It is almost 50 minutes.

(INTERRUPTIONS CONTINUED FROM MEMBERS, TDP)

You are giving the details as to what is the rule or law. Everybody knows about it.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, నేను మాట్లాడిన తర్వాత ప్రధాన ప్రతిపక్ష నాయకుడు దాదాపు 50 –55 నిమిషాలు మాట్లాడారు. ఆయన అడుగుతున్నది మళ్లీ మళ్లీ నరేట్ చేశారు. ప్రధానంగా ఆయన అడుగుతున్న ఆల్ పార్టీ ఫ్లోర్ లీడర్సుతో ఒక కమిటీ ఏర్పాటు చేసి, అక్కడకు పోయి చూడాలని. నేను అంతకంటే ముందు కూడా మనవి చేశాను.

మ.3.40

నేను అంతకంటే ముందు మనవిచేస్తున్నాను. జనార్దనరెడ్డిగారు టేపులు తీసుకొని ఎస్టేట్‌లో కొలతలు వేస్తామని అది ఇది అన్నారు. భూములు సర్వేలు టేపులు తీసుకొని చేయరు గొలుసులు వుంటాయి టేపు కాదు. నేను అల్లా కోరేది ఏమంటే ఆయన గారి హెరిటేజ్ కంపెనీలో పనిచేస్తున్న మేనేజింగ్ డైరక్టరో, ప్రెసిడెంటో సాంబశివరావుగారు ఉన్నారు. ఆయనకు పూర్తిగా నమ్మకస్థుడు కదా, ఫ్లోర్ లీడర్సుకు సర్వేలు సంగతి ఏమి తెలుస్తుంది? అదే కాకుండా జనార్దనరెడ్డిగారి లాంటి వాళ్లకు అయితే గొలుసులు పట్టుకోలేక, టేపులు పట్టుకోలేక ఇబ్బంది. ఎందుకంటే నడవడమే కష్టం అక్కడ, నడవడానికి చాలా కష్టపడాలి ఆయన కాబట్టి ఎవరు చేయవలసిన పనులు వాళ్లు చేయాలి. నేను సజెస్టు చేశాను సాంబశివరావుగారికి రెవెన్యూ బ్యాక్‌గ్రౌండ్ ఉంది. రఘోత్తమ రావు లేకపోతే ప్రసాదరావు వీళ్లు ఇద్దరులో ఒకరు ఉండాలి. వారికి రెవెన్యూ బ్యాక్‌గ్రౌండ్ ఉన్నవారు. వాళ్ల ఆధ్వర్యంలో మొత్తం సర్వే జరిపించండి. It will not take long time also. ఇవాళ మనం 18వ తారీఖులో ఉన్నాము. నేను కూడా ప్రత్యేకంగా క్రిష్టమస్‌కు అక్కడకు వెళ్లి 24,25,26 ఈ మూడురోజులు అక్కడే ఉంటాను. మీ అందరు రండి. I will call all the Floor Leaders. మీకు ఒక పూట భోజనం పెడతాను. అంత లోపల వీళ్లకు సర్వేలు కూడా పూర్తి చేయమని చెప్పండి. వాళ్ల సర్వే రిపోర్టు అంతా మీకు ఇస్తారు, మీరు చూడండి, ఎంత ఉన్నాయి, ఏమి సంగతి, ఫారెస్టు ల్యాండ్ ఎంత ఉన్నది, ఫారెస్టు ల్యాండ్ ఎంత దాచి పెట్టుకున్నారు. ఎంత బయటకు వచ్చింది, ఎంత లోపల వచ్చింది అన్ని చూడండి ఏమి అభ్యంతరంలేదు. ఆల్ ద ఫ్లోర్ లీడర్సు అంటే ఇన్‌క్లూడింగ్ చంద్రబాబునాయుడు, వారు ఫ్లోర్ లీడరే కదా, అందరి ఫ్లోర్ లీడర్సును రమ్మనమని కోరుతున్నాను. నేను ఆతిథ్యం ఇస్తున్నాను వాళ్లకు, అక్కడ గోడ ఎందుకు కట్టారో అవి అన్నీ చూడండి, అక్కడ గోడ కట్టకపోతే పందుల బెడద విపరీతంగా వుంటుంది. కాబట్టి గోడ కట్టాల్సిందే వేరే మార్గం లేదు. దాదాపు 6,7 సంవత్సరాలు అయినది మొదలు పెట్టి నిదానంగా జరుగుతున్నది, ఇంకో సంవత్సరమో రెండు సంవత్సరాలకు కాని పూర్తి కాదు అది. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడే మొదలు పెట్టడం జరిగింది. కొండూరుకు సంబంధించిన భూముల విషయం కూడా చెప్పారు, నేను ఒప్పుకున్నాను. వెయ్యి ఎకరాలు భూమి అక్కడ ఉందని చెప్పారు. మొత్తం నాన్ అగ్రిలక్చర్ ల్యాండ్ అని హైకోర్టు జడ్జిమెంటు ఇచ్చింది. సాంబశివరావును, వీళ్ల ఇద్దరిలో ఒక్కళ్లని కలిపి కొండూరు ల్యాండ్‌ను ముందు చూసుకొని ఇక్కడకు రమ్మనిమని చెప్పండి అసలు ల్యాండ్ అవి ఇట్లా వుంటుంది. మా తండ్రిగారికి నేచర్ ప్రేమో మరొకటి ఏమో, అది కాని మనకు ఏదో భగవంతుడు 10 రూపాయలు ఇచ్చినాడు, వీలున్న చోటల్లా చెట్లు పెంచాలని ఆయనకు పెద్ద ఆలోచన. విధంగా చెట్లు పెంచే కార్యక్రమం చేశారు తప్ప, ఇక్కడ వ్యవసాయం ఇంకా ఏమో చేయాలని ఉద్దేశ్యం కాదు. ఇప్పటికి కూడా మీరు దయచేసి చూడండి, అటువంటి ల్యాండ్ దేనికి పనికివస్తుంది? చంద్రబాబునాయుడుగారు మీరు కూడా పొండి ఏమి అభ్యంతరం లేదు. మీరు చూడండి, కొంతమంది నెగటివ్ పీపుల్ వుంటారు. ప్రతి దానికి నెగటీవ్‌గానే ఆలోచన చేస్తారు. మేము ఏమి చేయలేము దానికి, మీరు దయచేసి చూడండి. దీనికి సంబంధించిన కోర్టు జడ్జిమెంటు కూడా మీకు పంపిస్తున్నాను.

(స్పీకర్‌గారికి జడ్జిమెంటు కాపీని ముఖ్యమంత్రిగారు పంపించారు) వెయ్యి ఎకరాలకు సంబంధించి దాచి పెట్టుకొని వుంటే నేను ఎందుకు చెబుతాను . ఆ కంపెనీ పేరుతో కేవలం రిజిష్టర్ అయినది 270, 300 ఎకరాలు లోపు అనుకుంటా ఇంకా 700 ఎకరాలకు అగ్రిమెంటు వున్నది. ఇప్పుడు కూడా మనవి చేసేది ఒకటి మేము చేసే ప్రయత్నంవల్ల అసైండ్ ల్యాండ్ కాని సర్‌ప్లెస్‌వల్ల కనీసం అంటే 9, 10 లక్షల ఎకరాలు భూమి పెద్ద వాళ్ల చేతుల్లోకి పోయినా పేద వాళ్లకు సంక్రమించవలసిన భూమి మళ్లీ వెనక్కు తీసుకొచ్చివచ్చినట్లయితే బీద వాళ్లకు ఇవ్వవచ్చు, దళితులకు ఇవ్వవచ్చునని ఆలోచన చేస్తున్నాము. ఈ విషయాలు తెలిసిన తరువాత కూడా అసలు ఇంత ఫోకస్‌గా ఈ సబ్జెక్టు డిస్‌కషన్‌కు వచ్చింది. కాబట్టి చాలా సంతోషపడుతున్నాను. ఇంత ఫోకస్ సబ్జెక్టు వచ్చింది కాబట్టి మన అసెంబ్లీలో గౌరవ సభ్యులు రత్నాకరరావు తనకు ఉన్న ఎక్కువ ల్యాండ్ 10 గుంటలు సరెండరు చేశారు. నిన్న , మొన్న నంద్యాల పార్లమెంటు సభ్యులు ఎస్.పి.వై. రెడ్డి దాదాపు 80, 100 ఎకరాలు సరెండరు చేశారు. ఆ విధంగా 9, 10 లక్షల ఎకరాలు ఎంత వీలుంటే ఎక్కడెక్కడ ఎంత అవకాశం వున్నదో రూల్సు ప్రకారంగా తీయించే ప్రయత్నాలు చేద్దాము. నిన్న మొన్న ఈ హౌస్‌లోనే శాసన సభ్యులు, మాజీశాసన సభ్యులు రకరకాలుగా పేర్లు అన్ని వచ్చాయి, పేర్ల జోలికి అన్నిటికి నేను పోదల్చుకోలేదు. ఎవరైతే ఈ విధంగా వాళ్ల దగ్గర పొసిషన్‌లో ఉన్న భూములను సరెండర్ చేస్తారో దయచేసి చేయండి. Let us all across the Table అందరం కూడా కలసి let the House make a common demand. ఇటువంటి భూములు అన్నీ తీసుకొని ప్రభుత్వం ఇవ్వాల్టి నుంచి భూ యజ్ఞం లాగా చేయాలని అనుకుంటున్నాము. అందుకనే ఇంత ఫోకస్ వచ్చింది కాబట్టి నేను సంతోషపడుతున్నాను. భూ యజ్ఞానికి సంబందించి మీరందరు సహకరించేందుకు సి.సి.ఎల్. లెవెల్లో ఒక సెల్ ఏర్పాటు చేస్తున్నాము. అన్ని జిల్లాల కలక్టర్సు దగ్గర ఒక సెల్ ఏర్పాటు చేస్తున్నాము. ఎంఆర్‌ఒలతో మాట్లాడి ఎక్కడెక్కడ ఎవరికి భూములు ఉన్నాయో అందరితో సరెండర్ చేయించే ప్రయత్నం లేకపోతే తీసుకొనే ప్రయత్నం చేద్దాము. అసైండ్ ల్యాండ్స్ ఎక్కడెక్కడ ఉన్నాయో ముందు ఐడింటిఫై చేసి లిస్టు పబ్లిష్ చేసి , ఆ లిస్టు పబ్లిష్ చేసిన మరొకసారి ఎవరెవరికి ఉన్నాయో ఇవి అన్నీ చూసుకొని ఆమోదించి 3 మాసాలు సమయం ఇచ్చి ఈ మూడు మాసాల్లో ఎవరు సరెండరు చేయాలో దయచేసి చూడండి. సరెండర్ చేయని చోట తప్పకుండా ప్రభుత్వం చేయవలసిన కార్యక్రమం చేయవలసిన చర్య తప్పకుండా తీసుకొని 9 లక్షల ఎకరాలు మళ్లీ వెనక్కు తీసుకొనే ప్రయత్నం చేద్దాము. ఒకవేళ 9 లక్షల ఎకరాల్లో ఏమైనా కొంచెము తగ్గింది అనుకుంటే , 50 వేలో, లక్షో, రెండు లక్షల ఎకరాలు తగ్గితే అది ఏమిటి ఆ రోజు 9 లక్షల ఎకరాలు చెప్పావు తగ్గింది కదా అనడం కాదు. మొన్న ఇరిగేషన్ ప్రాజెక్ట్సుల గురించి మా మంత్రి పొన్నాల లక్ష్మయ్యగారు చెప్పినట్టు నవంబరులో నీరు ఇస్తామని కార్యక్రమం చేస్తే నవంబరులో చేయలేదు. అక్టోబరులో చేయలేదు కదా ఒక నెల రోజులలో చేయలేదు కదా, నీవు రాజినామా చేయి అన్నారు. 9 1/2సంవత్సరాలు నిద్రపోయి, ఒక నెల రోజులు ఇరిగేషన్‌ప్రాజెక్టులకి నీరు ఇవ్వడం లేటు అయినా సరే రాజీనామా చేయమంటున్నారు. దానికే రాజీనామ చేయమంటున్నారు. మీకు చాలా అర్జంటుగా ఈ సీట్లోకి రావాలని ఉంది. ఇంతకుముందే ప్రమాణ స్వీకారం చేశారు. కొంచెము ఓపిక ఉండాలి చంద్రబాబునాయుడుగారు, దేనికైనా టైమ్ వస్తుంది, దేముడుకి తెలుస్తుంది. మనం కాదు చేసేది, మనం కాదు చెప్పేది, అనవసరంగా తొందరపడవద్దు. అనవసరంగా నీవంత నీవు చీప్ అయిపోతున్నావు. కానీయకు, ప్రతిదానికి రాజీనామా, రాజీనామా అని ఎందుకు వెంట పడతావు? దయచేసి ఆ కార్యక్రమం మానివేసి, మీ అందరు కోపరేట్ చేయండి మళ్లీ మనవిచేస్తున్నాను. కమిటికి వెంటనే ఒప్పుకోండి, మీ ఎం.డి.సాంబశివరావుగారు, ఇద్దరు అధికారులతో కమిటీ ని వేద్దాము. ఇద్దరు అధికారుల కమిటిని వెంటనే పంపిద్దాము. వెంటనే పోయిన కమిటి ఒక 4,5 రోజుల్లో ఖచ్చితంగా సర్వేలు అంతా చేయించగల్గుతారు. వాళ్లు చేయించిన తరువాత 24,25,26 తేదీలలో నేను అక్కడనే వుంటాను, ఫ్లోర్ లీడర్సు అందరిని రమ్మనమని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(అంతరాయం)

MR. SPEAKER : Let the other Floor Leaders get an opportunity. Now, Nomula Narasimhaiah Garu, Vijaya Rama Rao Garu, other leaders also have to seek clarifications. Now, the Leader of the Opposition wanted some time. So, I have given reasonable time.

మ.3.50

MR. SPEAKER: Kindly be very specific. క్లారిఫికేషన్స్ మాత్రమే అడగండి, ఉపన్యాసాలు చేయవద్దు.

డా. జి. విజయరామారావు: అధ్యక్షా, మీరు మా పార్టీకి కేటాయించిన సమయాన్ని మేము పూర్తిగా వాడుకోలేదు. మా టైమ్‌ను కూడా మేము వాడుకోలేదు.

MR. SPEAKER: I am trying to remind you that you should be very specific when seeking for clarifications.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: వారు మాట్లాడినప్పుడు మేమెందుకు మాట్లాడకూడదు సర్?

మిస్టర్ స్పీకర్: నేను చెప్పింది మీకు అర్థం అయినదా, కాలేదా? What did I say? మీరు కూర్చోండి.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి (ముషీరాబాద్): ఎందుకు కూర్చోవాలి?

మిస్టర్ స్పీకర్: మీకేమి బాధ ఉందో నాకు అర్థంకావటంలేదు. మీకు లేనిపోని అనుమానాలు ఎందుకు వస్తున్నాయి? చర్చ అయిపోయింది. ముఖ్యమంత్రిగారి సమాధానం అయిపోయిన తరువాత క్లారిఫికేషన్స్ తీసుకోమని చెప్పాను. ఊరికే కుస్తీపడితే ఎట్లా?

డా. జి. విజయరామారావు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సరెండర్ చేసింది 618 ఎకరాలనుండి 310 ఎకరాలకు వచ్చింది. ఈ సరెండర్ చేసిన భూములపై సుదీర్ఘంగా చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా రెవెన్యూ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు కూడా గంటల తరబడి సమాధానం చెప్పారు. వారు అనేక అంశాలను స్పృశించారు. ఇది డి.కె.టి., లావణిపట్టా మొదలగు వాటికి సంబంధించిన భూకబ్జా మాత్రమే కాదు. ప్రత్యేకంగా చంద్రబాబునాయుడుగారికి సంబంధించిన హెరిటేజ్ మరియు ముఖ్యమంత్రిగారికి ఇడుపులపాయ భూములకు సంబంధించిన వ్యవహారాలపై అధికారులను పంపిస్తామంటున్నారు. ఇది వారి ఇద్దరికి మాత్రమే సంబంధించినది కాదు. అధికారులను పంపిస్తే ఎట్లా?

మిస్టర్ స్పీకర్: మీరెవరిని పంపించమంటారో చెప్పండి.

డా. జి. విజయరామారావు: ఈ రాష్ట్రంలో భూపరిమితి చట్టాలు, భూసీలింగ్ చట్టాలు అతిక్రమించి ఈరోజు పేదప్రజలకు చెందవలసిన భూమిని అనేకమంది వ్యక్తులు, సంస్థలు వందలు, వేల ఎకరాల భూమిని

వారి కబంధ హస్తాలలో ఉంచుకున్నారు. అది ఈనాడుగాని, వార్తగాని ఇంకెవరైనా కానీయండి. ఏ సంస్థవద్ద అయినా, ఏ వ్యక్తివద్ద అయినా సీలింగ్ భూములను ఆక్రమించుకుని, భూచట్టాలకు విరుద్ధంగా ల్యాండ్ సీలింగ్ భూములైనా, ఫారెస్ట్ ల్యాండ్ అయినా, టెంపుల్ ల్యాండ్ అయినా, ఏ ల్యాండ్ అయినా, ఎవరివద్ద ఉన్నప్పటికీ వాటన్నింటినీ ప్రభుత్వం చిత్తశుద్ధితో, అంకితభావంతో బహిర్గతం చేయించేందుకు వీరు నామినేట్ చేసే ఒకరిద్దరు అధికారులో లేక ముఖ్యమంత్రిగారు చూపించే ఒకరిద్దరు అధికారులో కాదు. ఈరోజు కేవలం ఇది ఇద్దరికి సంబంధించిన వివాదమే కాదు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అనేక సంస్థలు, అనేక వ్యక్తులవద్ద ఉన్నటువంటి అనేక రకాలనైన భూములు బహిర్గతం కావాలంటే, బయటకు తీయాలి. ఇది కేవలం ఇప్పటి ముఖ్యమంత్రిగా హయాంలోనే కాదు, గత అనుభవాలు ఏమి చెబుతున్నాయి? 1971, 1972 సంవత్సరాలలో ఈ చట్టాలు వచ్చినప్పటికీ ప్రభుత్వం సక్రమంగా వీటిని మానిటర్ చేయకపోయినందువల్ల ఇవన్నీ కూడా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు యధేచ్ఛగా చట్టాలను ఉల్లంఘించిన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో ఈ చట్ట ఉల్లంఘన జరగకుండా పేదలకు, దళితులకు చెందవలసిన భూమి వారికే సక్రమంగా చెందేవిధంగా భవిష్యత్తులో నిరంతరంగా, నిర్విరామంగా వీటిని మానిటర్ చేసేవిధంగా ఈ శాసనసభలో ఉన్నటువంటి అన్ని పక్షాలనుండి ఫ్లోర్‌లీడర్స్‌తో లేదా సీనియర్ శాసనసభ్యులతో ఒక శాసనసభా సంఘాన్ని వేయాలి. కేవలం ఈ శాసనసభ పరిమితికి సరిపోయే సంఘం కాదు, భవిష్యత్తులో కూడా నిరంతంగా ఈ శాసనసభనుండి మానిటర్ చేసేందుకై మీరు ఒక స్టాట్యుటరీ కమిటీని ఏర్పాటుచేయాలి. ఆ కమిటిద్వారా ఇప్పుడు ఉన్నటువంటి హెరిటేజ్ భూములుగాని లేదా వేంపల్లి మండలంలోని భూములుగాని, అదేవిధంగా కడప, హైదరాబాద్, రంగారెడ్డి మొదలగు జిల్లాల్లో ఎక్కడ భూములు ఉన్నప్పటికీ వాటిని నిర్ధారించే అవకాశం ఉన్నది. తద్వారా ఈ భూములను ప్రభుత్వపక్షాన కాపాడే అవకాశం కలుగుతుంది. ఈ శాసనసభ కాలపరిమితే కాకుండా తరువాత కూడా కొనసాగేవిధంగా అన్ని పక్షాలతో ఒక స్టాట్యుటరి కమిటి ఏర్పాటుచేసినప్పుడే వీటిని కాపాడగలము.

మిస్టర్ స్పీకర్: విజయరామారావుగారూ, మీరు ఆల్‌రెడీ మాట్లాడారు. క్లారిఫికేషన్స్ కొంచెం స్పెసిఫిక్‌గా అడిగితే మిగతావారికి కూడా అవకాశం వస్తుంది.

డా. జి. విజయరామారావు: అధ్యక్షా, రాజశేఖరరెడ్డిగారు, గౌరవ ముఖ్యమంత్రిగారు వారి నాలెడ్జ్‌లో లేకుండా డి.కె.టి., లావణిపట్టా ల్యాండ్స్ వారి చేతిలో ఉన్నట్లు ఇంతకుముందు ఈ సభలో తెలియచేశారు. వారి కుటుంబసభ్యులుగాని, వారుగాని తెలియకుండా ఈ భూములను కొనసాగించినట్లు ఈ సభద్వారా రాష్ట్రప్రజానీకానికి తెలియచెబుతున్నారు. మీ ముందు స్పెసిఫిక్‌గా మొదటి రోజు కూడా లేవనెత్తాను. ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్‌కు, రిటర్నింగ్ ఆఫీసర్‌ముందు అఫిడవిట్‌ద్వారా ఆ రోజు ముఖ్యమంత్రిగారు తెలియచెప్పిన ఆస్తిపాస్తులలో, భూ వివరాలలో ఈ ఇడుపులపాయ గ్రామంలో వారి కుటుంబసభ్యులకు, వారికి సంబంధించి ప్రస్తుతం సరెండర్‌చేసిన భూముల వివరాలను చూపించలేదు. వారి వ్యక్తిగతానికి, కుటుంబ మొత్తానికి సంబంధించిన భూములన్నీ ఈ అఫిడవిట్‌లో ఎక్కడా చూపించకుండా వాస్తవాన్ని, యధార్థాన్ని కప్పిపుచ్చారు.

మిస్టర్ స్పీకర్: విజయరామారావుగారూ, దయచేసి వినండి. మీరు ఇంత వివరంగా ఒక్కొక్క శబ్దం అయిదు నిమిషాలు మాట్లాడుతుంటే ఎట్లా అవుతుంది? క్లారిఫికేషన్స్‌లో ఒకటి, రెండు, మూడు అని అడుగుతారు. అందరూ క్లారిఫికేషన్స్‌లో ఉపన్యాసంలాగా మాట్లాడుకుంటూ పోతే ఎట్లా కంప్లీట్ అవుతుంది? ఈ హౌస్ ఏదైనా ఒక కన్‌క్లూజన్‌కు వస్తుందా, రాదా?

డా. జి. విజయరామారావు: ఎన్నికల కమిషన్‌కు అందించిన సమాచారాన్ని చూసిన తరువాత ముఖ్యమంత్రిగారు చెప్పిన అనేక అంశాలు మాకు నమ్మశక్యంగా లేవు. కావాలనే తప్పుడు సమాచారాన్ని ఎన్నికల కమిషన్‌కు అందించారు. అదేవిధంగా ఈ సభలో కూడా గత నాలుగైదు రోజులనుండి భూమికి సంబంధించిన సరైన, సక్రమమైన యథార్థ, వాస్తవ విషయాలను తేటతెల్లం చేయటంలేదని మేము భావిస్తున్నాము. వాస్తవాలు బయటకు రాలేదు కాబట్టి, ప్రజాస్వామ్య విలువలకు, నైతిక విలువలకు అనుగుణంగా వ్యవహరించలేదు కాబట్టి, ఈ రాష్ట్రాన్ని పరిపాలించే నైతికత కోల్పోయారు కాబట్టి ముఖ్యమంత్రిగారు తక్షణమే రాజీనామా చేయాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు, రెవెన్యూ మంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. ప్రతిపక్ష నాయకులు కూడా చెప్పారు. నాలుగైదు క్లారిఫికేషన్స్ అతి తక్కువ సమయంలో పూర్తిచేస్తాను. కేటగారికల్‌గా వివరణ ఇప్పించవలసినదిగా తమరిని కోరుతున్నాను. భూములకు సంబంధించిన వివరాలను నేను మొదట మాట్లాడినప్పుడే చెప్పాను. రంగారెడ్డి కలెక్టర్‌గారు హైకోర్ట్‌లో రిట్ పిటిషన్ నంబరు.1435, 2005లో వేశారు. దాంట్లో డీటెయిల్డ్‌గా చెప్పారు. ఆ ఒక్క జిల్లాలోనే సుమారు 8,000 పైచిలుకు ఎకరాలు బయటపడితే అన్ని జిల్లాల్లో వెలికితీస్తే ఏ రకంగా భూములు బయటకు వస్తాయో ఆలోచించాలి.

సా.4.00

రెండవ విషయం ఏమంటే ఈ భూములు అన్యాక్రాంతం కాకుండా, ఇతరులకు ఇవ్వకుండా అర్హులైన పేదవారికి ఇవ్వాల్సిన అవసరమున్నది. ఈ ప్రక్రియ ఎప్పుడు సాగుతుంది? అందరికీ ఒక అనుమానం ఉంది. ఎందుకంటే మా నల్గొండ జిల్లాలోని పెద్దలందరికీ తెలుసు, అక్కడ భూభాగోతం ఆడుతారు . తెలంగాణా సాయుధ పోరాటానికి సంబంధించిన 1800 ఎకరాల పట్టాదారు భూములను అక్కపేరు మీద, కుక్క పేరు మీద, నక్క పేరు మీద పెట్టి డిక్లరేషన్ ఇచ్చిన తర్వాత నా దగ్గర ఏముందని అంటాడు భూస్వామి . కాని నీదగ్గర ఇంకా భూమి ఉందంటారు అక్కడివారు. కాబట్టి నేను చెప్పేదేమంటే ఈ భూములెంత అనేది లెక్క తీయండి. 16 లక్షలా, 18 లక్షలా? ముఖ్యమంత్రిగారు చెప్పిన లెక్క ప్రకారం ఇప్పటికే ఆరు లక్షల మిగులు భూములు, 44 లక్షల అసైన్డ్ భూములు మొత్తం 50 లక్షలు భూములు అంతకుముందే పంచారన్నారు. నాలుగు లక్షల ముప్పైఐదు వేల ఎకరాలు వారు వచ్చిన తర్వాత పంచామని చెబుతున్నారు. అంటే మొత్తం 54 లక్షల 35 వేల ఎకరాలు పంచామని చెబుతున్నారు. అయితే ఎక్కడున్నాయండీ ఆ భూములు? ఆ భూములేమైనా దేవతా వస్త్రాలా ఎవరికీ కనబడకుండా ఉండడానికి? పట్టాలు ఇచ్చారు, పాసు పుస్తకాలు ఇచ్చారు, అసలు ఇవి ఎక్కడున్నాయో చెప్పమంటే అప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన ఈ భూభాగోతం ప్రభుత్వం మొదలు పెట్టినప్పటికీ ఈ రోజు అసెంబ్లీలో జరుగుతున్న చర్చకు సంబంధించి అంతా మోసం జరుగుతోంది. పేదలను మోసగిస్తున్నారు. అందుకనే ఎట్లా బయటపెడతారో, ఎప్పుడు బయటపెడతారో కాని అలాంటి భూములన్నింటినీ బయటకు తీయాలి. ఎట్లా బయటకు తీస్తారు? ముఖ్యమంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. వారికున్న అనుభవాలతో పాటు ఇతరుల అనుభవాలను కూడా అన్వయించుకుని చెబుతున్నారు. ఏ చట్టమైనా తెలిసిచేసినా, తెలియచేసినా తప్పు చేస్తే క్షమార్హం కాదు. దానిని ఎవరూ కాదనలేరు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 171 ప్రకారం ఎన్నికల సంఘం ముందు చేసిన ప్రతి ప్రమాణానికి

కొంత నిబద్ధత ఉంటుంది. ఎన్నికల సంఘానికి ఇచ్చిన మీ అఫిడవిట్ మేరకు 500 ఎకరాలున్నట్లు చెప్పారు. ఇది బేసికల్‌గా కనపడుతున్నది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులకు తెలియదని నేను అనను. ఏదైనా కంపెనీస్‌లో ఉన్నదానిలో షేర్ వేల్యూ ఎంత ఇన్‌వెస్ట్ చేశామో ఆ షేర్ వేల్యూ మాత్రమే డిక్లరేషన్‌లో ఇస్తారు. ఆ కంపెనీలో ఇంత భూమి ఉందని, ఇన్ని అంతస్తుల భవనాలు ఉన్నాయని, ఇంత మెషినరీ ఉందని చెప్పరు. డిక్లరేషన్‌లో ఆస్తుల గురించి వివరించే సమయంలో కంపెనీలో ఉన్న షేర్ వేల్యూ మాత్రమే చెబుతారు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, రఘువీరారెడ్డిగారు ప్రాక్టీస్ మానేసి చాలాకాలం అయినది. నేను 1999 దాకా ప్రాక్టీస్ చేశాను. కాబట్టి మొత్తం వివరాలు వెబ్‌సైట్‌లో వెతికాను. వారి ప్రమాణపత్రాలు అవీ అన్నీ చూశాను. ఆవిధంగా మెన్షన్‌చేసినట్లు నాకు ఎక్కడా కనపడలేదు. అంతేకాకుండా ఇప్పటికే వారు చెప్పారు, ఇంతకుముందు చెప్పింది వేరు, ఈరోజు సమాధానం చెప్పింది వేరు. ఎండోమెంట్ ల్యాండ్, అసైన్డ్ ల్యాండ్, సీలింగ్ ల్యాండ్స్, అది కొంతా, ఇది కొంతా ఉన్నట్లు చెప్పారు. అసలు ఈ ల్యాండ్స్ అన్నీ ఎన్ని ఉన్నాయో ఇద్దరు ఆఫీసర్స్‌తో ఎంక్వైరీ చేయించటానికి ఆల్ ఫ్లోర్ లీడర్స్‌ను కూడా రమ్మన్నారు. అంటే దీనిలో కూడా ప్రైమాఫేసీ ప్రూవ్‌డా, నాట్ ప్రూవ్‌డా సర్? అయినా సరే ప్రూవ్ అనేది మనం కాదు కదా నిర్ధారించేది? చట్టం ప్రూవ్ చేయాలి. ప్రూవ్ అయితే ప్రాసిక్యూట్ చేయాలని నేను అన్న మాటకు వెనక్కు పోవడం లేదు. ప్రైమా ఫేసీ కేస్ ఈజ్ ప్రూవ్‌డ్. మీ అడ్మిషన్‌తోనే అది ప్రూవ్ అయింది. ఇక్కడ నుండి మాట్లాడే మాటలతో..... we can not be prosecuted in the court of law. మనం ఈ హౌస్ నుంచి మాట్లాడుతున్నాము. అందుకని లోపలా బయటా ఉన్న అలాంటి భూములు, అన్ని రకాల భూములను పంచుతామంటున్నారు. వారు గంభీరంగా చెబుతున్నారు. వీరు ఇంకా గంభీరంగా అడుగుతున్నారు. నాకు ఇక్కడ కథ ఒకటి గుర్తుకు వస్తున్నది. ఒక భార్యాభర్తలిద్దరికి ఎప్పటినుంచో ఒక కోడి కోసుకొని తినాలని ఆశ. కాని వాళ్లింటికి ఎప్పుడు చూసినా చుట్టాలొస్తుంటారు. చుట్టాలు లేని రోజున కోడి కోసుకొని తిందామనుకుంటే అది గమనించిన చుట్టాలు వాళ్లింటికి వస్తారు. అది చూసి భార్యాభర్తలిద్దరు ఒకరి మీద ఒకరు తిట్టుకుంటూ కొట్టు కునే పరిస్థితి గమనించిన చుట్టాలు వెళ్లిపోతారు. వాళ్లు వెళ్లిపోయారనుకున్న భార్యాభర్తలిద్దరూ కోడి కూర తినాలనుకుంటుండగా వెళ్లిపోయిన చుట్టాలు తిరిగివచ్చి మేము వెళ్లిపోలేదు ఊరికే అలా బయటికి వెళ్లి వచ్చాము అంటారు. భార్యాభర్తలకు కథ మళ్లీ మొదటికి వచ్చింటన్న మాట. అట్లాగే తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వారు ఉన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా వీరు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ. అదీ కాంగ్రెస్ పార్టీనే. తెలుగుదేశం వారు, కాంగ్రెస్ వారూ అంతా కుమ్ముక్కై నాటకం ఆడుతున్నారు. పేదలకు ఇవ్వడానికి భూములు లేవు. మేము అడుగుతున్నాము. భూములను బయటికి తీయమని, పేదలకు ఇవ్వాలంటున్నాము. అర్హులైన పేదలకు భూములివ్వడం కోసం ఎంత ఆర్భాటం చేసినా తప్పు లేదు. ఎంత భూభాగోతం జరిగినా తప్పు లేదు. కాని అది జరగడం లేదని మాకున్న ఉద్దేశం. ఎప్పటిలోగా ఆ లిస్టు బయటపెడతారు? కోనేరు రంగారావు గారి ఆధ్వర్యంలో కమిటీ వేశారు. అట్లాగే లిస్టు బయటపెడతారా చెప్పమనండి. అసలు భూముల రికార్డులకు సంబంధించి సరియైన రికార్డులు మెయిన్‌టెయిన్ చేసేవారే లేరు. పంపు కొట్టేవారు గ్రామ కార్యదర్శిగా పని చేస్తున్నారు కాబట్టి వారికి రికార్డులు మెయిన్‌టెయిన్ చేయడం తెలియదు. అసలు రికార్డులురాసేవారే లేరు. రికార్డులు రాసేవారే లేకుంటే మీరు రికార్డులు ఎట్లా మెయిన్‌టెయిన్ చేయగలరు? అసలు మీరు రికార్డులను ఎట్లా రక్షిస్తారు? ఏ రకంగానైనా పట్టా వివరాలు చూపవలసిన అవసరమున్నది. ఆ విధంగా పాస్ పుస్తకాలు తీయించే ప్రక్రియ

ఇంకా కొనసాగుతున్నది. ఇంకా అనేక భూములకు తగిన ఆధారాలు లేని పరిస్థితులున్నాయి. పేదల భూములు అన్యాక్రాంతమై బినామీ పేర్లతో ఉన్నాయి. వాళ్లే అనుభవిస్తున్నారు. అలాంటివి బయటికి తీయాల్సిన అవసరమున్నది. చివరికి ముఖ్యమంత్రి గారుఫ్లోర్ లీడర్స్ అందరినీ ఆహ్వానించి అందరికీ ఆతిథ్యమిస్తామంటున్నారు. చాలా సంతోషం. ఇకపోతే సిపిఐఎం పార్టీ ఐదు లక్షల రూపాయలు తీసుకుందనే మాట ముఖ్యమంత్రి గారు అన్నారు. సిపిఐఎం పార్టీకి ఐదు లక్షలు ఒక లెక్క కాదు. మీ రాజ్యమే ఉంది. ఫలానా నాయకుడు ఆ డబ్బు తీసు కున్నారు కాబట్టి ఆయనను శిక్షిస్తామని చెప్పండి. వాటికి సంబంధించిన విషయాలను మేం ఫేస్ చేస్తాము. మీ నుంచి ఆ మాట వస్తే అది అతి తక్కువ మాట. రాజ్యాంగ యంత్రాంగమే మీ చేతిలో ఉంది. మీరు ఈ విధంగా మాట్లాడడం న్యాయం కాదు. ఏదైనా ఎన్నికల అఫిడవిట్‌లో ఎవరికి ఎన్ని భూములున్నాయి, ఏయే భూములన్నాయన్న వివరాల గురించిబయటికి తీయమని ఈ రోజే చెప్పాను. ఎవరు కొన్నా పార్టీల కోసం కొనలేదు. నేను మా కోసం, మా అవసరాల కోసం కొన్నాము. చట్టసమ్మతంగా కొన్నాము. చట్టవిరుద్ధంగా కొంటే చర్య తీసుకోమని చెబుతున్నాను.కాని గాలి కూతలు మాట్లాడినట్లు, దొంగే దొంగఅన్నట్లు ఆ బొమ్మలు వేసి నర్సింహయ్యకు ఖమ్మంలో భూములున్నాయి, ఇంకొక దగ్గరున్నాయి అని అంటున్నారు. మీరు నన్ను ప్రాసిక్యూట్ చేయండి. మీరు ప్రతి ఎం ఎల్ ఎ వివరాలను తీయండి. అలా ఉన్న వారందరినీ ప్రాసిక్యూట్ చేయండి. శిక్షంచండి. దానికి నేను సిద్ధంగా ఉన్నాను. కాని దయచేసి దొంగే దొంగ అన్నట్లుగా కాకుండా నిజమైన వివరాలు బయటికి తీయండి. అలా తీయాలంటే ఇది సరియైనది కాదు. దీనికి అందరు ఫ్లోర్ లీడర్స్‌తో అందరు ఎవర్ ఎల్ ఏలు ఎన్నికలకు ముందు ఎన్నికల సంఘానికి ఏమి డిక్లరేషన్ ఇచ్చారో వారందరి భూములు పరిశీలించండి.ఎన్ని ఎకరాల భూములున్నాయి, ఎన్ని ఎకరాలు కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్నాయి అనే వివరాలు తీయించండి. 25, 30 సంవత్సరాలైనా కోర్టుల్లో ఎందుకున్నాయి? వాటిని ప్రభుత్వాలు ఎందుకు దాచి పెట్టాయి? అందుకు కారకులైన దోషులెవరు? Sir, justice delayed is justice denied. అంతకంటే కిరాతకం మరొకటి లేదు సార్ ......

సా.4.10

అవుననా కాదన్నా తెరచిపెట్టిన పుస్తకం లాంటిది మా కమ్యూనిస్టు పార్టీ . మీ ఇష్టం వచ్చిన పని చేసు కోండి, మేము సిద్ధపడతాం . కోట్ల రూపాయల విలువ చేసే ఇళ్ల స్థలాలు ఇస్తే మేము తీసుకోలేదు కదా, రేపు మీరిస్తే కూడా తీసుకోం . పెళ్లి చేసుకోకుండా, స్వార్థం లేకుండా ప్రజలకే తన జీవితం అంకితం చేసిన మహాను భావులు సుందరయ్య లాంటి వారం కాదు . మాకూ పిల్లలున్నారు, అయితే మేము కమ్యూనిస్టు పార్టీ కోసమే ఉన్నామని చెప్పగలం, కమ్యూనిస్టు పార్టీకి మా వల్ల ఏ అవమానం జరిగినా తలవంచుకుంటాం . ఈనాడు ఈ రాజకీయా పార్టీలలో వున్న వారి భాగోతాలు బయటకు తీస్తే వారి నిజస్వరూపాలు బయటపడతాయి. మహా మహా మేధావులు చెప్పారు ఈ భూముల గురించి . అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు వారి భూముల గురించి చెప్పారు. మరి మిగతా భూముల సంగతేంటి? ఇవి ఎన్ని లక్షలు? ఇవి 66 లక్షలా, 6 లక్షలా, 15 లక్షలా, వీటి వివరాలకు ఏ రకమైన కమిటీ వేస్తారు? ఎవరెవరో దాచుకున్న భూములు, బేరసారాలు తదితర వాటిని ఎలా బయటకు తీస్తారో చెప్పాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, ఈ భూములకు సంబంధించి గత వర్షాకాల సమావేశాల్లోనే నేను ప్రత్యేకంగా అనధికార తీర్మానం రూపంలో చర్చకు పెట్టడం జరిగింది. అయితే ప్రభుత్వం నుంచి స్పందన రాలేదు. ముఖ్యమంత్రిగారు మొత్తం మీద తనకున్నటువంటి, తన కుటుంబానికి చెందిన 310 ఎకరాల భూమిని సరెండర్ చేస్తూ ప్రకటన చేయడం, ఇదంతా చర్చకు రావడం మొత్తం ఆంధ్రరాష్ట్రమంతా కూడా చూస్తు

న్నారు.    అంటే భూములు ఏవిధంగా అన్యాక్రాంతమయ్యాయనే పరిస్థితిని యావత్ ప్రజానీకం చర్చించుకునే పరిస్థితి కనబడుతోంది.  సరే, అటువైపు నుంచి ముఖ్యమంత్రిగారు సుదీర్ఘంగా అనేక విషయాలు చెప్పారు . అదే విధంగా ఇటువైపు నుంచి ప్రధాన ప్రతిపక్ష నాయకులు కూడా చెప్పారు.   ఏదేమైనా ఈ భూమి సమస్య గత 60 సంవత్సరాల నుంచి ఉద్భవించిన సమస్య .  తెలంగాణా రైతాంగ సాయుధ  పోరాటంలో  ఆనాడు భూమి కొరకు, భుక్తి కొరకు, దాస్య శృంఖలాల విముక్తి కొరకు అల్లాడుతున్న ప్రజానీకం నుంచి పుట్టుకొచ్చిన సమస్య ఇది.  అప్పటి నుంచి ఇప్పటి వరకు అనేక ఉద్యమాలు, పోరాటాలు జరిగాయి.   మేము అనేక సందర్భా లలో చెప్పాం, ఈ చట్టాలు చట్టుబండలయ్యాయి, ఉన్నవారి చుట్టాలుగా మారిపోయాయని  చెప్పాం .  ఏదే మైనా ఈరోజు రెవెన్యూ శాఖామంత్రిగారు చెప్పారు, ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు,  ఈ గిరిజన రక్షణ చట్టం వచ్చిందని, అసైన్‌మెంటు ల్యాండ్స్ చట్టం వచ్చిందని, అలాగే మిగులు భూములకు సంబంధించిన చట్టం వచ్చిందని చెప్పారు .   ఈ చట్టాలన్నీ వచ్చాయి గాని అవి అమలుకావడంలో అనేక వైఫల్యాలకు గురయ్యాయి, నిలువునా తూట్లు పొడవబడ్డాయనే విషయాన్ని మేము అనేక సందర్భాలలో, అనేక ఆందోళనా కార్యక్రమాలలో చెబుతూ వచ్చాం .    ఈ భూములు ఇచ్చే విషయంలో  ముఖ్యమంత్రిగారు శిక్షార్హులు అవుతారా కారా, అనేక శిక్షలకు సంబంధించిన చట్టాలున్నాయని చెబుతున్నారు.   మేము వాటి జోలికి పోవడం లేదు.  మేము అడగద లుచుకున్నదేమంటే, భూకామందులు సరెండర్ చేయడానికి ముందుకు వస్తారా అని .      అంతేగాకుండా ఇప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా  చిత్తశుద్ధిని నిరూపించుకోవడానికి, ప్రదర్శించడానికి  ఈ రాష్ట్రంలో పంపిణీ చేయబడ్డ 44 లక్షల ఎకరాల  అసైన్డ్  లేక డీకేటి  భూముల్లో  ఎన్ని ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి? ఏఏ జిల్లాలో ఎంతమంది అన్యాక్రాంతం చేశారు?  ఎంతమంది అర్హులున్నారు, ఎంతమంది అనర్హులున్నారు, పెద్దపెద్ద భూస్వాములు ఎంతమంది వున్నారనే విషయాలను బయటకు తీసుకరావలసిన అవసరం వుంది. దీనికి సంబంధించి నిరంతర ప్రక్రియ జరగాలి.   దీనికి సంబంధించి  కేంద్ర సర్వీసులకు చెందిన మన రాష్ట్ర నుంచి వున్న ప్రత్యేకమైన నిపుణులతో  కమిటీ వేయాలి.   అంకిత భావంతో పని చేసే అధికార యంత్రాంగంతో ఒక కమిటీ వేయాలి.  గతంలో ఉన్నటువంటి ఐదుగురు సీనియర్ ఐఏఎస్ అధికారులతో కమిటీ వేసి,  ఆనాడు భూముల పంపిణీలో అనేక ఆలోచనలు చేసి కీలకమైన నిర్ణయాలు తీసుకున్న రిటైర్డ్  సీనియర్ ఐఏఎస్ అధికా రులైన ఎస్.ఆర్. శంకరన్ మరియు కె.ఆర్. వేణుగోపాల్ లను అందులో ఇన్‌క్లూడ్ చేసి, ఆ పద్ధతిలో అమల చేయడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం వుందని తమరిద్వారా తెలియజేస్తున్నాను.   అలాగే జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో  ప్రత్యేకంగా ఒక కమిటీ వేసి ఈ భూములకు సంబంధించిన విషయాలను పరిశీలన చేసి ఎవ రెవరి స్వాధీనంలో వున్నాయో చూసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.    ఇప్పటి వరకు ఎవరి స్వాధీ నంలో ఎన్ని భూములున్నప్పటికీ, శాసనసభ్యులు రత్నాకర్‌రావుగారు తన దగ్గర వున్న పది గుంటల భూమి వుందని స్వచ్ఛందంగా  ప్రభుత్వానికి ఇచ్చేశారు.   అదే పద్ధతిలో  శాసనసభసభ్యులందరూ కూడా  ఎవరి దగ్గర ఉన్నప్పటికీ కూడా స్వచ్ఛందంగా,   ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు ఏ రకమైన పద్ధతిలోనైతే చేశారో, ఆ విధంగా  పేద వారి భూము లను తీసుకోవడం తప్పనే వాస్తవం తెలుసుకుని  సరెండర్ చేయడానికి  రెండు మాసాలలో ముందుకు రావాలి.  లేనిచో చట్టపరమైన  చర్యలు తీసుకుని భూములను స్వాధీనం చేసుకుని వాటిని పేదలకు పంపిణీ చేయాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

సా.4.20

**SRI AKBARUDDIN OWAISI** : Sir, first of all, let me offer my sincere thanks for giving me this opportunity.

In fact, we lost the opportunity to contribute ourselves to the debate on Friday, because we (MIM Party Members) have to offer our prayers on that day.  Therefore Sir,

we humbly requested you to give us a little more time at the time of clarifications and you were kind enough to positively respond to the same.

Sir, I would only take 5 to 10 minutes of time and do not repeat the points raised by the other Hon'ble Floor Leaders and try to contribute something different to the debate.

Sir, the first point I would like to know from the Hon'ble Chief Minister is, at the time when Assembly Session has been declared and the Assembly was going to discuss so many things, why had he made an announcement to the media about giving away his lands? You should have declared the same in the Assembly itself.

Secondly Sir, the person (Chief Minister) had admitted and accepted that that the land was in his possession. Sir, the lands does not belong to the person who is holding it. Anyhow, it has been handed over and I would not like to go into those details. I also do not know as to whether the handing over process has been completed or not?

Sir, here the point is that influential person had placed himself above the law both in our State and in our Country. I am not mentioning it with regard to one individual but about all other influential persons who are holding such surplus lands.

Sir, we have comprehensive acts with regard to surplus and assigned lands but unfortunately there is no proper initiative from the side of the Government to safeguard the law and it reflects existing sad state of affairs. Sir, the lawmakers themselves are not respecting the law. This shows the total collapse of our Revenue Department. Sir, if that land was an assigned land then how can the Registration Department had carried out the registration. Sir, this is a question which needs to be addressed.

Sir, the Hon'ble Chief Minister is telling that he is in illegal possession of land for the past few years. Sir, my question is, then what was the Telugu Desam Party which was in power for continuously for 9 years was doing on this? It did nothing to recover the said assigned lands from the influential person? The previous Government did nothing to recover the said lands from influential persons. Sir, I also would like to know as to what action should the present Government initiate to recover the surplus lands and to proceed against such influential people. Sir, industrialists, businessmen and real estate people are holding hundreds of agricultural, non-agricultural and assigned lands illegally in their possession. Everybody is standing on the rooftops, shouting and casting allegations on the Hon'ble Chief Minister. Sir, I am not I am saying this to rescue Hon'ble Chief Minister nor do I intend to do so. My other question is, why is not this House asking about the holdings under the control of Ramoji Rao, Sanghi and GVK. Why is this House not debating on that ? Sir, these issues have also to be addressed. Now, I would also like to know, whether the Collector, Ranga Reddy Dist. has served notices to these people, if so, the action going to be initiated in this regard. Sir, the House should be informed about these things.

Sir, when the Jagirdar Abolition Act came in 1975, the Jagirdars have lost thousands of acres of their land and were only paid a pittance amount of Rs.12.00 crores. Sir, this House would also be surprised to know that when the Eenam Abolition Act came, most of the people who lost lands were only Muslims. Sir, lakhs of acres of Eanam lands were declared as surplus lands and were taken away and not a single paise was paid in return of the same. Sir, through you, I would like to bring to the notice of the House that Prince Mukharam Jah Bahadhur is also an influential man, like us, like anybody here, like the Leader of the Opposition or the Hon'ble Chief Minister. He would have saved Chiran Palace and right now it would have fallen into some other's hands. But he never did like that, therefore, the Government is able to secure Rs.400 crores of property.

Sir, I do not want to go into further details. Sir, I am not a law graduate. But after carefully going through this debate, I got enlightened myself and would like to raise certain points. Sir, one should not deny the fact that AP Forest Act has been violated. AP Land Reforms Act has been violated and Section-188 of Urban Land Ceiling Act has also been violated. Hindu Endowment Land Act and Protection of Temples Act have also been violated. During his reply, the Hon'ble Chief Minister had mentioned so many points with regard to several Acts. Sir, as I said I am not a law graduate, therefore, technically I may not be in a position to comment on that. But as a layman I can suggest one thing. Sir, let the Advocate General of our State be called to this august House to tender his advice on the culpability and liability of the Hon'ble Chief Minister and his family members for action for the alleged violation of several acts. Let the Advocate General give his advice on that.

Sir, the people look upon us as the Members of this august House, as lawmakers and who are totally abided by the law. Therefore, a feeling should not get conveyed that an influential person sitting in this House is above the law of the land. The guilty, whether he is a Chief Minister or a labourer, he should be treated on par with others and equally before the law. It is the responsibility of the House to give such an impression. Therefore Sir, my feeling is, let the law take its own course.

Sir, it is not only the Hon'ble Chief Minister who is holding these lands, but there are many other Hon'ble Members who are sitting here, in this House, who are having similar type of lands in their possession. My advice to them is, let them ask their inner-consciousness about this thing and voluntarily come forward to give away their lands. Sir, again I would like to say that I am not here to defend that a bill similar to Office of Profit Bill which was recently passed by Parliament, would also be brought here to serve the interests of some selected influential people. We should not bring any amendment to Land Reforms Act in such fashion. Whatever existing acts are there, they are sufficient and should be implemented tooth and nail and people responsible for such violations should be prosecuted and clear-cut signals should be sent to the people outside that nobody is above the law of the land.

Sir, a House Committee should also be constituted to look into this whole issue. Sir, the Members of the House Committee should first of all sincerely declare their assets and should prove that they are not having any extra lands at their disposal. Sir, there are many hidden faces and I would also like to take this opportunity and use august House as a platform and request the media to openly come out and give the details of influential people who are holding surplus and assigned lands.

Sir, taking the existing situation into consideration, our Party demands that a White Paper should be published on the Implementation of AP Land Ceiling Act, 1973, AP Urban Land Ceiling and Regulation Act, 1976 and AP Assigned lands Act 1975. Another White Paper should also be published with regard to declarations on Ceiling Lands, the extent of lands taken over by the Government and distributed to the land less people. Simultaneously, a House Committee should also be constituted as stated by me earlier. Sir, we have no objection, if the Hon'ble Chief Minister also institute a Commission of Inquiry under the Inquiries Act to go into the assets and liabilities declared by the Members of this august House.

Sir, I once again thank you for giving me this opportunity.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి)ః గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ ఒకమాట కోట్ చేశారు. ఆ ప్రొవిజన్ ప్రకారం ముఖ్యమంత్రిగారుకాని, లెజిస్లేటర్ కాని దానిని సక్రమంగా నిర్వర్తించాలని ఆ ప్రొవిజన్

ఉద్దేశ్యము.  దానిని వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వాయిలేట్ చేస్తే , తన టెన్యూర్‌లో పని సక్రమంగా చేయలేదని ఒక కమీషన్ రిపోర్టు వస్తే ఆయన ఎమ్ఎల్ఏగా ఉన్నప్పుడు రిజైన్ చేశారు. ఇందిరాగాంధీగారు  కూడా అదే ప్రొవిజన్‌ను వాయిలేట్ చేస్తే ఆమెను పార్లమెంట్ నుండి డిస్క్వాలిఫై చేయడమే కాకుండా జైలుకు కూడా పంపారు.  గౌరవ అపోజిషన్ లీడర్‌గారు కూడా ఓత్ తీసుకొని 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడూ, రెండున్నర సంవత్సరాలు అపోజిషన్ లీడర్‌గా ఉండి రాజశేఖర్ రెడ్డిగారి సర్‌ప్లస్ ల్యాండ్‌ను పట్టుకోలేకపోయారు.  ఆయన అపోజిషన్ లీడర్‌గా ఉండి వాచ్‌డాగ్‌లాగా ప్లే చేయలేకపోయారు.  వాట్ షుడ్ నైతికంగా వారి మీద బాధ్యత ఉంటుంది. మొన్న రెవిన్యూ మినిస్టరుగారికి ముఖ్యమంత్రిగారిని అప్రిషియేట్ చేయాలని ఒక నోట్ ఇచ్చాను.  ముఖ్యమంత్రిగారు తనంత తానుగా డిస్క్లోజ్ చేసినందుకు వారిని అప్రిషియేట్ చేయాలి. ముఖ్యమంత్రిగారు డిస్క్లోజ్ చేయకపోతే ఈ రోజు ఈ డిబేట్ చేస్తామా  చెప్పండి.  వాలంటరీగా వారే చెప్పారు కాబట్టి జైలుకు పంపాలి, ప్రాసిక్యూట్ చేయాలని చెబుతున్నారు.  మా కామ్రేడ్ నర్సింహయ్యగారు, విజయ రామారావుగారు, చంద్రబాబు నాయుడుగారు, అక్బరుద్దీన్‌గారు కాని  ఎవరూ కూడా ఆయనను పట్టుకోలేకపోయారు.  ముప్పై సంవత్సరాల నుండి ఉన్న దానిని  సీలింగ్ వాయిలేట్ అయ్యాయని  తనంత తాను ప్రభుత్వానికి అప్పచెబితే అభినందించవలసిందిపోయి క్రిటిసైజ్ చేయడం మంచిది కాదు.
సా. 4.30

రెండవది సార్. ముఖ్యమంత్రి గారు సర్‌ప్లస్ ల్యాండ్స్‌ని, ఇల్లీగల్ ల్యాండ్స్‌ని  మూడు నెలల లోపల డిస్పోస్ చెయ్యాలని కొంత మంది మాట్లాడారు.  దీనిని నేను వ్యతిరేకిస్తున్నాను.  రత్నాకర్ రావు గారు దగ్గర ఉన్నాయని ఆయనే చెప్పారు.  రత్నాకర్ రావు గారిని ఆదర్శంగా తీసుకోవాలని, సి.యం గారి చేసిన మహాత్యాగాన్ని అభినందించాలని కోరుతూ ఒక రూల్‌ని తీసుకురావాలని, ఒక లాని తీసుకురావాలని దీనిని ఇక్కడితో అంతం చేసి పేదలకు భూములు పంచాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా,  ప్రజాస్వామ్య చరిత్రలో ఇది ఒక చీకటి రోజు.  ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి చట్టాన్ని ఉల్లంఘించి సమర్థించుకుంటూ, గంటన్నర సేపు, రెండుగంటలు మట్లాడారు. ఇది అసెంబ్లీ చరిత్రలో బ్లాక్ డే. చేసిన ఘోరతప్పిదాన్ని సమర్థించుకుంటూ మాట్లాడడం సబబు కాదు.  ఈరోజు ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం చూస్తున్నారు, ముక్కున వేలు వేసుకుంటున్నారని చెబుతున్నాను.  ముఖ్యమంత్రి గారు రెండు రకాల సమాధానాలు చెప్పారు.  ఒకటి, ఎవరో స్టేట్‌మెంట్ ఇచ్చారు కాబట్టి నేను  ప్రకటించానని చెప్పారు. ఎవరూ ఇవ్వలేదు నేను స్వచ్ఛందంగా ఇచ్చానని ఈరోజు చెప్పారు. లాస్ట్‌కు ఒక కమిటీ వేశారు.  సాంబశివరావు గారు ఎవరు?  ఆయన ఏమైనా గవర్నమెంట్‌లో ఉన్నారా?   హెరిటేజ్‌కి సంబంధించిన ఫుడ్స్ విషయమా, ప్రతిపక్షం ఏమైనా అడిగిందా లేక రాజశేఖర రెడ్డి గారి ఎస్టేట్‌కి సంబంధించి రెండింటికీ మధ్య పోటీనా? ఎక్కడికి వెళ్తున్నాము?  రాజశేఖర రెడ్డి గారి ఎస్టేట్ చూడాలని మేము అడిగామా?  హెరిటేజ్ ఫుడ్స్‌కి సంబంధించి ఒక ప్రెసిడెంట్‌ని వేస్తాము  మీరందరూ యాక్సెప్ట్ చెయ్యండి అంటే మేము ఎట్లా యాక్సెప్ట్ చేస్తాము.  స్పీకర్ గా మీరు వెయ్యండి.  ముఖ్యమంత్రి గారు పిలిస్తే మేము చూడడానికి వెళ్లము. స్పీకర్ గారు పంపిస్తే మేము తప్పకుండా వెళ్తాము. ఆ రకంగా మీరు అధికారపూర్వకమైన కమిటీ వెయ్యండి మేము వెళ్తాము.  ముఖ్యమంత్రి గారి భోజనానికి మేము వెళ్లము.  రెవెన్యూ మినిస్టర్ గారు ఉన్నారు.  ఇంత మంది మీ పార్టీ శాసనసభ్యులు ఉన్నారు.  ఇడుపులపాయలో ఎంత భూమి ఉంది. కాలికి పెడితే మెడకు, మెడకు పెడితే కాలుకి వేస్తున్నారు. ఎండోమెంట్ ల్యాండ్స్, డి.కె.టి ల్యాండ్స్ ఎంత ఉన్నాయి, ఎంత సరండర్ చేశారో మినిస్టర్ గారు చెప్పాలి.  నోట్

ఇచ్చారు అందులో ఇవ్వవలసిన బాధ్యత లేదా? ఈ భూమి అసైన్డ్ ల్యాండ్, ఈ భూమి ఎండోమెంట్ ల్యాండ్స్ అని సర్వే నెంబర్ ప్రకారం ఇవ్వవలసిన బాధ్యత లేదా అని అడుగుతున్నాను. ఎందుకు సభకు ఇవ్వలేదు, ఎందుకు దాచిపెట్టారని అడుగుతున్నాను. రాష్ట్ర ముఖ్యమంత్రిగా తమ కుటుంబ సభ్యులకు చెందిన భూములను ప్రభుత్వానికి అప్పగించిన విషయంలో ముఖ్యమంత్రి గారు సభను తప్పుదోవ పట్టించారు. మీ ముందే చెప్పారు. మీరే సాక్ష్యం. మన సభ రికార్డ్స్ సాక్ష్యం. ఇది మా నాన్న గారు బ్రతికున్నప్పుడు ఈ భూములన్నీ కూడా ఆయన ఏదో కంపెనీ పేరు మీద కొన్నారు, కొంటే భూగరిష్ట పరిమితి చట్టం వర్తించదని తప్పుడు సలహా ఇచ్చారు. వారు కొన్నారు. ఇది చాలా తప్పు. రాజారెడ్డి గారు చనిపోయిన తరువాత ఈ భూములను కొన్న విషయం వాస్తవం కాదా? ముఖ్యమంత్రి గారి కూతురి పేరు మీద, రాజారెడ్డి గారి ఎస్టేట్స్‌కు కొన్న విషయం వాస్తవం కాదా? ఇది ముఖ్యమంత్రి గారు చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ చట్టాలు చేసింది. ఈ చట్టాలను చుట్టాలుగా చేసుకొని మీ మంత్రులు, ముఖ్యమంత్రి ...

మిస్టర్ స్పీకర్: కంప్లీట్ చెయ్యండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి: మినిస్టర్ గారు డీటెయిల్డ్‌గా చెప్పలేదు. ధర్మాన ప్రసాద రావు గరి ఉపన్యాసం అధర్మాన ప్రసంగంగా జరిగింది తప్ప మరొకటి కాదు.

మిస్టర్ స్పీకర్: కిషన్ రెడ్డి గారు మీ ఛాన్స్ అయిపోయింది. గుమ్మడి నర్సయ్య గారు మీరు అడగండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్: మీరు కూడా ఒక విషయం గమనించాలి కిషన్ రెడ్డి గారు. మీరు మాట్లాడవలసింది మాట్లాడారు. మళ్లీ రిపీట్ చేస్తున్నారు. గవర్నమెంట్ రిప్లై ఇచ్చినతరువాత anything further అడగాలి గాని మేమందరం ఉపన్యాసం ఇస్తామంటే ఎట్లా ? Definitely it is turning into a debate. లాస్ట్ క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, యురేనియం ప్రాజెక్ట్‌కు సంబంధించి కడప జిల్లాలో కడుతున్నటువంటి దానికి రాజశేఖరరెడ్డి గారి కుటుంబానికి సంబంధించి ఏమైనా చేశారా? దానికి ఎంత కాంపెన్సేషన్ ఇవ్వబోతున్నారో చెప్పాలి.

MR. SPEAKER: I am sorry. No more on this. That is enough.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధక్షా, .....

MR. SPEAKER: What is your demand? Please conclude.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఈ సబ్జెక్ట్‌కు సంబంధం లేని అన్ని విషయాలు మాట్లాడవచ్చు. నేను ఏమైనా డీవియేట్ చేస్తున్నానా?

మిస్టర్ స్పీకర్: మీరు డీవియేట్ చేస్తున్నారని నేను అంటున్నానా? వారు మాట్లాడారు నేను కూడా గంట మాట్లాడుతాను అంటే ఎట్లా? You have to understand.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, జీవితంలో ఒక్కసారి కూడా ఆయన ప్రాక్టీస్ చెయ్యలేదు. కోర్టు మెట్టు ఎక్కలేదు. చట్ట బద్ధమైన, రాజ్యాంగ బద్ధమైన ఒక కమీషన్ వెయ్యండి. రాష్ట్రంలోని పెద్దలు ఎవరైనా సరే ఆ భూములకు సంబంధించి సమగ్రమైన వివరాలను సేకరించి ఆ భూములను స్వాధీనం చేసుకొని పేదలకు పంపిణీ చెయ్యాలని మీ ద్వారా కోరుతున్నాను.

MR. SPEAKER: That is enough.

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఇల్లందు): అధ్యక్షా, మొన్న 14, 15 వ తేదీలలో జరిగిన చర్చకు ఈరోజు నాకు సంతృప్తికరమైన సమాధానం రాలేదని మీ ద్వారా ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నాను. ఆక్రమణదారుల దగ్గరున్న భూమంతా బయటకి తియాలని నా వాదన.

( బి.జె.పికి చెందిన శ్రీ జి. కిషన్ రెడ్డిచే అంతరాయం)

MR. SPEAKER: Kishan Reddy garu, this is unfair.

సా.4-40

I am sorry, I cannot allow. నర్సయ్యగారూ, మీరు పూర్తి చేయండి. ఇది ఉపన్యాసం కాదు ఐదు, పది నిమిషాలు మాట్లాడడానికి. ఇది క్లారిఫికేషన్ మాత్రమే. కొశ్చన్ అవర్‌లాగా ఉపన్యాసాలు ఇస్తుంటే ఎట్లా? నర్సయ్యగారూ, మీకు మరలా అవకాశం ఇస్తాను. మీరు కూర్చోండి.

శ్రీ ఎల్.రాజారావు (పాడేరు): అధ్యక్షా, ముఖ్యమంత్రి భూములకు సంబంధించి మాత్రమే సర్వేలు పరిమితం చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుత ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు, మాజీ మంత్రుల ఆధీనంలో ఎంతెంత భూములు ఉన్నాయనే విషయంలో దానికి సంబంధించిన వివరాలు ప్రభుత్వం వద్ద సమాచారం ఉందా? లేదా? లేని పక్షంలో ప్రభుత్వం సర్వే కార్యక్రమం నిర్వహిస్తుందా, లేదా? ఎప్పటినుంచి ఈ కార్యక్రమం మొదలుపెడతారు? ఎన్ని రోజులలో పూర్తి చేస్తారు. భూగరిష్ఠ పరిమితి చట్టం వచ్చిన తరువాత భూస్వాముల వద్దనుంచి భూములన్నీ కూడా బినామీ పేర్లతో భూస్వాములే అట్టిపెట్టుకోవడం జరిగింది. ఆ విధంగా రికార్డు చేసుకోవడం జరిగింది కాబట్టి భూసంస్కరణల చట్టం ద్వారా వెలికి తీయడం సాధ్యంకాదు. అందుచేత ఇప్పుడున్నటువంటి భూగరిష్ఠ పరిమితి చట్టం ప్రకారం ఎంత భూమి అనగా 54 ఎకరాలు గరిష్ఠంగా ఉండవచ్చుననే నిబంధన సడలించి 25 ఎకరాలు ఉండాలనే నిబంధన భూగరిష్ఠ పరిమితి చట్టంలో సడలిస్తారా, లేదా? ఆ తరువాత సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో ఉన్నటువంటి మాగాణి భూములకు సంబంధించి సెంటు భూమి కూడా లేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఆ భూములను పంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందా, లేదా అని అడుగుతున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య: అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వం ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదని మీ దృష్టికి తెస్తున్నాను. నా వాదనంతా కూడా ఆక్రమణదారుల వద్దనుంచి భూమినంతా బయటకు తీయాలి. అట్లాగే నిన్న ముఖ్యమంత్రిగారు 9 లక్షల ఎకరాలు పేదలకు చెందాల్సిన భూమి పెద్దవాళ్ల వద్ద ఉందనే విషయం చెప్పారు. వారు ఎవరో, వారి పేర్లు మన సభలో ఎపుడు ప్రకటిస్తారు. అట్లాగే అసైన్డ్ భూములు, మిగులు

భూములు, గిరిజనుల భూములు, భూదాన్ భూములు అన్యాక్రాంతమై ఉన్నాయి . వీటన్నింటినీ ఎప్పుడు మన సభలో ప్రకటిస్తారు. నేటివరకు అక్రమంగా ఆక్రమణదారులు ఉంచుకొన్నందుకు మన ముఖ్యమంత్రితో సహా ఇలాగే ఆక్రమణలో భూములు ఉంచుకొన్నవారందరిపై చట్టప్రకారం చర్య తీసుకోవాలి. నేను ఒక కోరిక కోరుతున్నాను. ప్రత్యేకమైన ఇఅధికారాలు కలిగిన ఒక కమిటీని వేసి, ఆ కమిటీ ద్వారా ఈ ఆక్రమణదారులందరినీ, ముఖ్యమంత్రి కావచ్చు, ఇతరులెవరైనా కావచ్చు, వారందరినీ విచారణ జరిపించి భూఆక్రమణ చట్టంకింద వారిని శిక్షించే విధంగా చూడాలని, ఆ విధమైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి.జీవన్‌రెడ్డి (జగిత్యాల): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు అన్యాక్రాంతమైనటువంటి ప్రభుత్వ భూముల వివరాలు సేకరించి తిరిగి ప్రజలకు పంపిణీ చేయాలనే ఆలోచనతో భూయజ్ఞం కార్యక్రమం చేపట్టి ముందుగా వారు కానీ, వారి కుటుంబం కానివ్వండి, పట్టా భూములుగా పరిగణించి even after verifying land revenue records with link documents పట్టా భూములుగా వాటిని పరిగణించబట్టే కొనుగోలు చేశారు. పట్టా భూముల్లాగా కొనుగోలు చేసినటువంటివి. Section 5 of Land Assignment Act ఈ ప్రత్యేక సర్వే నంబర్లను పట్టా భూముల్లాగా కొనుగోలు చేసినటువంటివి. తదుపరి వెరిఫికేషన్‌లో అవి డీకేటీ, ప్రభుత్వ భూములని తెలిసింది కనుక వారి పేరుపై నమోదైనటువంటి పది ఎకరాలే కాకుండా వారి కుటుంబ సభ్యుల పేరు మీదున్న 310 ఎకరాల కూడా స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పగిస్తే అభినందించాల్సింది పోయి విమర్శలు చేస్తుంటే నాకు ఆశ్చర్యం కలుగుతున్నది. ఇవాళ అవి ప్రభుత్వ భూములని తెలియక పట్టా భూములుగా పరిగణించి కొనుగోలు చేస్తే వాటిని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రభుత్వానికి దఖలుపరిస్తే ప్రతిపక్ష నాయకులు దాదాపు గంటసేపు మాట్లాడి విమర్శించారు. హెరిటేజ్‌కు సంబంధించి శాంతిపురం మండలం గుండుశెట్టిపల్లెలో 5 ఎకరాల 67 సెంట్లు మరియు ఎకరా తొంబై సెంట్లు సర్వే నంబర్లలో 134/3, 139/5, 138/1బి, 139/3 భూములున్నాయి. వీరంతా నీతి, నిజాయితీ గురించి మాట్లాడుతున్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఇప్పుడు తెలియక చేసిన పొరపాటును గ్రహించి ప్రభుత్వానికి భూములు దఖలుపరిచే నాయకులు ఒకవైపు ఉంటే ఇంకొకవైపు తెలిసీ, అవి డీకేటీ, ప్రభుత్వ భూములని తెలిసీ వాటిని వారు తమ ఆధీనంలో ఉంచుకోవడమే కాక సభలో చర్చలో పాల్గొంటూ కూడా ఏవిధంగా మాట్లాడుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు తమ మిగులు భూములను ప్రభుత్వానికి దఖలుపరిస్తే, వారు నైతికత లేని వ్యక్తిగా సభలో మాట్లాడుతున్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

Mr.Speaker: Minister will reply now.........

శ్రీ టి.జీవన్‌రెడ్డి: హెరిటేజ్ ఫుడ్స్‌కు సంబంధించి ఎండీ భువనేశ్వరి గారు శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో సర్వే నం .56, 57లో మూడు ఎకరాలు 6 వివిధ డాక్యుమెంట్లతో కొనుగోలు చేశారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఏ వ్యక్తిగానీ ఆ విషయం న్యాయపరిశీలనలో ఉన్నప్పుడు

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

సా 4.50

(అంతరాయం)

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి:- జీవన రెడ్డి గారు అలా ఎలా మాట్లాడతారు? వారిని ఎలా ఎలౌ చేస్తున్నారు?

మిస్టర్ స్పీకర్:- ఔనండీ. వారి పార్టీ తరఫున వారు మెంబరు.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- నేను ఏమీ తప్పు మాట్లాడడం లేదు. దయచేసి హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి:- వారికి ఎట్లా ఇస్తారు? ఆయనేమైనా మంత్రిగా చేస్తున్నాడా?

మిస్టర్ స్పీకర్:- జీవన్ రెడ్డి గారూ కంప్లీట్ చేయండి.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- అర్బన్ ల్యాండ్ సీలింగ్ పట్టణ భూగరిష్ట పరిమితిలోకి వచ్చే భూమి అని తెలిసి పట్టణ భూ గరిష్ట పరిమితి పరిశీలనలో ఉన్నటువంటి సమయంలో శేరిలింగంపల్లి కొండాపూర్ గ్రామంలో సర్వే నెంబరు 56, 57 లో హెరిటేజ్‌కు సంబంధించిన ఎమ్.డి భువనేశ్వరీ దేవి గారు with 6 different documents కొనుగోలు చేసి ఇవ్వాళ చట్టాలను ఉల్లంఘించిన వ్యక్తిగా చంద్రబాబు నాయుడు గారు ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతికత ఆయనకు ఉందా? ఒకవైపు తప్పు ఏదైతే ఉన్నదో గురివింద గింజ లాగా నీ క్రింద పెట్టుకుని మీరు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారా? గౌరవ ముఖ్యమంత్రి గారు 310 ఎకరాలు దఖలు పరిచారు.

*(టి. ఆర్.ఎస్ పార్టీ నుంచి అంతరాయం కొనసాగుతూనే ఉంది.)*

పక్కన ప్రభుత్వ భూమి ఉన్నది. పక్కన ఎండోమెంట్స్ ల్యాండ్ ఉంది. దానికి ఆయన చేసిన తప్పు ఏమిటి? నిజంగానే గౌరవ ముఖ్యమంత్రి గారికి ఆ ప్రభుత్వ భూమిని తాను ఆక్రమించుకోవాలనే దురుద్దేశ్యం ఉంటే రెమిన్యూ యాక్ట్‌కి అనుగుణంగా ఎక్కడైతే పట్టా భూమి ఉండి పరిసరాలలో

(అంతరాయం)

*(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి ముఖ్యమంత్రి గారు రాజీనామా చేయాలి అన్న నినాదాలు)*

ప్రభుత్వ భూమి ఉన్నట్లయితే మార్కెట్ వాల్యూ పై చట్టపరంగా తీసుకునేటువంటి అవకాం ఉండి కూడా అటువంటి ప్రయత్నం ఏమీ చేయకుండా దానిని కేవలం ప్రభుత్వ భూమిగానే మిగిలిస్తే వారు ముఖ్యమంత్రి గారి మీద ఆరోపణలు చేస్తారా?

*(దళితుల భూములను ఆక్రమించిన ముఖ్యమంత్రి నశించాలి)*

*(చట్టం కాదు కాదు వై ఎస్ చుట్టం )*
*(ఇడుపుల పాయలో చట్టానికి శిలువ - వై ఎస్ ఆర్ మార్క్ నైతిక విలువ)*

*(అడవి నాదిరా*
*దళితుల భూమి నాదిరా*
*ప్రభుత్వ చెరువు నాదిరా*
*దేవుని భూమి నాదిరా*
*అడగడానికి మీరు ఎవరురా **YSR** )*
*అన్న ప్లకార్డ్స్ తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు ప్రదర్శించారు. )*

మిస్టర్ స్పీకర్:- జీవన్ రెడ్డి గారూ కంప్లీట్ చేయండి.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- ముఖ్యమంత్రి గారు డి.కె.టి గా కనుగొన్న భూములు 310 ఎకరాలు దఖలు పరిచారు. మిగిలిన భూమి ప్రభుత్వానిదైతే ప్రభుత్వానికి ఉంటుంది. ఎండోమెంట్స్ భూమి అయితే ఎండోమెంట్స్‌కు ఉంటుంది. చెరువు భూమి అయితే చెరువుకు ఉంటుంది. దానికి ముఖ్యమంత్రి గారికి సంబంధం ఏమిటి? నాకు అర్థం కాదు. మిత్రులు విజయరావు గారు ఎలక్షన్ ఎఫడవిట్ అంటారు.

(అంతరాయం)

నాకు ఆశ్చర్యం. ఏ సమస్య గానీ ఇవ్వాళ ఏ ప్రజా ప్రాతినిధ్యం చట్టం క్రింద ఎన్నికైన ప్రజాప్రతినిధి భవిష్యత్తులో అన్యాక్రాంతం గా ఆస్థులు సేకరించకూడదు అన్నటువంటి భావనతో ఆ చట్టాలను రూపొందించారు. నిజంగా నే అందులో పేర్కొనడానికి ఏదైనా స్లిప్ అయిపోతే దానిని మీరు ఏదైతే పరిగణించడం భావ్యమేనా అంటున్నాను నేను. ఒకవేళ అదే అయినట్లయితే ఇదే ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు నాయుడు గారు ఇదే కొండాపూర్ గ్రామంలో కొనుగోలు చేసిన ఆస్థిని మరి ఆయన అఫి డవిట్‌లో చూపించారా అధ్యక్షా? అంతకంటే ముందు ఆయన ఇదే కొండాపూర్ విలేజ్‌లో తాను విక్రయించిన ఆస్థిని తన పేరున చూపెట్టాడా అధ్యక్షా. దయచేసి ఆరోపణలు కాదు. వాస్తవాలు ఇవన్నీ. గౌరవ ముఖ్యమంత్రి గారు పేదలకు చెందవలసిన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయినటువంటి దానిని ప్రభుత్వం తిరిగి సేకరించి పేదలకు పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో వారు ముందుకు వస్తే వారిని అభినందించండి. అంతే కానీ ఆరోపణలు కాదు. ఇవ్వాళ మాట్లాడుతున్నారు విజయరామారావు గారు ---

మిస్టర్ స్పీకర్:- జీవన్ రెడ్డి గారూ కంప్లీట్ చేయండి.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- రామోజీ ఫిల్మ్ సిటీ 1400 ఎకరాల భూమి కలిగి ఉంటే తెలంగాణాలో బిడ్డగా ఆనాడు లక్ష నాగళ్లతో దుక్కి దున్నుతాను అని చెప్పాడు. ఏమయ్యాయి ఆ లక్ష నాగళ్లు అంటున్నా నేను. ఇవ్వాళ రామోజీ చంకకు వచ్చి తెలంగాణా బిడ్డగా చెప్పుకోవడానికి సిగ్గుపడాలి.

*(టి. ఆర్. ఎస్ పార్టీ శాసన సభ్యుల నుంచీ తీవ్ర అంతరాయం)*

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కంప్లీట్ చేయండి. జీవన్ రెడ్డి గారూ one minute now. That is enough.

*(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచీ టి.ఆర్.ఎస పార్టీ శాసన సభ్యుల నుంచీ తీవ్ర అంతరాయం)*

MR. SPEAKER: Anything more to add Minister garu.

శ్రీ ధర్మాన ప్రసాద రావు:- సర్ ముఖ్యమంత్రి గారు చాలా డీటెయిల్డ్‌గా రిప్లయ్ ఇవ్వడం జరిగింది. అదే విషయాన్ని మళ్లీ ప్రస్తావన చేస్తున్నారు. ఇడుపులపాయలో ఉన్న భూముల గురించి ఏ ఏ క్లాసిఫికేషన్స్ క్రింద ఎంత భూమి ఉన్నదో స్పష్టంగా వారు మాట్లాడినప్పుడే చెప్పడం జరిగింది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- అంతే అండి. ఇటు ఆరోపణలు. అటు ఆరోపణలు. నడుస్తూనే ఉంటాయి. దినం అంతా.

శ్రీ ధర్మాన ప్రసాద రావు:- ఇడుపులపాయలో ఉన్నటువంటి 123 ఎకరాలు డా. రాజశేఖర రెడ్డి గారు గానీ వారి కుటుంబాలకు సంబంధించిన వారికి కానీ పట్టాభూమి ఉన్నట్లుగా చెప్పడం జరిగింది. అలాగే 361---

*(ఈ దశలో తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి అంటూ స్పీకర్ పోడియం వద్ద చేరి నినాదాలు ఇవ్వసాగారు. నినాదాలు కొనసాగుతూ ఉండగానే గౌరవ మంత్రి గారు తమ ప్రసంగాన్ని కొనసాగించారు)*

భూములు అసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయి. అలాగే ఎసెస్డ్ వేస్ట్ 69 ఎకరాలు సుమారుగా ఉన్నట్లుగా చెప్పడం జరిగింది. దేవాలయ భూమి 6.94 ఎకరాల మాటగా చెప్పారు. దస్తా భూములు 7.86 ఎకరాలుగా చెప్పడం జరిగింది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మూడు రోజుల చర్చ జరిగిన తరువాత కూడా ఇదేమాటా?

శ్రీ ధర్మాన ప్రసాద రావు:- చెరువుల క్రింద ఉన్న భూములు 45.52 ఎకరాలు ఉన్నాయి. ఈ భూములన్నీ ఫారెస్టు ల్యాండ్స్ తో ఆనుకుని ఉన్నటువంటి ఒక ప్రత్యేకమైన పరిస్థితి ఉంది. దీనిని అంతటినీ కూడా ప్రజలకు వేరే భావం వచ్చేట్లుగా శాసనసభలో వారు అలా చెప్పడం కరక్టు కాదు.

(అంతరాయం కొనసాగుతూనే ఉంది)

చాలా క్యాటగారికల్‌గా చెప్పడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- గవర్నమెంట్ చెప్పారు. వినండి మినిస్టర్ గారు ఏమి చెబుతారో. Please go back to your seats now. Let him complete.

(అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాదరావు:- అలాగే విజయరామారావు గారు చెప్పినప్పుడు రాష్ట్రంలో ఇంతవరకు పంపిణీ జరిగిన భూములు కానీ అవి పేద వారి దగ్గర ఉన్నాయా, లేదా అని time to time వాటిని మానిటర్ చేయవలసిన అవసరం ఉంది దాని కొరకు శాసనసభలో ఒక ఆల్ పార్టీస్ కమిటీ ఏర్పాటు చేసి నిరంతర ప్రక్రియగా పేదలకు న్యాయం జరిగే విధంగా శాసన సభా కమిటీ వేస్తారా, లేదా అని అడిగారు. అది మీరు తీసుకోవలసిన నిర్ణయం. మీరు నిర్ణయం తీసుకుని తగిన విధంగా ప్రభుత్వం లక్ష్యం ఏదైతే ఉన్నదో పేదవారికి భూములు ఉండాలనే సందర్భంగా అలాంటి మానిటరింగ్ చేసే కమిటీ ఒకటి స్టాట్యూటరీ కమిటీ ఉండాలని మీరు భావిస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. అల్టిమేట్‌గా ప్రభుత్వ లక్ష్యం పేదలకు చెందవలసిన భూమి పేదలకు చేరాలి అన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం పని చేస్తున్నది.

అలాగే అక్బరుద్దీన్ ఒవైసీ గారు ఎమ్.ఐ.ఎమ్. పార్టీ నుంచి కోరారు. ఈ హైదరాబాదులో కానీ సరౌండింగ్ ప్రాంతాలలో కానీ భారీ భూములు కలిగిన వ్యక్తులకు హైదరాబాదు రెవిన్యూ అధికారులు ఏమైనా సమన్ చేశారా, నోటీసులు ఇచ్చారా అన్న విషయం అడిగారు. ఇప్పటికే జిల్లా రెవిన్యూ అధికారులు కొంతమందికి కొన్ని చోట్ల కొన్ని చట్టాల క్రింద నోటీసులు ఇవ్వడం జరిగింది. చట్టాల పరిధిలో వయొలేషన్ ఉంటే వారి మీద చర్య తీసుకోవడం జరుగుతుంది. పూర్తి వివరాలు ఈ చర్చ సందర్భంగా చెప్పాలంటే నేను ఇక్కడ చెప్పలేను. పూర్తి వివరాలు వారి దగ్గర నుంచి తెప్పించి సమాచారం అందించడానికి నాకు ఏమీ అభ్యంతరం లేదు. వారికి అందించడం జరుగుతుంది. ఇంకా ఇలాగా ఈ చట్టాన్ని అతిక్రమించిన వారు ఉంటే హైదారాబాదే కాదు రాష్ట్రం అంతటా తిరిగి మళ్లీ ప్రభుత్వం ఈ చట్ట పరిధిలో భూములను వెనుకకు తీసుకోవడానికి అన్ని విధాల ప్రయతనం చేస్తుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గౌరవ వెంకటరెడ్డి గారు కోరారు. ఎవరైనా ఒక కమిటీని నిరంతరం పని చేసేట్లుగా వేయాలన్నారు.

(అంతరాయం)

గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు స్పష్టంగా చెప్పారు. సి.ఎల్.ఏ ఆఫీసు పరిధిలో ఒక కమిటీని నియమించాలని రాష్ట్రంలో గడచిన 50 సంవత్సరాలుగా పంచిన భూములు 54 లక్షల ఎకరాల భూమి ఏ ఏ ప్రాంతాలలో ఎవరెవరి చేతులలోకి వెళ్లిందో వారి చేతుల నుంచీ వెనుకకు తీసుకురావడానికి కావలసిన చర్యలు సంకల్పం చేస్తున్న మాట చెప్పారు. అది డిఫరెంట్ పొలిటికల్ పార్టీస్ నుంచి వచ్చిన విజ్ఞాపనలు సూచనలు దృష్టిలో పెట్టుకుని వారు ఈ నిర్ణయం చేశారు. అలాగే జిల్లా స్థాయిలో జిల్లా కలక్టర్ పరిధిలో ఒక సెల్ ఏర్పాటు చేసి సమర్థవంతంగా ఈ భూమిని వెనుకకు తీసుకుని మళీ, అది అర్హులైన వారికి అందించే దానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది అని మనవి చేస్తున్నాను.

సా. 5.00

అనేకమంది సభ్యులు మాట్లాడుతూ, ఈ రాష్ట్రంలో వున్న మిగులు భూములను వాలంటరీగా సరండర్ చేస్తే , అటువంటి వారికి అవకాశం యిస్తారా అని, వారికి శిక్షనుండి తప్పించుకునే అవకాశం యిస్తారా అని అడిగారు. చట్టంలోని లూప్‌హోల్స్ ఆధారంగా జరుగుతున్న రిజిస్ట్రేషన్స్‌ను నిరోధించడానికి చర్యలు తీసుకుంటారా అని కూడా వారు అడిగారు. నోముల నర్సింహయ్య గారు కూడా యిదే అంశం అడిగారు.

మేము అంటున్నాము. రెవిన్యూ అధికారులు ఎసయిన్డ్ భూముల వివరాల జాబితాను నెల రోజుల్లో కన్‌సెర్న్డ సబ్ రిజిస్ట్రార్‌కు యివ్వవలసి వుంటుంది. రిజిస్ట్రేషన్ సందర్భంలో ఈ ఫర్నిష్ చేసినటువంటి డిటెయిల్స్ వల్ల ఎసయిన్డ్ భూములు యితరులకు యివ్వకుండా నిరోధించే అవకాశం సబ్ రిజిస్ట్రార్ స్థాయిలో వుంటుంది. ఈ విధంగా ఈ రాష్ట్రంలో జరగకపోవడం వల్ల , యాక్ట్ 9/ 77 వల్ల, సబ్ రిజిస్ట్రార్‌కు జాబితాను సకాలంలో అందించని రెవిన్యూ అధికారులకు చట్టంలో శిక్ష లేదు. వారికి కూడా పెనాల్టీ విధించే విధంగా క్లాజ్ పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం యిప్పుడే ఒక నిర్ణయానికి వచ్చింది. అవసరమైన ఎమెండ్‌మెంట్స్‌తో త్వరలో ఒక చట్టం తెచ్చి మరింత టైటెన్ చేసే కార్యక్రమం చేయడం జరుగుతుంది. పేదలకు పంపిణీ చేసిన భూములు యితరులకు వెళ్లకుండా చేసే కార్యక్రమం ప్రభుత్వం పకడ్బందీగా చేస్తుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్, నినాదాలు కొనసాగుతూనే వున్నాయి )

చాలా కేటగారికల్‌గా ఈ రాష్ట్రంలో పంపిణీ చేయబడిన భూమి ఎవరి వద్ద వున్నా వెనక్కు తీసుకొని పేదలకు యిచ్చే కార్యక్రమం చేయడానికిగాను సభ్యులు చాలా సూచనలు యిచ్చారు. ఆ సూచనలను పరిగణనలోనికి తీసుకొని ముఖ్యమంత్రిగారు ప్రసంగం చేయడం జరిగింది. దానికి అవసరమైన విధి విధానాలను తయారు చేసి ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలో విజయవంతంగా పూర్తి చేయడానికి ఈ ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్, నినాదాలు కొనసాగుతూనే వున్నాయి )

MR. SPEAKER: Kindly go back to your seats. The House is adjourned to meet again at 8.30 AM tomorrow the 19th December, 2006.

{The House then adjourned at 5.02 PM }